సౌమిత్ర గత వారంరోజుల్లో ఏమైనా...
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
2-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 243, పేజీలు : 10+6 వెల : 8.00

ఇరాన్‌లో వేర్పాటువాదుల దాడి: 25 మంది మృతి

రాజ్యసభలో విపక్షనేత పదవి ఎవరికి?

5లో

## నేడు దుర్గమ్మకు సిఎం పట్టు వస్త్రాలు

### అమ్మవారి సేవలకు ఇరిగేషన్ స్థలం: మంత్రి కొట్టు సత్యనారాయణ

### దుర్గమ్మకు చినజియర్ స్వామి సారె

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 1, ప్రభాతవార్త :** కడగంటి చూపుతో సకల సిరులనొసగే మహాలక్ష్మి దేవిగా బెజవాడ దుర్గమ్మ భక్తులను అనుగ్రహించింది. శనివారం మహాలక్ష్మి దేవిగా దుర్గమ్మను దర్శించుకోటానికి భక్తులు వెల్లువలా తరలివచ్చారు. ఎక్కడ చూసినా దుర్గమ్మ నామస్మరణే. ఆలయ పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. అధికారులుఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ భక్తులకు నిరంతంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ ఢిల్లీరావు, నగర సిపి క్రాంతిరాణాటాటా, ఆలయ ఇఓ డి భ్రమరాంబ ఇతర శాఖాధికారులు అధికారులకు భక్తుల తీవ్రతను బట్టి ఆదేశాలు జారీ చేస్తూ ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులకు దర్శనమయ్యేలాచేయడంలో

≫2



# ఇప్పటిదాకా 66 స్కిల్ హబ్‌లు

### మొత్తం 175 నియోజకవర్గాల్లో ఏర్పాటుకు కృషి ● యువతకు ఉపాధిని కల్పించే దిశలో ప్రోత్సాహం ● రాష్ట్రంలో 30 పైగా నైపుణ్యాభివృద్ధి కాలేజీలు: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడాని వీలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మాణాత్మకంగాను, ప్రయోగాత్మకంగాను చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు 66 స్కిల్ హబ్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. 10వ తరగతి,ఇంటర్‌లు ఉన్నవారితో సహా ఇంకా ఆపై ఉన్నత విద్యా అర్హతలున్న వారికి,వారి అభిరుచులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలను అందించే దిశలో చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 175 శాసనసభా నియోజకవర్గాలో స్కిల్ హబ్స్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తోంది.మొదటి విడుతలో ఇప్పటికే 66 హబ్‌లు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో మిగిలిన వాటిని రెండవ విడుతలో అందుబాటులోకి తీసుకుని వస్తోంది.వీటితో పాటు నైపుణ్యాభివృద్ధి కళాశాలలను ఏర్పాటు చేస్తుంది.నూతన ఏర్పాటు అయ్యే పరిశ్రమల్లో స్థానికులకే అవకాశం కల్పించేందుకు వీలుగా ఈకార్యచరణను పటిష్టంగా ఏర్పాటు చేస్తోంది. యువతలో సృజనాత్మకతను గుర్తించి, ఆయా నైపుణ్యరంగాల్లో వారికి ప్రోత్సాహం ఇచ్చేదిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.మారుతున్న సాంకేతిక విజ్ఞానాన్ని రాష్ట్రీయ స్థాయిలో విద్యార్థులు అందిపుచ్చుకుని చదవు పూర్తయిన వెంటనే ఉపాధి కల్పించే దిశలో కార్యచరణ అమలు చేస్తోంది. ఇందుకు అనుగుణంగా డిగ్రీ విద్యావిధానంలోను,సాంకేతిక కోర్సులోను మార్పులు చేసు_ంది. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడంతో పాటు అంతర్జాతీయ పోటీ రంగంలో రాష్ట్ర విద్యార్థులు దీటుగా నిలిచేందుకు వీలుగా ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ అంశాలకు సంబంధించి ఎప్పటికప్పుడు సిఎం జగన్మోహనరెడ్డి స్వయం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులనుంచి తాజా సమాచారాన్ని తీసుకుని, అందుకు అనుగుణంగా పనులు వేగవంతంగా జరిగేందుకు వారికి మార్గదర్శకాలు అందజేస్తున్నారు,అనేకాంశాలకు సంబంధించి కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. విద్యార్థులకు విద్యతో పాటుగా ఉపాధి కల్పించే దిశలో చర్యలు

≫2



# ఇక కొత్త డిజిటల్ ప్రపంచం

### 5జి సేవలను ప్రారంభించిన ప్రధాని మోడీ

### 130 కోట్ల మంది భారతీయులకు టెలికాం అందిస్తున్న బహుమానం

### ఢిల్లీలో ఉండి స్వీడన్‌లో కారునడిపిన ప్రధాని

**న్యూఢిల్లీ:** 5జి టెక్నాలజీ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. 21వ శతాబ్దంలో ఇది చరిత్రాత్మకమైన రోజు అని ప్రధాని అన్నారు. ప్రధాని మోడీ శనివారం 5జి స్పెక్ట్రమ్ సేవలను ప్రారంభించారు. అంతకుముందు ఆయన 6వ ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగించారు. 5జి సేవలు దేశంలో కొత్తశకానికి నాంది పలికాయని, 130 కోట్ల భారతీయులకు టెలికాం పరి

≫2

# 92 గ్రూప్-1 ఉద్యోగాలకు నోటిఫికేషన్

### 17అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌స్పెక్టరు ఉద్యోగాలకు నోటిఫికేషన్

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం మరో పర్యాయం శుభవార్త తెలిపింది.92 గ్రూప-1 ఉద్యోగాలకు,17 అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌స్పెక్టరు ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసింది.గ్రూప్-1 పోస్టుల భర్తీకి రాతపరీక్ష కచ్చితంగా ఉంటుంది.దీంతో పాటుగా ఇంటర్వ్యూలను కుడా నిర్వహిస్తారు.గతంలో రద్దుచేసిన ఇంటర్వ్యూలను ప్రభుత్వం తాజా పునరుద్దరించింది.ఇక పోతే గ్రూప్-1 ఉద్యోగాలకు ఈ నెల 13నుంచి నవంబర్ 2వ తేదివరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ప్రిలిమినరీ ఎగ్జామ్ డిసెంబరు 18న జరుగుతుంది,ఇందులో ఎంపికైన వారికి వచ్చే ఏడాది మార్చి15న మెయిన్స్ జరగనున్నాయి.పూర్తి వివరాలకు హెచ్‌టీటీపీఎస్://పీఎస్‌సీ.ఎపి.జీఓవి.ఐఎన్/ అని ఆంగ్లంలో కొట్టి వెబ్‌సైట్‌లో సంప్రదించాల్సి వుంటుంది.

17 అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌స్పెక్టరు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైన క్రమంలో నవంబరు 2నుంచి నవంబర్22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.



అవార్డులు అందుకుంటున్న మంత్రి ఆదిమూలపు, అధికారి శ్రీలక్ష్మి

# రాష్ట్రానికి స్వచ్ఛ సర్వేక్షణ అవార్డుల పంట

### విజయవాడ, విశాఖ సహా పలు ప్రాంతాలకు 11 అవార్డులు

**నందిగామ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డుల పంట పండింది.దేశ రాజధానిలో జరిగిన స్వచ్ఛ అమృత మహోత్సవంలో ఏపీకి ఏకంగా 11 స్వచ్ఛ సర్వేక్షణ అవార్డు లభించాయి.క్లీన్ మునిసిపాలిటీ విజయవాడ, క్లీన్ బిగ్ సిటీగా అవార్డులు అభించాయి, పరిశుభ్రత విషయంలో ఈ రెండు నగరాల సాధించిన ప్రగతికి జాతీయ స్థాయిలో ప్రశంసలు లభించాయి.,ఈ అవార్డులను మున్సిపల్, పట్టణ, నగరాభి వృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సరేష్, మున్సిపల్ అధికారి శ్రీలక్ష్మి

≫2







శనివారం తిరుమలేశుని ధ్వజస్తంభంవద్ద మొక్కుతున్న సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ యుయు లలిత్

## తిరుమలేశుని సేవలో సుప్రీం సిజెఐ జస్టిస్ లలిత్

**తిరుమల,అక్టోబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్ శనివారం సాయంత్రం సతీసమేతంగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రాత్రి జరిగిన స్వామివారి గరుడసేవలో పాల్గొని మల యప్ప ఆశీస్సులందుకున్నారు. శనివారం సాయంత్రం తిరుమలకు చేరుకున్న జస్టిస్ లలిత్‌కు ఆలయం వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతంపలికారు. తొలుత ఆల యంలో ధ్వజ స్తంభం మొక్కారు. ఆనందనిలయం లోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సు లందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదా లను, చిత్ర పటాన్ని అందించారు. సిజెఐ వెంట రాష్ట్ర హైకోర్టు సిజె జస్టిస్ మిశ్ర ఉన్నారు.

# ఇక కొత్త డిజిటల్ ప్రపంచం

≫ క్రమ అందిస్తున్న బహుమానం ఇదన్నారు. డిజిటల్ ఇండియా అనేది నాలుగు స్తంభాలపై ఉంటుందని ప్రధాని అన్నారు. పరికరం ధర, డిజిటల్ కనెక్టివిటీ, డేటా కాస్ట్, డిజిటల్ ఫస్ట్ అప్రోచ్ అని ఆయన పేర్కొన్నారు. ఈ నాలుగింటిపై మన ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. 2014లో దేశం నుంచి ఒక్క మొబైల్ కూడా ఎగుమతి కాలేదన్న ప్రధాని..ఇప్పుడు వేలకోట్ల రూపాయల విలువైన మొబైళ్లను ఎగుమతి చేసేస్థాయికి చేరుకున్నామని తెలిపారు. దాంతో, మొబైల్ ధరలు తగ్గాయన్నారు. తక్కువ ధరకే అనేక ఫీచర్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఒకప్పుడు 1జీబీ డేటాకు రూ.300 అయ్యేదని, ఇప్పుడది రూ.10కి లభ్యమవుతుందన్నారు. దేశంలోని ప్రజలు సగటున నెలకు 14జీబీ వినియోగిస్తున్నారని, ఆ లెక్కన రూ.4200 అయ్యేదికు రూ.125 నుంచి రూ.150 మాత్రమే ఖర్చవుతోందన్నారు. ప్రభుత్వ కృషి వల్లే ఇది సాధ్యపడిందన్నారు. డిజిటల్ టెక్నాలజీ వల్ల ఇప్పుడు చిన్న వీధి వ్యాపారి కూడా యుపిఐ సేవలను వినియోగించుకుంటున్నారని ప్రధాని గుర్తు చేశారు. మధ్య దళారుల లేకుండా ప్రజలు నేరుగా ప్రయోజనాలు పొందగలుగుతున్నారన్నారు. టెక్నాలజీ,టెలికాం రంగంలో జరుగుతున్న అభివృద్ధి వల్ల పారిశ్రామిక విప్లవం 4.0కు భారత్ నేతృత్వం వహిస్తుందన్నారు. 2014లో మొబైల్ తయారీ కంపెనీలు రెండే ఉండేవని, ఇప్పుడు వాటి సంఖ్య 200కు చేరిందని ప్రధాని తెలిపారు. 5జి టెలికాం సాంకేతికత ద్వారా వినియోగదారులకు నిరంతరాయ సేవలు లభిస్తాయి. ప్రధాని మోదీ ఇండియా కాంగ్రెస్, 5జి సేవలు ప్రారంభించిన అనంతరం ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈ నెల 4 వరకు ఢిల్లీలోని ప్రగతి మైదానలో జరగనున్నది. ఎయిర్‌టెల్,జియో,వొడాఫోన్ ఐడియా టెలికాం సంస్థలు ప్రధాని మోడీకి 5జి సేవలకు సంబంధించిన డెమో ఇచ్చాయి. 5జి సేవలు ముందుగా ఢిల్లీ, ముంబయి,కోల్‌కతా,చెన్నై,హైదరాబాద్‌తోపాటు మొత్తం 13 నగరాల్లో అందుబాటులోకి వస్తాయి. ఆ తర్వాత దశలవారీగా దేశమంతటా ఈ సేవల్ని అందుబాటు లోకి తేనున్నారు. 4జీతో పోలిస్తే 5జి సాంకేతికతతో 7 నుంచి 10 రెట్ల స్పీడ్‌తో ఇంటర్నెట్‌ను పొందవచ్చును.

**ఢిల్లీలో ఉండి స్వీడన్‌లో కారు నడిపిన ప్రధాని**

5జి సాంకేతికత వల్ల సాధ్యమయ్యే అద్భుతాలను ప్రధాని మోడీ అనుభవపూర్వకంగా చూశారు. ఢిల్లీలో 5జి లింక్‌ను ఉపయోగించి ఐరోపాలో కారు నడిపారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ప్రగతి మైదాన్‌లో ఏర్పాటు చేసిన ఎరిక్‌సన్ కేంద్రం నుంచి స్వీడన్‌లో కారు నడిపారు. దీనికి సంబంధించిన చిత్రాన్ని కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ ట్విట్టర్‌లో షేర్ చేశారు. 'భారత్ ప్రపంచాన్ని నడిపిస్తోంది. ప్రధాని మోడీ 5జి సాంకేతికతను ఉపయోగించి స్వీడన్‌లో కారు నడిపారు అంటూ గోయల్ ట్వీట్ చేశారు.




మీడియా పాయింట్లో వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, సిపి క్రాంతిరాణా టాటా

# మూల నక్షత్రానికి సర్వం సిద్ధం

## స్పష్టం చేసిన కలెక్టర్, సిపి

## సిఎం పర్యటనకు ఏర్పాట్లు కట్టుదిట్టం

### రెండున్నర లక్షల మంది భక్తులు వస్తారనే అంచనా

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 1, ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ మూలా నక్షత్రం రోజున చదువుల తల్లి శ్రీ సరస్వతి మాతగా అనుగ్రహం అందుకోడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశముందని రెండున్నర లక్షల మంది భక్తులు వస్తారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఢిల్లీరావు, నగర సిపి క్రాంతిరాణా టాటాలు వెల్లడించారు. శనివారం మీడియా పాయింట్లో వారు మాట్లాడుతూ సిఎం సెక్యూరిటికి కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. మూలా నక్షత్రం సందర్భంగా దుర్గమ్మకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మధ్యాహ్నం 3 గంటలకు రానున్నారని ఆ మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. ఇక మూలా నక్షత్రం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు వస్తారని భక్తులందరికి ఉచిత దర్శనాలకు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా దివ్యాంగులు, వృద్దులకు ప్రత్యేక దర్శనా లుండవన్నారు. టికెట్లు కొనుగోలు చేసిన 700 మంది ఉభయదాతలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ అంక్షలుంటాయన్నారు. పోలీస్ కంట్రోల్ రూం నుండి వినాయక టెంపుల్ వరకు, పండిట్‌నెహ్రూ బస్టాండ్ నుండి ప్రకాశం బ్యారేజ్‌వరకు, కుమ్మరిపాలెం నుండి మోడల్ గెస్ట్‌హౌస్ వరకు వాహనాలకు అనుమతి లేదన్నారు. నగరం వెలుపల కూడా ట్రాఫిక్ మళ్లించామని వెల్లడించారు.

# 66 స్కిల్ హాబ్‌లు

≫ ముమ్మరంగా సాగాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఈ విద్యాసంవత్సరం నుంచే యువతకు,విద్యార్థులకు ఉపాధి,ఉద్యోగవకాశాలు కల్పించే క్రమంలో భాగంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలలను అందుబాటులోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఇక జాప్యంలేకుండా స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల నిర్మాణం వేగవంతంగా కార్యచరణ అవసరమన్నారు.స్థలాల సేకరణ పూర్తయిన ప్రతిచోట స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటుకు రూపొందించిన ప్లాన్‌కుఅనుగుణంగా నిర్మాణాలను ప్రారంభించాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేస్తున్నారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.సింగపూర్ పాలిటెక్నిక్,జీఐజెడ్,వాన్ హాల్ లారెన్‌స్టెన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్,డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సంబంధించి పురోగతిపై సమగ్ర సమాచారం అవసరమన్నారు, ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ, టీసీఎస్, ఐబీఎం,బియోకాన్,టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు.వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం,వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సిఎం వైఎస్ జగన్ సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఆర్థికశాఖ అధికారులతో కూర్చుని నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులు సత్వరం జరిపించాలన్నారు.హైఎండ్ స్కిల్స్‌తో పాటు ప్రతి కాలేజీలో కుడా ఏసీలు,ప్లంబింగ్,భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ప్రత్యేక హోదా కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు.తద్వారా భారీగా ఉద్యోగవకాశాలు వస్తున్నాయన్నారు.ఆ ప్రక్రియను కొనసాగిస్తునే యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.పరిశ్రమల్లో 75శాతం ఉదో యగాలకు స్థానికులకే ఇచ్చేలా అసెంబ్లీ మొదటి సమావేశాల్లో చట్టం తీసుకుని వచ్చామన్నారు. వీటన్నింటి నడుమ డిగ్రీ,ఇంజినీరింగ్ కోర్సుల్లో వాటి నిర్దిష్ట కాలపరిధికి అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కల్పించడంలో భాగంగా అ ప్రెంటీస్ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.దీని వలన విద్యార్థులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు.సృజనాత్మకరంగంలో రాష్ట్రీయ,జాతీయ.అంతర్జాతీయ రంగాల్లో రాణించడానికి అవకాశం పెరుగుతుందన్నారు.స్కిల్,కమ్యూనికేషన్ టెక్నిక్స్‌కు సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణతీసుకునే పనిలేకుండా,డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థి అవసరమైన విజ్ఞానాన్ని పెంపోందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు.ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటుందన్నారు.ఇందులో భాగంగానే ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా,విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక ్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. మౌలిక సదుపాయాలు,నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు,మనకు ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుందాం,రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు నడిపిద్దామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.టెక్నికల్‌గా పలు ఇన్నోవేషన్స్ జరగాలన్నారు.ఆ దిశలో విద్యార్థుల ఆలోచనా సరళిలో మార్పుకు కళాశాల విద్యలో పాఠ్యప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం ద్వారా అదే ఊరిలోని 10మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి అధికారులతో ప్రస్తావించారు.

# అవార్డుల పంట

≫అందుకున్నారు. తిరుపతి నగరపాలక సంస్థకు సఫాయి మిత్ర ప్రథమ స్థాయి అవార్డు లభించాయి. పులివెందులకు బెస్ట్ ఇన్నోవేషన్, పుంనూరు బస్ట సిటిజన్ ఫీడ్ బ్యాక్,విశాఖకు టాప్ ఇంపాక్ట్ క్రియేటర్‌గా అవార్డు లభించింది.గ్యారేజీ ఫ్రీ సీటీ( చెత్తరహిత నగరం) విజయవాడ,విశాఖ,తిరుపతి నగరాలకు ఫైవ్ స్టార్ అవార్డులు వచ్చాయి. దేశంలోనే ఆల్ ఇండియా టాప్ టెన్' నగరాల్లో విశాఖ,తిరుపతి,విజయవాడ నగరాలకు చోటు లభించింది.

తిరుపతి,కర్నూలు, నెల్లూరు,కడప, రాజమండ్రి, జీవీఎంసీ, ఎంవీఎంసీ ఉన్నాయని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు.క్లీన్ ఏపీలో భాగంగా గడిచిన మూడేళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ఆధారంగా బెస్ట్ ప్రాక్టిసెస్ కింద కేంద్రం అవార్డు ఇచ్చింది. వాటంటీర్ల వ్యవస్థ ఎంతో ఉపయోగ కరంగా ఉందన్నారు,.పట్టణీకరణ ఒక ప్రాంతానికి పరిమిత చేయకూడదన్నారు,ఏపీలో అర్బన్ అథారటీస్ పెంచామన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:01/10/22

DAY - SINGAM SERIES Dr No:154
1st Prize Rs.100000/- 845174
2nd Prize Rs.7000/- 28267
3rd Prize Rs.3500/-
01515 05787 13060 31674 32230
34331 48704 58110 86377 93343
4th Prize Rs.200/-
0479 3038 3068 3211 3230 4735 4829
5312 8313 8838
5th Prize Rs.100/-
0092 0116 0774 0964 1846 3953 4624
5121 7493 9829
6th Prize Rs.50/-
0009 0860 2065 3706 4748 6726 9232
0084 1027 2150 3754 4874 6935 9235
0166 1141 2243 3765 5323 7013 9262
0178 1272 2258 3772 5444 7236 9326
0268 1281 2353 3782 5586 7246 9435
0371 1336 2428 3830 5613 7271 9549
0392 1416 2499 3932 5669 7657 9692
0440 1699 2523 4105 5837 7709 9737
0451 1837 2536 4211 6072 7728 9883
0464 1848 2558 4220 6138 7922 9912
0513 1892 2724 4252 6227 8044
0524 1893 2920 4253 6374 8168
0567 1917 3382 4358 6594 8227
0682 1981 3507 4478 6694 8728
0752 2007 3663 4681 6721 8729

DAY - KUIL SERIES Dr No:154
1st Prize Rs.100000/- 957641
2nd Prize Rs.7000/- 41287
3rd Prize Rs.3500/-
04221 11633 13120 26524 63644
65072 65460 68105 84669 99712
4th Prize Rs.200/-
2710 2953 4384 5716 6789 7346 7749
7899 8082 8868
5th Prize Rs.100/-
0648 1000 2091 2643 2837 3359 3666
4181 6479 7000
6th Prize Rs.50/-
0067 1229 2887 5252 6059 8013 9015
0068 1242 2898 5314 6241 8129 9132
0121 1270 2986 5369 6372 8204 9227
0251 1386 3245 5457 6467 8273 9350
0316 1448 3274 5478 6573 8329 9482
0333 1893 3330 5533 6709 8377 9525
0356 2019 3526 5548 6865 8469 9533
0426 2036 3531 5589 6875 8511 9725
0576 2396 3727 5685 6878 8513 9966
0620 2411 3914 5736 7029 8572 9968
0769 2467 4009 5807 7268 8575
0810 2474 4243 5920 7492 8728
1043 2680 4612 5935 7740 8954
1185 2695 4727 5941 7750 8957
1200 2874 5008 5990 8009 8964

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:01/10/22

DAY - ROSA SERIES Dr No:154
1st Prize Rs.100000/- 167485
2nd Prize Rs.7000/- 45898
3rd Prize Rs.3500/-
06460 36820 38962 44209 44469
66492 69589 71624 97532 97907
4th Prize Rs.200/-
0507 0559 2014 2210 2413 2831 4353
7549 9357 9691
5th Prize Rs.100/-
2603 3052 3154 3437 5205 5311 5393
5602 5876 6426
6th Prize Rs.50/-
0096 1143 2926 5208 6611 8101 9425
0175 1266 3084 5402 6691 8377 9573
0247 1421 3249 5437 6710 8462 9612
0432 1516 3378 5478 6813 8535 9617
0466 1518 3465 5558 7364 8744 9698
0499 1576 3789 5685 7383 8823 9715
0563 1593 3877 5719 7553 8832 9733
0576 1606 3938 5922 7557 9057 9857
0595 1926 4197 5995 7623 9101 9860
0651 1957 4276 6013 7627 9137 9956
0668 2064 4608 6155 7677 9146
0771 2398 4976 6192 7760 9288
1053 2554 5102 6197 7917 9323
1080 2563 5125 6400 7961 9411
1133 2844 5160 6414 7974 9423

DAY - DEER SERIES Dr No:154
1st Prize Rs.100000/- 388927
2nd Prize Rs.7000/- 55578
3rd Prize Rs.3500/-
15252 15453 25841 75981 79597
79834 79895 83446 85001 94856
4th Prize Rs.200/-
0574 1149 1298 2799 4161 6329 7140
7891 8598 9599
5th Prize Rs.100/-
0724 0728 1345 1704 2153 3100 4952
6103 6608 8045
6th Prize Rs.50/-
0039 1256 3030 5061 6556 7293 8615
0133 1358 3110 5216 6625 7307 8734
0183 1526 3157 5382 6674 7309 9164
0193 1664 3216 5467 6686 7310 9242
0289 1774 3297 5527 6718 7449 9619
0332 1927 3366 5680 6746 7463 9656
0493 1991 3402 5826 6750 7467 9710
0596 2011 3784 6072 6874 7546 9782
0606 2031 3918 6171 6931 7551 9804
0637 2168 4012 6330 6977 8044 9937
0796 2341 4483 6377 6998 8076
0879 2397 4594 6506 7083 8205
0958 2441 4794 6541 7091 8303
1055 2689 4820 6547 7159 8471
1216 2762 4937 6549 7171 8516

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:01/10/22

DAY - THANGAM SERIES Dr No:154
1st Prize Rs.100000/- 274563
2nd Prize Rs.7000/- 46607
3rd Prize Rs.3500/-
06084 06327 18800 45102 51138
52937 72603 83903 92107 99250
4th Prize Rs.200/-
0745 5820 5873 5990 5994 6562 7640
7762 8502 9668
5th Prize Rs.100/-
0332 0805 3939 4512 5212 5298 7484
7644 8567 9231
6th Prize Rs.50/-
0269 1257 3111 5072 6758 7933 9091
0285 1291 3192 5225 6779 8142 9195
0317 1397 3322 5426 6922 8220 9229
0322 1419 3386 5544 7202 8261 9234
0385 1439 3393 5787 7238 8269 9407
0410 1605 3483 5809 7310 8444 9755
0642 1808 3490 5936 7335 8616 9772
0675 2051 3496 5941 7425 8648 9815
0859 2089 3843 5947 7478 8728 9843
0892 2421 3902 5973 7497 8733 9888
0924 2454 3917 5995 7582 8891
0958 2638 3978 6024 7676 8914
1061 2800 4603 6395 7744 8937
1185 2837 4997 6451 7825 9056
1244 3064 5057 6757 7901 9060

DAY - VAIRAM SERIES Dr No:13
1st Prize Rs.50000/- 685392
2nd Prize Rs.7000/- 72250
3rd Prize Rs.3500/-
00312 10986 41009 50800 54652
63515 64621 65975 66708 99088
4th Prize Rs.200/-
0227 2379 2493 3292 3758 4984 6277
7574 8452 8728
5th Prize Rs.100/-
0087 1037 2477 2695 4220 5551 5636
6070 8494 8793
6th Prize Rs.50/-
0239 2295 2948 4346 6045 7042 8867
0406 2321 3323 4382 6054 7109 8913
0451 2453 3379 4455 6067 7268 9150
0481 2506 3462 4459 6098 7297 9170
0534 2559 3607 4528 6107 7318 9213
0717 2579 3646 4794 6342 7494 9589
0720 2600 3812 4859 6351 7593 9591
0755 2639 3830 4873 6355 7806 9680
1305 2670 3836 4901 6458 7866 9694
1353 2701 3918 5042 6646 7907 9749
1396 2721 3940 5083 6840 8047
1439 2834 3985 5111 6896 8166
1746 2859 4003 5313 6899 8218
1759 2872 4173 5680 6972 8270
2252 2915 4231 5947 7029 8384

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:01/10/22

DAY - NALLANERAM SERIES Dr No:154
1st Prize Rs.50000/- 533844
2nd Prize Rs.7000/- 80610
3rd Prize Rs.3500/-
08377 15393 20348 27698 45609
57550 59173 76340 79578 93406
4th Prize Rs.200/-
0486 1371 1589 2191 2209 4737 6117
7363 8358 8465
5th Prize Rs.100/-
0268 1537 3302 4564 5020 5066 6062
7062 7499 8403
6th Prize Rs.50/-
0119 1290 2533 3618 5496 7207 8516
0295 1365 2614 3719 5610 7211 8571
0417 1449 2751 3884 5648 7267 8911
0471 1455 2752 3905 5671 7379 9297
0577 1514 2818 4092 5693 7473 9347
0606 1581 2878 4382 5715 7595 9570
0675 1604 2908 4626 5854 7657 9783
0743 1638 3003 4639 5886 7738 9807
0745 1722 3033 4681 6160 7897 9854
0841 1788 3072 4710 6346 7913 9957
0938 1945 3077 4921 6413 7941
0986 1946 3111 5007 6424 8262
1086 1997 3194 5368 6443 8382
1090 2059 3198 5432 6891 8425
1246 2319 3391 5465 6958 8488

DAY - MANI SERIES Dr No:13
1st Prize Rs.50000/- 884523
2nd Prize Rs.7000/- 99968
3rd Prize Rs.3500/-
28090 30366 35027 35889 45748
46967 51107 52249 52471 91028
4th Prize Rs.200/-
0064 0784 1700 2388 4264 4816 6933
7288 7575 7977
5th Prize Rs.100/-
2278 4136 4352 4950 4990 5466 5837
7387 8621 9489
6th Prize Rs.50/-
0049 1552 2720 4202 5193 7228 9299
0103 1828 2772 4203 5364 7688 9339
0208 1885 2849 4246 5476 7696 9366
0280 2016 2881 4319 5538 7752 9410
0330 2077 3000 4356 5591 7817 9467
0392 2163 3095 4367 5644 7876 9546
0430 2227 3254 4474 5679 8012 9582
0461 2281 3274 4484 6067 8077 9642
0862 2336 3473 4498 6228 8206 9701
1202 2382 3491 4700 6340 8266 9785
1217 2511 3669 4808 6358 8366
1334 2515 3731 4914 6462 8741
1521 2623 3820 5009 6693 8897
1533 2676 4019 5031 6854 9022
1534 2696 4119 5181 7067 9127

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:01/10/22

DAY - KUMARAN SERIES Dr No:154
1st Prize Rs.50000/- 723440
2nd Prize Rs.7000/- 37248
3rd Prize Rs.3500/-
25254 33298 39629 51814 53238
61507 70177 74590 86789 94860
4th Prize Rs.200/-
2151 3251 3651 3790 5223 6999 8893
9065 9587 9972
5th Prize Rs.100/-
1730 1922 2009 2560 2709 3419 5674
7003 7277 8180
6th Prize Rs.50/-
0003 1116 2372 3915 5325 6644 8335
0004 1148 2440 4124 5342 6681 8340
0032 1350 2564 4141 5504 6703 8400
0058 1353 2737 4213 5521 6965 8416
0196 1419 2915 4320 5570 7186 8620
0240 1523 2984 4350 5587 7261 8641
0259 1599 3098 4695 5641 7387 8672
0276 1829 3134 4817 5757 7397 8789
0353 1885 3210 5058 5831 7408 9742
0508 2003 3211 5087 5995 7435 9775
0569 2130 3252 5110 6061 7495
0693 2228 3381 5180 6109 7520
0725 2231 3527 5202 6141 7637
0986 2291 3737 5277 6194 7822
1014 2368 3909 5304 6595 7829

DAY - VISHNU SERIES Dr No:154
1st Prize Rs.50000/- 237635
2nd Prize Rs.7000/- 76294
3rd Prize Rs.3500/-
03101 14862 22823 58890 63427
76172 88469 89619 91915 95758
4th Prize Rs.200/-
0666 1138 2145 2187 3489 6051 6829
7099 7387 8800
5th Prize Rs.100/-
1490 2767 2950 3308 3504 4658 7740
8156 8589 9992
6th Prize Rs.50/-
0173 1927 2696 3781 5418 7217 8909
0370 1930 2850 3798 5455 7329 8941
0386 1941 2903 3851 5481 7368 9064
0618 2063 2931 4156 5666 7454 9252
0770 2087 2989 4193 5778 7599 9340
1053 2210 3047 4320 5786 7806 9384
1072 2294 3132 4648 5848 7939 9427
1121 2330 3151 4681 6010 7963 9588
1335 2406 3179 4768 6039 7991 9930
1371 2431 3256 4812 6147 8069 9948
1518 2449 3269 4931 6229 8224
1612 2507 3459 4978 6354 8253
1766 2532 3466 5179 6438 8308
1834 2652 3590 5354 6783 8402
1908 2663 3713 5395 6985 8685

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:01/10/22

SWARNALAXMI SERIES Dr No:154
1st Prize Rs.50000/- 449615
2nd Prize Rs.7000/- 51647
3rd Prize Rs.3500/-
16787 27274 27843 38930 49119
51301 62729 73327 84548 95396
4th Prize Rs.200/-
0052 1924 2146 2184 3526 6759 7011
7074 7646 9671
5th Prize Rs.100/-
2631 2808 3524 3728 4903 5407 5754
7586 8941 9292
6th Prize Rs.50/-
0025 1359 2603 4149 5465 7092 9182
0055 1446 2755 4277 5778 7143 9255
0210 1510 2768 4380 5854 7618 9273
0236 1557 2994 4414 5874 7723 9361
0325 1578 3160 4503 5961 7763 9500
0362 1594 3308 4581 6075 8286 9511
0456 1633 3446 4694 6248 8341 9518
0501 1839 3483 4771 6540 8495 9722
0520 1995 3629 4820 6601 8526 9734
0526 2199 3772 4934 6727 8530 9959
0582 2291 3793 5115 6743 8536
0594 2365 3859 5265 6917 8734
0780 2512 3993 5326 7006 8782
0903 2536 4044 5430 7066 9029
1281 2582 4104 5464 7078 9071

DAY - LION SERIES Dr No:13
1st Prize Rs.50000/- 315958
2nd Prize Rs.7000/- 26838
3rd Prize Rs.3500/-
15152 26338 37685 48505 59908
61406 72434 83409 83968 94561
4th Prize Rs.200/-
0063 0264 1808 6505 6890 7019 8221
8367 9379 9795
5th Prize Rs.100/-
2031 2507 4754 5804 6358 7134 7382
8940 9075 9959
6th Prize Rs.50/-
0050 1310 3465 4962 6824 7966 9440
0051 1379 3551 5066 6909 7967 9472
0130 1785 3626 5309 6939 8206 9590
0318 1799 3829 5402 6953 8494 9660
0459 1800 3930 5655 7103 8618 9729
0565 1836 3978 5778 7161 8757 9751
0618 2024 4061 6010 7290 8777 9800
0693 2467 4063 6346 7309 8882 9826
0699 2634 4289 6397 7335 8906 9935
0810 2838 4355 6414 7514 9007 9954
0848 2845 4392 6455 7592 9119
0921 2953 4521 6563 7644 9147
1094 3276 4538 6665 7694 9185
1231 3339 4576 6780 7843 9199
1294 3378 4644 6809 7869 9235



శనివారం విజయవాడ కనకదుర్గమమ ఆలయ ఇఒకు ప్రసాదం అందజేస్తున్న చినజీయర్ స్వామి

# సిఎం పట్టు వస్త్రాలు

≫ కృతకృత్యులయ్యారు.

**నేడు సిఎం పట్టువస్త్రాలు:**

మూలా నక్షత్రం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుర్గమ్మకు ఆదివారం పట్టువస్త్రాలను సమర్పిస్తారు. ఈ మేరకు అధికారులు భద్రతా చర్యలను కట్టు దిట్టం చేశారు. మూలా నక్షత్రం రోజున సిఎం మధ్యాహ్నం 3 గంటలకు రానున్నారు. ఆ మేరకు ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. సిఎం పర్సనల్ సెక్యూరిటీ సిబ్బంది ట్రయల్ రన్‌ను శనివారం నిర్వహించారు. ఏర్పాట్లపై పలు సూచనలను అధికారులకు జారీ చేశారు. ఆమేరకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**కనకమహాలక్ష్మి దేవి, చినజీయర్ స్వామి సారె సమర్పణ:**

శనివారం శ్రీ మహాలక్ష్మి దేవిగా కొలువైన బెజవాడ దుర్గమ్మకు విశాఖపట్న వాసుల ఇలవేలుపు కనక మహాలక్ష్మి అమ్మవారు పట్టుసారెను సమర్పించారు. అలాగే చినజీయర్ స్వామివారు కూడా దుర్గమ్మకు శనివారం పట్టువస్త్రాలనుసమర్పించారు. పట్టువస్త్రాలను తీసుకువచ్చిన విశాఖ కనకమహాలక్ష్మి దేవాలయ చైర్మన్, ఇఒలకు దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ డి భ్రమరాంబ స్వాగతం పలికి సారెను స్వీకరించి దుర్గమ్మకు సమర్పించారు. వాటిని వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కనకమహాలక్ష్మి దేవస్థానం ఇఒ శిరీష, చైర్మన్ సింహాచలంలకు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రాలతో పాటు వేదాశీర్వచనాలు అందజేశారు. అలాగే తాడేపల్లిలోని విజయకీలాద్రి తరపున దుర్గమ్మకు సారె సమర్పించిన చినజీయర్ స్వామివారికి వేదపండితులతో కలిసి ఇఒ స్వాగతించారు. అనంతరం స్వామివారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటుచేశారు. దర్శనానంతరం చిన్న జీయర్ స్వామివారు మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామివారికి తోబుట్టువైన దుర్గమ్మకు సారె సమర్పించడం విజయకీలాద్రి ఆచారంగా వస్తోందన్నారు. దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

**దుర్గమ్మ సేవలో విఐపిలు:**

దుర్గమ్మను రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు, గృహనిర్మాణమంత్రి జోగి రమేష్, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సమీర్ శర్మలు శనివారం దర్శించుకున్నారు.

**భక్తులకు నిరంతర సేవలందిస్తున్న సేవకులు :**

దుర్గమ్మ దర్శనానికి వచ్చే దివ్యాంగులకు, వృద్దులకు బస్సు దిగిన ప్రదేశము నుండి వీల్‌చైర్‌లో ఎక్కించుకొని దర్శనము చేయించి, తిరిగి బస్సు ఎక్కిస్తున్న వాలంటీర్ల సేవలో పలు విభాగాలు సేవలందిస్తున్నాయి. ఆలయ అధికారులు పలు శాఖలను సమన్వయం చేసుకుంటూ నిర్విరామంగా భక్తులకు సేవలందిస్తున్నారు. భక్తులకు వాహన సౌకర్యం, కుంకుమ, పూలు, అలంకరణ వగైరా సేవలలో గుర్తింపు గురించి ఆలోచించకుండా దాతలు అధిక సంఖ్యలో పాలుపంచుకుంటున్నారు.

**5వరోజు ఆలయ ఆదాయం:**

దసరా నవరాత్రుల్లో అయిదవ రోజు శుక్రవారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం రోజు వివిధ సేవల టికెట్‌లు కొనుగోలు, ప్రసాదాలు అమ్మకాల ద్వారారూ.43,86,090/-లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**దుర్గమ్మ ఆలయానికి తాత్కాలికంగా ఇరిగేషన్ స్థలం:**

బెజవాడ దుర్గమ్మ ఆలయానికి తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం జలవనరుల శాఖకు చెందిన నాలుగున్న రెకరాల స్థలాన్ని తాత్కాలికంగా వినియోగించుకోడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు వీటికి అనుమతించడం ముదావహమన్నారు. ఈ స్థలంలో కేశఖండనశాల, తాత్కాలిక క్లోక్‌రూం,తదితర సౌకర్యాలకోసం వినియోగిస్తామన్నారు. భక్తులకు 45 నిముషాల్లోనే దుర్గమ్మ దర్శనం అవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

## వారం - వర్జ్యం

**2-10-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, కార్తి హస్త
సప్తమి సా.05-59; మూల రా.2-05
వర్జ్యం రా.12-35 ల 02-05
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్మహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. నూతన వాహన యోగం.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలు. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**సింహం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.ముఖ్యమైన పనులు వాయిదా.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. చిరు వ్యాపారులకు లాభదాయకం. ధన లాభం.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాలకు హాజరవుతారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది. ధన లాభం.

**మకరం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుండండి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**మీనం:** నూతన వాహనం కొనుగోలు. ఉద్యోగులకు పనిఒత్తిడి అధికమవుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

02-10Pg3exHMNWJQEV:Layout 1 10/2/22 12:41 AM Page 1



# 'గరుడ'సేవకు అసాధారణ రద్దీ!



గరుడసేవకు కొన్నిగంటల ముందే నిండిన మాఢవీధులు

## ఉదయం 11గంటలకే నిండిన గ్యాలరీలు

## సౌకర్యాలు సంతృప్తికరం అయినా తప్పని తిప్పలు

**తిరుమల, అక్టోబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు...ఆపై పెరటాసి మాసం శనివారం కావడంతోబాటు గోవిందుని సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు రాత్రి గరుడసేవ జరగడంతో ఉదయం 11గంటలకే తిరుమల మాఢవీధులు భక్తులతో నిండిపోయాయి. గరుడ సేవ రద్దీ ముందుగానే ఊహించిన టిటిడి అధికారులు ఆ దిశగా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేపట్టారు. మాఢవీధుల్లోకి భక్తులు చేరుకునేలా ప్రవేశ మార్గాలగేట్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటుచేయడం, ప్రసారసాధనాల ద్వారా ప్రకటించడంజరిగినా అనూహ్యంగావచ్చిన భక్తుల సంఖ్యతో మాఢవీధులు పూర్తిగా నిండిపోయాయి. బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడవాహనసేవ వీక్షణకు ఆంధ్రప్రదేశ్ నుంచే గాక తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రల నుంచి భారీగా భక్తులు రావడంతో తిరుమలకొండలు భక్తజనసందోహంగా మారింది. శనివారం మధ్యాహ్నం 12గంటలకు మాఢ వీధుల్లోని గ్యాలరీల్లో 2లక్షల మంది భక్తులు నిండిపోయారు. వెలుపల ఉన్న భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడానికి పోలీసులతో రాంభగీచా విశ్రాంతి గృహాలు, లేపాక్షి కూడలి, వరాహ స్వామి గేట్, పడమరమాఢవీధి గేట్‌ల వద్ద వాగ్వాదానికి దిగారు. గ్యాలరీలు నిండిపోవడంతో ఎక్కడ భక్తులను అక్కడే నిలువరించారు. దాదాపు 70వేలమందివరకు భక్తులు తిరుమలలోనే పలు చోట్ల వెలుపల వేచివున్నారు. శనివారం మధ్యాహ్నం 3గంటల సమయంలో ఏకంగా గ్యాలరీలను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి,ఇఓ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి మాఢవీధుల్లో వేచివున్న భక్తులను పలకరించి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు.ఆనవాయితీ ప్రకారం శనివారం ఉదయమే గరుడసేవకు ముందు వరుణుడు పలకరించాడు. చిరుజల్లులు కురిసినా భక్తులు గ్యాలరీలను వీడలేదు.

గరుడసేవరోజు తిరుమలకు పూర్తిగా ద్విచక్రవాహనాలను నిషేధించిన టిటిడి ,పోలీసు అధికారులు మధ్యాహ్నం 1గంటకే నాలుగుచక్రాల వాహనాలను కూడా అలిపిరి వద్ద ఆపివేశారు. తిరుమలలో 38ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయం 12వేల వాహనాలకు మాత్రమే సరిపోయింది. ఆ తరువాతవచ్చే వాహనాలకు తిరుపతి జిల్లా పోలీసులు వాహనాల పార్కింగ్ పాసులు జారీచేసినా తిరుమలకు అనుమతించలేదు. దీంతో సుదూర ప్రాంతాల నుంచేగాక తిరుపతి పరిసరాల్లోని భక్తులుకూడా తమతమ వాహనాలను అలిపిరిలోనే ఆపివేసి ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి తిరుమలకు చేరుకోవాల్సి వచ్చింది. కాగా శనివారం మధ్యాహ్నం 1గంటతరువాత భక్తులను మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి అనుమతించలేదు. గేట్లు మూసేయడంతో భక్తులు అసహనం, నిరసన తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు తిరుమలలో ఆలయ తూర్పుమాఢవీధి, దక్షిణ మాఢ, ఉత్తరపడమర వీధుల్లో గ్యాలరీలు పూర్తిగా నిండిపోయాయి.గ్యాలరీల్లోని భక్తులకు 1600మంది శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, తాగునీరు, టీ,మజ్జిగ పంపిణీచేశారు. తిరుమలలో పలుప్రాంతాల్లో భక్తులకు వీలుగా జర్మన్ షెడ్లు ఏర్పాటుచేసి ఎల్ఇడి స్క్రీన్ల ద్వారా గరుడసేవ వీక్షించేలా వసతులు కల్పించారు. ఈ ఏడాది అదనంగా మరో 50వేలమంది భక్తులకు ఆలయం ఎదురుగా వున్న గ్యాలరీల్లో, తూర్పు మాఢవీధి గ్యాలరీల్లోనికి భక్తులను రాత్రి 9గంటల తరువాత అనుమతించి వాహనసేవ వీక్షించేలా పోలీసులు చక్కగా సేవలందించారు.



## స్కందమాత అలంకారంలో జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 1, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శనివారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో వెలసిన అమ్మవారికి జ్ఞాన ప్రసూనాంబ దేవిని స్కంధమాత అలంకారం నిర్వహించారు. ఈ అలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకునేటట్లు తీర్చి దిద్దారు. ఇక్కడ వెలసిన దేవేరి శివయ్యకొసం తపస్సు చేసి జ్ఞానాన్ని పొందిందికాబట్టి జ్ఞాన ప్రసూనాంబగా వెలసి భక్తుల మనోరథాన్ని తీర్చుతున్నారు. ఆలయంలోనే కాకుండా అనుబంధంగా కూడా పలు ఆలయాలు వెలసి ఉన్నాయి. ఇక్కడ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు.

పోటీలు పడి అలం కారాలు జరుపుతున్నారు. ఆలలయానికి అను బంధంగా ముత్యాలమ్మ ఆలయం ఏడు గంగమ్మల ఆలయం అలాగే కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయాలు ఉన్నాయి. పూర్వ కాలంనుంచి దసరా ఉత్సవాలంటే కనకాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయమే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు గుర్తింపు.ఇక్కడ 9రోజులపాటు ఉత్సవాలను నిర్వహిం చటం ఆనవాయితి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నియమించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అనుబంధంగా ఉన్న ఆలయా లకు మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నారు. సాధారణంగా 12 సంవత్సరాలకొక మారు నిర్వహించాల్సిన మహాకుంభాభిషేకాలు శాస్త్ర ప్రకారం నిర్వహించటం లేదు. ఈ దుస్థితిని గుర్తించిన ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతి ఆలయానికి మహాకుంభాభిషేకం నిర్వహించాలని నిర్ణయించి కనకాచలంపై వెలసిన ఆలయానికి కుంబాభిషేకం నిర్వహించారు.ఇక్కడ నవరాత్రి ఉత్సవాలసందర్భంగా మహిళల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసారు. ఉత్సవాలకు భారీ ఎత్తున మహిళలు హాజరై మొక్కులు తీర్చుకుంటున్నారు.

ఇక ముత్యాలమ్మగుడి వీధిలని ముత్యాలమ్మ ఆలయంలోనూ, ఏడుగంగమ్మలు వెలసిన ఆలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తు న్నారు. కాగా దక్షిణ కాళిమాత ఆలయం, పానగల్ లోని పొన్నాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహా లకు విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు. శని వారం జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, ముత్యా లమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయం అమ్మవారి విగ్రహాలకు కాత్యాయిని అలంకారం నిర్వహించారు.



## గోవిందుని సేవలో తమిళనాడు సిజె జస్టిస్ రాజ

**తిరుమల, అక్టోబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టి.రాజ దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభం మొక్కారు. శ్రీనివాసుడిని దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఓ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు.

## ఐదేళ్ల పసిపిల్లను పోలీసులు బెదరిస్తారా?

### చింతకాయల విజయ్ ఇంట్లో పోలీసుల తీరుపై చంద్రబాబు మండిపాటు

**మంగళగిరి, అక్టోబరు 1, ప్రభాతవార్త :** మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడి తనయుడు,టిడిపి యువనేత చింతకాయల విజయ్ ఇంట్లోకి దోపిడీ దొంగల్లా పోలీసులు చొరబడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్న అని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయ్ ఇంట్లో చిన్నపిల్లలను,పనివాళ్లను భయభ్రాంతులను చేసేలా సిఐడి పోలీసులు వ్యవహరించిన తీరు దారణం అన్నారు. ఐదేళ్ల వయస్సున్న పసిపిల్లను పోలీసులతో భయపెట్టే నీచమైన స్థితికి జగన్ రెడ్డి దిగజారాడని విమర్శించారు.సిఐడి పోలీసులు నోటీసులు ఇచ్చేందుకువస్తే,డ్రైవర్‌పై దాడి చేయడం ఎందుకు అని ప్రశ్నించారు. కేసులు, విచారణల పేరుతో పోలీసులను రౌడీల్లా ప్రతిపక్ష నేతలపైకి జగన్‌రెడ్డి ఉసిగొల్పుతున్నాడని మండి పడ్డారు.బీసీ నేత అయ్యన్నపాత్రుడు కుటుంబంపై మొదటి నుంచీ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం గతంలో నర్సీపట్నంలో అయ్యన్న ఇంటిపై ఇలాగే దాడి చేశారని గుర్తు



చేశారు. రాష్ట్రంలో రోజుకో సిఐడి కేసు,వారానికో అరెస్టు తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు మరేమీ చేయడంలేదని ఎద్దేవ చేశారు.ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే ప్రతిపక్షానికి ప్రజాస్వామ్య పద్దతిలో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సిఐడి లాంటి విభాగాన్ని అడ్డుపెట్టుకొని వేధింపులతో పాలన సాగించడం వైసీపీ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని విమర్శించారు.

## ఎపికి 5జి సేవలు విస్తరింపచేయాలి

### ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**విశాఖపట్నం, అక్టోబరు 1 , ప్రభాతవార్త :** ఐటీ, ఎల క్ట్రానిక్ రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌కు 5జి సేవలు విస్తరింప చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌కోరారు. దేశంలో తొలిసారిగా 5జి సేవలను భారత ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన డిజిటల్ ఇండియా కాన్ఫరెన్స్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి మంత్రి అమర్‌నాథ్‌తో పాటు దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ఐటీ శాఖ మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ ఐటి, ఎలక్ట్రానిక్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్ర ప్రదేశ్‌కు 5జిసేవలు అందుబాటులోకివస్తే, ఈ రంగంలో మరింత బలోపేతం అవుతుందని కేంద్రమంత్రికి వివరించారు. దీనిపై కేంద్రమంత్రి సుముఖత వ్యక్తం చేశారని మంత్రి అమర్‌నాథ్ తెలియజేశారు.

## 43 పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తహాశీల్దార్ చాట్ల

**ఎ కొండూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు ఆదేశాల మేరకు తిరువూరు నియోజకవర్గం లోని ఎ కొండూరు మండలం ఉన్న 43 ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మండల తహాశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. 243 పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను ఇంకా ఇతర సదుపాయాలను తహాశీల్దార్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. అసెంబ్లీకి ముందస్తు ఎన్నికల ఊహాగానాలమేరకు రెవిన్యూ అధికారులు పోలింగ్ సందర్శన, సదుపాయాల కల్పనకు కసరత్తు చేస్తున్నట్లు ఆయా పార్టీల నాయకులు భావిస్తున్నారు. తహాశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు వెంట మాధవరం విఆర్వో గవ్వలపల్లి రవికుమారి పాల్గొన్నారు.

## మూల నక్షత్రం సందర్భంగా బెజవాడలో ట్రాఫిక్ మళ్లింపులు

**విజయవాడ క్రైం,అక్టోబరు 1,ప్రభాతవార్త:** మూల నక్షత్రం సందర్భంగా 1వ తేదీ రాత్రి 11 గంటల నుండి ఆదివారం రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్‌ను మళ్లించనున్నట్లు విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు.

**ఇరువైపుల ట్రాఫిక్ మళ్ళింపులు:**

1. గద్దబొమ్మ,కెఆర్ మార్కెట్,కనకదుర్గా ఫ్లై ఓవర్ మీదుగా హైదరాబాద్ వైపువెళ్లే సిటీ, ఆర్టీసి బస్సులను పండిట్ నెహ్రూ బస్టాండు నుండి-పిసిఆర్- చల్లపల్లి బంగ్లా-ఏలూరు లాకులు-బిఆర్టీఎస్ రోడ్-బుడమేరు వంతెన- పైపుల రోడ్-వైవిరావు ఎస్టేట్-సివిఆర్ ఫ్లై ఓవర్-సితార-గొల్లపూడి వై జంక్షన్ మీదుగా ఇబ్రహీంపట్నం వైపుకు మళ్ళిసా_మని పేర్కొన్నారు.పియన్‌బియస్ సిటీ బస్టాండు నుండి లోబ్రిడ్జి వైపుకు ఆర్టీసి బస్సులు అనుమ తించబడవని ఆయన స్పష్టం చేశారు.
2. ప్రకాశం బ్యారేజి మీదుగటా తాడేపల్లి, మంగళగిరి వైపు వెళ్లేవాహనాలు కనక దుర్గమ్మ వారధి వైపుగా వెళ్లాలని తెలిపారు.
3. భవానీపురం వైపు నుండి నగరంలోకి వచ్చే కార్లు,ఆటోలు,ద్విచక్ర వాహనాలు కుమ్మరిపాలెం- సితార-కబేళా-సివిఆర్ ఫ్లై ఓవర్-మిల్క్ ప్రాజెక్ట్‌త-చిట్టినగర్-విజిచౌక్-పంజా సెంటర్- పండిట్ నెహ్రూ రోడ్- లోబ్రిడ్జి ద్వారా నగరంలోకి అనుమతిస్తామని పేర్కొన్నారు.
4. పిసిఆర్ వైపు నుండి భవానీపురం వైపు వెళ్ళే కార్లు,ద్విచక్ర వాహనాలులోబ్రిడ్జి-కెఆర్ మార్కెట్- బిఆర్‌పి రోడ్-పంజా సెంటర్-విజి చౌక్ చిట్టినగర్- సొరంగం- సితార-గొల్లపూడి బైపాస్ మీదుగా వెళ్లాలని తెలిపారు.

1.10.2022 రాత్రి 11 గంటల నుండి 2.10.22 రాత్రి 11 గంటల వరకు తాడేపల్లి వైపు నుండి ప్రకాశం బ్యారేజి మీదకు,సీతమ్మ వారి పాదాల వైపు నుండి ప్రకాశం బ్యారేజి-పిఎస్ఆర్ విగ్రహం-ఘాట్ రోడ్-కుమ్మరిపాలెం వరకు,కనకదుర్గా ఫ్లై ఓవర్ మీదుగా ఎటువంటి వాహనాలను అనుమతించమని పేర్కొన్నారు.

హైదరాబాద్ నుండి విశాఖపట్నం,విశాఖ నుండి హైదరాబాద్ వైపుకు భారీ,మధ్యతరహా రవాణా వాహనాల రాకపోకల మళ్లింపులు:

- ఇబ్రహీంపట్నం వద్ద నుండి జి.కొండూరు-మైలవరం-నూజివీడు-హనుమాన్‌జంక్షన్ వైపుకు ఇరువైపులా మళ్ళించబడతాయి.

విశాఖపట్నం నుండి చెన్నై,చెన్నై నుండి విశాఖపట్నం వైపుకు భారీ,మధ్యతరహా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

- హనుమాన్‌జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ-పామర్రు-అవనిగడ్డ-రేపల్లె-బాపట్ల-చీరాల-త్రోవగుంట-ఒంగోలు జిల్లా మీదుగా ఇరు వైపులా మళ్ళించబడతాయి.

గుంటూరు నుండి విశాఖపట్నం,విశాఖపట్నం నుండి గుంటూరు వైపుకు భారీ,మధ్య తరహా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

- గుంటూరు నుండి విశాఖపట్నం వెళ్లే వాహనాలను బుడంపాడువద్ద తెనాలి, వేమూరు, కొల్లూరు,వెల్లటూరు జంక్షన్,పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ, పామర్రు-గుడివాడ- హనుమాన్‌జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపుకు ఇరువైపులా మళ్ళించబడతాయని స్పష్టం చేశారు.
- చెన్నై నుండి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, నార్కెట్ పల్లి మీదుగా ఇరువైపులా హైదరాబాద్ మళ్ళించ బడతాయన్నారు.

దర్శనానికి వచ్చే భక్తులు తమ వాహనాలను నిర్ధేశించబడిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్క్ చేయాలని, వారి వాహనాలను ఇతర ప్రాంతాలలో పార్క్‌చేసి భక్తుల రాకపోకలకు అంతరాయం కల్గించవద్దని విజ్ఞప్తి చేశారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,అక్టోబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలకు చేరుకున్న భక్తులకు లేదనకుండా అక్షయపాత్రలా అన్నప్రసాదాలు అందిస్తున్న ట్రస్ట్‌కు దాతలు భారీగా విరాళాలందిస్తున్నారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం విజయవాడకు చెందిన నందినిఫార్మా అధినేత జక్కా సీతారామాంజనేయులు 10లక్షల రూపాయలు చెక్కును శనివారం ఉదయం ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో వైవి సుబ్బారెడ్డికి దాత అందజేశారు. దాత కుటుంబసభ్యులను ఛైర్మన్ సుబ్బారెడ్డి అభినందించారు.

## మరో ఏడాది పాటు రాష్ట్రంలో మద్యం పాలసీ కొనసాగింపు

**విజయవాడ, అక్టోబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రస్తుతం అమలులో ఉన్న మద్యం పాలసీని యథాతథంగా మరో ఏడాది పాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.వాస్తవానికి సెప్టెంబరు 30తో అమలులో ఉన్న మద్యం పాలసీ ముగిసిపోయింది.శనివారం నుంచి ఈ పాలసీ కొనసాగింపు చేస్తూ రాష్ట్ర అబ్కారీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ ఉత్తర్వులు జారీ చేసారు,2023 సెప్టెంబరు30 వరకు ఈ పాలసీ కొనసాగుతుంది.రాష్ట్రంలో మూడేళ్ల కితమే ప్రభుత్వం దశలవారి మద్యనిషేద కార్యక్రమంలో భాగంగా బెల్టు షాపులను తొలిగించింది.వీటిని తిరిగి తెరవకుండా అణచివేసింది.మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యాపారులు నిర్వహించకుండా చర్యలు తీసుకుంది.

ప్రభుత్వమే స్వయంగా 2,934 మద్యం దుకాణాలను ప్రభుత్వమే నూతన మద్యం పాలసీని అనుసరించి నిర్వహిస్తోంది.మద్యం ధరలను పెంచి విక్రయిస్తోంది.దీని వలన మద్యం అమ్మకాలు గణనీయంగా తగ్గినట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఈ ఏడాది కుడా గత ఏడాది మాదిరిగానే మద్యం పాలసీని కొనసాగిస్తోంది. ప్రభుత్వం మద్యం దుకాణాల సంఖ్యను తగ్గిస్తోందని కొందరు భావించినప్పటికిని అది జరుగలేదు.

## రాష్ట్రంలో పలువురు ఐఎఎస్‌లు బదలీ

**విజయవాడ,అక్టోబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐపిఎస్‌లను ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యత రీత్యా బదిలీ చేసింది.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ ఉత్తర్వులు జారీ చేసారు.సెర్ప్ సీఈవోగా ఉన్న ఇంతియాజ్‌ను బదిలీ చేసింది.ఆయనను మరో కీలకమైన బాధ్యతను అప్పగించింది, రాష్ట్ర అదనపు సీసీఎల్ఏ కం సెక్రటరీగా నియమించింది. సెర్ప్ సీఈవోగా ఎం.గౌతమిని నియమించింది. ఈ రంగంలో కొన్ని సంస్కరణలను తీసుకుని వస్తున్న క్రమంలో గౌతమికి ప్రభుత్వం ఈ బాధ్యతను అప్పగించిందంటున్నారు.ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండీగా ఎ.బాబు బదిలీ అయ్యారు.

## 'ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తి ఉండాలి'



క్రీడాకారులతో పరిచయం చేసుకుంటున్న ఎస్‌సివి నాయుడు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 1 ప్రభాతవార్త:** గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క క్రీడాకారునిలో 'క్రీడాస్ఫూర్తి' ఉండాలని మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణలో శనివారం పోటీలు ప్రారంభానికి ఆయన ముఖ్యఅతిదిగా విచ్చేసారు.ఈ సందర్భంగా 13జిల్లాల క్రీడాకారులతో ఆయన పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 13 సంవత్సరాలతరువాత శ్రీకాళహస్తికి ఇంటర్‌డిస్ట్రిక్ట్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించటం గర్వకారణమన్నారు. కళాకారులు,క్రీడాకారులకు నిలయమైన శ్రీకాళహస్తిలో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో టెన్నిస్‌పోటీలు నిర్వహించిన ఘనత ఉందన్నారు. అంతేకాక బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారులను తయారుచేయటంలో జిల్లాలో శ్రీకాళహస్తి ముందంజలో ఉందన్నారు. మూడు రోజుల పాటు ఇక్కడ జరుగుతున్న బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు 500మందిక్రీడాకారులు హాజరు కావటం శ్రీకాళహస్తికే గర్వకారణమన్నారు. ఇలాంటి పోటీలనుప్రోత్సహించి క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీయటానికి కృషి చేయటం అభినందనీయం అన్నారు. ఇందుకు బాల్‌బ్యాడ్మింటన్ జిల్లా అసోసియేషన్‌ను అభినందించారు. ఇక ఇక్కడకు వచ్చిన క్రీడాకారులకు సదుపాయాలు కల్పించటంలో చొరవ చూపటం పోటీల నిర్వహణకు ప్రజాప్రతినిధి సహకరించటం వచ్చిన వారికి చక్కటి ఏర్పాట్లు చేయటంను స్థానిక నిర్వాహకుల్ని అభినందించారు. గతంలో కూడా ఇక్కడ పోటీలు నిర్వహించారని అయితే అప్పటికి ఇప్పటికి పోటీల్లో ఎంతో మార్పువచ్చిందని యువ క్రీడాకారులు పోటీతత్వం పెరిగిందన్నారు.

**4 మ్యాచ్‌లు గెలిచిన చిత్తూరుజిల్లా:** రాష్ట్ర స్థాయిలోని 13జిల్లాల క్రీడాకారులతో జరుగుతున్న ఇంటర్‌డిస్ట్రిక్ట్ పోటీలకు సంబంధించి శనివారం మధ్యాహ్నం ఓ వైపు వర్షం కురుస్తున్నా క్రీడాకారులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. సాయంత్రం వరకు జరిగిన పోటీల్లో చిత్తూరు జిల్లా మెన్‌ముందంజలో ఉన్నారు. వారు ఆడిన 5 మ్యాచ్‌లతో 4 మ్యాచ్‌లు గెలిచి చిత్తూరుజిల్లా క్రీడాకారులు ముందంజలో ఉన్నారు. ఇక ఇతర పోటీల వివరాల్ని పరిశీలిస్తే తూర్పు గోదావరిజిల్లా క్రీడాకారుడు కృష్ణ,పశ్చిమ గోదావరి, అనంతపురం,కర్నూలు జిల్లాలపై గెలుపొందినట్లు ప్రకటించారు. కాగా పశ్చిమ గోదావరి జిల్లా క్రీడాకారుడు చిత్తూరు,కర్నూలు జిల్లాలపై గెలుపొందారు. ఇక అనంతపురం జిల్లాకుచెందిన క్రీడాకారుడు పశ్చిమ గోదావరి, చిత్తూరుజిల్లాలపై గెలుపొందారు. చిత్తూరుజిల్లా కర్నూలు జిల్లాపై గెలుపొందారు.

## షార్ కాలనీలలో పసుపుపచ్చ తోరణాలు



**శ్రీహరికోట (తడ), అక్టోబరు 1 ప్రభాతవార్త:** శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో పనిచేసే ఉద్యోగుల కాలనీలు ఈ దసరాకు పచ్చటి తోరణాలతో కనువిందు చేస్తున్నాయి. పసుపుపచ్చ పూలతో అలంకరించిన బతుకమ్మలు సందడి చేస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలతో దసరా వేడుకలను ఈ సారి నిర్వహిస్తున్నారు. రెండేళ్లుగా కొవిడ్ బాధ పీడించిన తర్వాత ఈ సారి దసరా సంబరాలు షార్ కాలనీలలో అంబరాన్ని తాకుతున్నాయి. పులికాట్ నగర్, స్వర్ణముఖి నగర్, పినాకిని నగర్ పేర్లతో వెలసిన ఈ కాలనీలలో సహజంగానే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే తెలంగాణకు చెందిన ఉద్యోగుల కుటుంబాలు ఈసారి ఇక్కడ బతుకమ్మను ఆడుతున్నారు. 9 రోజుల పాటు నవరాత్రుల సందర్భంగా మహిళలు ఉత్సాహంగా కమిటీలుగా ఏర్పడి పండుగ జరుపుకుంటున్నారు. ప్రతి సాయంత్రం పిల్లలు వీరితో జత కలుస్తున్నారు. ఈ ఆటపాటలకు కేవలం తెలంగాణ వారే కాకుండా ఇతర రాష్ట్రాల ఉద్యోగుల కుటుంబాలు కూడా ఆసక్తి చూపుతున్నారు. ఈ కాలనీలలో వీరి ఆటపాటలను స్థానికులు కూడా ఆసక్తిగా భక్తిగా తిలకిస్తున్నారు. రోజుకొకవిధంగా ముందుగానే పండగ పేర్లు పెట్టుకొని తంగేడు పూలు, బంతిపూలతో బతుకమ్మలను అలంకరించి కోలాటాలు, నృత్యాలతో ఆడిపాడటం విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతరిక్ష ప్రయోగాల విజయాలతో పాటు సాంస్కృతిక సంబరాలలోనూ తామేమీ తీసిపోమంటూ ఇక్కడి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు దసరా పండుగను ఈ విధంగా జరుపుకొని ఉత్సాహంతోముందుకు సాగుతున్నారు.

2-10Pg4 :Layout 1 10/2/22 12:06 AM Page 1




దేశంలో నైరుతి రుతుపవనాల కాలంముగిసి, ఈశాన్య రుతుపవనాల సీజన్ ప్రారంభమవుతోంది. జూన్ నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకూ ఈశాన్య రుతుపవనాలు, అక్టోబర్ 1 నుండి డిసెంబరు నెలాఖరు వరకూ ఈశాన్య రుతుపవనాల సీజనుగా లెక్కకడతారు. జూన్ నెలలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలుకొన్ని రాష్ట్రాల్లో అత్యధిక వర్షపాతాన్ని నమోదు చేయగా, మరికొన్ని రాష్ట్రాల్లో దాని ప్రభావంకనిపించలేదు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసి, ఈశాన్య రుతుపవనాల ఆగమన నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, ఒడిశా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి. ఈశాన్య రుతుపవనాల సమయంలో కురిసే భారీ వర్షాల కారణంగా ఏర్పడే వరద ముప్పు సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తమిళనాడు తదితర రాష్ట్రాలు సిద్ధమయ్యాయి. నైరుతి రుతుపవనాల కారణంగా తెలుగురాష్ట్రాల్లో సంతృప్తికరమైన వర్షాలుకురిసి రిజర్వాయర్లు, చెరువులు నీటి కళను సంతరించుకున్నాయి. ఈ సీజన్‌లో దేశంలోని ఉత్తర, ఈశాన్య రాష్ట్రాలు కుంభవృష్టి వర్షాలతో ఉధృతమైన వరదలతో కకావికలం కాగా, లక్షలాది మంది వరదల కారణంగా నిరాశ్రయులయ్యారు. ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజనులో కొన్నిచోట్ల ఎక్కువ, మరికొన్నిచోట్ల తక్కువగాను వర్షాలు కురుస్తూ వాతావరణంలో అనూహ్యమైన మార్పులు సంభవించాయి. తెలుగు రాష్ట్రాల్లో ఈ నైరుతి రుతుపవనాల సీజన్ మొత్తంలో గతంలో ఎన్నడూలేని విధంగా అధికవర్షాలు కురిశాయి. ఈ రెండు రాష్ట్రాల్లో వర్షాలు వ్యవసాయానికి ఊపిరిపోశాయి. అయితే కొన్నిచోట్ల అతిభారీ, కుండపోత వర్షాలతో అన్నదాతల ఆశలపై నీళ్లుచల్లాయి. వరదలు కారణంగా వివిధ ప్రాంతాల్లో పంటలు దెబ్బతిని రైతులు భారీగానష్టాలను చవిచూడాల్సి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో సాధారణంకంటే మించిన వర్షపాతం నమోదు కావడం విశేషం. వీటిలో ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో మాత్రం సాధారణ వర్షపాతం నమోదు కాగా, మిగిలిన 31 జిల్లాల్లో అత్యధిక వర్షపాతం రిక్డాయింది.

# ఆశ, నిరాశల మధ్య నైరుతి నిష్క్రమణం

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్ ఆశ, నిరాశా జనకంగా ముగిసింది. ఈ రుతుపవనాల సమయంలో అంటే జూన్ 1వ తేదీ నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకూ దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో సాధారణం కంటే మించి వర్షాలు కురియగా, మరికొన్ని రాష్ట్రాల్లో లోటు ఏర్పడింది. ప్రధానంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల్లో వ్యవసాయం, దానిపై ప్రత్యక్ష, పరోక్షంగా ఆధారపడిన పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, సేవా రంగాలకు నైరుతి రుతుపవనాలు మంచి ఊపునిచ్చాయి. దేశంలో నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రక్రియ ప్రారంభం కావడంతో ప్రస్తుతం తెలంగాణతోపాటు, దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో గాలి దిశ మారి ఈశాన్య రుతుపవనాల రాక ప్రారంభమైంది. నైరుతి రుతుపవనాల సమయంలో దేశంలో సగటు వర్షపాతం కంటే 7శాతం ఎక్కువగా నమోదైంది. అయితే ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, త్రిపుర, మిజోరం, మణిపూర్ రాష్ట్రాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. వివిధ రాష్ట్రాలతోపాటు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో సాధారణం కంటే మించి అత్యధిక వర్షపాతం నమోదైంది. నైరుతి రుతుపవనాల సమయంలో దేశవ్యాప్తంగా సగటు సాధారణ వర్షపాతం 865 మిల్లీ మీటర్లు కాగా, 7శాతం అధికంగా 921.7 మిల్లీ మీటర్లు నమోదైంది. తెలంగాణలో సాధారణ వర్షపాతం 721.2 మిల్లీకు గాను 52 శాతం అధికంగా 1098 మిల్లీ మీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో 515 మిల్లీ మీటర్లకు 9 శాతం ఎక్కువగా 563.8 మిల్లీ మీటర్లు రికార్డు అయింది. మరోపక్క మణిపూర్ రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 1033 మిల్లీ మీటర్లుకు గాను 47 శాతం లోటుతో 543.2 మిల్లీ మీటర్లు, మిజోరంలో 1617.3 మిల్లీమీటర్లకు 22 శాతం లోటుతో 1264.1 మిల్లీ మీటర్లు, త్రిపురలో 1384.8 మిల్లీ మీటర్లుకు 24 శాతం లోటుతో 1056.7 మిల్లీ మీటర్లు, జార్ఖండ్‌లో 1018.3 మిల్లీ మీటర్లకు 21 శాతం లోటుగా 803.9 మిల్లీ మీటర్లు, బీహార్‌లో 987.9 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను, 31 శాతంలోటు ఏర్పడి 879 మిల్లీ మీటర్ల మేర నమోదైంది. ఈ రుతుపవనాలు సకాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోకి ప్రవేశించడం, అన్ని ప్రాంతాల్లోనూ సమృద్ధిగా వర్షాలు కురియడంతో ఖరీఫ్ పంటల సాగు జోరుగా సాగుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఆర్థిక రంగానికి పెద్ద చోదక శక్తిగా నిలిచాయి. జూన్ నుండి సెప్టెంబర్ నెల వరకూ నాలుగు నెలల పాటు నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో సమృద్ధిగా వర్షాలు కురిపించాయి. రుతుపవనాలకు



అల్పపీడనాలు, ఉపరితల ఆవర్తనాలు జతకలవడంతో ఈ కాలంలో రెండు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడ్డాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తుండగా, ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. ఎండ కాస్తున్న సమయంలో అప్పటికప్పుడు కారుమేఘాలు ఏర్పడి కుంభవృష్టిగా వర్షాలు కురిశాయి. తెలంగాణలో నైరుతి రుతుపవనాల కాలంలో 33 జిల్లాలకు కేవలం 2 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, మిగిలిన 31 జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. రాష్ట్ర సగటు సాధారణ వర్షపాతం 721.2 మిల్లీ మీటర్లు కాగా, 52 శాతం అధికంగా 1098 మిల్లీ మీటర్లు రికార్డయింది. జూన్ నెలలో 129.3 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 150.6 మిల్లీ మీటర్లు, జూలైలో 244.4 మిల్లీ మీటర్లకు 539.9 మిల్లీ మీటర్లు, ఆగస్టులో 219.6 మిల్లీ మీటర్లకు 186.2 మిల్లీ మీటర్లు, సెప్టెంబర్ నెలలో 127 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 180 మిల్లీ మీటర్ల నమోదైంది. రాష్ట్రంలోని నారాయన్‌పేట్, ములుగు, సిద్దిపేట్, సిరిసిల్లా, కరీంనగర్, భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో అత్యధిక వర్షపాతం రికార్డయింది. నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో సాధారణ వర్షపాతం, మిగిలిన జిల్లాలో అధిక వర్షపాతం నమోదైంది. ఈ నైరుతి రుతుపవనాల సీజన్‌లో తెలంగాణలో రికార్డు స్థాయిలో కుంభవృష్టిగా వర్షాలు కురిశాయి. గత 10 ఏళ్లలో సెప్టెంబర్ నెలలో ఎన్నడూ లేనంత అత్యధిక వర్షపాతం నమోదైంది. ఆ నెల 10వ తేదీన ఉదయం 8.30 గంటల నుండి 11వ తేదీ ఉదయం 8.30 గంటల వ్యవధిలో కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లిలో అత్యధికంగా 351 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఇంతకు ముందు అత్యధికంగా 2019 సెప్టెంబర్ 18వ తేదీన నల్లగొండలో 218 మిల్లీ మీటర్లు కురిసింది. తెలంగాణలో 1908 సంవత్సరం నుండి ఇప్పటి వరకూ 24 గంటల వ్యవధిలో అత్యధిక వర్షం ఖమ్మం జిల్లా కోహెడ్‌లో 1996 జూన్ 17వ తేదీన 675 మిల్లీ మీటర్లు, రెండో అత్యధిక రికార్డు 1983 అక్టోబర్ 6న నిజామాబాద్‌లో 355 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది. ఈ నైరుతి రుతుపవనాల కాలంలో భాగ్యనగరం హైదరాబాద్ భారీ వర్షాతో పలుమార్లు జలమయం అయింది. చాలా ప్రాంతాలు కేవలం గంటల వ్యవధిలోనే నీట మునుగుతున్నాయి.

చిన్నపాటి వర్షం వచ్చినా మహానగరంలోని చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోతుంది. మళ్లీ క్లియర్ అవ్వడానికి గంటల సమయం పడుతోంది. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అరగంట వర్షానికే హైదరాబాద్ మహానగరం అల్లాడుతోంది. రోడ్లపైకి వరద, ఇళ్లలోకి బురద చేరడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో జోరు వానలు కురవడంతో రహదారులపైకి వరద నీరు రావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, రహదారుల పైకి, ఇళ్లల్లోకి వరద నీరుచేరడంతో నగర ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా అయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే నైరుతి రుతుపవనాల సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ వర్షపాతం 515మిల్లీ మీటర్లకు గాను 9 శాతం ఎక్కువగా 563.8 మిల్లీ మీటర్లు రికార్డు అయింది. ముఖ్యంగా వైఎస్సార్ జిల్లా, కర్నూలు, విశాఖపట్నం, ప్రకాశం, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సాధారణం కంటే స్వల్ప లోటు ఏర్పడింది. కాగా నైరుతి రుతుపవనాలు తిరోగమనానికి తోడు బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అలాగే కోస్తా నుండి బంగాళాఖాతం మీదుగా ఉత్తర అండమాన్ సముద్రం వరకూ ద్రోణి విస్తరించింది. కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం వీటి ప్రభావంతో తెలంగాణలోని మహబూబ్‌నగర్, సూర్యాపేట్, హైదరాబాద్ వివిధ జిల్లాల్లో భారీగా వర్షాలు పడుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం విచిత్రమైన వాతావరణం నెలకొంది. నైరుతి రుతుపవనాల తిరోగమన సమయంలో కొన్ని చోట్ల వేసవిలా ఎండలు మండిపోతే, కొన్ని ప్రాంతాల్లో పిడుగులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. మొత్తంగా ఈ నైరుతి రుతుపవనాల కాలంలో తెలుగు రాష్ట్రాల్లో ఆశానకంగా వర్షాలు కురిశాయి. ●

---

రాజస్థాన్

# .. కప్పలో తుఫాను

**ఎ.వి.వి ప్రసాద్**

కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎన్నిక పార్టీని కొత్త సంక్షోభంలోకి నెట్టివేయడం చూస్తే, తెలివితేటలున్నవారు ఎక్కువగా ఉన్నా ఎటువంటి సమస్యలు వస్తాయో తేలికగా అర్థమవుతుంది. లేక, లేక ఇంతకాలానికి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నిక ప్రకటించడమేమిటి? అది కొందరి రాజకీయ భవిష్యత్తుకు చివరి వాక్యం కావడమేమిటి? అనిపిస్తుంది. రాజస్థాన్ ముఖ్యమంత్రిగా అశోక్ గెహ్లాట్ తన పనితాను చేసుకువెడుతున్నారు. ఎవరి విషయంలోను అనవసరంగా జోక్యం చేసుకోరనీ, పెద్దమనిషి తరహాలో వ్యవహారిస్తారనీ ఆయనకు మంచిపేరే ఉంది. అంతేగాక గతంలో రాజీవ్ గాంధీకి, ఇప్పుడు సోనియా, రాహుల్ గాంధీలకు కూడా ఆయన అత్యంత 'విశ్వాస పాత్రు'డైన నాయకుడే. అందుకే, అధ్యక్ష ఎన్నిక షెడ్యూలు ప్రకటించగానే, అశోక్ గెహ్లాట్‌కే తొలుత పార్టీ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సరిగ్గా సమస్య కూడా అక్కడే మొదలయింది. గత రెండు వారాలుగా అది రాజుకొని రాజుకొని రకరకాల మలుపులు తిరిగి అశోక్ నోటి వెంట 'నేను పోటీ చేయను' అని చెప్పించింది. పార్టీ అధ్యక్ష పదవికి నేనే తగిన వాడినని ప్రకటించిన అశోక్ తాను పోటీ చేయడంలేదని ప్రకటించడానికి మధ్య దాదాపు వారం రోజులపాటు పెద్ద తుఫానే పార్టీని కుదిపివేసింది. కాంగ్రెస్ అధిష్టానం పిలిచి పార్టీఅధ్యక్ష పదవి ఇస్తానంటే, దానితోపాటు ముఖ్యమంత్రి పదవి కూడా వదలనంటూ గెహ్లాట్ మొరాయించడం ఆయన అతితెలివికి పరాకాష్ట. మూడుసార్లు ముఖ్యమంత్రిగా, నాలుగు దశాబ్దాలుపైగా రాజకీయ జీవితంలో ఎన్నో కీలకపదవులు అధిష్టించిన నేతగా సాధించిన పేరును పణంగా పెట్టి ముఖ్యమంత్రి పదవి కోసమే ఆయన పట్టుపట్టడం ఆశ్చర్యకరమే. యువకుడు, పార్టీలో పట్టు పెంచుకొన్న నేతగా పైకి వస్తున్న సచిన్ పైలట్‌కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానం భావించడాన్ని గెహ్లాట్ వ్యతిరేకించడమేగాక తన అనుచరులందరితో కలిసి బాహాటంగానే ప్రదర్శనకు దిగారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన విజయం వెనుక సచిన్ పైలట్ కృషి చాలాఉంది. అధిష్టానం ఆయన్నిఅప్పట్లో ఎంతగానో ప్రశంసించింది కూడా. ఆ ఎన్నికలతర్వాత సిఎం ఆయనే అని అంతా అనుకున్నారు. కానీ చివరలో జరిగిన మార్పుల్లో, మళ్లీ గెహ్లాట్‌కే సిఎం పదవి కట్టబెట్టారు. సోనియా, రాహుల్‌ల ఆశీస్సులున్నాయనే ధైర్యంతో సిఎం పదవి కోసం నిరీక్షిస్తూనే ఉన్నారు సచిన్. గెహ్లాట్ పార్టీ అధ్యక్షుడైతే సిఎం పదవి తనకే లభించవచ్చనే ఆశఉన్న ఆయన అధిష్టానం వద్దమరో ప్రయత్నం చేసి తనవర్గం ఎమ్మెల్యేలనుకూడగట్టారు.



అశోక్ గెహ్లాట్

అయితే ఆయనకు సిఎం పదవి దక్కకుండా పావులు కదిపిన గెహ్లాట్ తనకు జోడు పదవులు ఇవ్వకపోతే, కనీసం తన వర్గీయునికే ఇవ్వాలనే ప్రతి పాదన తెచ్చారు. ఆ రెండింటికి అంగీకరించని అధిష్టానం గెహ్లాట్‌ను బుజ్జగించే ప్రయత్నం చేసింది. అక్కడితో వివాదానికి ఫుల్‌స్టాప్ పడిఉంటే తాడు తెగేదికాదు. 108 మంది ఎమ్మెల్యేలలో 92మంది పార్టీ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని బహిష్కరించి, తాము విడిగా ఒక సమావేశం జరపడంతో వివాదం కొత్తమలుపు తిరిగి గాలివానగా మారింది. ఆ ఎమ్మెల్యేల వైఖరితో తనకు ఎలాంటిసంబంధం లేదనీ, తన జోక్యం లేదనీ తర్వాత గెహ్లాట్ ప్రకటించినా, దానిని అధిష్టానమేకాదు, సామాన్య కార్యకర్త కూడా నమ్మలేదనే అనిపించింది. ఈలోగా దిగ్విజయ్ సింగ్‌ని, మల్లికార్జున్ ఖార్గేని కూడా అధిష్టానం తెరపైకి తెచ్చింది. చివరికి పోటీలో అధిష్టానం అభ్యర్థిగా ఖార్గే మిగిలారు. పార్టీలో ప్రభావం చూపగల నేతగా దిగ్విజయ్‌కి పేరు ప్రతిష్టలుండడంతో గెహ్లాట్ కంటె దిగ్విజయ్ మేలనే అభిప్రాయం కూడా చాలా మంది నుంచి వినిపించింది. ఈ దశలో గెహ్లాట్‌ను సిఎం పదవి నుంచి కూడా తప్పించవచ్చనే ప్రచారం మొదలయింది. దానితో 'ఉన్నదీపోయె..'అన్నట్టుగా అవుతుందేమోనని భావించిన గెహ్లాట్ సోనియా వద్దకు నేరుగా వెళ్లి క్షమాపణ చెప్పారనే వార్తలు వచ్చాయి. గత గురువారం (22, సెప్టెంబరు) ఆయన సోనియాను కలిసి క్షమాపణ చెప్పారనీ, సిఎం పదవినైనా కొనసాగించమని కోరారనీ వార్తలు వినిపించాయి. అధ్యక్ష పదవికి నామినేషన్ వేయనక్కరలేదని అధిష్టానం చెప్పడంతో తాను విరమించుకొన్నట్లుగా ఆయన పైకి ప్రకటించినా, గట్టిగానే మందలింపులకు గురయ్యారని విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. చెప్పినట్లు వినకపోతే క్రమశిక్షణ ఉల్లంఘన చర్యలు కూడా తీసుకోవలసివస్తుందని అధిష్టానం ఆయనను హెచ్చరించిందని కూడా తెలుస్తోంది. ఆ తర్వాతే ఆయన తాను విరమిస్తున్నట్లు ప్రకటించారనీ, సిఎం పదవినైనా నిలుపుకొనడానికి ప్రయత్నిస్తున్నారనీ తెలుస్తోంది. అయితే గెహ్లాట్ వ్యవహారంతో విసిగిపోయిన అధిష్టానం ఆయనను మార్చడానికే నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఇదంతా నిజానికి అవసరంలేని సంక్షోభం, గెహ్లాట్ వంటి విధేయుని నుంచి రావలసిన వ్యతిరేకత కాదు. అయితే తాజాసంక్షోభంలో ఆయనపై 'జి-23' గ్రూపు నేతల ప్రభావం పనిచేసి ఉండొచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. గెహ్లాట్‌ను తమ గ్రూపులోకి రప్పిస్తే కాంగ్రెస్ అధిష్టానం మరింత బలహీనపడుతుందనే అభిప్రాయం వారిలో ఉండిఉండవచ్చు. కానీ చివరికి గెహ్లాట్‌కే ఎదురుదెబ్బ తగిలేట్లు చేసింది. అనవసరంగా అధ్యక్షపదవినిపోగొట్టుకున్నారు. ఉన్న సిఎంపదవికి కూడా ముప్పువచ్చేపరిస్థితి ఏర్పడింది. తన అత్యాశ తనకే నష్టం కలిగించిందని ఆయన తెలుసుకున్నారో లేదోగాని ఊహించని విధంగా అది కొందరికి ప్రయోజనం కలిగించింది. అనవసరంగా చెలరేగిన తుఫాను గెహ్లాట్‌కు లాభంచేకూర్చకపోగా, సమీకరణాలను మార్చివేసింది. కాంగ్రెస్ అధిష్టానంఇలాంటి తుఫాన్‌లను ఎన్నోఎదుర్కొన్నా, మళ్లీమళ్లీచెలరేగకుండా చూసుకోవడం ఇప్పటి పరిస్థితిలో చాలా అవసరం. ●

---

రష్యా

# పుతిన్‌కు చేటుతెస్తున్న సైనిక సమీకరణ!

**గన్ని మోహన్**

రష్యా అధ్యక్షుడు పుతిన్ పేరు ఇపుడు ప్రపంచ దేశాల్లో మారుమోగుతోంది. ఓ పక్క ఉక్రెయిన్‌పై దండయాత్రను కొనసాగించేందుకు రష్యా ప్రజల నుంచే సుమారు మిలిటరీలోకి కుటుంబానికి కనీసం ఇద్దరుచొప్పున రావాలన్న ఆదేశాలు జారీచేయడంతో ఇపుడు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ప్రజలంతా ఇతర దేశాలకు వలసలు వెళ్లిపోకుండా 18 నుంచి 50 సంవత్సరాలలోపు వారికి పాస్‌పోర్టులు జారీ, వీసాలు జారీ చేయకూడదని, అలాగే విమాన టికెట్లను సైతం ఇవ్వవద్దంటూ పుతిన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఇపుడు దేశంలోనే ఉన్న యువత మొత్తం భయాందోళనలకు గురవుతోంది. రష్యా మిలిటరీ ట్రూపులను 1.37 లక్షలకు పెంచడం ద్వారా ప్రజల నుంచే నేరుగా సుమారు 15 లక్షల మందిని ఇపుడు కొత్తగా సైన్యంలోకి తీసుకుని ఉక్రెయిన్‌పై దండయాత్రకు మరింతగా బలగాలను ప్రయోగించాలని చూస్తున్నారు. ఇప్పటికే ఉక్రెయిన్ పరిధిలోని నాలుగు నగరాలను స్వాధీనం చేసుకున్నామని, రష్యాలో విలీనం చేసుకున్నట్లు ప్రకటించిన పుతిన్ ఇకపై ఉక్రెయిన్‌పై ముప్పేటదాడికి సిద్ధం అవుతున్నారు. అందుకు ప్రస్తుతం ఉన్న మిలిటరీ బలగాలు సరిపోవనుకున్నారో ఏమోకానీ రష్యా ప్రజలనుంచే సైనికులు రావాలని పిలుపునివ్వడంతో యువత తమ భవిష్యత్తుపై ఎక్కడలేని ఆందోళనలు వెళ్లగక్కుతున్నారు. సైనిక వలంటీర్లతోపాటు శాశ్వత ప్రాతిపదికన నియామకాలు కూడా చేపట్టాలని క్రెమ్లిన్ వర్గాలు ఆదేశాలు జారీ చేయడంతో ఇపుడు దేశంలోని యువత టూరిస్టు వీసాలు చేజిక్కించుకుని ఇతర దేశాలకు వలసలు పోతున్నారు. మరికొందరయితే వికలాంగులుగా మారితే సైన్యంలో చేరిక నుంచి తప్పించుకోవచ్చని కాళ్లుచేతులు విరగ్గొట్టుకునేందుకు కూడా సిద్ధపడుతున్నారు. ఇంకొందరయితే కావాలనే అనారోగ్యం బారినపడుతూ సైన్యంలో చేరికల నుంచి తప్పించుకుంటున్నారు. తమ దేశ అధ్యక్షుడు ఆధునిక నియంతగా వ్యవహరిస్తున్నాడని, పాలన యంత్రాంగం మెరుగుపరిచి ప్రజలకు సంక్షేమాన్ని మరింత పెంచాల్సిందిపోయి ప్రజలను పీడిస్తూ ఏకపక్ష దండయాత్రలతో ప్రజలను సైన్యంలోకి రమ్మనడం ఎంతవరకూ సబబు అని వారు ప్రశ్నిస్తున్నారు. దేశ పరిరక్షణ కోసం ఆయుధాలు చేపట్టడం మంచి సాంప్రదాయమని, పొరుగుదేశంపై దండెత్తేందుకు సైన్యంలోకి రావాలంటూ పిలుపు నివ్వడం వంటివి రష్యా పాలకుల నియంత పోకడలను స్పష్టం చేస్తున్నాయని చెపుతున్నారు. ఈ చేరికలతో రష్యా మిలిటరీ సిబ్బంది మొత్తం



పుతిన్

20,39,758 మందికి పెరుగుతారు. 11,50,628 ట్రూపులు ఉంటాయి. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం చూస్తే 19,02,758 మందివరకూ ఉన్నట్లు తేలింది. 2018 ప్రారంభంలో 10,13,628 ట్రూపులున్నట్లు అంచనా. ఉక్రెయిన్‌పై నిర్వహిస్తున్న ప్రత్యేక సైనికచర్యకు ప్రజల నుంచే వలంటీర్ సైనికులు కావాలని ముందే పిలుపు నిచ్చారు. అంతకు ముందు మిత్రదేశాలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వస్తే ఆయుధాలిస్తామని పుతిన్ ప్రకటించారు. అందుకు అనుగుణంగానే చెచెన్యా నుంచి వలంటరీ సైనికులు కొందరు సైన్యంలో చేరారు. చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అలాంటి సహకారం అందించకపోయినా పరోక్ష మద్దతును ప్రకటిస్తున్నాయి. 18 నుంచి 27 ఏళ్ల వయసున్న యువత మిలిటరీలోకి రావాలని ఆరోగ్య కారణాలపైకానీ, లేదా యూనివర్సిటీలు ఇచ్చే సర్టిఫి కేట్లతో వచ్చినవారిని మినహాయించి అందరినీ తీసు కోవాలని ఆదేశాలు జారీచేసింది. రష్యా మిలిటరీకి ఇప్పటికే నాలుగు లక్షల కాంట్రాక్టు సైనికులు ఉన్నారు. వారిలో 1.47 లక్షలమంది క్షేత్రస్థాయి సైనికులున్నారు. ఇక ఆఫీసర్లు, నాన్‌కమిషన్ అధికారులు వంటి వారితో కలిపితే కాంట్రాక్టు విభాగంలోనే 2.70 లక్షల మందికిపైగా ఉన్నట్లు అంచనా. ఇపుడు పుతిన్ జారీ చేసిన తాజా ఆదేశాలు వెలువడిన వెంటనే లక్షమందికిపైగా నూనూగు మీసాల యువత దేశం విడిచివెళ్లిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగుతున్నా ఉక్రెయిన్‌కు నాటో దేశాల మద్దతు బలంగా ఉండటంతో ఎక్కడా ఆదేశం వెనక్కి తగ్గడంలేదు. రష్యాకు ధీటుగా ఎదుర్కొంటున్నది. అయినా పుతిన్ యుద్ధం కొనసాగిం పునకే ప్రాధాన్యతనిచ్చారు. ఇందుకోసం ప్రజల ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా బలవంతంగా మిలిటరీ లోకి చేర్చుకోవాలన్న ఆదేశాలు ఆదేశ ప్రజలకు పుతిన్‌పై ఏవగింపును పెంచుతున్నాయి. ఈ సైనిక సమీకరణపై ఆందోళనలకు దిగినవారిని అక్కడికక్కడే అరెస్టులు చేసి నిర్బంధంలో ఉంచుతున్నారు. రైతులను కూడా సైన్యంలోకి తీసుకోవడంవల్ల ఆహార సంక్షోభం ఏర్పడుతుందని నిపుణుల అంచనా. రైతుల కుటుంబాల నుంచి సైతం సైన్యంలోకి రావాల్సిందేనని వారికి నోటీసులు పంపిస్తున్నారు. పుతిన్ నాజీ నిర్ణయాల వల్ల దేశం నుంచి ఇప్పటివరకూ లక్షమందికిపైగా యువత ఇతర దేశాలకు వెళ్లిపోయారు. అత్యధిక మంది యువత అయితే కాళ్లూ, చేతులు విరగ్గొట్టుకుని మరీ కొందరు కావాలని దివ్యాంగులుగా మారి సైన్యంలో చేరడం నుంచి తప్పించుకుంటున్నారు. ఏదిఏమైనా పుతిన్ బలవంతపు సైనిక సమీకరణ ఆదేశాలు ఇపుడు ఆ దేశ ప్రజల్లోనే పుతిన్‌పట్ల తీవ్ర వ్యతిరేకతను పెంచుతున్నాయి. అయినా కూడా పుతిన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. ఉక్రెయిన్‌ను మొత్తం రష్యాలో విలీనం చేసుకోవడం ద్వారా పాత సోవియట్ రష్యా కూటమిని పునరుద్ధరించాలన్న దృఢసంకల్పం స్పష్టం అవుతున్నదని పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో వాస్తవం లేకపోలేదు. ఇపుడు పుతిన్ వైఖరిపై నాటో దేశాలు ఏవిధంగా స్పందిస్తాయన్నదే అంతుబట్టకుండా ఉంది. ●

---

# సత్యం, అహింసలే సమసమాజ సూత్రాలు

**పీలి కృష్ణ**

సినీ గీత రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి అన్నట్లు కొంత మంది ఇంటిపేరో, ఊరికొక్క వీధిపేరో కాదు గాంధీ, కరెన్సీ నోట్లమీద, నడిరోడ్డు మీద మనం చూస్తున్న బొమ్మ అంతకన్నా కాదు. భరతమాత తలరాతను మార్చిన విధాత గాంధీ. తరతరాల యమయాతన తీర్చిన వరదాత గాంధీ అన్నట్లుగా తను బతికిన తీరు చూస్తే 'కర్మయోగమే జన్మంతా.. ధర్మక్షేత్రమే బతుకంత అనే విషయం అర్థమవుతుంది. సూర్యుడు అస్తమించని రాజ్యానికి పడమర దారిని చూపిన క్రాంతి! తూర్పు తెల్లారని నడిరాత్రికి స్వేచ్ఛా బాణుడి ప్రభాతకాంతి గాంధీ. పదవులు కోరని పావని మూర్తి. హృదయాలేలిన చక్రవర్తి. ఇలా గాంధీ గురించి ఎంత చెప్పినా తక్కువే. యావత్ భారతాన్ని ఏకధాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సిద్ధించడంలో గాంధీ కీలకపాత్ర పోషించి దేశంపై చెరగని ముద్ర వేశారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి, ఆచరించి భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన ముద్ర వేశారు. మహోన్నత వ్యక్తిగా అవతరించారు. మహాత్ముడి జన్మదినమైన అక్టోబర్ 2వ తేదీని ఐక్యరాజ్యసమితి 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా ప్రకటించింది. అంటే ఆ మహాత్ముడు చేసిన సేవలు, త్యాగాలు ఎంత గొప్పవో మనకు అర్థమవుతుంది. ఇది మనదేశ ప్రజలకు చాలా గర్వకారణం. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో మొదటి వరుసలో నిలిచే మహానుభావుడు. ఈ ప్రపంచానికి సత్యాగ్రహం, అహింస అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసిన మహానుభావుడు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని గాంధీ జీవితాన్ని విడదీసి చూడలేం. తెలంగాణ సాయుధ పోరాటాన్ని చూసినా, షేక్ అబ్దుల్లా నాయకత్వంలో కశ్మీర్ ప్రజల పోరాటాన్ని చూసినా ఆనాటి దేశంలో తలెత్తిన అనేక జమీందారీ వ్యతిరేక పోరాటాలు చూసినా, మొత్తంగా బ్రిటిష్ వ్యతిరేక పోరాటాలను చూసినా హింసనే కనిపిస్తుంది. కానీ శాంతియుతంగా పోరాడటంతోనే ఉద్యమం సామాన్య జనంలో విస్తరిస్తుంది. అనంతరం పదులు, వందలు, వేలు, లక్షల్లో మందిపాల్గొంటారు అనేది గాంధీ బలంగా నమ్మి అహింస మార్గంలో ప్రాణనష్టం జరగదు. ఇది అద్భుతమైన ఆయుధం అని చెప్పిన మహనీయుడు. గుజరాత్‌లోని పోరుబందర్‌లో 1869 అక్టోబరు 2న జన్మించాడు. తండ్రి కరంచంద్ గాంధీ, తల్లి పుత్లీబాయి. ఆచార వ్యవహారాలు పాటించే సంప్రదాయ కుటుంబంలో పుట్టారు గాంధీ. చిన్నతనం నుంచి అబద్ధాలు చెప్పడానికి ఇష్టపడేవాడు కాదు. పెళ్లి అంటే ఏంటో పెద్దగా తెలియని వయసులోనే గాంధీకి కస్తూర్బాయితో వివాహమైంది. చదువులో గాంధీ సాదాసీదా విద్యార్థి. మొదటగా పోరబందర్‌లోను, తర్వాత రాజ్‌కోట్‌లో ఆయన విద్యాభ్యాసం సాగింది. 19ఏళ్ల వయసులో గాంధీకి న్యాయశాస్త్ర విద్య అభ్యసించాలనే పట్టుదల కలిగింది. వెంటనే ఇండియా నుంచి ఇంగ్లాండ్‌కు వెళ్లి తన విద్యను కొనసాగించాడు. బ్రిటన్ వెళ్లేటప్పుడు తల్లికి ఓ మాట ఇచ్చారు గాంధీ. ఎట్టి పరిస్థితుల్లోను తాను మందు తాగనని, మాంసం ముట్టనని, అమ్మాయిలకు దూరంగా ఉంటానన్నదే ఆ ప్రతీన. 1891లో న్యాయవాద విద్యలో పట్టభద్రుడై గాంధీ తిరిగి భారత్‌కు వచ్చాడు. ముంబై రాజ్‌కోట్‌లో న్యాయవాద వృత్తి కొన్నేళ్లు చేసి అది ఇష్టంలేక 1893లో దక్షిణాఫ్రికాలోని నాటల్‌లోని ఓ కంపెనీలో పనిచేసేందుకు ఆయన అక్కడకు వెళ్లాడు. ఏడాది కాంట్రాక్టు మీద వెళ్లిన ఆయన ఏకంగా 21ఏళ్లపాటు అక్కడే గడిపాడు. తెల్లవాడు కానందువల్ల గాంధీ అక్కడ అనేక అవమానాలు ఎదుర్కొన్నారు. రైలుబండి మొదటి తరగతి నుంచి బయటకు గెంటారు తెల్లవారు. హోటళ్లకు రానివ్వలేదు. జాతి వివక్షను ఎదిరించి పోరాడటానికి మార్గం చూపింది. అస్పృశ్యత, కులవివక్ష, మత విద్వేషాలకు ఆయన ఎదురు నిలిచిపోరాడాడు. అనంతరం 1919 ఏప్రిల్ 13న అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ సంఘటన గాంధీని బాగా కలచి వేసింది. ఈ దారుణ మారణకాండలో జనరల్ డయ్యర్ 400 మంది పౌరులను పొట్టన పెట్టుకున్నారు. సత్యాగ్రహం, అహింసా అనే మార్గాలు వద్దంటూ అనేక మంది గాంధీ విధానాలకు ఎదురుతిరిగింది అప్పుడే. అయినా వెనక్కు తగ్గలేదు. తాను ఆచరించిన మార్గాల ద్వారానే స్వరాజ్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మి పిలుపునిచ్చేవాడు. 1921లో జాతీయ కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడిగా



నేడు మహాత్మాగాంధీ జయంతి

*గాంధీజీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. మహాత్మాగాంధీ ఆశయాలు, ఆయన సిద్ధాంతాలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తం అయ్యాయి. వివిధ దేశాలలో ఆయన విగ్రహాలు ఉన్నాయి. గాంధీజీ పాటించిన అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతాలు తమకు ఆచరణీయమని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చెప్పారంటే ఎంతగా ప్రాధాన్యత ఉందో ఇట్టే అర్థమవుతోంది. ఇప్పటి యువతగాంధీ సిద్ధాం తాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. గాంధీ నమ్మిన అహింస, సత్యం, ధర్మం ఆచరించినప్పుడే ఆయన ఆశయాలకు ఒక అర్థం, పరమార్థం.*

గాంధీ ఎన్నికయ్యారు. 1934లో గాంధీపై మూడుసార్లు హత్య ప్రయత్నాలు జరిగాయి. అహింసా పద్ధతిని పాటిస్తూ దేశానికి స్వాతంత్ర్యం రాకుండా గాంధీ అడ్డుకుంటున్నారనేది అతివాదుల మాట. వారికి విప్లవ కారుల సాయంఅందింది. అయినా అహింసా పద్ధతిని వీడలేదు మహాత్ముడు. 1933 మే 8 నుంచి 21 రోజుల పాటు నిరహారదీక్ష చేశారు గాంధీజీ. 1983లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సుభాష్ చంద్రబోస్‌తో గాంధీకి తీవ్రమైన విభేదాలు ఏర్పడ్డాయి. బోస్‌కు అహింసా పద్ధతి నచ్చలేదని గాంధీ భావన. మరోసారి బోస్ కంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నకవడాన్ని గాంధీ జీర్ణించుకోలేకపోయారనే వాదనుంది. తర్వాత వచ్చిన పరిణామాలతో బోస్ కాంగ్రెస్‌కు దూరమయ్యారు. విదేశీ వస్తువుల బహిష్కరణ, నూలు వాడడం, ఖద్దరు ధరించడం, బ్రిటిష్ విద్య, వారి సత్కారాలను తిరస్కరించడం, ప్రజలెవరు పన్నులు కట్ట వద్దనీ గాంధీ పిలుపునిచ్చారు. ఈ ఫలితంగా ఉద్యమంలో క్రమ శిక్షణ పెరిగింది. మహిళాలోకం కొంగు బిగించింది. వాడవాడలా ఉవ్వెత్తున నినదించింది. మరోవైపు సహాయ నిరాకరణ ఉద్యమం పతాకస్థాయికి చేరుకుంది. 1942లో వచ్చిన క్విట్ ఇండియా ఉద్యమం ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. దేశవ్యాప్తంగా ఊరేగింపులు, అరెస్టులు, ఆందోళనలు తీవ్రమయ్యాయి. ఫలితంగా 1942ఆగస్టు9న గాంధీతోపాటు కాంగ్రెస్‌కార్యవర్గం అరెస్టు అయ్యారు. గాంధీ రెండేళ్ల పాటు పూణె జైలులో గడిపారు. గాంధీ ఆరోగ్యం బాగా దెబ్బతిన్నంది. అనారోగ్య కారణంగా మహాత్మను 1944లో విడుదల చేశారు. ఆయనతోపాటు లక్షకు పైగా ఉద్యమకారులు బయటకువచ్చారు. భారత్‌కు స్వాతంత్ర్యం వస్తుందని బలంగా భావించారు ప్రజలు. 1946లో వచ్చిన బ్రిటిష్ కేబినెట్ మిషన్ ఏ ప్రాతిపదికన దేశం ఇవ్వాలని అడిగింది. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించడాన్ని గాంధీ ఒప్పుకోలేదు. ముస్లిం నాయకుడైన మహమ్మద్ ఆలీ జిన్నాను ప్రధానమంత్రిగా చేసైనా దేశ విభజనను ఆపాలని గాంధీ భావించారు. ఇది హిందూ, ముస్లింల మధ్య మరింత చిచ్చు రాజేసింది. నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌లు గాంధీ విధానాన్ని వ్యతిరేకించారు. దేశ విభజనో, అంతర్గత యుద్ధమో తేల్చుకోండని జిన్నా పిలుపునివ్వడం గాంధీని ఇరకాటంలో పడేసింది. గత్యంతరం లేక దేశ విభజనకు గాంధీ ఒప్పుకున్నారు. భారత్ ముక్కలవడం గాంధీని కుంగదీసింది. 1947 ఆగస్టు 15న దేశమంతా సంబరాలు జరుపుకుంటుంటే గాంధీ మాత్రం కలకత్తాలోని ఒక హరిజన వాడను శుభ్రంచేస్తూ గడిపినాడు. ఇక గాంధీ హత్యకు దారితీసింది హిందు, ముస్లింల మధ్య నెలకొన్న కలహాలే అనే వాదనుంది. విభజన ఒప్పందం ప్రకారం పాకిస్థాన్‌కు ఇవ్వా ల్సిన 55 కోట్ల రూపాయలను ఆ దేశానికి ఇచ్చేందుకు భారత ప్రభుత్వం నిరాకరించింది. దీన్నివ్యతిరేకించారు గాంధీ. అంతటితో ఊరుకోలేదు. మతహింస ఆపాలని, పాకిస్థాన్‌కు డబ్బు ఇవ్వడానికి దిగారాయన. ఎవరెన్ని చెప్పినా మానలేదు. చివరకు ప్రభుత్వం దిగొచ్చి పాకిస్థాన్‌కు డబ్బు ఇవ్వడానికి అంగీకరించింది. ఈ మొత్తం వ్యవహారంలో గాంధీపట్ల కొందరికి ద్వేషం పెరిగింది. గాంధీ పాకిస్థాన్‌కు ముఖ్యంగా ముస్లింలకు వత్తాసు పలుకుతున్నారని భావించారు. ఇదే పరిస్థితి ఇకముందు కొనసాగితే భారత దేశానికే ప్రమాదమనేంతగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారమే గాంధీ హత్యకుకారణం అయింది. 1949జనవరి 30న అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. ఆ రోజు సాయంత్రం ఢిల్లీలోబిర్లానివాసం వద్దప్రార్థనా మందిరానికి వెళ్తుండగా ఆయన్ని నాథూరామ్ గాడ్సే కాల్చి చంపాడు. జగత్తును ప్రభావితం చేసిన ఓ మహాప్రాణం 'హే రామ్' అంటూ అలా అనంత వాయువుల్లో కలిసిపోయింది. గాంధీజీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. మహాత్మాగాంధీ ఆశయాలు, ఆయన సిద్ధాంతాలు ఇప్పుడుప్రపంచవ్యాప్తం అయ్యాయి. వివిధ దేశాలలోఆయన విగ్రహాలు ఉన్నాయి. గాంధీజీ పాటించిన అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతాలు తమకు ఆచరణీయమని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చెప్పారంటే ఎంతగాప్రాధాన్యత ఉందోఇట్టే అర్థమవుతోంది. ఇప్పటి యువతగాంధీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరంఉంది. గాంధీ నమ్మిన అహింస, సత్యం, ధర్మం ఆచరించినప్పుడే ఆయన ఆశయాలకు ఒక అర్థం, పరమార్థం. ●

02-10Pg5 F:Layout 1 10/2/22 12:38 AM Page 1





## రాజ్యసభలో విపక్షనేత పదవి ఎవరికి?
## డిగ్గీరాజా లేదా చిదంబరంల మధ్యే ఉత్కంఠ

**న్యూఢిల్లీ,అక్టోబరు 1:** ఎఐసిసి అధ్యక్షపదవిరేసులో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి మల్లిఖార్జున్‌ఖర్గే రాజ్యసభలో ప్రతిపక్ష నేత హోదాకు రాజీనామాచేసారు. తన నామినేషన్ పత్రాలను దాఖలుచేసిన మర్నాడే ఖర్గే ప్రతిపక్ష నేత పదవికి కూడా రాజీనామాచేసారు. 80 ఏళ్ల నాయకుడు తన రాజీనామా లేఖను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి అందచేసారు. ఒక వ్యక్తికి ఒకే పదవి అన్న ప్రమాణాలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉదయ్‌పూర్ లో జరిగిన మేధోమధన సదస్సులో చేసిన తీర్మానాలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిందేనని ఆయన పేర్కొంటూ తన రాజీనామా లేఖను ఎఐసిసి సోనియాకు పంపించారు. ఇపుడు ఖర్గే స్థానంలో సీనియర్ నాయకులు పి.చిదంబరం, దిగ్విజయ్‌సింగ్‌లలో ఎవరో ఒకరు రాజ్యసభలో ప్రతిపక్షనేతగాకొనసాగుతారని అంచనా. ఎఐసిసి పదవికి జరుగుతున్న ఎన్నికలో ఇపుడు పోటీ ఖర్గే, శశిథరూర్‌లమధ్యనే ఉంటుంది.

మూడో వ్యక్తిగా నామినేషన్ దాఖలుచేసిన జార్ఖండ్‌మంత్రి కెఎన్‌త్రిపాఠి నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఖర్గే నామినేషన్ సమయంలోమొత్తం కాంగ్రెస్‌పార్టీకి చెందిన సీనియర్లు అందరూ ఆయన వెంట వచ్చారు. మొత్తం 14 సెట్ల నామినేషన్‌పత్రాలను దాఖలుచేసారు. అశోక్‌గెహ్లోత్, దిగ్విజయ్‌సింగ్, ఎకె ఆంటోని, అంబికాసోని, ముకుల్‌వాస్నిక్‌వంటిసీనియర్లు, జి23 గ్రూపు నేతలు ఆనంద్‌శర్మ, భూపేందర్ హుడా, పృథ్వీరాజ్ చౌహాన్, మనిష్ తివారి తదితరులున్నారు.

# భద్రతామండలిలో రష్యా మళ్లీ వీటో ప్రయోగం
## అక్రమ రిఫరెండమ్‌కు పది దేశాల మద్దతు



**ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 1:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శనివారం ప్రతిపాదించిన రష్యా అక్రమ ఆక్రమణలపై తీర్మానం ఓటింగ్‌కు భారత్ మరోసారి గైర్హాజరు అయింది. అమెరికా, అల్బేనియా దేశాలు రెండూ కూడా ఉక్రెయిన్‌లో నిర్వహించిన అక్రమ రిఫరెండమ్ చెల్లనేరదని వనయతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ క్రెమ్లిన్‌లో నిర్వహించిన భారీ సభలో ఉక్రెయిన్‌లోని నాలుగు ప్రాంతాలను రష్యాలో విలీనంచేసుకుంటున్నట్లు ప్రకటించిన వెంటనే సమితి భద్రతా మండలిలో ఈ తీర్మానం ప్రవేశపెట్టారు. భద్రతా మండలిలోశాశ్వత సభ్యదేశంగా ఉన్న రష్యా వీటోప్రయోగించడంతో ఈ తీర్మానం ఆమోదం పొందలేకపోయింది. అయితేభద్రతా మండలిలోని 15 సభ్యదేశాల్లో 10 దేశాలు ఈ తీర్మానానికి మద్దతుపలికాయి. చైనా, గాబోన్, భారత్, బ్రెజిల్ దేశాలు మాత్రం హాజరుకాలేదు. వోటింగ్‌ముగిసిన తర్వాత మండలి శాశ్వత సభ్యురాలురుచిరా కాంబోజ్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌లో ఇటీవలికాలంలో చోటుచేసుకున్న పరిణామాలపై భారత్ ఎంతో ఆందోళనతో ఉందని, ప్రాణహానితో ఎలాంటిపరిష్కారం ఎప్పటికీ లభించబోదని ఆమె చెప్పారు. వెంటనే హింసను వీడాలని, యుద్ధం విరమించి చర్చలతోనే పరిష్కారాన్ని అన్వేషించాలని భారత్ ఎప్పటికీ నమ్ముతుందని అన్నారు. ఎలాంటి వివాదాలు, అభిప్రాయబేధాలను చర్చలతోనే సాధించుకోగలమని ఆమె అన్నారు. శాంతిస్థాపనకు అవసరమైనఅన్ని దౌత్యమార్గాలను భారత్ తెరిచేందుకు సిద్ధమేనని అన్నారు. ఐక్యరాజ్యసమితి మౌలికసూత్రాలకు అనుగుణంగా ఉక్రెయిన్, రష్యా వివాదాన్ని పరిష్కరించాల్సిన తక్షణ బాధ్యత ప్రపంచదేశాలపై ఉందన్నారు. ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి లిండా థామస్ గ్రీన్‌ఫీల్‌నడ మాట్లాడుతూ ఓటింగ్‌కు ముందే రష్యా చట్టవ్యతిరేకమైన రిఫరెండమ్‌ను నిర్వహించిందని విమర్శించారు. మాస్కో ముందస్తు కుట్రతోనే ఈ రిఫరెండమ్ సాయుధ మద్దతుతో నిర్వహించిందన్నారు. రష్యా తుపాకుల సాయంతోనే రిఫరెండమ్ పూర్తిచేసారన్నారు. రానున్న కాలంలో ఉక్రెయిన్‌ప్రజలు తమ దేశంకోసం ప్రజాస్వామ్యం కోసం అలుపెరగని పోరాటంచేస్తారని, అందుకు అమెరికా నిరంతరం మద్దతిస్తుందని అన్నారు. అంతర్జాతీయ చట్టాలనుసైతం పుతిన్ ఉల్లంఘించారని రెడ్‌స్క్వేర్‌లో సంబరాలు జరుపుకున్నారని, అక్రమ రిఫరెండమ్‌తో విజయం సాధించిన సబంరాలుచేసుకున్నారని లిండా ఆరోపించారు. రష్యా తన బాధ్యతలనుంచి తప్పుకుంటున్నదని ఈ తీరు స్పష్టంచేస్తోందని అమెరికా విమర్శించింది. రష్యా శాశ్వతప్రతినిధి వాస్సిలీ నెబెన్‌జియా మాట్లాడుతూ రిఫరెండమ్‌తోనే ప్రజలు రష్యాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తేలిందని, వారు ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లేందుకు సిద్ధంగా లేరని వెల్లడించారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు



## మోహినీ రూపంలో భక్తులను అలరించిన శ్రీనివాసుడు

**తిరుమల,అక్టోబర్ 01 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం వేంకటాద్రిపర్వతంపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి శనివారం ఉదయం మోహినీఅలంకారంలో ముగ్దమనోహరంగా భక్తులను కటాక్షించాడు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో ఐదవరోజు ఉదయం నిత్యకైంకర్యాలు ముగించుకుని ఆలయంలోపల నుంచి వెలుపలకు పల్లకీపై వచ్చిన శ్రీనివాసుడు శృంగారరసాధిదేవతగా మోహినీరూపంలో భక్తులకు మోక్షంకలిగించాడు.ఆపదమొక్కులవాడు శ్రీమలయప్పస్వామి దంతపుపల్లకిపై చేతిలో బంగారపుచిలుకను ధరించి మరోరూపంలో పక్కనే శ్రీకృష్ణుడు అలంకృతుడై కన్నులపండువగా ఆలయంముందుకు విచ్చేశాడు. కమనీయమైన శ్రీకాంతునిరూపం జగత్సమ్మోహకంగా కనువిందుచేసింది. "పుంసాంమోహనరూపాయ"అన్నట్లు శ్రీమహావిష్ణువు ఏరూపం ఎత్తినా,పురుషులకు కూడా సమ్మోహకుడవుతాడు. ఇక మోహినీ రూపంలో చెప్పవలసిన అవసరం లేదు. తనకు ప్రసన్నులైనవారు మాయనుసులభంగా దాటగలరని ఈ మోహినీ రూపంలో ప్రకటించాడు. ఈ జగత్తునుంచి బయటపడటానికి మోహినీరూపంలో తిరుమల మాఢవీధులలో ఊరేగిన మలయప్ప దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్‌మిశ్ర, తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టి.రాజ, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పోకలఅశోక్‌కుమార్,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మూరంశెట్టి రాములు,కృష్ణమూర్తి వైద్యనాధన్, మధుసూదన్‌యాదవ్, మారుతీప్రసాద్, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## అశేష భక్తజనం మధ్య గరుడునిపై మలయప్ప



**తిరుమల,అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరుడు తన కిష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని దివ్యమైన మంగళ రూపం లో చల్లటి వాతా వరణంలో... శనివారం రాత్రి భక్తులను కటాక్షిం చాడు. సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో ఐదవరోజురాత్రి జగన్నా టకసూత్రధారి శ్రీమలయప్పస్వామి తనకిష్ట మైన గరుడునిపై విహరించారు. రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని అధిరోహింపజేసిన అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య భక్తకోటిని కరుణించడానికి ఆలయమాఢవీధుల్లో ఊరేగారు. .గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి దాసుడని స్వామి తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్ దంపతులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర,టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పాల్గొన్నారు.

# రష్యా దళాల దాడుల్లో 20మంది ఉక్రెయిన్ పౌరులు మృతి

**క్వీవ్, అక్టోబరు 1:** ఈశాన్య ఉక్రెయిన్‌ప్రాంతంలో పౌరులను తరలిస్తున్న కాన్వాయ్‌పై రష్యా దళాలు దాడులుజరిపాయి. ఖర్కీవ్ ప్రాంత గవర్నర్ ఓలె సైనీహుబోవ్ శనివారం జరిపిన ఈ దాడి అమానుషమని ఈ క్రూరత్వాన్ని సభ్యసమాజం ఎన్నటికీ సహించబోదని పేర్కొన్నారు. కుపినాస్కీ జిల్లాలో ఈ పౌరుల తరలింపు కాన్వాయ్ నిలిచిపోయినట్లు ఆయన చెప్పారు. ఖర్కీవ్ ప్రాంతంలో రష్యాదళాలు మరింతగా ముందుకు సాగుతున్నాయి. గతనెలలో ఉక్రెయిన్‌దళాలు రష్యాదళాలకు తీవ్రస్థాయిలోప్రతిఘటన ఇవ్వడం తో నిలిచిన దాడులు ఇపుడు రష్యాదళాలు మళ్లీ ప్రారంభించాయి. ఈ వారంలోనే బాంబుదాడులు విపరీతంగాపెరిగాయి. నాలుగు ఉక్రెయిన్‌ప్రాంతాలను విలీనంచేసుకున్నట్లు ప్రకటించిన పుతిన్ ఇతర ప్రాంతాలపై ఫోకస్‌పెట్టారు. తూర్పు, దక్షిణప్రాంతాలు ఇప్పటికే కొన్ని పూర్తిగాను, మరికొన్ని పాక్షికంగాను రష్యా అధీనంలోకి వెళ్లాయి. అంతకుముందు ఉక్రెయిన్ అణువిద్యుత్‌సంస్థను రష్యాదళాలు ఏకపక్షంగా స్వాధీనంచేసుకున్నాయి. యూరోప్‌లోనే అతిపెద్ద అణువిద్యుత్‌ప్లాంట్‌గా ఉన్న జపోరిఝజియా ప్లాంట్‌ఋ మాస్కో అక్రమంగా తన పరం చేసుకుందని యూరోపియన్ దేశాలు కూడా ఆరోపించాయి. ఉక్రెయిన్‌వైపునుంచి వస్తున్న తీవ్ర ప్రతిఘటనను పరిగణనలోనికి తీసుకున్న పుతిన్ అవసరమైతే అణు దాడులకుసైతం పాల్పడతామన్న హెచ్చరికలుచేసారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ ఆయన మిలిటరీలు ఇప్పటికే దండ యాత్రలో రష్యా పరం అయిన ప్రాం తాలను తమవైపునకు లాక్కునేందుకు శతవిధాలా ప్రయత్నాలుచేస్తున్నారు. రష్యా ఆక్రమిత ప్రాంతాలను కూడా తిరిగి తమవైపునకు తీసునే యత్నంలో ఉన్నారు. శనివారం ఉక్రెయిన్‌దళాలు వేలాదిగా రష్యా సైనికులను ముట్ట డించినట్లు వెల్లడించాయి. లైమాన్ నగ రంలో ఈ ముట్టడిజరిగిందని తెలిపారు. ఇదే సందర్భంగా జెలెన్స్కీ నాటోలోచేరేందుకు మళ్లీ దరఖాస్తును కూడా అందచేసారు. ఇదిలా ఉంటే న్యూక్లియర్‌ప్లాంట్‌లో ఉన్న డైరెక్టర్‌ను కూడా రష్యా దళాలు అదుపులోకి తీసుకున్నాయన్న వార్తలు వెలువడ్డాయి. అయితే ఇప్పటికే ప్లాంట్‌లో అంతర్జాతీయ అణుకూటమికి చెందిన ప్రతినిధులు ఉన్నందున నిర్బంధం మాట వాస్తవం కాదని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఉక్రెయిన్ దళాలు లైమాన్‌లో ఐదువేలమంది రష్యా సైనికులను చుట్టుముట్టాయని, లుహాన్స్క్ గవర్నర్ సెర్హీహైదాయి వెల్లడించారు. రష్యాదళాలకు అందించే నిత్యావసరసరఫరాలను మొత్తం స్తంభింపచేసినట్లు లుహాన్స్క్ గవర్నర్ తెలిపారు. అయితే అంతర్జాతీయ సంస్థలుమాత్రం లైమాన్‌ను మళ్లీ ఉక్రెయిన్ తన అధీనంలోకి తీసుకుంటుందని తెలిపారు. ఖర్కీవ్‌కు 160 కిలోమీటర్ల దూరంలో ఉన్న లైమాన్ ఉక్రెయిన్‌లో రెండో అతిపెద్ద నగరంగా ఉంది.



రష్యా అధీనంలోకి వెళ్లిందని చెపుతున్న ఈ నగరం సరిహద్దులకు ఉక్రెయిన్ సేనలువెళ్లడంతో రష్యాదళాలు వెనుకంజ వేసినట్లు ప్రత్యక్షప్రసారాలు వెల్లువెత్తాయి.

## ఒక్క రోజులో కరోనా కేసులు 3792, మృతులు 13
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,45,91,112

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్1** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 3792 కేసులు నమోదయ్యాయి.13 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,91,112కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,24,164 మంది కోలుకోగా 39,293 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,655కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.73 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,21,413కి చేరగా, 79, 69,878మంది వరకు కోలుకున్నారు. 1,48, 343మంది ప్రాణాలు కోల్పోయారు.

## 21దేశాల్లో 30 చైనా అక్రమ పోలీస్‌స్టేషన్లు
## అవి నైపుణ్యశిక్షణ కేంద్రాలని కొట్టివేస్తున్న చైనా

**బీజింగ్, అక్టోబరు 1:** అగ్రరాజ్యంగా నిలిచేందుకు చైనా చేయని ప్రయత్నం అంటూ ఏదీలేదు. సరిహద్దులు ఆక్రమించుకోడానికిసైతం వెనుకాడకుండా కసరత్తులుచేస్తోంది. ఇపుడు తాజాగా ప్రపంచ వ్యాప్తంగా అక్రమంగా తన పోలీస్ స్టేషన్లను ఏర్పాటుచేస్తోంది. ఇప్పటికే 21 దేశాల్లో చైనా పోలీస్‌స్టేషన్లు వెలిసినట్లు తేలింది. ఆదేశాల్లోని శాంతిభద్రతల వ్యవహారాల్లో జోక్యంకూడాచేసుకుంటున్నట్లు తేలింది. తనపరిధిలో తాను లేకుండాచైనా బరితెగింపుపై ఆయా దేశాలనుంచి తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. 21దేశాల్లో చైనా ఇలాంటి 30 అక్రమ పోలీస్‌స్టేసన్లను నిర్మించినట్లు ఒక నివేదిక బయటకు వచ్చింది. చైనా తన ప్రత్యర్థులను ఎదిరించేందుకు అనధికారిక పోలీస్ స్టేషన్లను ఏర్పాటుచేసినట్లు ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం నివేదిక బయటకు వచ్చింది. కెనడా దేశంలో పబ్లిక్‌సెక్యూరిటీ బ్యూరోలకు అనధికారిక పోలీస్ సర్వీస్‌స్టేషన్లు అనుబంధంగా ఉన్నాయని, వీటిలోకనీసం మూడు స్టేషన్లు గ్రేటర్ టొరంటోప్రాంతంలో ఉన్నట్లు ఐఐకె నివేదికలో పొందుపరిచారు. ఈ పోలీస్‌స్టేషన్లతోచైనా కొన్ని దేశాల్లో ఎన్నికలను కూడాప్రభావితంచేస్తోంది. కెనడా మొదలు యుకె, జర్మనీ, స్పెయిన్, ఉక్రెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాలుచైనా పోలీస్‌స్టేషన్లవ్యవస్థలతో ఉన్నట్లు నివేదికలో తేలింది. అయితే చైనా మాత్రం ఇవిపోలీస్‌స్టేషన్లు కాదని తీవ్రవాదం ఎదిరించేందుకు జీవనోపాధిని మెరుగుపరిచేందుకు అవసరమైన వృత్తినైపుణ్యాల శిక్షణాకేంద్రాలని బుకాయిస్తోంది. సొంతదేశంలోనే చైనా ప్రభుత్వం విమర్శలపాలవుతోంది. పలుసంఘాలు, పార్టీ లనాయకులు దేశంలో క్షీణిస్తున్న మానవహక్కుల రికార్డును బహిరంగ వేదికలపైనే ప్రశ్నిస్తున్నారు. మానవహక్కుల ఉల్లంఘన, కుటుంబాలను బలవంతంగా వేరుచేయడం, బలవంతంగా కుని ఆపరేషన్లు, భద్రత పేరుతో చైనా అధికార కమ్యూనిస్టుపార్టీ దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. కమ్యూనిస్టుల అధికారంలో ఉన్న చైనాలో స్వేచ్ఛలేదని, ప్రభుత్వం చెప్పింది మరోమాటలేకుండా అమలుచేయాలనే నిబంధన ఉందని ప్రజాస్వామ్యవాదులు ఆరోపిస్తున్నారు.

## ప్రపంచంలో 62.30 కోట్లకు చేరిన వైరస్ బాధితులు
## 65.49 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా,అక్టోబరు 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 840 మందికిపైగా ప్రతిరోజూ చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 62.30 కోట్లమందికిపైగాకరోనా సోకినవారుంటే వారిలో 65.49 లక్షలమందిచనిపోయారు. మరో 39,684 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.37 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.75 కోట్లకు కేసులు పెరిగాయి 19.21 లక్షల మరణాలునమోదుకాగా రికవరీలు 22.08 కోట్లవరకూల ఉన్నాయి. మరో 47.23 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.64 కోట్ల మందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 8174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.27 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.99 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.80 లక్షలమంది చనిపోయారు. మరో 10,790 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.40 కోట్లవరకూ ఉన్నాయి. మరో 44.09 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.41 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.29 లక్షలమంది చనిపోయారు. మరో 10,265 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.98 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,01,756 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాల పరంగా చూస్తే 1.24 కోట్లమందివరకూ కరోనా బాధితులుంటే వారిలో 20,973 మందిచనిపోయారు. రికవరీలు 1.22 కోట్లకు పైగానమోదుకాగా మరో 1,35,422 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది.



## డిఎపికి అధ్యక్షుడుగా గులామ్‌నబీ ఆజాద్ ఎన్నిక

**జమ్ము, అక్టోబరు 1:** జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి గులామ్‌నబీ ఆజాద్ స్థాపించిన కొత్తపార్టీ డెమొ క్రాటిక్ ఆజాద్‌పార్టీకి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుల సమావేశంలో ఈమేరకు తీర్మానం ఆమోదించినట్లు పార్టీ ప్రకటించింది. జమ్ము,శ్రీనగర్ రెండుచోట్లా కూడా సమావేశం నిర్వహించినట్లు పార్టీ నిర్ణయం ఏకగ్రీవంగా ఆజాద్‌ను ఛైర్మన్‌గా ఎంపికచేసినట్లు పార్టీ ప్రక టించింది. 73 ఏళ్ల ఆజాద్ కాంగ్రెస్ పార్టీనుంచి వేరుపడి జమ్ములో కొత్త పార్టీని స్థాపించారు. డిఎపిని జమ్ములో గతనెల 26వ తేదీ ప్రారంభించారు. ఇందుకోసం ఆయనకు సుమారు 12మందికిపైగా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖ నేతలు కూడా ఆయన వెంట నడిచారు. వీరంతా పార్టీకి రాజీనామాచేసినవారే. గతనెల 27నుంచి ఆజాద్ కాశ్మీర్‌లోనే మకాం వేసి ఇపుడు జమ్ముకు తన మకాంను మార్చారు.

## బళ్లారి వెళ్లేందుకు గాలి జనార్ధన్‌రెడ్డికి అనుమతిపై సుప్రీంకోర్టు తీర్పు ఈ నెల 10కి వాయిదా

**న్యూఢిల్లీ, అక్టోబరు1:** బళ్లారికి వెళ్లేందుకు వీలుగా తన బెయిల్ షరతులను సడలించాలని గాలి జనార్దన్‌రెడ్డి పెట్టుకున్న పిటిషన్‌పై తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఈ నెల 10న నిర్ణయాన్ని వెల్లడించనున్నట్లు తెలిపింది. గాలి జనార్దన్‌రెడ్డి పిటిషన్‌పై జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణ మురారీల ధర్మాసనం వరుసగా రెండురోజులపాటు విచారించింది. గాలి జనార్దన్‌రెడ్డి తరఫున సుప్రీంకోర్టులో న్యాయవాది మీనాక్షి అరోడా తన వాదన వినిపించారు. తీర్పును రిజర్వ్ చేయడానికి ముందు ధర్మాసనం అంతకుముందు ప్రత్యేక కోర్టుకు ఇచ్చిన ఆదేశాలను గుర్తు చేసింది. మైనింగ్ స్కాంలో ఆరోపణలున్న జనార్దన్‌రెడ్డిపై విచారణను రోజువారీగా చేపట్టాలని ప్రత్యేక కోర్టును సుప్రీంకోర్టు ఇప్పటికే ఆదేశించింది. గాలి జనార్దన్‌రెడ్డి కుమార్తె బ్రాహ్మణి ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చారని, ఆ సందర్భంగా సిజేరియన్ ఆపరేషన్ జరిగిందని అరోడా కోర్టు దృష్టికి తెచ్చారు. బ్రాహ్మణి సెప్టెంబర్ 27న బెంగళూర్‌లో తన బిడ్డకు జన్మనిచ్చారని, బళ్లారిలో కాదంటూ కోర్టు ముందు సిబిఐ నివేదిక ఉంచింది. దాంతో, సిబిఐ వాదన పట్ల అరోడా ఆవేశంగా స్పందించారు. బళ్లారిలో బెంగళూర్‌లో ఉన్నట్లుగా తగిన ఆస్పత్రులు లేనందున అక్కడే ప్రసవించింది వాస్తవమే. కానీ, ఆ తర్వాత ఆమె బళ్లారి చేరుకున్నారని అరోడా వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా షా జోక్యం చేసుకుంటూ ఈ విషయంలో మాకు పూర్తి సానుభూతి ఉంది. బిడ్డ బళ్లారిలో జన్మించలేదని మీరు కోర్టులో చెప్పలేదు. కోర్టులో వాదనల తర్వాతే ఆమె బళ్లారికి వెళ్లారని సిబిఐ చెబుతోందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మీరెందుకు స్వరం పెంచారంటూ జస్టిస్ షా అరోడాను మందలించారు. మైనింగ్ స్కాం విషయంలో జనార్దన్‌రెడ్డికి 2009లో షరతులతో కూడిన బెయిల్‌ను సుప్రీంకోర్టు మంజూరు చేసింది. కర్నాటకలోని బళ్లారి, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, కడప జిల్లాలకు జనార్దన్‌రెడ్డి వెళ్లొద్దని కోర్టు షరతులు విధించింది. ఇప్పుడు తన కూతురిని చూడటానికి బెయిల్ షరతులను సడలించాలని జనార్దన్‌రెడ్డి మరోసారి కోర్టును ఆశ్రయించారు.



## ఇరాన్‌లో సాయుధ వేర్పాటు వాదుల దాడి,19 మంది మృతి



**దుబాయి, అక్టోబరు 1:** సాయుధ వేర్పాటువాదులు ఒక పోలీస్‌స్టేషన్‌పై జరిపిన దాడిలో 19 మంది చనిపోయారు. వీరిలోముగ్గురు ఇరాన్‌కు చెందిన ఎలైట్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డులు కూడా ఉన్నట్లు ఇరాన్‌ప్రభుత్వం వార్తా ఏజెన్సీ వెల్లడించింది. హంతకులు శుక్రవారం జరిగిపన దాడిలో మసీదు సమీపంలో ప్రార్థనలు చేసుకుంటున్నవారిని కూడా లక్ష్యంగాచేసుకున్నట్లు పోలీసులువ ఎల్లడించారు. జహేదాన్ నగరంలో జరిగిన ఈ దాడి పోలీస్ స్టేషన్ సమీపంలోనే జరిగింది. ప్రాదేశిక ప్రాంత గవర్నర్ హోస్సేన్ మోదరేసి మాట్లాడుతూ సుమారు 19 మంది చనిపోయారని, 32 మంది గార్డుసభ్యులున్నారని, వలంటీర్ బసిజి కూడా వారిలో ఉన్నట్లు తెలిపారు. ఈ ఘర్షణల్లో 19 మందిచనిపోగా మిగిలినవారికిసైతం గాయాలు అయినట్లు తేలింది. బెలూచీ వేర్పాటువాదుల నేతృత్వంలో సిస్తాన్, బెలూచిస్తాన్ ప్రాదేశిక సరిహద్దుల నుంచే ఈ దాడులుచేస్తున్నట్లు తేలింది. శని వారం జరిపిన ఈ దాడిలో వేర్పాటువాద గ్రూపుల ఆధ్వర్యంలోనే ఈ దాడులుజరిగినట్లు తేలింది. దేశ వ్యాప్తంగా ఇరాన్ మిలిటరీ గార్డులంతా కూడా పోలీస్ స్టేషన్ బేస్‌లుగా పనిచేస్తున్నారు. వేలాదిగా ఇరానియన్లు గడచిన రెండువారాలుగా మ్సా అమిని అనే యువతి మరణంపై నిరసన వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. రాజధాని టెహ్రాన్‌లో పోలీస్ నైతికవిభాగం ఆమెను హింసించడంపై ఆమె చనిపోయింది. తలకు చుట్టుకున్న స్కార్ఫ్‌ను వదులుగా వేసుకుందన్న అభియోగంపై ఆమెను తీవ్రంగా కొట్టారు. ఈనెల 17నుంచి జరుగుతున్న నిరసనల్లో 41 మందినిరసనకారులు పోలీసులు కూడా చనిపోయినట్లు తేలింది.

## మైనర్‌పై లైంగిక దాడి కేసులో నిందితుడికి 142 ఏళ్ల జైలు, రూ.5 లక్షల జరిమానా

**తిరువనంతపురం, అక్టోబరు 1:** కేరళలోని పతనంతిట్టలోని పోక్సో కోర్టు మైనర్‌బాలికను లైంగికంగా వేధించినందుకుగాను 142 సంవత్సరాల కఠిన కారాగారశిక్షను విధించింది. అంతేకాకుండా ఐదు లక్షల రూపాయలు జరిమానా చెల్లించాలని తీర్పు చెప్పింది. పదేళ్ల మైనర్‌బాలికను రెండేళ్లక్రితం నిందితుడు అత్యాచారంచేసాడు. పోక్సోచట్టంకింద కేసునమోదుచేసిన పోలీసులు నిందితుడిని కోర్టుకు హాజరుపరిచారు. ఈ కేసులో నిందితుడు జరిమానా చెల్లించనిపక్షంలో మరో మూడేళ్ల కఠినకారాగారశక్షను అనుభవించాలని, గరిష్ట శిక్షకాలం మొట్టమొదటిసారి ఒక పోక్సోకేసులో పతనంతిట్టలోనే పడిందని న్యాయనిపుణులు చెపుతున్నారు. ఆనందన్ పిఆర్ అలియాస్ బాబు అనే ఈ నిందితుడు ఇపుడు 60 ఏళ్లపాటుజైలులోనే ఉండాల్సి వస్తోంది. 2021నుంచి తిరువాళ్లపోలీస్ ఈతనిపై కేసునమోదుచేసి పదేళ్ల బాలికను 2019నుంచి 2021వరకూ లైంగికంగా వేధించాడని, అత్యంత క్రూరంగా అనేకపర్యాయాలు ఆమెపై అత్యాచారంచేసినట్లు అభియోగాలునమోదయ్యాయి. నిందితుడు బాధితురాలి ఇంటిపక్కనే నివసించేవాడని పైగా బాధితురాలికి బంధువేనని తేలింది. ప్రాసిక్యూషన్ తరపున ప్రిన్సిపల్‌ప్రాసిక్యూటర్ జాసన్ మాథ్యూస్ తన వాదనలు వినిపించారు. సాక్షుల వాంగ్మూలాలు, వైద్యరికార్డులు, ఇతర ఆధారాలతో ప్రాసిక్యూషన్ వాదనలతో కోర్టు ఏకీభవించింది. పోక్సో చట్టంకింద నమోదుచేసిన ఈకేసులో 142 ఏళ్లపాటు కఠిన కారాగారశిక్ష, ఐదులక్షల జరిమానాను విధించారు.

## అత్యంత స్వచ్ఛనగరంగా ఇండోర్
## సూరత్, నవీముంబయిలకు తర్వాతస్థానాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశంలో అత్యంత స్వచ్ఛనగరాల్లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరం వరుసగా ఆరోసారి కూడా ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత గుజరాత్‌లోని సూరత్, మహారాష్ట్రలోని నవీ ముంబయి ప్రాంతాలు మొదటి మూడు స్థానాలు సాధించాయి. కేంద్ర ప్రభుత్వ వార్షిక స్వచ్ఛత, పరిశుభ్రత సర్వేలో ఈమూడునగరాలు అత్యంత పరిశుభ్రంగా ఉన్నట్లు తేలింది. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులవరంగాచూస్తేమధ్యప్రదేశ్ మొదటిస్థానంలో నిలిచింది. 2022 సంవత్సరంలో మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో రాగా రెండోస్థానంలో చత్తీస్‌ఘర్, మహారాష్ట్ర మూడోస్థానంలో నిలిచాయి. ఇండోర్, సూరత్‌నగరాలు ఉన్నతస్థాయిలో నిలిచాయి. పెద్దనగరాల కేటగిరీలో ఈ రెండే ముందుస్థానంలో ఉన్నాయి. నవీ ముంబయి మూడోస్థానంలో నిలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ తర్వాత స్థానంలోకి వెళ్లింది. సుమారు వంద పట్టణప్రాంత స్థానిక సంస్థలపరంగా త్రిపుర టాప్ ర్యాంకులో ఉంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఈ అవార్డులను విజేతలకు ప్రధానం చేసారు. ఈకార్యక్రమంలో పట్టణ గృహనిర్మాణశాఖ మంత్రి హార్‌దీప్ సింగ్‌పూరి ఇతరులు హాజరయ్యారు. లక్ష లోపు జనాభా కలిగిన పట్టణాల్లో మహారాష్ట్రకు చెందిన పంచగని మొదటిస్థానంలో ఉంటే ఛత్తీస్‌ఘర్‌లోని పఠాన్(ఎన్‌పి) రెండోస్థానంలో నిలిచింది. మహారాష్ట్రలోని కర్హద్ మూడోస్థానంలో ఉంది. లక్షకుపైబడి జనాభా ఉన్న పట్టణాల్లో హరిద్వార్ అత్యంత గంగా జల స్వచ్ఛమైన నగరంగా మారింది. ఆ తర్వాత వారణాసి, రిషికేష్ నగరాలున్నాయి. అలాగే లక్షకుపైబడిన జనాభా ఉన్న నగరాల్లో బున్ బిజ్‌నోర్ కూడా ఉంది.

ఆ తర్వాత యుపిలోని కన్నౌజ్, ఫర్‌ముక్తేశ్వర్ నగరాలున్నాయి. ఇక మహారాష్ట్రలోని దేవ్‌లాలి పట్టణం దేశంలోని అత్యంత స్వచ్ఛమైన కంటోన్మెంట్ ప్రాంతంగా నిలిచింది. స్వచ్‌భారత్ మిషన్ అర్బన్ ప్రాంత సర్వేనిర్వహించి ఏడో విడత స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు బహూకరించారు. 2016లో 73 నగరాలను అధ్యయనంచేసినసర్వే ఈ ఏడాది 4354 నగరాలను పట్టణాలను సర్వేచేసింది.

2-10Pg6exHNWMJQE:Layout 1 10/2/22 12:38 AM Page 1



# రెండు కుటుంబ పార్టీ ప్రభుత్వాల వల్లే పోలవరం నిర్వాసితులకు తీవ్ర అన్యాయం

## బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు

**కూనవరం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** గత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ల నిర్వాకం వల్లనే పోలవరం నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, న్యాయం జరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ ప్రభుత్వానికి చేతకాకపోతే ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల నుంచి తప్పుకుంటే బాగుంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఆరోపించారు. మోడీ ప్రభుత్వమే పూర్తి చేసి నిరా ్వసితులకు న్యాయం చేస్తా మని సోము వీర్రాజు పేర్కొన్నారు. విలీన మండలాల ప్రజాపోరు యాత్ర సభ కూనవరంలో శనివారం జరిగింది. ఈ సభలో ఆయన ప్రసంగించారు. గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 20వేల కోట్ల రూపాయలను దోచుకున్నారని, సీఎం జగన్ ఆనాడు విమర్శించినట్లు ...గా గుర్తుచేశారు. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన పాత కాంట్రాక్టర్లను మార్చి దోచుకోవడానికి చూసు ...నారని విమర్శించారు. పోలవరం విషయంలో గత ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి కూడా ఒకే రీతిన వ్యవహరిస్తు ...నారని తీవ్రంగా విమర్శలు చేశారు. పోలవరం ముంపు పేరుతో కాంటూరు లెక్కలన్నీ తప్పులేనని వీటిని సరిచేసి నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. కేంద్రం నుండి మోదీ ప్రభుత్వం అన్ని పథకాలకు నగదు చెల్లిస్తు ...ంటే రాష్ట్ర ప్రభుత్వం ఇను ...స్తున్నా ప్రజలను మోసగిస్తు ...నారని ఆయన అన్నారు. విలీన మండలాల్లో వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏజెన్సీలో వైద్యుల కొరత తీవ్రంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈ సభలో అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత, మాజీ ఎమ్మెల్యే సత్య నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు భారతి, సోమల రామారావు, పాయం వెంకయ్య, కారం దొరయ్య, చిట్టిబాబు, వెంకటస్వామి, తమ్మయ్య, దొరయ్య తదితరులు పాల్గొన్నారు.





# అద్భుతంగా పనిచేస్తున్న సచివాలయ వలంటీర్ వ్యవస్థలు: ట్రైనీ ఐఏఎస్ అధికారులు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అమలవుతున్న సచివాలయ వ్యవస్థ-వాలంటీర్ వ్యవస్థ విప్లవాత్మకమని..ఈ రెండు వ్యవస్థలు అద్భుతంగా పనిచేస్తున్నాయని ట్రైనీ ఐఏఎస్ అధికారులు పేర్కొన్నారు. శిక్షణలో వున్న ఏడుమంది ఐఏఎస్ అధికారులు శిక్షణలో భాగంగా అనూప్‌ప్రియ నేతృత్వంలో నాలుగు రోజులపాటు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వింజమూరు మండలం ఊటుకూరులో బసచేసి వివిధ అంశాలపై అధ్యయనం చేసిన విషయం విదితమే. తమ శిక్షణలో చివరిరోజైన శనివారం కలెక్టరేట్‌కు వచ్చిన యువ ఐఏఎస్ అధికారులు కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్‌శంకరన్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్‌లతోపాటు జిల్లా అధికారులకు తాము అధ్యయనం చేసిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊటుకూరు గ్రామంలో నాలుగు రోజులపాటు పంచాయితీరాజ్ కార్యకలాపాలు..గ్రామీణ ఆరోగ్యం..విద్యావిధానం.. వ్యవసాయం..తాగునీటి సౌకర్యం..గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు అనే అంశాలపై అధ్యయనం చేశామన్నారు. గ్రామంలో అమలవుతున్న గ్రామ సచివాలయ వ్యవస్థ-వాలంటీర్ వ్యవస్థలు అద్భుతంగా పనిచేస్తున్నాయన్న వారు ఈ రెండు వ్యవస్థలు విప్లవాత్మకమార్పుకు శ్రీకారం చుట్టాయన్నారు. ఈ రెండు వ్యవస్థల ద్వారా గ్రామంలోని వివిధ కుటుంబాలకు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు సులువుగా అందుతున్నాయన్నారు. ఇక 108, 104, 102 సేవలు బాగున్నాయన్న ట్రైనీ ఐఏఎస్‌లు అలాగే ఏఎన్‌ఎం, ఆశావర్కర్ల పనితీరు బాగుందన్నారు. ఇక ఊటుకూరులో ఒక కోవిడ్ మరణాన్ని గుర్తించామన్న వారు ప్రజలందరూ కోవిడ్ వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్నారన్నారు. అదేవిధంగా గ్రామంలో పాముకాటుకు ఎక్కువమంది గురైనట్లు గుర్తించామన్న వారు ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నిచర్, తాగునీటివసతి, మరుగుదొడ్లు తదితర మౌళిక వసతులు చక్కగా వున్నాయన్నారు. గ్రామంలో బాలికలకు పదవ తరగతి పూర్తవగానే చదువు మాన్పించి పెళ్ళిళ్ళు చేస్తున్నట్లు గుర్తించామన్న ట్రైనీ ఐఏఎస్‌లు దూర ప్రాంత పాఠశాలలకు గ్రామం నుండి రవాణా సౌకర్యం కల్పించాల్సిన అవసరం వుందన్నారు. శిక్షణలో వున్న ఐఏఎస్ అధికారులు అర్పిత్‌గుప్తా, హారికేతింగ్, పంకజ్‌యాదవ్, సమీక్షరత్నేష్‌చంద్‌జైన్, సౌనంతాక్షి, సౌమ్యరంజన్‌ప్రధాన్‌లు ఊటుకూరులో తమ అనుభవాలను ఈ సందర్భంగా జిల్లా అధికారులకు తెలియజేశారు. కాగా ఈ కార్యక్రమంలో డిఆర్వో వెంకటనారాయణమ్మ, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ పెంచలయ్య, డిపిఓ ధనలక్ష్మి, ట్రాన్స్‌కో ఎస్‌ఈ విజయ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, సమగ్రశిక్ష ఏపీడీ ఉషారాణి, డిఈఓ రమేష్, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడి నాగరాజకుమారి, ఐసీడీఎస్ పీడీ ఉమామహేశ్వరిలు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించండి.. ధృవపత్రాలు పొందండి

## ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు

**సచివాలయం, అక్టోబర్01, ప్రభాతవార్త:** బకాయిలు చెల్లించడండి.. ధృవపత్రాలు సొంతం చేసుకోండి అంటూ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యంతో ఇంజనీరింగ్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగేళ్లు పూర్తి చేసి ఉత్తీర్ణులైనప్పటికీ కోర్సుకు సంబంధించి పూర్తి బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో సర్టిఫికెట్లు సొంతం చేసుకోలేకపోతున్నారు. ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు పొందినప్పటికి ఉన్నత చదువులకు వెళ్లాలనుకునే వారికి దీంతో తీవ్రమైన తలనొప్పిగా మారింది. మూడో ఏడాది 2020-21కు సంబంధించి ఒక విడత, 2022-23కు సంబంధించి మరో విడత బకాయిలు ఉండడంతో యాజమాన్యాలు ధృవపత్రాలను ఇవ్వలేమంటున్నారు. ఉద్యోగాల్లో చేరినప్పటికి ధృవపత్రాలు సత్వరమే అందించాలని ఆయా కార్పోరేట్ ఉద్యోగ సంస్థలు విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయి. మరో కొందరు ఉన్నత చదువులకు వెళ్లేందుకు అర్హతలు సాధించి సర్టిఫికెట్లు లేక తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. కొన్ని ఉద్యోగ సంస్థలు సర్టిఫికెట్లు అందించలేకపోతే ఉద్యోగాలు వదిలేసుకోవాలంటూ హుకుం జారీ చేస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు అంత బకాయిలు చెల్లించాలంటే ఎలా సాధ్యమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాల్సిన బకాయిలు చెల్లించి విద్యార్థుల జీవితాలను వెలుగు నింపాలని కోరుతున్నారు.

# గొంతుకోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన వీఆర్ఎ

**నెక్కొండ, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ గత 69 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో మనస్థాపానికి గురైన మండలంలోని దీక్షకుంట్ల గ్రామ వీఆర్ఏల మహమ్మద్ ఖాసీం శనివారం రిలే దీక్ష శిభిరం వద్ద బ్లేడ్‌తో గొంతుకోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడినాడు. వెంటనే స్పందించిన వీఆర్ఏలు ఖాసీం చర్యలను అడ్డుకొని చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరళించారు. 69 రోజుల నుండి రిలే దీక్షలు చేస్తున్న వీఆర్ఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నుండి ఏ మాత్రం స్పందన లేదని, రిలే దీక్షల కారణంగా వీఆర్ఏలను కుటుంబాల పోషణ కష్టంగా మారిందని తన ఆత్మహత్యతోటైన ముఖ్యమంత్రి స్పందిస్తాడనే ఉద్దేశంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఖాసీం చెప్పారు. ఇటీవలనే కరోనా జబ్బుల నుండి బయటపడిన తనకు కరోనా కారణంగా చికిత్సకు రెండు లక్షల రూపాయలు అప్పు కాగా చాలి చాలని జీతాల కారణంగా అప్పులు మరింత పెరగడం, అప్పులు ఇచ్చిన వారి నుండి తీర్చమంటూ వత్తిళ్లు పెరిగాయంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏల పేస్కల్ చేయని కారణంగా వీఆర్ఏల ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. తాను ఆత్మహత్య చేసుకొనుటకు క్రిమీసంహారక మందు కొనుటకు డబులు లేకపోగా అప్పుకూడా పుట్టకపోవడంతో బ్లేడ్‌తో గొంతు కోసుకున్నట్లు ఖాసీం విలపిస్తూ చెప్పారు.

తన చావుతోటైనా వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పరిష ్కరిస్తుందన్న ఉద్దేశంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. వీఆర్ఏ ఆరోగ్య పరిస్థితిని ఎస్ఐ సీమాపర్వీన్ ఆసుపత్రిక డాక్టర్ ప్రార్థను అడిగి తెలుసుకోగా ప్రమాదం ఏమి లేదని చెప్పారు. వీఆర్ఏ ఖాసీంకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.



# రబీ నుండి నూతన పద్ధతులతో ధాన్యం సేకరణ

## పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీరపాండ్యన్

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో జరుగనున్న ధాన్యం సేకరణకు సంబంధించి నూతన పద్ధతులు అవలంబించేందుకు అవసరమైన విధివిధానాలు రూపొందిస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ వైస్‌చైర్మన్-మేనేజింగ్ డైరక్టర్ వీరప్యాండన్ పేర్కొన్నారు. 2022-23 ఖరీఫ్ సీజన్‌లో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో చేయాల్సిన ధాన్యం సేకరణపై ఆయన రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ కమీషనర్ అరుణ్‌కుమార్‌తో కలిసి శనివారం నెల్లూరు కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో ఆయాశాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అరుణ్‌ప్యాండన్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ నుండి నూతన పద్ధతులతో ధాన్యం సేకరణ జరుపనున్నామన్నారు. ఇందుకు అవసరమైన విధివిధానాలను రూపొందిస్తున్నట్లు పేర్కొన్న ఆయన రైతుభరోసాకేంద్రాలకు అనుసంధానంగా రైతులకు మేలు జరిగేలా ధాన్యం సేకరణలో టెక్నికల్ అసిస్టెంట్, రూట్ అసిస్టెంట్‌లను నియమిస్తున్నామన్నారు. ధాన్యం సేకరణకు అవసరమైతే సచివాలయ సిబ్బంది సేవలను కూడా వినియోగించుకుంటామన్న ఆయన ధాన్యం నాణ్యత పరిశీలన జరిపి తూకం వేసి సంబంధిత కాపీని సంబంధిత రైతులకు కూడా అందజేస్తామన్నారు.

**రబీలో ఉత్పన్నమైన సమస్యలు రాకుండా చర్యలు : అరుణ్‌కుమార్ :** సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ కమీషనర్ అరుణ్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం సేకరణకు సంబంధించి రబీలో ఉత్పన్నమైన సమస్యలు పునరావృతం కాకుండా ఖరీఫ్ సీజన్‌లో పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అనేక చర్యలు తీసుకుంటున్నారన్న ఆయన వాటిని క్షేత్రస్ధాయిలో అమలుచేయాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. కాగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు సమయం తక్కువ వున్నందున రబీ సీజన్‌లో ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజర్ పద్మ, మార్కెటింగ్ ఏడి అనితకుమారి, జిల్లా వ్యవ సాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, ఆత్మకూరు ఆర్‌డిఓ కరుణకుమారి, సహాయ పౌరసరాలశాఖాధికారులైన రవి, పుల్లయ్యలతోపాటు అందరు సివిల్‌సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

# పెళ్లి కానుకపై ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలు, ప్రకటనలు

## తెలుగు డ్వాక్రా, అంగన్‌వాడీ సాధికార కమిటి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**జగ్గయ్యపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 40 నెలలుగా పెళ్ళి కానుకల పథకాన్ని నిర్వీర్యంచేసి నేడు పథకాన్ని వైఎస్‌ఆర్ పెండ్లి కానుకగా మారుస్తూ అర్థంలేని నిబంధనలతో పిచ్చి ప్రకటనలు చేస్తూ కట్టుకథలతో గోబెల్స్ ప్రచారం తల బెట్టారని రాష్ట్ర టిడిపి అంగన్‌వాడీ విభాగ అధ్యక్షురాలు ఆచంట సునీత మండిపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల్లో దాదాపు 2 లక్షల వరకు పెండ్లి కానుక పథకానికి దరఖాస్తులు వస్తే ఒక్కరికి కూడా ఒక్క రూపాయి అందించలేదన్నారు. ఈవిషయాన్ని వారి అధికారిక వెబ్‌సైట్లలోనే స్పష్టంచేశారన్నారు. ఇప్పుడు ఏదో చేసేశాం, ఎంతో ఇచ్చేశాం అంటూ ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటన్నారు. వైఎస్‌ఆర్ పెళ్ళి కానుకగా 2019లోనే సెప్టెంబర్ 19వ తేదీన జీవో నెం.105 జారీచేశారన్నారు. 2020 నవంబర్ 11వ తేదీన విజయవాడలో నిర్వహించిన అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమంలో పెండింగ్‌లోవున్న దరఖాస్తుల్ని కూడా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారన్నారు. 2021 జనవరిలో అర్హతలను నిర్ధారించారని, పెళ్ళి కానుక అమలుచేయాలంటూ మైనార్టీ హక్కుల పరిరక్షణ కమిటి నేత షిబ్లీ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేస్తే ప్రభుత్వం తమ వద్ద నిధుల్లేవని అందువల్ల నిలిపివేసినట్లు న్యాయవాది ద్వారా కోర్టుకు వివరించారన్నారు. అలాంటి జగన్మోహనరెడ్డి నేడు కళ్యాణమస్తు, షాదీ తోఫా పేరుతో భారీ ప్రకటన ఇవ్వటం ప్రచారం హోరెత్తించటం చూస్తే ఎలా నవ్వాలో అర్థంకాని పరిస్థితి నెలకుందని ఎద్దేవాచేశారు.



# తక్షణం బిపి మండల్ విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టాలి

## రైల్వే ఒబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్



**విజయవాడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** గుంటూరులో తక్షణం బిపి మండల్ విగ్రహ ప్రతిష్టాపనను చేపట్టాలని రైల్వే ఎంప్లాయిస్ ఓబిసి అసోసియేషన్ డిమాండ్ చేసింది. శనివారం విజయవాడలో జరిగిన మీడియా సమావేశంలో రైల్వే ఎంప్లాయిస్ ఓబిసి అసోసియేషన్ సౌత్‌సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి బివిఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ గుంటూరు నగరంలో బిసిలకు ఆరాధ్య దైవమైన బిపి మండల్ విగ్రహ ప్రతి ష్టాపనకోసం నిర్మించిన స్థూపాన్ని పునర్నిర్మించి అదే చోట మండల్ విగ్రహాన్ని ప్రతిష్టాపించాలని డిమాండ్ చేశారు. ఈ దాడి బిసిలపై ఇది దాడిచేసినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానిలో ముఖ్య కూడలిలో మండల్ స్మృతి వనం నిర్మించాలని, ప్రతి జిల్లా కేంద్రంలోనూ బిపి మండల్ విగ్రహాన్ని నిర్మించాలని, బిపి మండల్‌కు భారతరత్న సిఫార్సు చేస్తూ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయాలని తమ సమావేశంలో తీర్మానాలను తెలిపారు. ఇకపై బిసి లపై ఇటువంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకో వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సూచించారు. కార్య క్రమంలో వర్క్‌షాప్ డివిజనల్ ప్రెసిడెంట్ ఎల్ఎస్ఆర్‌కె ప్రసాద్ పాల్గొని సమ న్వయం చేయగా, జోనల్ వైస్ ప్రెసిడెంట్ కెఎంకెవి ప్రసాద్, జోనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డివి గురునాథ్, విజయవాడ డివిజనల్ సెక్రటరి ఎస్ అర్జునరావు, పలు బ్రాంచిలకు చెందిన నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రూ.1.20 కోట్లు విలువ చేసే ఎర్ర చందనం దుంగలు స్వాధీనం

## రూ.30 లక్షల వాహనాలు సీజ్, 8 మంది ఎర్రస్మగ్లర్లు అరెస్టు: ఎస్పీ రిశాంత్‌రెడ్డి

**చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** చిత్తూరు ఈస్ట్ సర్కిల్ పోలీసులు సోమవారం తెల్లవారుజాము 1.20 కోట్ల రూపాయల విలువైన 122 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకొని 8 మంది ఎర్రస్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుండి 30 లక్షల రూపాయల విలువైన ఒక ఈచర్ లారీ, రెండు కార్లు, ఒక ద్విచక్రవాహనంను స్వాధీనం చేసుకొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రిశాంత్‌రెడ్డి శనివారం చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో విలేకరులకు వివరించారు. చిత్తూరు ఈస్ట్ సర్కిల్ పోలీసులకు ఎర్రచందనం అక్రమ రవాణాపై చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డికి పక్కా సమాచారం అందడంతో చిత్తూరు ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మద్దయ్యచ్చారి, చిత్తూరు తాలుకా ఎస్ఐ రామకృష్ణ, ఎన్ఆర్‌పేట ఎస్ఐ యు.ప్రతాప్‌రెడ్డిలు సిబ్బందితో కలిసి శనివారం ఉదయం 6 గంటలకు మురకంబట్టు-చెర్లోపల్లి రోడ్డులో హయాత్ జ్యూస్ ఫ్యాక్టరీ ఎదురుగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో మురకంబట్టు వైపు నుండి వస్తున్న ఒక ఈచర్ వాహనంను పోలీసులు తనిఖీ చేయగా అందులో పోలీసులకు భారీగా అక్రమంగా రవాణా చేస్తున్న ఎర్రచందనం దుంగలు కన్పించాయి. ఈ మేరకు పోలీసులు డ్రైవర్ గజేంద్రను అదుపులోకి తీసుకోవడంతో పాటు ఈ వాహనంకు పైలెట్ వాహనాలుగా వస్తున్న రెండు కార్లు, ఒక ద్విచక్రవాహనంను స్వాధీనం చేసుకొని అందులోని వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో డ్రైవర్‌గా పట్టుబడిన గజేంద్ర గంగాధరనెల్లూరు మండలం ఠాణా చెక్‌పోస్టు ఎన్టీఆర్ కాలనీకి చెందిన వాడు. ఇతనిపై ఇది వరకు నాలుగు అక్రమ ఎర్రచందనం రవాణా కేసులు వుండి ఇతను జైలుకు కూడా వెళ్ళి వచ్చాడు. అలాగే ఈ కేసులో యాదమరి మండలం కాశిరాళ్ళ గ్రామంకు చెందిన కెవి కిషోర్‌కుమార్(37), యాదమరి మండలం కమ్మరాయనిమిట్ట గ్రామంకు చెదిన ఎం.శివరామ్(36), చిత్తూరు కట్టమంచి వినాయకగుడి వీధికి చెందిన బి.నాగరాజు(39), తవణంపల్లి మండలం అరగొండకు చెందిన ఎస్.హరీష్ అలియాస్ అజిత్(22), యాదమరి మండలం కాశిరాళ్ళ మంగళపల్లికి చెందిన టి.జనార్ధన్(20), చిత్తూరు తోటపాళ్యం నీవానది వీధికి చెందిన ఎం.లోకేష్(35), చిత్తూరు తోటపాళ్యం గాంధీరోడ్డు ఎక్స్‌టెన్షన్‌కు చెందిన ఎ.అరవింద్(33)లను పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ రిశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కేసులో మరొక ప్రధాన నిందితుడు తమిళనాడు వేలూరు జిల్లా తన్నియంబాడికి చెందిన తంజి పరారీలో వున్నాడని ఇతనిపై చిత్తూరు ఉమ్మడి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో 24 ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు వున్నాయని ఇతను పం ారీలో వున్నాడని ఎస్పీ పేర్కొన్నారు.

పోలీసుల విచారణలో వీరు తిరుమల, తిరుపతి శేషాచలం అడవుల నుండి అక్రమంగా ఎర్రచందనం చెట్లను నరికి తమిళనాడుకు అక్రమ రవాణా చేసి భారీగా డబ్బులు ఆర్జించేవారన్నారు.





# వివాహేతర సంబంధానికి అడ్డుఅని భర్తనే హతమార్చిన భార్య!

## - హత్యకు ఐదు లక్షల సుపారీబేరం..

## - భార్య.. ప్రియుడు సహా ఆరుమంది అరెస్ట్

**కుప్పం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** అక్రమ సంబంధంకు తన భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన భార్య ప్రియుడితో కలసి కుట్ర పన్ని భర్తను హత్య చేయించింది. ఈ కేసులో మృతుడి భార్య, ప్రియుడు, మరో నలుగురు యువకులను అరెస్ట్ చేసినట్లు పలమనేరు డిఎస్పీ గంగయ్య, అర్బన్ సిఐ శ్రీధర్ తెలిపారు. శనివారం కుప్పం పిఎస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కుప్పం మండలం గరిగచీనేపల్లికి చెందిన హరీష్‌కుమార్ (30), స్నేహ (24) భార్యభర్తలు.హరీష్‌కుమార్ హైదరాబాదులో గ్రానైట్ పనికి వెళ్లి ఇంటికి వస్తుండేవాడు. కాగా గతనెల 25వతేది నుంచి తన భర్త హరీష్‌కుమార్ కన్పించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసిందన్నారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా 28వతేది మండలంలోని కృష్ణాపురం అటవీ ప్రాంతంలో ఓ మృతదేహం పడి ఉండగా అది హరీష్ కుమార్‌దేనని నిర్ధారించారు. దీంతో అర్బన్ సిఐ శ్రీధర్ కేసు కూపీ లాగారు. 24 గంటల్లోనే హత్యకేసును ఛేదించినట్లు తెలిపారు.

# వైఎస్ జగన్ బిసిల ద్రోహి :టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనో ్మహనరెడ్డి నియంతృత్వ పరిపాలన పరాకాష్టకు చేరుకుందని, బిసిల ద్రోహిగా తనను తాను నిరూపించుకున్నారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మండిపడ్డారు. బిసి కమిషనర్ రెండవ చైర్మన్, ప్రముఖ బిసి జాతీయ నేత బిపి మండల్ విగ్రహాన్ని గుంటూరులో ఏర్పాటుచేసేందుకు అన్ని పార్టీలు, వైసిపి తరపున ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని శంకుస్థాపన చేసిన దిమ్మె నిర్మాణాన్ని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రాత్రికి రాత్రి ధ్వంసం చేయటంబట్టి ఈప్రభుత్వ తీరుతెన్నులను రాష్ట్ర ప్రజలు, బిసిలు గ్రహించారన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని, తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈసందర్భంగా నలుపురంగు రిబ్బన్లతో జరిగిన సంఘటనను ఖండిస్తూ శనివారం జగ్గయ్యపేటలోని మహాత్మా జ్యోతీరావు, సావిత్రిపూలే దంపతుల విగ్రహానికి పూలమాలలు అలంకరించి బిసి నాయకులతో కలిసి నిరసన వ్యక్తంచేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను హైవేలపై, ప్రభుత్వ స్థలాల్లో వైసిపి నాయకులు ప్రతిష్టించినా తప్పులేదని, బిసిల ఆరాధ్యదైవమైన బిపి మండల విగ్రహ ప్రతిష్టకు సహకరిస్తున్నట్లు నమ్మబలికి తుదకు శంకుస్థాపన దిమ్మెను కూల్చివేయటం అనైతికమన్నారు. బిసిలకు అండగా ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ మాత్రమే నిలుస్తుందన్నారు. ఎన్‌టిఆర్, చంద్రబాబునాయుడు బిసిల అభ్యున్నతికి చేసిన కృషి మరెవ్వరూ చెయ్యలేదన్నారు. నియోజకవర్గ బిసి మహిళా విభాగం అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి ్మ బిసిలను అలక్ష ్యంచేసే పార్టీలు అంతరించిపోవటం తథ్యమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు.



కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, ధూళిపాళ్ళ లక్ష ్మణరావు, కానూరి కిషోర్, రావూరి శ్రీనివాసరావు, గడ్డం హుస్సేన్, ఆవుల రామారావు, పితాని శ్రీనాథ్, ఎం కోటేశ్వరరావు, కౌన్సిలర్లు పేరం సొదేశ్వరరరావు, గొట్టి నాగరాజు, ఇర్రి నరసింహారావు, నాయకులు కొర్రకూటి సైదులు, దేవరకొండ ఆనంద్, గెల్లా వైకుంఠేశ్వరరావు, కేళీ నాగేశ్వరరావు, పెనుమచ్చ వర్మ, షేక్ ఇంతియాజ్, ఆవుల నాని, ఈగ వెంకటేశ్వరరావు, మొగిలి హరి, ఝధూపాటి నరసింహారావు, తమ్మిసెట్టి నరసింహారావు తదితరులుపాల్గొన్నారు. కాగా అన్న క్యాంటీన్‌లో 79వ రోజు శనివారం శ్రీరాం రాజగోపాల్ వితరణతో పేదలకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

## హైకోర్టు సిజె జస్టిస్ మిశ్ర



**తిరుమల,అక్టోబర్ 01 ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసి మాసం శనివారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర దర్శించుకున్నారు. శనివారం వేకువజామున విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర ఆలయం వద్దకు చేరుకోగానే టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సు లందుకున్నారు. వేంకటేశ్వరస్వామి కరుణా కటాక్షాలతో ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని ప్రార్థిం చినట్లు తెలిపారు. అనంతరం రంగ నాయ కుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఓ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు.



## శారదా పీఠాధిపతి శ్రీస్వరూపానంద స్వామి ఆశీస్సులు తీసుకున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



11లో

## సీఎంఆర్ షాపింగ్ మాల్ ఆవరణలో దుర్గమ్మ మహాలక్ష్మీ దేవిగా దర్శనం

శ్రీకనకదుర్గమ్మవారు కరెన్సీ నోట్లతో అలంకరణ





11లో



# నేడే విశాఖలో భీమా జ్యువెలరీ నూతన షోరూం

### ప్రారంభించనున్న సినీనటి నిక్కి గల్రాని

అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

పురాతన సంప్రదాయపు స్వచ్ఛత, అద్భుతమైన హస్తకళా నైపుణ్యాంతో భీమా జ్యువెల్లరీ స్టోర్ తన సరికొత్త షోరూంను విశాఖలో ప్రారంభిస్తోంది. ఈనెల 2వ తేదీ ఆదివారం ఆశీలమెట్ట సంపత్ వినాయక గుడి రోడ్డు వేమన మందిరం ఎదురుగా సినీనటి నిక్కి గల్రాని చేతులమీదుగా ప్రారంభోత్సవం జరగనుంది. ఇందుకు సంబంధించి వివరాలు భీమా జ్యువెలరీ చైర్మన్ డాక్టర్ బి.గోవిందన్ శనివారం ఓ హోటల్‌లో ఏర్పాటుచేసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వ్యాపారవేత్త భీమా భట్టర్ గా ప్రసిద్దిగాంచిన కె.లక్ష్మీనారాయణ భట్టర్‌చే 1925లో స్థాపించిన ఈ బ్రాండ్ బంగారు వజ్రాల వెండి ఆభరణాల ప్రపంచంలో తిరుగులేని నాణ్యత ప్రమాణాలు సెట్ చేసిందన్నారు. విశాఖలో భీమా జ్యువెల్లరీ స్టోర్ అత్యంత ఆధునికమైన ఈ షోరూంలో విస్తృత శ్రేణిలో సంప్రదాయ, సమకాలిన సేకరణ సంబంధిత డిజైన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రత్యేకమైన ఆఫర్స్‌తో పాటు సరికొత్త షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. దక్షిణ భారతదేశంలో ఏడాదిలో 50 నుంచి 60 వరు మిగతా 11లో








స్వచ్ఛ సర్వేక్షణ్ -2022లో

# 'గ్రేటర్'కు 4వ ర్యాంక్

### అవార్డును స్వీకరించిన మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, కమిషనర్ రాజాబాబు ఉత్తమ అవార్డు కైవసం చేసుకోవడం పట్ల పలువురు హర్షం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

దేశ వ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్-2022 పోటీలో మహా విశాఖ మునిసిపల్ కార్పొరేషన్(జీవీఎంసీ)కి నాల్గో ర్యాంకు లభించింది. దేశవ్యాప్తంగా నగరాల మధ్య జరిగిన పోటీలో మొదటి పది ర్యాంకుల్లో రాష్ట్రానికి మూడు ర్యాంకులు లభించాయి. మొదటి ర్యాంకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌కు లభించగా, రెండవ ర్యాంకు గుజరాత్‌లోని సూరత్‌కు, మూడో ర్యాంకు మహారాష్ట్రలోని నావి ముంబై సాధించింది. మొదటి పది ర్యాంకుల్లో ఏపీ లభించిన మూడు ర్యాంకుల్లో జీవీఎంసీకి నాల్గో ర్యాంకు లభించగా, విజయవాడకు ఐదో ర్యాంకు, తిరుపతికి ఏడో ర్యాంకు లభించాయి. అయితే.. నాల్గో ర్యాంకు సాధించిన జీవీఎంసీకి ఏడు వేల మార్కులకు 6,701 మార్కులు లభించాయి. మూడు వందల మార్కులకు నిర్వహించిన పార్టు-1, ఎస్ఎల్‌పి కేటగిరి పోటీలో 2,536 మార్కులు లభించగా, పార్టు 2ఎ, జీఎఫ్‌సీ కేటగిరిలో 1050 మార్కులు, పార్టు 2బి, ఓడిఎఫ్ కేటగిరిలో వెయ్యి మార్కులు, పార్టు 3, సిటిజన్ వాయిస్ కేటగిరిలో 2,115 మార్కులతో మొత్తం 6,701 మార్కులతో జీవీఎంసీ నాల్గో స్థానంలో నిలిచింది. 6,699 మార్కులతో విజయవాడ ఐదో స్థానంలో నిలవగా, 6,584 మార్కులతో తిరుపతి తొమ్మిదవ స్థానంలో నిలిచింది. కాగా, గత ఏడాది జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్-21 పోటీలో జీవీఎంసీకి తొమ్మిదవ స్థానం రాగా, ఈ ఏడాది మాత్రం నాల్గో స్థానం లభించింది.

### అవార్డును స్వీకరించిన మేయర్, జీవీఎంసీ కమిషనర్

స్వచ్ఛ సర్వేక్షణ్-22 పోటీలో జీవీఎంసీకి నాల్గో స్థానం లభించిన నేపథ్యంలో శనివారం ఢిల్లీలోని తలక్ తోరా ఇండోర్ స్టేడియంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర పట్టణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి హారదీప్ సింగ్ పూరీ చేతులమీదుగా మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, పూర్వ కమిషనర్ లక్ష్మీశలు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను స్వీకరించారు. అవార్డుల స్వీకరణ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ సన్యాసిరావుతో పాటు సీఎంహెచ్ఓ డాక్టర్ శాస్త్రి కూడా పాల్గొన్నారు

### పలువురు హర్షం

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జీవీఎ ంసీకి నాల్గో ర్యాంకు లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు. గత ఏడాది తొమ్మిదవ ర్యాంకు లభించగా, ఈ ఏడాది మరింత ఉత్తమ ర్యాంకు కైవసం చేసుకోవడం వెనుక జీవీఎంసీ పారిశుధ్య సిబ్బందితో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా వుందని పలువురు వివరిస్తున్నారు.

## ఉత్తమ ర్యాంకు ఎంతో సంతృప్తినిచ్చింది

### మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త



స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో జీవీఎంసీ నాల్గో స్థానాన్ని కైవసం చేసుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని మహా విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి వెల్లడించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవలో భాగంగా శనివారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అవార్డును స్వీకరించిన అనం తరం ఆమె మాట్లాడారు. ఉత్త మ స్థానం ల భించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. నగరంలో వ్యర్థాల సేకరణ, ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జీవీఎంసీ మిగతా11లో

# ప్రజలందరికీ అందుబాటులో మెరుగైన వైద్యం

### వైద్యరంగానికి పెద్దపీట : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజని

ప్రభాతవార్త, విశాఖపట్నం



ప్రతి పేదవాడికి కార్పొరేట్ ఆస్పత్రిలో అందే వైద్యం కంటే మెరుగైన వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలో అందించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా ఇంచార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యశాఖామంత్రి విడదల రజని అన్నారు. శనివారం ఉదయం జిల్లాలో మంత్రి విడదల రజని, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా జీవీఎంసీ 59వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీ నక్కవానిపాలెంలో రూ.98.50 లక్షలతో నూతనంగా నిర్మించిన వైయస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని, 58వ వార్డు ములగాడలో రూ.99.80లక్షలు, 40 వార్డు ఎకెసి కాలనీలో 96.50 లక్షల రూపాయల ఎన్‌యుహెచ్‌ఎం నిధులులతో నూతనంగా నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా 63వ వార్డు క్రాంతి నగర్‌లో రూ.99.40లక్షల ఎన్‌యుహెచ్‌ఎమ్ నిధులతో నూతనంగా నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రానికి మంత్రి విడదల రజని, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునతో కలిసి ప్రారంభించారు. అనంతరం 21వ వార్డు పెద్దవాల్తేరు ఈఎన్‌టి ఆసుపత్రి ఆవరణలో రూ.80 లక్షల ఎన్‌యుహెచ్‌ఎమ్ నిధులతో నూతనంగా నిర్మించబోవు వైయస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులతో వైద్య సేవలు, ఆసుపత్రిలో శానిటేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాణి చంద్రమణీ దేవి ఆసుపత్రిని సందర్శించిన అక్కడ వైద్యం పొందుతున్న పిల్లలు, వారి కుటుంబ సభ్యులతో వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

### డ్రగ్స్ స్టోర్‌ను పరిశీలించిన మంత్రి

మందులు భద్రపరిచే ఆధునిక భవనాన్ని వైద్య శాఖామంత్రి పరిశీలించారు. అదేవిధంగా మందులు భద్రపరిచే విధానం, సకాలంలో ఆసుపత్రులకు మందులను పంపిణీ, రికార్డుల పరంగా మందులు ఉన్నదీ లేనిదీ విషయాన్ని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు డ్రగ్స్ సరఫరా విషయంలో తగు సూచనలు జారీ చేశారు. ఇంకా అవసరమైన మందుల గురించి ప్రతిపాదనలు పంపాలని సిబ్బందిని ఆదేశించారు. ఎపిఎస్ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాయుడు డ్రగ్స్ సరఫరా వివరాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలు, పట్టణాలతో ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తోందని, ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ఈ పరిసర ప్రాంత ప్రజలందరూ ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవసరాల మేరకు అన్ని రకాల మందులను, వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచాలనేది ముఖ్యమంత్రి ఉద్ధేశ్యమని పేర్కొన్నారు. వైద్యంలో మరింత ఆధునికంగా ఆరోగ్య కేంద్రాలను, సిబ్బందికి తగిన రీతిలో శిక్షణ ఇచ్చి ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆసుపత్రి శానిటేషన్ విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని ఇఎన్‌టి ఆసుపత్రి శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో విఎంఆర్‌డిఎ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఆర్‌డిఓ హుసేన్ సాహెబ్, జిల్లా వైద్యాధికారిణి కె. విజయలక్ష్మి, కార్పొరేటర్లు, పలువురు వైద్యాధికారులు, మున్సిపల్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# విద్యతోనే మహిళా సాధికారిత

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

బాలిక విద్యను ప్రోత్సహించేలా, బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేసేలా సీఎం జగన్ కీలక చర్యలు చేపట్టారు. పేదింటి ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సాయం అందించేందుకు ప్రతిష్టాత్మకు పథకం కల్యాణమస్తు, షాది తోఫా లకు ప్రారంభించారు. వాటికి ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ పెళ్లి కానుకను అందుకోవాలంటే ఆడపిల్లలు కనీసం పదవ తరగతి చదవాలి. పాఠశాలల్లో బాలికల శాతాన్ని పెంచేందుకు వీలుగా ఈ నిబంధనను చేర్చారు. ఈ పథకాలు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ పథకానికి అర్హత సాధించాలంటే వధువుతో పాటు వరుడు కూడా కనీసం పదవ తరగతి వరకు చదువుకోవాలి. అంతే కాకుండా వధువు వయస్సు 18 ఏళ్లు, వరుడికి 21 ఏళ్లు నిండాలి.

ఎస్సీలకు లక్ష రూపాయలు. కులాంతర వివాహం చేసుకునే ఎస్సీలకు 1,20,000 ఎస్టీలకు లక్ష రూపాయలు, కులాంతర వివాహం చేసుకునే ఎస్టీ లకు 1,20,000, బీసీలకు 50,000 కులాంతర వివాహం చేసుకునే బీసీలకు 75వేల రూపాయలు, మైనార్టీలకు లక్ష రూపాయలు, దివ్యాంగులకు లక్షా 50 వేల రూపాయలు, నిర్మాణ కూలీలకు 40వేల రూపాయలు ఇస్తారు. గత ప్రభుత్వంతో పోలీస్తే ప్రస్తుతం పేదకుటుంబాలకు ఇచ్చే పెళ్లి కానుకను వైఎస్సార్‌సీసీ ప్రభుత్వం భారీగా పెంచింది. మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తున్న సీఎం జగన్ ప్రభుత్వం ఆ దిశగా వేసిన అడుగు ఇది.



## ఏపీకి 5జి సేవలు విస్తరింపచేయాలి

### రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్



విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

ఐటీ, ఎలక్ట్రానిక్ రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న ఆంధ్ర ప్రదేశ్‌కు 5జి సేవలు విస్తరింపచేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కోరారు. దేశంలో తొలిసారిగా 5జి సేవలను భారత ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆవిష్కరించారు. ఈ మిగతా11లో



## ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత

### ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ పే స్కేల్-మూడో ఏటా సంక్షేమ బావుటా

విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాజ్యసభ సభ్యయలు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలను ప్రస్తావించారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ మీద మూడు రెట్లు అధికంగా ఖర్చు చేస్తోందన్నారు. పేద, ప్రజలు ఆరోగ్యం, వారి బాగోగులు పరిరక్షించడంలో సీఎం జగన్ నిబద్ధతకు ఈ గణాంకాలే నిదర్శమన్నారు. ప్రజా రవాణా విభాగం ఉద్యోగులుగా మారిని ఆర్టీసీ ఉద్యోగులు ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి ప్రభుత్వ పే స్కేలు ప్రకారం జీతాలు అందుకోనున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్‌ను నెరవేరస్తూ సీఎం జగన్ గతంలోనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం పే మిగతా11లో

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుకు నిరసన కార్యక్రమం

### దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జీ

అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుకు నిరసనగా దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం దగ్గర రెండో రోజు రిలే నిరాహార దీక్షలో 31వ వార్డు సభ్యులు, 32వ వార్డు సభ్యులు, 33వ వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 31వ వారు ప్రెసిడెంట్ సార్ పిల్ల మహేష్, 32వ వార్డు కార్పొరేటర్ అభ్యర్ధి పంపన రాజలక్ష్మి, 33 నుంచి వార్డు అధ్యక్షులు బంటుపమిల్లి సూర్యానారాయణ, పార్లమెంట్ కమిటీ నియకులు డా.వి విల్లూరి చక్రవర్తి, 32, 34 క్లస్టర్ ఇన్చార్జి పుక్కల అప్పన్న, దక్షిణ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పశ్చిమ నియోజకవర్గంలో పలుచోట్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం

### ముఖ్యఅతిధిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని



గాజువాక, అక్టోబర్ 1, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం 58, 59, 40, 63వ వార్డుల్లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం శనివారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, నియోజకవర్గ ఇంచార్జి ఆడారి ఆనంద్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజలందరికీ ఉచిత వైద్యం అందాలనే మంచి సంకల్పంతో నిధులు కొరత ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు సిద్ధం చేశారని అన్నారు. వైసీపీ మిగతా11లో





## సిఎంఆర్ గ్రూప్ ఎలక్ట్రానిక్ పరికరాలు అందజేత



అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే సిఎంఆర్ సంస్థల ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ గాజువాకలో ట్రాఫిక్ ఇబ్బందులను గుర్తించి మిగతా 11లో





## రక్తహీనతను అధిగమించడానికి పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం

వార్త 12లో



## మూడు రాజధానులు-పరిపాలన వికేంద్రీకరణపై రౌండ్ టేబుల్ సమావేశం

వార్త 12లో





## ప్రజా సంక్షేమ పాలనే మా ధ్యేయం

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అవంతి

వార్త 9లో

# 90 శాతం హామీలు నెరవేర్చారు
**మాజీ మంత్రి, విశాఖ జిల్లా వైకాపా అధ్యక్షులు ముత్తంశెట్టి**

సింహచలం, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహలక్ష్మి నృసింహస్వామి వారిని మాజీ మంత్రి, విశాఖ జిల్లా వైకాపా అధ్యక్షులు ముత్తంశెట్టి దర్శించుకున్నారు. దర్శనంతరం ఆయన కొండకింద జగనన్న చేయూత కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముత్తంశెట్టి మాట్లడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల హామీల్లో 90శాతం పూర్తి చేశారన్నారు. ఆయన వెంట అడవివరం క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు కె.అప్పలస్వామి బృందం, యర్ర వరంబాబు, బృందం సీనియర్ నాయకలు కె.సత్తిబాబు, ఎన్.అప్పారావు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీమహాలక్ష్మి అవతారంలో కనకదుర్గమ్మ

చోడవరం, అక్టోబరు 1, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా చోడవరంలో ప్రఖ్యాతి గాంచిన శ్రీ విజయ కనకదుర్గమ్మ వారి ఆలయంలో శరన్నవరాత్రి 6వ రోజు సందర్భంగా శనివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జాము నుంచి అమ్మవారికి పంచామృతములు, సహస్ర నాణాల తోను శ్రీ సూక్త పూర్వకముగా కుంకుమ అభిషేకాలు, అనంతరం వేద పండితులచే మహాలక్ష్మీ హోమం నిర్వహించినట్టు దేవస్థానం ప్రధాన అర్చకులు పి.శివకుమార్ శర్మ తెలిపారు. నవరాత్రుల్లో దుర్గాదేవి ఆరో రోజు అవతారమైన శ్రీ మహాలక్ష్మీ మనోభిష్టానికి, సిరిసంపదకు, ధైర్యానికి అఖండ తేజస్సుకు ప్రతీక అని ఆలయ అర్చకులు తెలియజేశారు. మోటారు వర్కర్క్ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు 75 ఏళ్లకు పైబడి పాత బస్టాండ్ ఆవరణలో స్థాపించిన శ్రీ విజయ కనకదుర్గాదేవి ఆలయంలో నిర్వహించే ఆధ్యాత్మిక దైవిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చోడవరం, మాడుగుల, చుట్టుపక్కల అనేక గ్రామాల నుంచి భక్తులు ఇక్కడకు విశేషంగా తరలివస్తారని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# టీడీపీ రిలేనిరాహార దీక్షలు

చోడవరం, అక్టోబరు 1, ప్రభాతవార్త



చోడవరం పార్టీ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్యబాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లునాయుడు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తెలుగు సైనికులు బయలుదేరి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లునాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం చాలా హాస్యాస్పదంగా వుందని రాష్ట్ర పరిపాలన వ్యవస్థ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా భ్రష్టు పట్టించిందని అలాగే మీరు కట్టే నిర్మాణాలకు నచ్చిన పేరు పెట్టుకోండి అని పేర్లు మార్చే సంస్కృతికి చరమగీతం పాడాలని తెలిపారు. ఒకరు తాళి కడితే వేరొకరు విడాకులు ఇచ్చినట్టుగా వుందని ఎద్దేవా చేశారు. గత మూడున్నర సంవత్సరాలతో మీరు చేసే అభివృద్ధి శూన్యమని తెలియజేశారు. రోడ్లన్నీ చెరువులు తలపిస్తున్నాయని చిన్న పిల్లలు తల్లిదండ్రులతో ప్రయాణిస్తుంటే స్విమ్మింగ్ పూల్‌కు తీసుకువచ్చారా అని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలస్‌కే పరిమితయ్యారని జైలుకు వెళ్లే ముందు కుటుంబ సభ్యులతో గడుపుతున్నారని ప్రజలు బాధలు పట్టించుకోవడం లేదని తెలిపారు. 14, 15 ఆర్థిక సంఘం నిధులు పక్కదారి మళ్లించి పంచాయతీ సర్పంచ్‌లకు జీరోలుగా మార్చారని పంచాయతీలో అభివృద్ధి లేక సర్పంచ్‌లు లబోదిబోమని ఎందుకు పోటీ చేశామా అని బాధపడుతున్నారని గడచిన రెండు నెలల్లో బియ్యం భారీగా రేట్లు పెరిగాయని నిత్యావసర రేట్లు కూరగాయలు రేట్లు పెరిగాయని ప్రభుత్వం ఏమి పట్టించుకోవడం లేదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లను పూర్తిగా అనగదొక్కారని ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తున్నారని ప్రభుత్వ స్థలాలు క్వారీలు దోచుకుంటున్నారని రైతుల కడుపు కొడుతున్నారని అన్నా క్యాంటీన్లు ధ్వంసం చేస్తున్నారని వైఎస్ఆర్ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మరలా మార్పు చేసేంతవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని మళ్లీ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదటి సంతకం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు నామకరణం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ నాగగంగాధర్, పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, ఎక్స్ ఎంపీపీ పెదబాబు, దేవర రవికుమార్, ఎంపీటీసీ రూపాదేవిచిన్న, పంచాయతీ మెంబర్ పట్నాల సంతోష్, రాయన్ రాజుపేట సర్పంచ్ రామునాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎలకా మల్లిబాబు, లీగల్‌సెల్ స్టేట్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, లీగల్ సెల్ అధ్యక్షుడు కొల్లు శ్రీనివాసరావు, ఏడువాక లక్ష్మీణ్‌కుమార్, ఈర్ల శ్రీనివాస్, గొర్ల శ్రీనివాసు సుధాకర్, వాలిబోయిన దేవుళ్లు, జోగా కుల్లన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాయిద్య కళాకారులకు పింఛను ఇవ్వాలి

చోడవరం, అక్టోబరు 1, ప్రభాతవార్త



వాయిద్య కళాకారులకు ఎటువంటి గుర్తింపు లేకుండా పోతుందని వాయిద్య కళాకారులు అయిదు సంవత్సరాలు డోలు సన్నాయి ఇతర వాయిదాల్యలు నేర్చుకుని డిప్లమా సర్టిఫికెట్ పొంది వున్నారు. ప్రభుత్వం వారు బాషా సాంస్కృతి వారు వాయిద్య కళాకారులే ఇప్పటికైనా గుర్తించండి. గుర్తించి వారికి పింఛను ఇవ్వాల్సిందిగా కోరుతున్నామని డప్పు కళాకారులకు గుర్తింపు వుంది. నేర్చుకునే తరిఫీదు పొందిన వాయిద్య కళాకారులకు ఎటువంటి గుర్తింపు లేకుండా పోతోంది. ప్రభుత్వం గుర్తించి ఈ వాయిద్య వృద్ధ కళాకారులకు పింఛను ఇవ్వాల్సిందిగా వాయిద్య కళాకారులకు ఆంధ్ర రాష్ట్రంలో జరిగే శ్రీ త్యాగరాజు వాయిద్య కచేరి నిమిత్తం బాసా సంస్కృతి శాఖ వారు రాష్ట్రంలో ప్రతి మండలాలకు నియోజకవర్గాలకు రేపు ఇచ్చే జనవరిలో శ్రీ త్యాగరాజు వాయిద్య కచేరీలు జరుపుతున్నారు. కావున ప్రభుత్వం కల్చర్ యాక్టివ్ సంబంధించిన ప్రోగ్రామ్స్ కు నిధులు ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. కలలను ప్రభుత్వం సహకరించి సంస్కృతి కార్యక్రమాలను కాపాడాలని కోరుతున్నారు.

# టిఎన్‌టియుసి నియోజకవర్గ ప్ర.కా.గా 'అనిశెట్టి'
**నియోజకవర్గ అధికారప్రతినిధిగా కాకూరు చంద్రరావు**

కొయ్యూరు, అక్టోబర్1, ప్రభాతవార్త



టిడిపి అనుబంధమైన టిఎన్‌టియుసి (తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ పాడేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మండలానికి చెందిన అనిశెట్టి చిరంజీవి ఎన్నికకాబడగా, అధికారప్రతినిధిగా మండలానికి చెందిన కాకూరుచంద్రరావు ఎన్నికయ్యారు. టిఎన్‌టియుసి రాష్ట్రఅధ్యక్షులు రఘు రామకృష్ణంరాజు, మాజీమంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, జీసిసి మాజీ ఛైర్మన్ ఎంవివిప్రసాద్, టిడిపి నేతలు బొర్రా నాగరాజు, కొట్టగుల్లి సుబ్బారావు, లెనిన్, శశికుమార్ సమక్షంలో పాడేరు గిరిజనభవన్‌లో ఈమేరకు టిఎన్‌టియుసి నూతనకమిటి ఎంపికచేసినట్టు టిఎన్‌టియుసి ప్రతినిధులు ఒకప్రకటనలో తెలిపారు. మహిళా కార్యదర్శిగా మండలానికిచెందిన శ్యామలవరలక్ష్మి, సోషల్‌కన్వీనర్‌గా జగిలె వెంకటరమణ ఎన్నికవగా అరకుపార్లమెంటుగా మండలానికి చెందిన మాకాడబూర్గులయ్య ఎన్నికయారు. ఎన్నికైన మండలనేతలను పలువురు అభినందిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా అమ్మవారికి 'సారెచీరలు'
**కొయ్యూరు కనకదుర్గమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు**

కొయ్యూరు, అక్టోబర్1, ప్రభాతవార్త



గత ఆరు రోజులుగా మండల కేంద్రమైన కొయ్యూరులో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంవద్ద భక్తులు దసరా ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. తొలిరోజు నుంచి ఆలయం వద్ద సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా ఆరో రోజైన శనివారం అమ్మవారికి సారెచీరలు సమర్పణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సారెచీరల సమర్పణ కార్యక్రమంలో భవానిభక్తులైన జీసిసిమాజీఛైర్మన్ ఎంవివిప్రసాద్, టిఎన్‌టియుసి పాడేరు నియోజకవర్గ ప్రధానకార్యదర్శి అనిశెట్టిచిరంజీవి, భవానిభక్తులు మేడిబోయిన చక్రరావు, నల్లబ్బాయి మహిళలు పాల్గొన్నారు. శనివారం మధ్యాహ్నం ఆలయప్రాంగణంలో కొయ్యూరుకుచెందిన భవాని భక్తుడు అనిశెట్టి చిరంజీవి బ్రదర్స్ ఆర్థికసాయంతో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి నిర్వహించిన రేలారే సాంస్కృతిక కార్యక్రమం ప్రేక్షకులను ఆకట్టుకుంది.

# సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి చేద్దాం
**దౌనూరు గ్రామసభలో ప్రజాప్రతినిధుల తీర్మానం**

కొయ్యూరు, అక్టోబర్1, ప్రభాతవార్త



పంచాయితీ పరిధిలోని 13గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సమిష్టికృషి చేద్దామంటూ మండలంలోని దౌనూరుగ్రామసభలో ప్రజాప్రతినిధులు తీర్మానించారు. శనివారం దౌనూరు సచివాలయంలో దౌనూరుసర్పంచ్ పొట్టికభవాని అధ్యక్షతన, వార్డుమెంబర్ల సమక్షంలో కార్యదర్శి రేష్మ గ్రామసభ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా జెడ్పీటీసి వారానూకరాజు, ఎంపిటిసి బిడిజాన అప్పారావు, వైసిపి మండలనేతలు పొట్టికపోతురాజు, సురేష్‌పట్నాయక్ అలాగే 13గ్రామాల గ్రామపెద్దలు పండ్రగంగరాజు, దొండాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సభలో పంచాయితీపరిధిలోని 13గ్రామాల సమస్యలపై చర్చించారు. ఈ గ్రామసభలో 13 గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సింహాద్రి ఎన్టీపిసిలో దసరా సంబరాలు

పరవాడ, అక్టోబర్1, ప్రభాతవార్త



మహిశాసురమర్దిని కనకదుర్గమ్మ వారి పండుగ సందర్భంగా దేవి నవరాత్రులు ఎన్టీపిసి సింహాద్రిలో నిర్వహిస్తున్నామని హెచ్ఆర్ ఎజియం రుమాడి శర్మ అన్నారు. దేవి నవరాత్రుల్లో భాగంగా శనివారం ఎన్టీపిసి దీపాంజలినగర్‌లో దీపికా లేడిస్ క్లబ్ అద్వర్యంలో దశరా సంభరాల్లో భాగంగా బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణాల్లో ప్రసిద్ది చెందిన బతుకమ్మ సంభరాలు ఎన్టీపిసి సింహాద్రిలో జరుపుకోవడంతో ఆ ప్రాంత మంతా సందడిగా మారింది. భక్తి శ్రద్దలతో మహిళలు పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపిసి ఉద్యోగుల కుటుంభాలకు చెందిన మహిళలు, దీపికాలేడిస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ మండలంలో 3442 మందికి చేయూత నిధుల మంజూరు
**-ఏంపిపి పైలవెంకట పద్మలక్ష్మిశ్రీనివాస్**

పరవాడ, అక్టోబర్1, ప్రభాతవార్త

మండలంలో వైఎస్సార్ చేయూత 3 విడత నిధులు మంజూరు కావడంతో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ చేతులు మీదుగా 3442 మందికి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్ తెలిపారు. శనివారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతు లంకెలపాలెంలో జరిగిన ఓక కార్యక్రమంలో ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంను నిర్వహించామని అన్నారు. మండలంలో 3442 మందికి 64537500రూపాయాలు పంపిణీ చేసామని తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాపరిషత్ పరిధిలో 15 మందికి కారుణ్య నియామకాలు
**ఛైర్పర్సన్ సుభద్ర**

పరవాడ, అక్టోబర్1, ప్రభాతవార్త



కరోనా కష్టకాలంలో తమ వారిని పోగొట్టుకుని కుటుంభాలకు ఎటువంటి ఆసరా లేకుండా ఇబ్బందులు పడుతున్న వారి కుటుంభాలను త్వరతిగతిన ఆదుకోవాలనే ఉద్దేశంతో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ పరిధిలో గల వివిధ కార్యాలయాల్లో 15 మందికి కారుణ్య నియామకాలు చేసామని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ సుభద్ర అన్నారు. శనివారం విశాఖలో గల జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో జిల్లాలో వివిధ కార్యాలయాల్లో ఆఫీసు సబార్డినేట్‌లుగా11 మందికి, జూనియర్ అసిస్టెంట్‌గా2 ద్దరు, టైపిస్టుగా 2ద్దరుకు ఉద్యోగాలు కల్పించారు. ఉద్యోగ నియామకపత్రాలను ఛైర్పర్సన్ సుభద్ర, సిఇఓ సత్యనారాయణలు నియామకం పొందిన వారికి అందించారు. ఈసందర్బంగా ఛైర్పర్సన్ సుభద్ర మాట్లాడుతు కారుణ్య నియామకాలు పొందిన వారు తమ ఉద్యోగ భాద్యతలు చేపట్టాలని అన్నారు. భాద్యతతో ఉద్యోగాలు చేసి మంచిపేరు తెచ్చుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంప్లెక్సు దుర్గ దుడి వద్ద భారీ అన్నసమారాధన

పాడేరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



పాడేరు ఆర్టీసి కాంపెక్లు సమీపంలో ఉన్న శ్రీ కనకదుర్గదేవి ఆలయ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరగుతున్న నవరాత్రి మహోత్సవాలు సందర్బంగా శనివారం ఆలయం వద్ద భారీ అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసమరాధన కార్యక్రమానికి పాడేరు పట్టణంలో ఉన్న వేలాది మంది ప్రజలు, భవానీ మాలధారణ చేసిన భవానీ స్వాములు హాజరై అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# నాడు నేడుతో పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మారనున్న రూపురేఖలు
**రూ. కోటి రూపాయలతో నాడు నేడు పనులకు భూమి పూజ**

**కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు**

**పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి**



పాడేరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:

పేదవిద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో అందించాలనే లక్ష్యంతో కార్పోరేట్ పాఠశాలలు, కళాశాలలకు ధీటుగా నాడు-నేడు కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టి రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు రూపురేఖలు మార్చి కార్పోరేట్ కళాశాలలుగా తీర్చిదిద్ది దేశచరిత్రలోనే మంచి కార్యక్రమాన్ని అమలు చేసినఘనత రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దేనని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. నాడు నేడు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. శనివారం పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు నేడు పనుల శంఖుస్థాపన కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ముందుగా రూ/- కోటి 27వేల రూపాయలతో చేపట్టనున్న నాడు నేడు పనులకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ట్రైకార్ ఛైర్మన్ సతక బుల్లిబాబు, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషరాణి భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాడునేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అన్ని పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దారన్నారు. నాడునేడుతో పాడేరు ప్రభుత్వ జూనియర్‌కళాశాల రూపురేఖలు మారిపోనున్నాయని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతం పెరిందని అలాగే అమ్మఒడితో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా ఇవ్వడంతో పాటు అంతేకాకుండా పాఠశాలల్లో ఇంగ్లీషు మీడిమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత పదవులను అదిరోహించాలని ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ సతక బుల్లిబాబు, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, కళాశాల ప్రిన్స్‌పల్ సిహెచ్ రమాదేవి, మండల విద్యాశాఖ అధికారిణి సిహెచ్ సరస్వతీదేవి, హుకుంపేట జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ఉపాధ్యాయులు కె.రామారావు, పాడేరు వైస్ ఎంపిపి కనకాలమ్మ, శివకుమార్, పాడేరు గిరిజనసంక్షేమశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ అనుదీప్, విద్యాకమిటీ ఛైర్మన్, క్రాంతికుమార్, మహేష్, సంతోషిణి, రజని, ఉమమహేశ్వరరావు, వైసిపి నాయకులు కొట్టగుల్లి కొండాజీ, బోనంగిరమణ, వెయ్యాకులు సత్యనారాయణ, పూర్వవిద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ నాయకులు వినూత్న నిరసన

పాడేరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:




హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పాడేరు టిడిపి ఇన్‌చార్జి గిడ్డిఈశ్వరి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ జంక్షన్‌వద్ద చేపడుతున్న రిలేనిరాహారదీక్ష కార్యక్రమం శనివారం కూడా కొనసాగింది. ఈదీక్షలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రానాగరాజు తదితరులు అర్థనగ్నంగా ఉంటూ మోకాళ్లపై కూర్చొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్టీఆర్ యూనివర్సిటీకి ఆ పేరును కొనసాగించాలంటూ నినాదాలు చేసారు. ప్రభుత్వం చర్యలకు నిరసనగా వినూత్న అర్ధనగ్న కార్యక్రమం చేపట్టినట్టు రాష్ట్ర కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి, జ్ఞానేశ్వరి, చిట్టిబాబు. భీంబాబు, చింతపల్లి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల శంకుస్థాపనకు చర్యలు ముమ్మరం

మాకవరపాలెం అక్టోబరు 1 ప్రభాతవార్త



మాకవరపాలెంలో త్వరలో ముఖ్య మంత్రిచే శంఖుస్థాపన చేయనున్న స్థలాన్ని ఎమ్మెల్మే గణేష్ పరిశీలించారు. ఈమేరకు అయన శనివారం మండలంలోని బీమబోయినపాలెం రెవిన్యూ పరిదిలోని ఇటీవల భూసేకరణ చేసిన స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. సుమారు రూ,500కోట్లు వ్యవయంలో మంజూరయిన మెడికల్ కళాశాలను ముఖ్యమంత్రి వైఎస్, జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా మాకవరపాలెం వచ్చిన శంఖుస్థాపన చేసేందుకు ప్రభుత్వం పరంగా కావలసిన కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి వచ్చే స్థలం కళాశాల ప్రాంగణాన్ని ఎమ్మెలే గణేష్ ఎంపిపి సత్యన్నారాయణ పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసుతో కలిసి స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు పిల్లా శ్రీను వైసిపి నాయకులు చిటికిల వెంకటరమణ పెట్ల బధ్రాచలం వైస్ ఎంపిపి తుల్లి రాజారావు గొర్లి వాసుదేవనాయుడు తదితరులు పాల్గొన్నారు.



నెమలి కన్నులతో భక్తులకు దర్శనమిచ్చిన గాజువాక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారు. గాజువాక, ప్రభాతవార్త.



గవర జగ్గయ్యపాలెం శ్రీశ్రీశ్రీ దుర్గఅమ్మవారు శనివారం మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. 50 లక్షల రుపాయల కరెన్సీ నోట్లతో అమ్మవారిని చూడముచ్చటగా అలంకరించారు. పెద్దఎత్తున అమ్మవారిని చూసేందుకు తరలివచ్చారు. (గాజువాక, ప్రభాతవార్త)

# గవర జగ్గయ్యపాలెం దుర్గాంభిక అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్

గాజువాక, అక్టోబర్ 1, ప్రభాతవార్త



షీలానగర్ దగ్గర గవరజగ్గయ్యపాలెం శ్రీశ్రీశ్రీ దుర్గమాంభ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న సందర్బంగా అమ్మవారిని డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ శుక్రవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం డిప్యూటీ మేయర్‌ను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది ఇంకా ఘనంగా నిర్వహిస్తున్నందుకు ఆలయ కమిటీకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కాండ్రేగుల జగ్గారావు, ప్రతినిధులు పొలమరశెట్టి భూలిరాజు, ఆళ్ల బూలిరాజు, కాండ్రేగుల రాజు, యుగంధర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మాకవరపాలెంలో 5వందల కోట్లతో మెడికల్ కళాశాల - త్వరలో సి.ఎం.శంకుస్థాపన



మాకవరపాలెం అక్టోబరు 1 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మాకవరపాలెంలో రూ.500కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేసారని త్వరలో అయనే శంఖుస్థాపన చేస్తారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈమేరకు శనివారం మండలం కేంద్రం మాకవరపాలెం జిల్లాపరిషత్ హైస్కూల్ అవరణలో వైఎస్.అర్. చేయూత మూడవ విడత పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జరిగిన మహిళ మణుల బహిరంగ సభలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. 30సంత్సరాలు రాజీకీయం చేసిన అయ్యన్నపాత్రుడు కాళేజీలు తెచ్చామని గొప్పలు చెకునా న్నరని అదే మూడేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి నర్సీపట్నం నియోజవర్గంలో రూ,5వందల కోట్లుతో గ్రామీణ ప్రాంతాలకు అత్యవసరమైన మెడికల్ కళాశాల మంజూరుచేసారని ఈసందర్భంగా అయ్యన్నను ఎద్దేవాచేసారు. మాకవరపాలెం మెడికల్ కళాశాల ఏర్పాటుతో ఈప్రాంత అభివృద్ధితోపాటు నర్సీట్నం నియోజవర్గ ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల ప్రజలకు అదునాతన వైద్యసేవాలు అందుబాటులోనికి వస్తుందన్నారు. ప్రధానంగా మహిళలు అర్ధికంగా అభివృద్దిసాధించాల్న ప్రధాన ఉద్ధేశంతోనే ఎన్నో సంక్షేమ పధకాలు ప్రవేశపెట్టారని ఈసందర్భంగా తెలియజేసారు. మాకవరపాలెం మండలంలో చేయూత పథకంలో భాగంగా మూడు విడతల్లో రూ,32కోట్లు విడుదల చేసిన ఘణత అయనకే చెల్లిందన్నారు. మూడవ విడత చేయూతలో భాగంగా రూ,7కోట్ల70లక్షలు మహిళామణులు ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో బి.బి.పాలెం సిగ్మెంట్‌లో తనను ఎంపిటిసి గెలిపించి ఎంపిపిగా చేసిన ప్రజలకు ఎమ్మెల్యే గణేష్ అక్కడ ప్రజలకు మెడికల్ కళాశాల మంజూరుచేసి అప్రాంత అభివృద్ధికి అయన చేసిన సేవకు మనం విలువ కట్టలేమన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ వెలుగు ఎంపిఎం చినబాబు తామరం చెందిన వైసిపి సీనియర్ నాయకులు గొంతినహరిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో వైస్, ఎంపిపి రుత్తల లక్ష్మి తుల్లి రాజారావు వైసిపి సీనియర్ నాయకులు పెట్ల బద్రాచలం మండలయూత్ అధ్యక్షులు పిల్లాశ్రీను బోడ్డేటి వెంకటరమణ కన్నూరి నాయుడు(బంకునాయుడు) బొడ్డుగోవింద వెలుగు ఎపిఎం చినబాబు వెలుగు సిబ్బంది అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# భవానీ దీక్షాపరులకు ఉచిత భిక్ష - విశేష స్పందన
**తరలివస్తున్న భక్తులు దాతలకు వీసం సత్కారం**



నక్కపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



దుర్గాదేవి నవరాత్రులు సందర్బంగా భవానీ మాలధారణలు ధరించిన భవాని భక్తులు ఎక్కడా భిక్ష ఏర్పాటు చేసుకోకుండా నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో ప్రతీ రోజు ఊహించని విధంగా ఉచిత భిక్ష వందలాది మందికి ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వీసం శ్రీనులు పిలుపునందుకున్న దాతలు ఉచిత భిక్ష ఏర్పాటుకు ముందుకొచ్చి ప్రతీ రోజు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీ రోజు 500 నుంచి 600 వందల మంది వరకు భవానీ దీక్షా పరులు హాజరై భిక్షలో పాల్గొంటున్నారు. శనివారం పట్టణానికి చెందిన సకురు రమణి, దేశెట్టి గంగానాగేశ్వరరావు, కొల్నాటి నానాజీ, తాతాజీ దంపతులను వీసం రామకృష్ణ, శ్రీను, జెట్టీలు చిన్నానులు, ప్రసాదులు, గురుభవానీ దవరసింగి రాంబాబు పూజా కార్యక్రమం అనంతరం భిక్ష చేశారు. ఈ కార్యక్రమంలో నవర నూకరాజు శర్మ, పాండు గణేష్, గొడుగుల బంగారాజులు ఉన్నారు.

# కోరాడను అభినందించిన ప్రజా ప్రతినిధులు



నక్కపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

నక్కపల్లికి చెందిన వార్త స్టాఫ్ రిపోర్టర్ కోరాడ చంద్రరావును మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు సత్కరించారు. ఉమ్మడి జిల్లాలో తను పనిచేస్తున్న సంస్థలో ఉత్తమ పాత్రికేయునిగా ఈడి కుమార్ సంఘీ ద్వారా ప్రశంసలు పొందిన విషయం తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో కోరాడను సత్కరించారు. పాత్రికేయ వృత్తికే కాదు సమాజసేవలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తియని అటువంటి చంద్రరావుకు సంస్థలో గుర్తింపు రావడం మండలానికే గుర్తింపుయని వీసం రామకృష్ణ అన్నారు. ఆయనతో పాటు సత్కరించిన వారిలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, యువనాయకుడు మేడేటి శంకర్, ఉపసర్పంచ్ వీసంరాజు, వార్డు సభ్యులు గొడుగుల బంగారాజు, అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ, మాజీ ఉపసర్పంచ్ దేశెట్టి గంగానాగేశ్వరరావు, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి హరిబాబు, సూరిబాబు లంకా (మాస్టార్) సర్పంచ్ తళ్లా భార్గవ్, పట్టణ యువనాయకుడు, వీసం శ్రీనివాసరావు, ముద్దా శ్రీను, ఎల్లేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురుకి తీవ్రగాయాలు

నక్కపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



మండలంలోని వివిధ చోట్ల శనివారం జరిగిన వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. ఒడ్డిమెట్ట (దేవవరం) వద్ద ఆగివున్న లారీని వెనుక వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తాజ్‌ఉద్దీన్‌కు గాయాలు కాగా, మరోలారీ డ్రైవర్ గాయపడ్డాడు. తుని ఆసుపత్రికి హైవే సిబ్బంది చికిత్స నిమిత్తం తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో టీడీపీ నాయకులకు తీవ్రగాయాలు

నక్కపల్లి జాతీయ రహదారిపై నిల్చి ఉన్న ఇరువురు టీడీపీ నాయకులపై వ్యాన్ దూసుకుపోయింది. శనివారం ఉదయం నక్కపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు దేవవరపు కొండలరావు, సకూరు సత్యనారాయణలు తీవ్రంగా గాయపడ్డారు. హుటాహుటిన నక్కపల్లి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం విశాఖ తరలించారు. ఎస్ఐ జి.శిరీషా కేసు నమోదు చేశారు.

## శ్రీస్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఆశీర్వాదం తీసుకున్న కె కె రాజు




**అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

విశాఖ శ్రీశారదాపీఠంలో దసరా నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా శనివారం విశాఖ శ్రీ శారదాపీఠానికి వెళ్లి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామివారిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహాకామేశ్వరి పీఠంలో సామూహిక సుహాసిని పూజ



**అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

పెందుర్తి మండలంలో గల రాంపురం గ్రామంలో శనివారం ఆరోవ రోజు శ్రీ మహాకామేశ్వరి పీఠంలో అధిష్ఠానదేవత మహా కామేశ్వరీ అమ్మవారికి రుద్రాభిషేకం క్షీరాభిషేకం జరిగింది. అనంతరం సామూహిక సుహాసిని పూజలు నిర్వహించారు. అనేకమంది సుహాసీనిలు అమ్మవారి శేషవస్త్రాలను అందుకున్నారు. తరువాత తీర్థప్రసాదాలు, అన్నసంతర్పణ జరిగింది. సాయంత్రం దీపాలంకారణ సేవ కూడా జరిగిందని శ్రీ మహాకామేశ్వరీ పీఠం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడి వద్ద కెవిఆర్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ



**అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

సీతమ్మధార సాయిబాబా గుడి వద్ద గొలుగురి చంద్రశేఖర్‌రెడ్డి కెవిఆర్ గ్రూప్ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కామల వెంకటరెడ్డిని ఆహ్వానించడం జరిగింది. అనంతరం శ్రీ చక్రనవావరణ పూజలు జరుపుకొని, తదుపరి కెవిఆర్ గ్రూప్ సభ్యులు గొలుగూరి చంద్రశేఖర్‌రెడ్డి (బోస్) వారి దంపతులచే అన్నదాన కార్యక్రమం జరిగింది.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు



**అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విశాఖపట్నంలో శనివారం కళాశాలలో క్లీన్ ఇండియా క్యాంపేయిన్‌లో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్లు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ జోన్-1, డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, ప్రోగ్రాం ఆఫీసర్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో శుభ్రపరిచారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏహెచ్‌డి పుష్పలత, ఎన్‌వి పద్మకుమారి, సిహెచ్ తేజశ్వి, వైస్ ప్రిన్సిపల్ వై.లక్ష్మి, ఏజిడి డా. కె సుధ, ఎన్‌సిసి కోఆర్డినేటర్ డా.కె గీతాంజలి, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మాంసం దుకాణాలు బంద్

**విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మహాత్మాగాంధీ జయంతిను పురస్కరించుకొని జీవీఎంసీ పరిధిలో మాంసాహార విక్రయాలను ఆదివారం నిషేధించినట్టు కమిషనర్ రాజాబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీవీఎంసీ పరిధిలో అన్ని మాంసం, చేపలు, రొయ్యల మార్కెట్లు తదితర మాంసాహారం విక్రయించే దుకాణాలు నిషేధించినట్టు వివరించారు. ఎవరైనా మాంసం దుకాణాలు తెరిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## నేడు జర్నలిస్టుల దసరా సంబరాలు

### సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ



**అల్లిపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్‌లు సంయుక్తంగా ఆదివారం దసరా సంబరాలు నిర్వహించనున్నట్టు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు సమాఖ్య మహావిశాఖ అధ్యక్షులు పోతుమహంతినారాయన్‌లు తెలిపారు. ఈమేరకు శనివారం డాబాగార్డెన్స్ వద్ద ఒక ప్రైవేట్ హోటల్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా సంబరాలకు సంబంధించిన ఏర్పాట్లపై సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు, నారాయణలు మాట్లాడుతూ ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా దసరా సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఏయూ అసెంబ్లీ హాలు వేదికగా ఈ సంబరాలు జరగుతాయని ఉదయం 10 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అతిధుల ప్రసంగాలు, విందుభోజనం, మిఠాయిల పంపిణీతో ఆయా సంబరాలు ముగుస్తాయన్నారు. కావున జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు హాజరై దసరాసంబరాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాసరావు, ఏపి బ్రాడ్ కాస్ట్ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.మధు, జిల్లా ఉపాధ్యక్షులు బి.శివప్రసాద్ కామాకుల మురళీ కృష్ణ, జాయింట్ సెక్రటరీ ఎన్ రామకృష్ణ, ఎంఎ ఎన్ పాత్రుడు, తమటపు కృష్ణమూర్తినాయుడు, పిఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం



**పియంపాలెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆదేశాల మేరకు శనివారం జిల్లా యన్‌సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా॥ సమత, సిబ్బంది జీవీయంసీ పరిధిలో ఉన్నంటి వంటి ఆశ్రయ నిరాశ్రయుల వసతి గృహం నందు వృద్ధుల అందరికీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో తగు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆశ్రమంలో ఉన్న వారితో మాట్లాడి వారి వారి సమస్యలు అడిగి పలు సూచనలు ఇచ్చి వారిలో మనోధైర్యం కలిగించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా॥ సమత మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఈ వృద్ధుల దినోత్సవం జరుపుకునే ఆవశ్యకత అభినందనీయమని అన్నారు. పుట్టిన మనిషికి వృద్ధాప్యం రాక మానదు అని ఇదంతే సృష్టి ధర్మం అని రేపు మనం కూడా ముసలి వాళ్లం అవుతామని మనం ఏ బాటలో నడిస్తే మన పిల్లలు కూడా అదేబాటలో నడుస్తారని తల్లిదండ్రులను ప్రేమించడం గౌరవించడం మన బాధ్యత అని చెప్పారు. అక్టోబర్ 1న జరిగే అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం అక్టోబర్ మాసంలో కనీసం 15 రోజులు ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వృద్ధుల కోసం ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా॥ విజయలక్ష్మి కోరారు.

## గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



**కోటపాడు, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం తామరబ్బ పంచాయితీ, బొడ్డపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని పాత బొడ్డుపాడు గ్రామానికి 25 లక్షల రూపాయలతో ఏర్పాటు సిసి రోడ్డులను చిన్న సొంపురం నుంచి తామరబ్బ వరకు జుత్తాడ పాలెం మీదుగా 153 లక్షల రూపాయలతో నిర్మాణం చేసిన తారు రోడ్డులు ప్రారంభోత్సవం చేసిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు భీశెట్టి సత్యవతి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, మహిళలు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీసంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు



**అల్లిపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

శ్రీసంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. 19 రోజులకు గాను రూ. 13,31,171/- బంగారం ముత్యాలమాల 105 గ్రాములు గాను, వెండి 80 గ్రాముల 800 మిల్లి గ్రాములు గాను యుఎస్ఏ డాలర్స్ 60, సింగపూర్ -20 నేపాల్ రూపాయలు 10, 323 చెక్కులు గాను నమాదు అయి్యంది. ఆలయ ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ టిఆర్ చోళన్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి శివజ్యోతి, శ్రీవెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులుగా వి.వసంతకుమార్ వచ్చారు, దేవాలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి, బిజిఎస్ ప్రసాద్, ఈ అప్పలరాజు, భక్తులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ వేదికగా డాక్టర్స్ టి 20 ప్రీమియర్ క్రికెట్ లీగ్

### ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన పైడా కృష్ణ ప్రసాద్



**అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

విశాఖ వేదికగా అక్టోబర్ 14 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న డాక్టర్స్ టి 20 ప్రీమియర్ క్రికెట్ లీగ్ ప్రచార పోస్టర్‌ను ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ ఆవిష్కరించారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో ఐడిఏ రాష్ట్ర అధ్యక్షులు డా.శ్రీనివాస్, కార్యదర్శి డా.పాపారావు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ టీం ప్రతినిధి డా.వినోద్ బిర్ర, అడ్వైజర్ కె విజయమోహన్, డిపిసిఎల్ డాక్టర్స్ టి 20 ఫౌండర్ అనిల్ పెండేలా, వైజాగ్ యునైటెడ్ డెంటిస్ట్ టీ కెప్టెన్ డాక్టర్ రాజశేఖర్, వైజాగ్ అవెంజర్స్ టీం కెప్టెన్ డాక్టర్ లక్ష్మీపతి రాజు తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 200 మంది పైనే డాక్టర్లు ప్రీమియర్ క్రికెట్ లీగ్‌లో పాల్గొంటున్నారని సుమారు పది టీమ్‌లు ఈ పోటీలో తలపడనున్నాయని డిపిసిఎల్ డైరెక్టర్ టోర్నీ ఆర్గనైజర్ టి.దశరథరామరెడ్డి తెలిపారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు విజయలక్ష్మిగా భక్తులకు దర్శనం



**అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

నగరంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా శనివారం ఉదయం శ్రీ అమ్మవారు శ్రీ విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ అమ్మవారికి గులాబీలు పూజ నిర్వహించారు. తదుపరి శ్రీచక్రనవవర్ణార్చన లక్ష్మీహోమం జరిగింది. శ్రీ అమ్మవార్ని శనివారం అలంకరణ దాతలు గ్రంధి రాంజీ అమ్మవారి అలంకరణ దాతలు, అమ్మవారికి అలంకరించిన పట్టు చీరలు దాతలు లక్కీ షాపింగ్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సమర్పించారు. ఈ పూజలో ఉభయదాతలు పాల్గొన్నారు. ప్రతీరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె శిరీష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలు ఏం ధనలత, బి వెంకటరత్నం, బి అనురాధ, ఎస్ సతీష్, వి.మారుతిప్రసాద్, ఎన్ఎస్ఎన్ సుబ్రహ్మణ్యం, ప్రత్యేక ఆహ్వానితులు జి ప్రకాష్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన 'కొల్లి'



**అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

శ్రీదేవి శరన్న వరాత్రి ఉత్సవాల సందర్భంగా బెజవాడలోని శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారికి శనివారం బురుజుపేటలో వెలసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి తరపున దుర్గమ్మకు పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులను సమర్పించిన ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె శిరీష, చిత్రంలో ధర్మకర్తల మండలి చైర్మన్ కొల్లి సింహాచలం, ఆలయ అసిస్టెంట్ ఈవో వెంపల్లి రాంబాబు, ధర్మకర్తలు ఉన్నారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం ఈఓ భ్రమరాంబ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పాలనే మా ధ్యేయం




**పద్మనాభం, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మొదటిగా ఆయన ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ శాఖ నిధులు రూ.13 లక్షలతో బాందేవపురం ఎస్సీ కాలనీలో నిర్వహించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. పద్మనాభం మండలం బాంధేవపురం రెల్లికాలనీ, ఎస్సీకాలనీ జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని 226 ఇళ్ల గడప గడపకు తిరిగి జగనన్న ఏళ్ల పరిపాలనా కాలంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. బాందేవపురం అంబేద్కర్ కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టాలని, బాందేవపురం రెల్లి వీధిలో జలమడుగు రాముడు ఇంటినుంచి బంగారి సన్యాసమ్మ ఇంటి వరకు రోడ్డుకు ఇరువైపులా సీసీ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, బాందేవపురంలో తాగునీటి సౌకర్యార్థం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని, బాందేవపురంలో విద్యుత్ స్తంభాలతో పాటు లైట్లు వేయాలని, సమస్యలు విని పరిష్కారం అయ్యేలా చేస్తానని సంపూర్ణ హామీ ఇచ్చిన అవంతికి ప్రజలు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణ జెడ్పీటీసీ సభ్యులు సుంకర గిరిబాబు బాంధవపురం ఎక్స్ సర్పంచ్ సాగిరాజు బోని సన్యాసినాయుడు ఎంపీటీసీ సత్యవతి పాల్గొన్నారు.

## మేనిఫెస్టోయే పవిత్ర మత గ్రంధాలుగా భావించి వాటిని అమలుపరిచే బాధ్యత గల ప్రభుత్వమే జగనన్న ప్రభుత్వం



**అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మేనిఫెస్టోయే పవిత్ర మత గ్రంధాలుగా భావించి వాటిని అమలపరిచే బాద్యతగల ప్రభుత్వమే జగనన్న ప్రభుత్వం అని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. శనివారం 61వ వార్డు నందు వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పల్లి వీధి సచివాలయం పరిధిలో 35వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమనందు పాల్గొన్నారు. 300 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పధకాల గురించి వారి సమస్యలను అడిగే తెలుసుకొని వాటిని పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా జగన్మోహన్‌రరెడ్డి, ట్రేడ్ యూనియన్ నాయకులు బోగవెల్లీ నాగభూషణం, 63వ వార్డు ఇంచార్జి పిలకా రామ్మోహన్‌రెడ్డి, చంటి నూకరాజు, బూసా అప్పల రెడ్డి, కర్రీ బాలు, కొల్లి నూకరెడ్డి, విజయ్ మహిళా నాయకులు సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు యువత, మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ చేయూత మూడో విడత కార్యక్రమంలో చెక్కు విడుదల

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు




**కె.కోటపాడు, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

వైఎస్సార్ చేయూత మూడో విడత కార్యక్రమంలో భాగంగా మాడుగుల నియోజకవర్గం కె. కోటపాడులోని హైస్కూల్ గ్రౌండ్స్‌లో పది వేలమంది భారీ జనసందోహం నడుమ మండలానికి చెందిన 4,756 మంది మహిళా లబ్ధిదారులకు 8,9200,000/- రూపాయల చెక్‌ను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు ఎంపీ భీశెట్టి సత్యవతి సభా ప్రాంగణం ఆవరణలో మహిళా మణులు ఏర్పాటు చేసిన స్టాల్‌లను సందర్శించారు. అనంతరం నాడు-నేడు (ఫేజ్-2). జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు ఒకటో తారీకు కావడంతో నూతనంగా మంజూరైన పింఛన్‌లను లబ్దిదారలకు అందజేశారు.



## నేపాల్ చేరుకున్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్‌కు స్వాగతం పలికిన ఆ దేశ మంత్రులు



**అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాత గాంచిన పశుపతినాధ్ ఆలయం దర్శనం నిమిత్తం శనివారం నేపాల్ వెళ్లిన విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్‌కు నేపాల్ దేశ మంత్రులు మైత్రిక ప్రాహద్ యాదవ్, రామేశ్వరరాయ్ యాదవ్ వంశీకృష్ణ యాదవ్ బస చేసిన హోటల్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆలయ ప్రాముఖ్యతతో కూడిన పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రిలో యువత రక్తదానం




**విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

ఆల్ మదద్ హెల్పింగ్ హేండ్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండీ సలీమ్ ఆధ్వర్యంలో శనివారం వన్‌టౌన్‌లో వున్న ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి (ఘోషాస్పత్రి)లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న బిస్మిల్లా ఖాన్ జ్యూయలర్స్ అధినేత అజీజ్ ఖాన్‌జీ మాట్లాడుతూ దేశంలో కోవిడ్ విళయం అనంతరం బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు తగినంతగా లేక పలువురు అత్యవసర రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కొరత తీర్చేందుకు రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఘోషాస్పత్రి ఇన్‌చార్జి ఆర్ఎంఓ డాక్టర్ జీవన్ సంతోష్, ప్రముఖ సంఘ సేవకులు కె.రవికుమార్, ఆల్ మదద్ హెల్పింగ్ హేండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు డి.హారీష్(మున్నా), సభ్యులు సాయినాథ్, శ్రీను, అహ్మద్, జమీల్, నజీమ్, సీకేపీ లోకల్ బాయ్స్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రవిరెడ్డి జన్మదిన వేడుకలు



**అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సోషల్ మీడియా ఆధ్వర్యంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి పార్టీ కార్యాలయం ఇన్‌చార్జి గుడిమెట్ల రవిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, బిసి కమిషన్ సభ్యులు పక్కి దివాకర్, మాజీ శాసనసభ్యులు రహమాన్, తిప్పల గురుమూర్తిరెడ్డి, పంచకర్ల రమేష్‌బాబు, చింతపూడి వెంకటరామయ్య, జిల్లాపరిషత్ చైర్మన్ సుభద్ర, అక్కరమాని వెంకటరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌కంపా హనోక్ బెహరా భాస్కరరావు, పార్టీ నాయకులు కాళిదాసురెడ్డి, ప్రేమబాబు వుడా రవి, రామన్నపాత్రుడు, కెవి బాబా, మహిళా నాయకులు యువశ్రీ, పేడాడ రమణికుమారి, తిప్పల దేవన్‌రెడ్డి, రాజబాబు, రెయ్యి వెంకటరమణ, ద్రోణంరాజు శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

వార్త
రిపోర్టర్లు కావలెను
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ
రిపోర్టర్లు కావలెను
విశాఖపట్నం సిటీ, పెందుర్తి, కశింకోట, హుకుంపేట రిపోర్టర్లు కావలెను. అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 06-10-2022 గురువారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.
'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్లు 9848306312

## అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం



**మధురవాడ రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

ప్రపంచ వృద్ధుల దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న నిర్వహించబడుతుందని పెద్దల పట్ల నేటితరం చూపిస్తున్న వ్యవహారశైలిని పరిగణనలోకి తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో ఈ సమస్యను చర్చించి వృద్ధుల దినోత్సవాన్ని జరుపుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.విజయలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్స వాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాకాధికారి అధికారులను ఆదేశించారు. జిల్లా ఎన్‌సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.సమత, స్టాఫ్ అందరూ కలిసి మహా విశాఖ నగర పాలక సమస్త జీవీఎంసి పరిధిలో ఉన్నటువంటి ఆశ్రయ నిరాశ్రయుల వసతి గృహంలో వృద్ధులకు మెడికల్ క్యాంప్ నిర్వహించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలి పారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.సమత మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఈ వృద్ధుల దినో త్సవం జరుపుకునే ఆవశ్యకత అభినందనీయమని అన్నారు. అక్టోబర్ 1న జరిగే అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా కనీసం 15 రోజులు ప్రతీ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో వృద్ధుల కోసం ప్రత్యక ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు



**గొలుగొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

గొలుగొండ మండలం చీడిగుమ్మల, శ్రీ ఆదినారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గొలుగొండ జెడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు సూచనల మేరకు టాటా మెమోరియల్ హోమీబాబా క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వారిచే పేదలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు 100మంది పరీక్షలు చేయించుకున్నారు. మహిళలకు సంబంధించి గర్భాశయం, రొమ్ము, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు, పురుషులకు నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తుగా సూచనలు చేశామని తెలియజేశారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



**పద్మనాభం, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయితీ నుండి విజయనగరం వెళ్తున్న సింహాచలం డిపో ఏపీఎస్ఆర్టీసీ బస్సు 700 రెడ్డిపల్లి గ్రామం దాటిన వెంటనే రహదారి ప్రక్కన గోతులు ఉండుటచే బస్సు ఒక పక్కకు ఒరిగి పోయింది. బస్సులో ప్రయాణించే ప్రయాణీకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బస్సు నుండి కిందకు దిగిపోయారని ఇకనైనా ప్రజాప్రతినిధులు ఈ రోడ్డు మార్గాన్ని వెడల్పు చేసి ఇలాంటి ఘోర ప్రమాదాల నుండి రక్షించాలని ప్రయాణీకులు, స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆయుర్వేదిక వైద్య శిబిరం



**పద్మనాభం, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

పద్మనాభం మండలం కోరాడ గ్రామపంచాయితీలో ప్రభుత్వ ఆయుర్వేదిక వైద్య శిబిరాన్ని కోరాడ సర్పంచ్ కోరాడ లక్ష్మణ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో చుట్టుపక్కల గ్రామాల రోగులు అనేకమంది వచ్చి పరీక్షలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి మందులను ఆయుర్వేదిక్ వైద్యురాలు ఎన్.లక్ష్మి సౌజన్య ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో వంద మందికి పైగా రోగులు పాల్గొనగా వారికి ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఆయుర్వేదిక వైద్య సిబ్బంది ఈ ఉచిత వైద్య శిబిరంలో సేవలందించారు.

## అంగరంగ వైభవంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



**మాధవధార, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాధవధార సీతన్న గార్డెన్స్ శ్రీ కనక మహాలక్ష్మి గాయత్రీ దేవి కనక దుర్గ దేవి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. కుంకుమార్చనలు, పూజలు, అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో జరిగాయి. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు. ఆలయంలో శ్రీ చంద్రమాన శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుద్దపాడ్యమి సోమవారం 26 సెప్టెంబర్ నుండి ఆశ్వీజ శుద్ద దశమి 5 అక్టోబర్ బుధవారం వరకు శ్రీ కనకదుర్గా శరన్ నవరాత్రి మహోత్సవములు జరగనున్నాయి. సోమవారం మొదటి రోజున ఉదయం గం.6:45 ని.లకు ఉత్తర నక్షత్రయుత కన్యా లగ్న మందు శ్రీ విఘ్నేశ్వర పుణ్యాహావాచనం, రక్షాబంధనం, సర్వ దేవతా మండప ఆవాహన, శ్రీ దుర్గాదేవి ప్రధాన పూర్ణ కలశ స్థాపన, శ్రీ చండీ సప్తశతి హోమం, మహన్యాస పూర్వక రుద్రాభిషేకము వేదపండితుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పర్వ దినాలలో శ్రీ కనకదుర్గాదేవి (అమ్మవారు) విశేష అలంకరణతో భక్తులకు దర్శనమిస్తున్నారు. 26 సెప్టెంబర్ నుండి 5 అక్టోబర్ వరకు ఉదయం 9 గం.కు అమ్మవార్లకు క్షీరాభిషేకం, అష్టోత్తర శత కలశములతో (108) వివిధ నది జలాలతో, హరిద్రలేపన, సుగంధారి ద్రవ్యములతో అభిషేకములు, భక్తులు స్వహస్తాలతో జరుగును తదుపరి అమ్మవారి అలంకరణ, స్త్రీలందరితో సామూహిక సహస్ర కుంకుమార్చన జరిపించబడును. ఉదయం 9:30ని. నుండి గణపతి హోమం, శ్రీ చండీ సప్తశతిహోమం, ఏకాదశ రుద్రం, వేదపండితుల ఆధ్వర్యంలో జరుగుచున్నది. రాత్రి 7గం.ల నుండి అమ్మవారి తిరువీధి మహోత్సవం, దర్బారుసేవ నీరాజనం, మంత్ర పుష్ప వేదస్వస్తి జరుగును. ప్రతి నెల పౌర్ణమి రోజున శ్రీ గాయత్రి దేవి అమ్మవారికి (మూల విరాట్) ఉదయం 8:30 గం.ల నుండి క్షీరాభిషేకం భక్తుల స్వహస్తాలతో జరుగును. 3 అక్టోబర్ సోమవారం మధ్యాహ్నం 12గం.ల నుండి అన్న సమారాధన (నారాయణసేవ)లో భక్తులందరూ పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించాలని ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## 7న భక్త ప్రహ్లాద పద్య నాటకం



**మాధవధార, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల ఏడవ తేదీన భక్త ప్రహ్లాద పద్య నాటకం ఘనంగా నిర్వహించనున్నట్లు విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు తెలియజేశారు. సాలిగ్రామపురంలో గల శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో సాయంత్రం ఆరున్నర గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారుల్ని ప్రోత్సహించేందుకు విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాకారులు కళాభిమానులు ప్రజలు పాల్గొనాలని కోరారు. విశాఖపట్నం పోర్ట్ చైర్మన్ కె రామ్మోహన్ రావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కూటికుప్పల సూర్యారావు, దుర్గేష్, రత్నశేఖర్ హాజరు కానున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ప్రకాష్‌రావు, అడ్వైజర్ ఏ.నారాయణరావు, కోశాధికారి గణేష్, డి.ఎం.రావు, రామారావు, బివిఏ నాయుడు, విజయసాయి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : ఎంపీపీ శెట్టి నీలవేణి



**అనంతగిరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండలంలోని పెదబిడ్డ, గుమ్మ పంచాయితీలలో ఎంపీపీ నిలవేణి శనివారం పర్యటించారు. పలు అభివృద్ధి నిర్మాణాల పనితీరును పరిశీలించారు. ముందుగా ఎంపీడీవో శ్రీహర్షిత్‌తో కలిసి చేరుకుమడత జంక్షన్ నుండి బల్లుగుడ వరకు నిర్మాణం దశలో ఉన్న రహదారి పనులను ఆమె పరిశీలించారు. రహదారిలో కల్వర్ట్ నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా చేపడుతున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు ఆమె నేరుగా వెళ్లి పనులను పరిశీలించారు. ఎటువంటి కాంక్రీట్ వేయకుండానే పైపులు వేసి సిమెంటు ఇటుకలతో కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టడాన్ని గుర్తించారు. గిరిజన ప్రాంతంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతను విస్మరిస్తే మాత్రం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. తక్షణమే నిర్మించిన మూడు కల్వర్ట్‌లను తొలగించి నిబంధనల మేరకు పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం గుమ్మ పంచాయితీ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నాడు నేడు పనులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సచివాలయాన్ని సందర్శించి అక్కడ సమస్యలను అడిగితెలుసుకున్నారు. అంగన్వాడీ భవన నిర్మాణ మరమ్మతులకు 3 లక్షల జిల్లా పరిషత్ నిధులు మంజూరయ్యాయని ఆమె గ్రామస్తులకు తెలిపారు. పెదబిడ్డ పంచాయతీ మేడపర్తి గ్రామంలో నాడు నేడు పనులను పరిశీలించారు. పెద బిడ్డ సర్పంచ్ సాలెపు పెంటమ్మ, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కృష్ణమూర్తి, వైఎస్ఆర్సీపీ నాయకులు జాగరపు శ్రీను, పంచాయితీ కార్యదర్శి లావణ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మీ దేవిగా శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు



**పి.ఎం.పాలెం, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువైయున్న శ్రీ పంచముఖ ఆంజనేయ శ్రీ షిర్డీ సాయినాధ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో నవరాత్రి 6వ రోజు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమై అమ్మవారికి పంచామృత సుగంధ జలాభిషేకములు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో పట్నాల హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిదేవిగా అలంకరించడం జరిగింది. అనంతరం సూర్య నమస్కారాలు, ప్రత్యేకంగా లక్ష తులసి పూజా సహస్ర కుంకుమార్చనలు జరిపించి అనంతరం హెూమం జరిపించడం జరిగింది నీరాజన మంత్ర పుష్పం, ప్రసాద వితరణ చేయడం జరిగింది. చంద్రంపాలెం వాస్తవ్యులు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, అనిత దంపతులు, కృష్ణమూర్తి పాత్రుడు బ్రదర్స్ ఆర్థిక సహాయంతో అమ్మవారికి క్షీరాన్నం నైవేద్యం ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా సాయంత్రం సహస్ర కుంకు మార్చనలు, నీరాజన మంత్ర పుష్పం, పురాణ ఇతిహాసలను వినిపించడం పూజా కార్యక్రమాలు జరిపించడం జరిగింది. పూజా కార్యక్రమాలు కోవిడ్ నిబంధనలు పాటించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్త పిళ్లా కృష్ణంనాయుడు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు ఎస్.ఎన్. మూర్తి, పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, ఉప కోశాధికారి దుక్కవరం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీస మణి, కమిటీ సభ్యులు పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పాట్నూరి హరికృష్ణ, దుర్గాశి శోభన్‌బాబు, ఎస్.ఆర్.బాబు, గూడేల రాజు, కేనన కుర్తి అప్పారావు, గ్రామ పెద్దలు పీస రామారావు, జగుపిల్లి నాని, పిళ్లా సత్యన్నారాయణ, ముఖ్య పిళ్లా లక్ష్మణ పాత్రుడు, సభ్యులు జగుపిల్లి అప్పారావు, పిళ్లా పోతరాజు, పోతిన వెంకటరమణ, పిళ్లా అప్పన్న, పిళ్లా వెంకటరమణ, ఎం.వెంకటరావు, ఎస్.శ్రీను, పిళ్లా రామారావు, ఎస్.రమేష్, గూడేల కామేశ్వరరావు, పిళ్లా అప్పారావు, గరే రామారావు, పి.కనకారావు, టి.అప్పన్న, ఆలయ అర్చకులు తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్న సమారాధన



**అరకులోయ అక్టోబర్ 1 ప్రభాతవార్త**

అరకులోయ తహశీల్దార్ కార్యాలయం సమీపంలో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద భవాని పీఠం ఆధ్వర్యంలో సుమారు 2 వేలు మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. దేవి నవరాత్రుల సందర్భంగా చందు గురుభవాని, సంజు, కార్య, అయ్యప్ప స్వాములు కొర్రా రామారావు, రాము తదితరుల ఆధ్వర్యంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా చందు గురు భవాని, స్వామి రామారావు లు విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది లాగే ఈ ఏడాది కూడా అమ్మవారి ఆలయం వద్ద దేవీ నవ రాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించామని అలాగే, అన్న సమారాధన కార్యక్రమం కూడా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవానీలు సత్యవతి, ఉదయ్, ఆలయ కమిటీ ప్రతినిధులు సాయి పాత్రో, అప్పు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభస్వామి ఆలయంలో బాత్‌రూమ్‌ల నిర్మాణానికి శ్రీకారం



**భీమునిపట్నం, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

పద్మనాభం మండలంలో ప్రఖ్యాత గాంచిన పుణ్య దేవాలయం అనంత పద్మనాభస్వామి దేవాలయంలో పూజలు స్వామి ఉత్సవాలు జరిగేటప్పుడు భక్తులు వాడుక నిమిత్తం బాత్‌రూమ్‌లు లేక సమస్యలు ఎదుర్కొంటున్నామని నిర్మాణాలు చేపట్టాలని ఎంపిపి కంటుబోతు రాంబాబుని కోరగా ఆయన సమస్యను భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా రూ.6 లక్షల మండల పరిషత్ నిధులతో ఆలయంలో భక్తులు సౌకర్యార్థం బాత్‌రూమ్‌ల నిర్మాణానికి శనివారం ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలిపారు. సమస్య విన్న వెంటనే స్పందించి నిర్మాణాలు చేపట్టిన ఎంపిపి కంటుబోతు రాంబాబుకి మండలంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల వారు సంతోషంతో దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ ఎంపిడివో రాధ, సర్పంచ్ తాలాడ పద్దు, సీనియర్ నాయకులు ఈర్ల ఈశ్వర్రావు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదవారికి ఆకలి తీర్చడమే అన్న క్యాంటీన్ ముఖ్య ఉద్దేశం : టీడిపి నాయకులు



**ముంచంగిపుట్టు, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో బలరాం ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ అధ్యక్షుడు సివేరి దొన్నుదొర మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన చేస్తోందని పేదవారికి ఆకలి తీర్చడమే అన్న క్యాంటీన్ యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర వైసిపి ప్రభుత్వం పేదవారికి ఆకలి తీర్చడానికి పెట్టిన అన్న క్యాంటీన్‌లను పెట్టనివ్వకుండా అడ్డుకోవడం చాలా దుర్మార్గమని ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధి మీద దృష్టి సారించాలని అన్నారు. అనంతరం సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు కిల్లో బలరాం, సెక్రటరీ కె.జాగ్రత్రాయ్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి సాగర సుబ్బారావు, అడికటియ తిరుపతి రావు, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ జి.రామమూర్తి, సర్పంచులు పాంగి పాండురంగ స్వామి, వి.లక్ష్మణ్, టీడిపి సీనియర్ నాయకులు ఎన్.శంకర్‌రావు, మాజీ సర్పంచ్ వి.రామస్వామి, నీలకంఠం పాత్రో, ధనియా, అరకు నియోజకవర్గం మహిళా సెక్రటరీ కె.సన్యాసమ్మ, సిదేశ్, మండల ఉపాధ్యక్షుడు బాబూజీ, ముకుంద్ పాడల్, రఘుపతి పడాల్, కగుపతి, భగత్ రామ్, జె మధు, కె లైకోన్, చిన్ని, మజ్జి చిన్ని బాబు, కామేష్, రాము, కేశవ, పి.ఇందోర్, బి.సుక్లల్, కృష్ణ, మురళి, కె.నాగేశ్వరావు టీడీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## మండల పరిషత్ నూతన అధ్యక్షురాలిగా అనూషాదేవి

**చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 1 ప్రభాతవార్త**



చింతపల్లి మండల పరిషత్ నూతన అధ్యక్షురాలిగా(ఎంపిపి) అనూషా దేవి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటి వరకూ ఆ పదవిలో కొనసాగిన వంతల బాబురావును రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా కలెక్టర్ మల్లికార్జున్ ఆయనను తొలగించారు. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎం పిడిఓ లాలం సీతయ్య నూతన ఎంపిపి అనుషాదేవితో ప్రమాణ స్వీకారం చేయించి, నియామక పత్రం అందజేశారు. జెడ్పిటిసి పోతురాజు బాలయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు చింతపల్లి ఎంపిపిగా కొనసాగిన వంతల బాబురావును పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి కక్షపూరితంగా ఆ పదవి నుంచి తొలగించిందనడంలో వాస్తవం లేదన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 29న, నూతనంగా ఎన్నికైన 20 మంది ఎంపిటిసిలు రెండు గ్రూపులుగా ఏర్పడి ఒక గ్రూపు బాబురావుకు, మరో గ్రూపు అనుషా దేవికి మద్దతు తెలపడంతో అప్పటి ఎన్నికల అధికారి రవీంద్రనాథ్ లాటరీ పద్ధతి నిర్వహించగా ఎంపిపి పదవి బాబురావు వరించిందన్నారు. ఎన్నికల నియమావళిని అనుసరించి పోటీ చేసే వ్యక్తి ఎఫిడవిట్‌లో తన వ్యక్తిగత విషయాలన్నీ పొందుపరచి ఎన్నికల అధికారికి సమర్పించాల్సి ఉందన్నారు. అయితే వంతల బాబురావు కొన్ని పోలీసు కేసులలో చిక్కుకొని అరెస్ట్ అయిన విషయాన్ని అఫిడవిట్‌లో పొందుపరచ లేదన్నారు. ఈ విషయమై అప్పట్లోనే అనుషాదేవి పాడేరు సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారన్నారు. సబ్ కలెక్టర్ విచారణ చేపట్టి ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున్‌కు నివేదిక పంపించారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బాబులపై చర్యలు చేపట్టారన్నారు. పాడేరు శాసనసభ్యురాలుకు ఎటువంటి సంబంధం లేదన్నారు. అనంతరం నూతన ఎంపిపి అనుషాదేవి మాట్లాడుతూ తన తండ్రి లంబసింగి, తాజంగి నుంచి రెండు పర్యాయాలు ఎంపిటిసి సభ్యుడిగా పని చేశారన్నారు. తాను 2015లో బి ఫార్మసీ పూర్తి చేసి ప్రైవేట్ మెడికల్ ట్రాన్స్క్రిప్షన్‌గా ఉద్యోగం చేస్తూ రెండేళ్లక్రితం ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తాజంగి నుంచి ఎంపిటిసిగా వైసిపి తరపున పోటీ చేసి గెలు పొందానన్నారు. ఎంపీపీగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కారానికి శాయి శక్తులా కృషి చేస్తూ మండల అభివృద్ధికి అందరినీ కలుపుకొని పోతానన్నారు. అనంతరం ఆమెను పలువురు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ దురియా పుష్పలత,కొయ్యూరు జడ్పిటిసి వారా నూకరాజు, జికె వీధి ఎంపిపి బోయిన కుమారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జల్లి హలియా రాణి, చింతపల్లి, కొయ్యూరు ఎంపిటిసిలు దాసరి దారలక్ష్మి, చింతాడ జయలక్ష్మి, బిడిజాన అప్పారావు,అరుకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, చింతపల్లి, జికె వీధి వైకాపా మండలాధ్యక్షులు మోరి రవి, బొబ్బిలి లక్ష్మణ్, మైనార్టీ మండల అధ్యక్షుడు పెదనాగూర్, బంధువులు, అభిమానులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌తో వైఎస్సార్‌ను పోల్చడం సిగ్గుచేటు

### ఎన్టీఆర్ ప్రజా సేవ చేస్తే, వైఎస్సార్ హత్యా రాజకీయాలు చేశారు : టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శ

**పాయకరావుపేట అక్టోబర్ 1 ప్రభాతవార్త**



ఎన్టీఆర్‌తో వైఎస్ఆర్‌ను పోల్చే హక్కు వైఎస్ఆర్సిపి నేతలకు లేదని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఘాటుగా విమర్శలు చేశారు. ఎన్టీఆర్ ప్రజాసేవ చేస్తే వైఎస్సార్ హత్యా రాజకీయాలు చేశారని ఎన్టీఆర్‌తో వైఎస్ఆర్‌ను పోల్చడం వైఎస్ఆర్సీపీ నేతలకు సిగ్గు అనిపించడం లేదా అని అన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైఎస్ఆర్ యూనివర్సిటీగా మార్చడాన్ని నిరసిస్తూ టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో టిడిపి నాయకులు శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ స్పీకర్ తమ్మినేని సీతారాంకు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీరామారావు అని, అలాంటి సీతారాం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్పు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెడితే స్పీకర్ తమ్మినేని సీతారాం బిల్లును ఆమోదించి, ఎన్టీఆర్‌ని అవమాన పరిచారని అన్నారు. ఆర్ అండ్ బీ శాఖ మంత్రి దాడిశెట్టి రాజా ఎన్టీఆర్ మీద మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఇసుక స్కాములు, లిక్కర్ స్కాములు చేసి పేద ప్రజలను దోచుకునే నీకు ఎన్టీఆర్ మీద మాట్లాడే హక్కు లేదని విమర్శించారు. హెల్త్ యూనివర్సిటీకి తిరిగి ఎన్టీఆర్ పేరు పెట్టే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పట్టణ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు పెద్దిరెడ్డి శ్రీను వరహాల బాబు, జూరెడ్డి ప్రసాదు, చిక్కాల శ్రీను, చింతకాయల రాంబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, వేములపూడి అప్పారావు, విలియం పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా బోనాల సంబరం

**నక్కపల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త**





మండలంలోని ఉపమాక గ్రామంలో డీఆర్బీ గురు భవానీ పీఠం ఆధ్వర్యంలో శనివారం కన్నుల పండువగా దుర్గామాత బోనాల ఊరేగింపు కన్నుల పండువగా జరిగింది. ముందుగా గురుభవానీ పీఠం వద్ద భవానీ దీక్షాపరులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి హారతులిచ్చారు. అనంతరం భవానీ దీక్షా పరులు, భక్తుల శరణుఘోష మధ్య అమ్మవారి వెండి ఘటం బోనాల ఊరేగింపు నేత్రపర్వంగా సాగింది. పురవీధుల్లో బోనాలను మహిళలు శిరస్సుపై ధరించి ఊరేగారు. తదుపరి దుర్గాభవానీ ఆలయం వద్ద అమ్మవారికి సామూహికంగా సారె.బోనాల సమర్పణ చేశారు. అనంతరం గురుభవానీ పీఠం తరపు సుమారు 800 మందికి అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఇందులో గురుభవానీ దవరసింగి రాంబాబు, ఉపమాక గ్రామ పెద్దలు, వందలాది మంది భక్తులు, భవానీ దీక్షా పరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి



**నక్కపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

ఉమ్మడి జిల్లాల్లో ఉన్న జర్నలిస్టులందరికీ అండగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల సమస్యల పైన ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు స్వామి పెంటకోట జోగినాయుడు రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి రాము ఎలక్ట్రాన్ మీడియా కిషోర్‌లతోపాటు జగదీష్ వన్ రాజు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేయాలని ఉమ్మడి జిల్లాల అక్రిడేషన్లు ముగిసేంత వరకు బస్సు పాసులు ఆర్టీసీ వారితో ఇబ్బందులు లేకుండా చూడాలని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ వినతిపత్రాన్ని జిల్లా అక్రిడేషన్ కమిటీ మాజీ సభ్యులు కోరాడచంద్రరావు మంత్రికి అందజేశారు. స్పందించిన మంత్రి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయమై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి నిర్ణయానికి వచ్చారని త్వరలో నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అక్రిడేషన్లు మిగతా విషయాలపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతానని వినతిపత్రం ఇచ్చిన సందర్భంలో చెప్పారు ఆయనను కలిసిన వారిలో పాత్రికేయుడు తూము కామేశ్వరరావు ఉన్నారు.

## కొలువుదీరిన సుజాతనగర్ నూతన కార్యవర్గం



**మాధవధార, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

జీవీఎంసీ 91వ వార్డు పరిధిలోని సుజాత నగర్ అప్‌కీప్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికను స్థానిక సామాజిక భవనంలో శుక్రవారం నిర్వహించారు. బీకే శ్రీనివాసరావు ఎన్ని సుజాతనగర్ అసోసియేషన్ నూతనకార్యవర్గం ఎన్నికను స్థానిక సామాజిక భవనంలో నిర్వహించారు. బీకే శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా 2022-24 సం.కి గాను కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా కె.లోకనాథరావు, ఉపాధ్యక్షుడిగా బిఎం దుర్గాప్రసాద్ కార్యదర్శిగా డిఎన్.మూర్తి సంయుక్త కార్యదర్శిగా ఎంజీ తిలక్, కోశాధికారి జీవీ భాస్కరరావు, మరో ఆరుగురు సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

## కుష్టువ్యాధి రోగులకు సెల్ఫ్ కేర్ కిట్స్ పంపిణీ



**తగరపువలస, అక్టోబర్1ప్రభాతవార్త**

భీమిలి మండలం, చిప్పాడ పంచాయితీలో ఉన్న దివీస్ లేబరేటరీస్ సంస్థ ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గ పరిధిలో ఉన్న రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుష్టు వ్యాధి రోగులకు రూ.1,92,000 విలువ చేసే సెల్ఫ్ కేర్ కిట్స్, దుప్పట్లు, చెప్పులను దివీస్ సంస్థ డిఎన్ ఎంఓ డా.సత్యవాణి పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి గ్రస్తులకు దివీస్ సంస్థ ఇలాంటి సహాయ సహకారాలు చేయడం వలన రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. జిల్లా కుష్టు, ఎయిడ్స్, టి.బి కార్యాలయం సిబ్బంది, డిపిఎంఓఎస్, రేవిడి పిహెచ్సి సిబ్బంది, దివీస్ సంస్థ సిబ్బంది పి.మహేంద్ర, కె.సత్యతేజ్, పైడినాయుడు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమం ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం లక్ష్యం

### పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

**పాడేరు, అక్టోబర్1, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి గడప గడపలోనూ సంక్షేమ సందళ్లు చూస్తున్నామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రతి ఇంట్లోనూ పుట్టిన బిడ్డ దగ్గర నుంచి ముసలి వారి వరకు అందరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ అని భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. పాడేరు మండలం లాగిశాపల్లి గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మారుమూల గ్రామాలకు కాలినడక వెళుతూ ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడుగుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ముందుకు తీసుకుని వెళుతున్నారు. పాడేరు వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, సర్పంచ్ లకే పార్వతమ్మ, వైస్ సర్పంచి చిట్టిబాబు, ఎంపిటీసీలు రామకృష్ణ పాత్రుడు, చిట్టెమ్మ, సర్పంచులు గబ్బాడి చిట్టిబాబు, బొంజు బాబు, సత్యవతి, బసవన్న దొర, మాజీ వైస్ ప్రెసిడెంట్ పశువుల సత్యనారాయణ, ఎంపీటీసీలు దాసుల సన్యాసిరావు, సీనియర్ నాయకులు కిల్లో ఈశ్వరరావు, సత్యవతి కన్నపాత్రుడు, సూరిబాబు, అగ్రికల్చర్ చైర్మన్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో జరిగిన టిడిపి ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత ఆమెతోపాటు కొప్పిశెట్టి వెంకటేష్ కురందాసు నూకరాజు వైపోయిన రమణ గింజల లక్ష్మణరావు దార్ల కృష్ణ ఉన్న దృశ్యం (నక్కపల్లి,ప్రభాతవార్త)

## 13న నేవీ మారథాన్
### -నేవీ అధికారులతో సీపీ శ్రీకాంత్ సమావేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఈ నెల 13న జరగనున్న నేవీ మారథాన్ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నేవీ అధికారులతో సమావేశమయ్యారు. సుమారు 20,000 మంది ఈ మారథాన్‌లో పాల్గొంటారనే అంచనాల నేపథ్యంలో నేవి మారథాన్ నిర్వహించగల వేదిక, మారథాన్ స్టార్టింగ్ పాయింట్, రూట్, మొత్తం కార్యక్రమం పూర్తయ్యేందుకు పట్టే సమయం, మారథాన్ జరుగుతున్న రూట్‌లలో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో శాంతిభద్రతల డి.సి.పి సునీల్ సుమిత్ గరుడ్, ఎ.డి.సి.పి(ట్రాఫిక్) అరిఫుల్లా ఎ.డి.సి.పి(ఎస్.బి) కే.ఆనంద రెడ్డి, ఎ.డి.సి.పి(ఎ.ఆర్) కే.సుబ్రహ్మణ్యం, ఏ.సి.పిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై ట్రాఫిక్ పోలీసుల కృషి
### -యువకులు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గత కొంత కాలంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం ప్రమాదాలు యువకులవలెనే జరిగినట్టు పోలీసులు గుర్తించారు. ఎక్కువ మంది యువకులు ర్యాష్, స్పీడ్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారకులుగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించారు. కమాండ్ కంట్రోల్ నుంచి సీసీ కెమెరా ద్వారా ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వాహనాలును గుర్తించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా శనివారం నగర ట్రాఫిక్ ఏ.డి.సి.పి ఎస్.అరీఫుల్లా నగర పోలీస్ కల్యాణమండపంలో యువకులకు వారి తల్లితండ్రులతో పాటు కౌన్సెలింగ్ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై అవగాహనా కల్పించారు. తల్లితండ్రులు తమ పిల్లల ప్రవర్తన, వారి డ్రైవింగ్‌పై దృష్టి సారించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరి భూషణం, దిలీప్ కుమార్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవర్లపై కొరడా..!
### -మందుకొట్టి బళ్లు నడిపిన 142 మందికి జైలు -ఆనందపురం, భీమిలి పిఎస్‌ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ -రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయమంటున్న ట్రాఫిక్ పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మద్యం తాగి వాహనాలను నడిపే వాళ్లలో మార్పు రాకపోవడంతో దండించయినా మార్పు తీసుకు రావడానికి విశాఖ ట్రాఫిక్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎడిసిపి షేక్ అరిఫుల్లా పర్యవేక్షణలో డ్రంక్ డ్రైవ్ తనికీలు నిర్వహించారు. ఈ తనికీల్లో భీమిలి పిఎస్ పరిధిలో 69 మంది, ఆనందపురం పిఎస్ పరిధిలో 73ఎంబి మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కారు. ఈ మేరకు పట్టుబడిన వారిని శనివారం భీమిలి 14వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వద్ద హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో సెక్షన్ 185 ఎంవి యాక్ట్ ప్రకారం ఒక్కొక్కరికి ఐదు రోజుల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారు. జరిమానా చెల్లించని ఎడల, మరో మూడు రోజుల అదనముగా జైలు శిక్ష అనుభవించవలసిందిగా తీర్పు వెల్లడించారు. నిందితులను, శిక్ష అమలు నిమిత్తము సెంట్రల్ జైల్‌కి తరలించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పాల్గొన్న అధికారులు, సిబ్బందిని సీపీ శ్రీకాంత్ అభినందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏడిసిపి అరిఫ్ ఉల్లా మాట్లాడుతూ వాహనదారులు, వాహనముల నడుపునప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలని తద్వారా వాహనదారులు తమను కాపాడుకొంటూనే, పాదచారుల భద్రత కాపాడాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ కోర్ట్ శిక్షల ద్వారా తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

## గంజాయి విక్రయాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

(విశాఖక్రైమ్ -ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయి విక్రయాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దృష్టి సారించి కొరడా ఝుళిపించారు. పోలీసుల సమాచారం మేరకు తగరపువలస, బంగ్లా మెట్టా, వెజిటేబుల్ షాప్ వద్ద గంజాయి చిన్న ప్యాకెట్స్ రూపంలో అమ్ముతున్న ఓ వ్యక్తిని సిటిఎఫ్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 1. 60 కేజీల గంజాయి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితుడిని భీమిలి పోలీసులకు అప్పగించారు. అదేవిధంగా ధర్మపురి కోలనీలో గంజాయి అమ్ముతున్న మరో వ్యక్తిని అదుపులోకి తీసుకొని 2 కేజీల 300 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితుడ్ని పిఎంపాలెం పోలీసులకు అప్పగించారు.



## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

పరవాడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త

నూతన ఇంటి నిర్మాణం చేపట్టి ఇంటి నిర్మాణం పనిలో భాగంగా ఇంటిలో కట్టడాలను నీటితో తడుపుతుండగా మెటారుకు చెందిన విద్యుత్ వైరు తగిలి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో గల కన్నూరులో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంపై స్థానిక సిఐ తెలిపిన వివరాలు మేరకు కన్నూరుకు చెందిన రెడ్డి శివ పరవాడ ఫార్మాసిటిలో గల విజయశ్రీఫార్మా పరిశ్రమలో మెయింటినెన్సు కార్మికుడిగా పనిచేస్తున్నాడని అతను కన్నూరు గ్రామంలో నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టి అక్కడ నిర్మించిన గోడలు మెటారుకు తగిలించిన పైపుతో చేస్తుండగా విద్యుత్ వైరుకు నీటిపైపు ముడిపడి తెగి కింద పడడంతో దానిని చూసుకోకుండా శివ తొక్కడంతో విద్యుత్‌షాక్ తగిలి అపస్మారక స్థితికి చేరుకోవడంతో అతని వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడని తమకు శివ భార్య భవాని ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## వారపు సంతలో మేకలకు, నాటుకోళ్లకు గిరాకి

ముంచంగిపుట్టు, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శనివారం వారపు సంతలో దసరా పండుగతో మేకలకు, నాటుకోళ్లకు మంచి గిరాకి ఏర్పాడింది. మేకలను కోళ్లను కొనుగోలు చేసేందుకు భారీ సంఖ్యలో జనం తరలి వచ్చారు. దీంతో వాటి ధరలు అమాతం పెరిగిపోయాయి. ధరతో సంబంధం లేకుండా కొనుగోలుకు గిరిజనులు పోటీ పడ్డారు. నాటుకోళ్లు ఒక్కటి సైజ్‌ను బట్టి రూ.300ల నుంచి 2000 వరకు ధర పలికింది. మేకలు 2500 నుంచి 10 వేలకు పైగా ధరకు అమ్ముడుపోయాయి. పండుగ సంత వ్యాపారం బాగందని వ్యాపారులంతా హార్షం వ్యక్తం చేశారు.

## బంగారం చోరీ దొంగలు దొరికారు

పరవాడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త

తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీ చేసిన దొంగలు దొరికారు. స్థానికంగా ఉంటున్న ముగ్గురు కలిసి ఈ దొంగతనం చేసినట్టు సిఐ ఈశ్వరరావు శనివారం తెలిపారు. గండి వారి వీధిలో ఉంటున్న శీశెట్టి గణపతి ఇంటిలో 4 రోజుల క్రితం దొంగతనం జరిగి 5.5 తులాల బంగారు ఆభరణాలు చోరికి గుర్తైనట్టు గుర్తించిన ఇంటి యజమాని పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. దీనిపై పోలీసులు కేసు నమెదు చేసి దర్యాప్తులో భాగంగా చోరీ ప్రదేశంలో వేలిముద్రలు సేకరణ, సమీపంలో ఉన్న సిసి టివి పుటేజిల ఆధారంగా దొంగతనానికి పాల్పడ్డ స్థానిక యువకులు వడిశల వంశీ,పైల రాముతో పాటు మరొక బాల నేరస్తుడును పట్టుకున్నారు. వీరిని చోరీ విషయమై విచారించగా వారె దొంగతనానికి పాల్పడినట్టు నిర్ధారణ కావడంతో వారి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామని తదుపరి చర్యలు నిమిత్తం కోర్టు నందు నిందితులను హాజరుపర్చామని సిఐ తెలిపారు.

## సర్వం కల్తీమయం.. రోగాల బారిన జనం

మధురవాడ రూరల్, ప్రభాతవార్త

తినడం నుంచి తాగడంవరకు అన్నీ కల్తీమయం అయిపోతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కల్తీ అక్రమార్కులు డబ్బుఅశతో ప్రజలు ఆరోగ్యాన్ని గబ్బుపట్టిస్తున్నారని వీరు ఆరోపిస్తున్నారు. ఈరకమైన అక్రమార్కులు పట్ల, వారు చేస్తున్న కల్తీలపట్ల అప్రమత్తతో మెలగాల్సిన అవరం ఎంతైనా ఉందని వీరు హెచ్చరిస్తున్నారు. తద్వారా ఆరోగ్యాలను రక్షించుకోవాలని వీరు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఏ అహారపదార్ధాలు ఏరకంగా కల్తీ జరుగుతున్నాయి,వాటిని కొంతవరకైనా ఎలా గుర్తించవచ్చు అనే వివరాలను ప్రభాతవార్త పాఠకులకు అందిస్తున్నాం. ముందుగా కల్తీ వలన జరిగే నష్టాన్ని పరిశీలిద్దాం.

### కల్తీవలన జరిగే నష్టం:

కల్తీ అహారపదార్ధాలను గుర్తించలేక తిని అనునిత్యం ఎంతోమంది అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకుంటున్నారు. జేబులు గుల్ల చేసుకుని ఇబ్బందులు పాలవుతున్నారు. ఆధునిక నగర జీవనం నేటి యువతర జీవనప్రమాణాలను ప్రమాదస్థితిలోకి తీసుకెళ్తుంది. వయసులో ఉన్నపుడు ఏమి తెలియకపోయినా నడివయసుకు వచ్చేసరికి క్యాన్సరులాంటి ప్రాణాంతక వ్యాధులు బయటపెడుతూ వారిని మానసికంగా, శారీరకంగా, అర్ధికంగా కృంగదీస్తున్నాయి. సమయపాలన లేని అహార నియమాలు తినే అహారంలో కల్తీ జీవనశైలి మార్పులు క్యాన్సరుకు దారితీస్తున్నాయి. ఇటీవల కాలంలో నమోదవుతున్న ప్రాణాంతక వ్యాధులు నిపుణులకు సైతం ఆందోళన కలిగిస్తున్నాయి. మధ్యవయసులోనే అన్నవాహిక క్యాన్సరు, జీర్ణాశయం, పెద్దపేగు,గర్భాశయ క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్టు ఇటీవల సర్వేలో వెల్లడయింది. సమయపాలన లేని అహారపు అలవాట్లు కొంపముంచుతున్నాయి. అర్ధరాత్రి దాటిన తరువాత కూడా రెస్టారెంట్లు, హోటళ్ళలో బిరియానీలు తినడంతో మొదట జీర్ణాశయ, అల్సర్ వ్యాధులు వస్తాయి. అనంతరం ఈవ్యాధులు క్యాన్సరుకు దారి తీస్తున్నాయి. ఇటీవల నగరంలో నమోదవుతున్న వ్యాధులను చూస్తుంటే ఆందోళన కలిగిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నాలుగు పదుల వయసులోనే జీర్ణాశయ పెద్దపేగు, లివర్ క్యాన్సర్ కల్తీ అహారపదార్ధాల వల్ల సోకుతున్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు కల్తీ అహారపదార్ధాల పట్ల అప్రమత్తం కాకుంటే రానున్న రోజుల్లో పెనుప్రమాదం పొంచివున్నట్లు హెచ్చరిస్తున్నారు. ఇటీవల వైద్యులను సంప్రదిస్తున్న వారిలో గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్ తదితర కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇందుకు కల్తీ అహారమే ప్రధాన కారణంగా చెబుతున్నారు.

## శారదా పీఠాధిపతి శ్రీస్వరూపానంద స్వామి ఆశీస్సులు తీసుకున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా వేపగుంట శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా శారదా పీఠంలో అమ్మవారిని దర్శించుకుని శారదా పీఠాధిపతి శ్రీస్వరూపానంద స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న మాజీ మంత్రివర్యులు భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు. ఈ సందర్భంగా స్వరూపానంద స్వామివారు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు ఆశీర్వచనం చేశారు.

## ఉత్తమ ర్యాంకు ఎంతో సంతృప్తినిచ్చింది

7వపేజీ తరువాయి

యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, పరిశ్రమల యాజమాన్యం, నగర పౌరులు కృషి ఎంతో ఉందన్నారు. ఇదే కృషితో నగరాన్ని మరింత సుందరంగా ఉంచేందుకు అనునిత్యం కృషిచేస్తామన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతలను పెంచుతాయని, ఇదే స్ఫూర్తితో నగర ప్రజలందరూ.. నగరాన్ని మరింత పరిశుభ్రంగా వుంచడంలో భాగస్వామ్యం కావాలన్నారు. వచ్చే ఏడాది మొదటి ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు.

## నేడే విశాఖలో భీమా జ్యువెలరీ నూతన షోరూం

7వపేజీ తరువాయి

స్టోర్స్ కలిగి వున్నాయన్నారు. సంస్థ ప్రతినిధి గాయిత్రి మాట్లాడుతూ జువెల్లరీ అమ్మకాల్లో కస్టమర్ల నమ్మకం అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అరుదైన జువెల్లరీ డిజైనన్లు తమ నూతన స్టార్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. నాణ్యమైన నగలు ధరించడం పారదర్శకమైన విధానాన్ని భీమా జ్యువెల్లరీ అనుసరించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో సంస్థ ప్రతినిధి శివన్ మాట్లాడుతూ ప్రతి ఆభరణం స్వచ్ఛతో భీమాని సరికొత్త మార్కెట్‌లోకి తీసుకెళ్తుందన్నారు. మేనేజర్ కృష్ణభాస్కర్ మాట్లాడుతూ ఆవిష్కరణలో భాగంగా బంగారం, వజ్రాలు, వెండిపై ప్రారంభోత్సవ ఆఫర్లని ప్రకటించామని తెలిపారు. ఖాతాదారుల బంగారాన్ని వ్యాల్యూ అడిషన్‌పై 50శాతం తగ్గింపుతో కొనుగోలు చేవచ్చునని వెండి వస్తువులపై ఎటువంటి మేకింగ్ ఛార్జిలు లేవని, వజ్రాలపై ఒక క్యారట్‌పై రూ.15వేల వరకు తగ్గింపు పొందవచ్చునన్నారు. వెడ్డింగ్ అండ బ్రైడల్ జువెల్లరీకి ప్రత్యేకమని తెలిపారు. ఖాతాదారులకు లక్కీ డ్రా, ద్వారా బహుమతులను కూడా గెలపొందవచ్చున్నారు. ఈ సమావేశంలో భీమ సంస్థ ప్రతినిధి జయ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీకి 5జి సేవలు విస్తరింపచేయాలి

7వపేజీ తరువాయి

సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన డిజిటల్ ఇండియా కాన్ఫరెన్స్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి మంత్రి అమర్‌నాథ్‌తో పాటు దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ఐటీ శాఖ మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ ఐటి, ఎలక్ట్రానిక్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్ర ప్రదేశ్‌కు 5జి సేవలు అందుబాటులోకి వస్తే, ఈ రంగంలో మరింత బలోపేతం అవుతుందని కేంద్రమంత్రికి వివరించారు. దీనిపై కేంద్రమంత్రి సుముఖత వ్యక్తం చేశారని మంత్రి అమర్‌నాథ్ తెలియజేశారు.

## పశ్చిమ నియోజకవర్గంలో పలు చోట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం

7వపేజీ తరువాయి

ప్రభుత్వంలో అవినీతికి తావు లేకుండా ఉండడం చూసి ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నారని చెప్పారు.58వ వార్డులో వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య ఆధ్వర్యంలో ఆరోగ్య ప్రాథమిక కేంద్రంను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు గులవిందల కృష్ణ, చుక్కా వరలక్ష్మి, దాడి సత్యనారాయణ, తోనంగి వెంకటరమణి తదితరులు పాల్గొన్నారు.58వ వార్డులో వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ ఆధ్వర్యంలో ప్రాథమిక కేంద్రాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో పుర్రె సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.40వ వార్డులో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి విడదల రజని చేతుల మీదుగా ప్రారంభించారు. 63వ వార్డులో వార్డు కార్పొరేటర్ గల్లా చిన్న ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి విడదల రజని చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో 60వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ పీవీ సురేష్, వార్డు వైసీపీ నాయకులు పిలకరాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత

7వపేజీ తరువాయి

స్కేలును కూడా వర్తింపచేయడంలో దాదాపు 52వేల మంది ఆర్టీసీ ఉద్యోగులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. దీని ద్వారా ప్రభుత్వంపై ఏటా 360 కోట్లు అదనపు ఆర్థిక భారం పడుతుందని, జీతాల కోసం ప్రభుత్వం ఏడాదికి 3.960 కోట్లు చెల్లిస్తోందన్నారు. ఈ మూడేళ్లలో , కులం, మతం,ప్రాంతం, పార్టీ వర్గం చూడకుడా ప్రజలందరికీ లబ్ధి పొందారన్నారు. అందరీ సంక్షేమమే సీఎం జగన్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. దీనికి ఉదహారణ. ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లడంతో ఇంటిపై తెలుగుదేశం జెండా కట్టిన, పరుషంగా మాట్లాడిన కొందన్నగారి శివన్నకి మూడేళ్లలో 90 వేల రూపాయలకు పైగా లబ్ధిపొందారని ఆయన తెలిపారు.

## సి.ఎం.ఆర్ గ్రూప్ ఎలక్ట్రానిక్ పరికరాలు అందజేత

7వపేజీ తరువాయి

ఉన్నతాధికారుల విజ్ఞప్తి మేరకు ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన మైకుసెట్‌లు, యాంప్లిఫైర్ వంటి పరికరాలు గాజువాక సిఎంఆర్ సెంట్రల్ నందు గాజువాక ట్రాఫిక్ సి.ఐ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజువాక ట్రాఫిక్ సి.ఐ మాట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సిఎంఆర్ మాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని గాజువాకలో ట్రాఫిక్ రద్దీ కారణంగా మా కోరిక మేరకు ట్రాఫిక్ నియంత్రణకు కావాల్సిన పరికరాలు అందజేయడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు.

## సీఎంఆర్ షాపింగ్ మాల్ ఆవరణలో దుర్గమ్మ మహాలక్ష్మీదేవిగా దర్శనం
### శ్రీకనకదుర్గమ్మవారు కరెన్సీ నోట్లతో అలంకరణ

అల్లిపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ ఆవరణలో ఏర్పాటుచేసిన అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిదేవిగా అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కరెన్సీ నోట్లతో చేసిన అమ్మవారు అలంకరణ చూసి భక్తులు తన్మయత్వం చెందారు మండపంలో మహిళలు అమ్మవారికి ప్రత్యే క పూజలు చేశారు. మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారు అందరినీ ఆకట్టుకుంది. ఉత్సవాల్లో భాగంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ షాపింగ్ మాల్ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బొంకుల దిబ్బ వద్ద అన్నసమారాధన



పరవాడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త

అన్నిధానాల్లో కన్న అన్నదానం మిన్న అని ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్, జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజులు అన్నారు. దుర్గాదేవి నవరాత్రులు సందర్భంగా స్థానిక బొంకుల దిబ్బ యూత్ ఆద్వర్యంలో దేవీ విగ్రహం ఏర్పాటు చేసి నవరాత్రుల్లో భాగంగా శనివారం బొంకులదిబ్బ వద్ద భారీ అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ అన్నదానంలో ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్, జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, వార్డు మెంబర్ పైల హారీష్, బొంకుల దిబ్బ యూత్ సభ్యులు పైడంనాయుడు, చీపురుపల్లి శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రభూమి అభివృద్ధికి సహాకరించండి
### మంత్రి బూడిని కలిసిన వీసం



నక్కపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

నక్కపల్లి శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరుతూ నక్కపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి బూడి ముత్యాల నాయుడును శనివారం మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంలో వినతిపత్రం అందజేశారు. నక్కపల్లి మేజర్ పంచాయితీలో శ్మశాన వాటికను సుమారు 10 ఎకరాలు భూమి అన్ని వర్గాలకు చెందిన వారికి ఉందని కాని ఎటువంటి అభివృద్ధి లేదని వర్షం పడితే చాలా ఇబ్బందులు పడుతున్నామని, నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరగా స్పందించిన మంత్రి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు ఉన్నారు.



భవానీ దీక్షాపరుల దీక్షాశిబిరంలో నిర్వహణ విషయంలో కష్టపడి పనిచేస్తూ సేవలందిస్తున్న సంఘ సేవకులు నవర నూకరాజు శర్మను ఘనంగా సత్కరించిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, శ్రీను తదితరులు ఉన్న దృశ్యం (నక్కపల్లి- ప్రభాతవార్త)

## ఎండివో దెందుకూరి పరిశీలన



నక్కపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండలంలో పెద్దదొడ్డిగల్లు బొదిగల్లం సచివాలయాల పరిధిలో ఉన్న చెత్త సంపద కేంద్రాలను ఎండివో దెందుకూరి సీతారామరాజు శనివారం ఇవో ఆర్పీతో కలిసి పరిశీలించారు. సేంద్రియ ఎరువుల తయారికి సంబంధించి నిర్వాహకులకు పలుసూచనలు చేశారు. గ్రామాల్లో జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంపై పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్య కనిపించాలని సూచించారు. ఇవో ఆర్టీ వెంకటనారాయణ, కార్యదర్శి పివిపి రాజశేఖర్, పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## నూకాంబిక ప్రైవేటు ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షులుగా పొన్నాడ



నక్కపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

నూకాంబిక ప్రైవేట్ ఎలక్ట్రికల్, ప్లంబింగ్ సంక్షేమ సంఘం మండల స్థాయి అధ్యక్షులుగా పట్టణానికి చెందిన పొన్నాడ ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. శనివారం సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండ పంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎన్నుకున్నారు. పొట్టకూటి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా కష్టపడి నక్కపల్లికి సేవలందిస్తున్నారని, మీ సేవలు వెలకట్టలేమని, మీకు అండగా ఉంటానని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. నక్కపల్లి మండలంలో ఏ కష్టం వచ్చినా మీకు తోడుగా ఉంటానని మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. అనంతరం అధ్యక్షులు పొన్నాడ ప్రభాకరరావు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. సంఘ ప్రధాన కార్యదర్శిగా కొల్నాటి నాగవెంకట సాయి, ఉపాధ్యక్షులుగా ఈగల శ్రీను, సహాయ కార్యదర్శిగా బోయిపాటి ప్రసాదు, కోశాధికారి దార్ల నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు మిరియాల అప్పారావు, తుమ్మల శ్యామ్ కిషోర్, బొంది చెల్లయ్య, రాము, కేశనకుర్తి వీరభద్రరావు, దార్ల శ్రీనివాసరావు, సాధనాల రమణమూర్తిలు ఎన్నికయ్యారు.

## సమస్యలుండకూడదు : డిటి నీరజ



నక్కపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

గ్రామాల్లో రెవెన్యూ పరమైన సమస్యలుండకూడదని ఉప తహశీల్దార్ నీరజ కోరారు. మండలంలోని రమణయ్యపేట గ్రామంలో శుక్రవారం ఆర్‌బి నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ముందుగా ఆన్‌లైన్ విధానం వల్ల ఉన్న లాభాలను వివరిపస్తూ ఎప్పటికప్పుడు భూముల రివిజన్ అవవుతుంటుందని దాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్కరూ సక్రమమైన రికార్డులను సమర్పించి భూములను భద్రం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో గ్రామ రెవెన్యూ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన బాటలో దస్తావేజు లేఖర్లు
### పెన్‌డౌన్ పాటించిన లేఖర్లు



నక్కపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియను సచివాలయాలకు అనుసంధానం చేసే ప్రక్రియను తక్షణమే విరమించుకోవాలని కోరుతూ శనివారం రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న దస్తావేజులేఖర్లు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు డివివి మురళీకృష్ణ ఆధ్వర యంలో పెన్‌డౌన్ పాటించారు. రాష్ట్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. సచివాలయాల్లో విలీనం చేయడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా నమ్ముకున్న దస్తావేజు లేఖర్లు నష్టపోతారని, ఏవిధంగా కుటుంబాలను పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు కృష్ణమూర్తి, నవర రమణబాబు, గింజాల వీరబాబు, కుమార్, వైఎస్ బాబు, బొంతు రాజు, రాంబాబు, వెంకట్, పోతురావు, పొడగట్ల రమేష్ పాల్గొన్నారు.

## 3న సోమవారం స్పందన ఉండదు
### జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త

ఈనెల 3వ తేదీ సోమవారం దుర్గాష్టమి ప్రభుత్వ సెలవు దినం కనుక ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. కావున స్పందన కార్యక్రమానికి వచ్చేవారు ఈ విషయాన్ని గ్రహించ వలసిందిగా కోరారు.

## భారతదేశంలో బిగ్గెస్ట్ ఇయర్

పియంపాలెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

భారతదేశంలో బిగ్గెస్ట్ ఇయర్ సందర్భంగా స్కోడా ఆటో ఇండియా సెప్టెంబర్ 2022 3543 యూనిట్ల విక్రయాలని సాధించిందని భారతదేశంలో స్కోడా యొక్క బిగ్గెస్ట్ ఇయర్ విజయగాదను కొనసాగించడం చాలా ఆనందంగా ఉందని డీలర్ భాగస్వాములందరి కృషికి గొప్ప గుర్తింపు అని కష్టమర్ సంతృప్తిని మరింత మెరుగుపరచడం ముఖ్య ఉద్యేశ్యమని బ్రాండ్ డైరక్టర్ పీటర్ స్లోక్ తెలిపారు.

## ఆనందపురంలో అన్న సంతర్పణ

**ఆనందపురం, అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**

భీమిలి నియోజకవర్గం పరిధి ఆనందపు రం మండలం ఆనందపురం బీసీ కాల నీలో దేవీ నవరాత్రి పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి మండపాన్ని దర్శించుకుని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని అన్నసంతర్పణ కార్యక్రమాన్ని భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ నియోజకవర్గ వాణిజ్య విభాగ కార్యదర్శి కొట్టియాడ రెడ్డి బాబు కొట్టియాడ సత్యమూర్తి మజ్జి అప్పలరాజు గొర్ల సంతోష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేడు సిజెఎం కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకుని వర్ధంతి కార్యక్రమం

**తగరపువలస, అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**

చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం కార్మిక నాయకుడు కీ.శే.చిల్లఎర్రయ్య రెడ్డి వర్ధంతి ఆదివారం చిల్లపేట గ్రామంలో నిర్వహించనున్నట్లు చిట్టివలస జ్యూట్‌మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ఎర్రయ్య రెడ్డి 1959లో చిల్లపేట గ్రామంలో జన్మించారు. ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న ఆయన మంచి వ్యక్తిగా తిరుగుతున్న సమయంలో తన తండ్రి చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిల్ల శంకర్ రెడ్డి అకాల మరణంతో చిల్ల ఎర్రయ్య రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. చిట్టివలస జూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నాటి నుండి కార్మిక హక్కుల కొరకు రాజీలేని పోరాటం చేసి, కార్మికులకు అండగా నిలిచారు. ఆయన 1989లో అనారోగ్యంతో మరణించారనీ చెప్పారు. అటు కార్మికులకు తీరని లోటుగా మిగిలి పోయిందనీ చిట్టివలస జూట్‌మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు తెలిపారు.

## డివైడర్ల ఆక్రమణతో పాదచారుల ఇబ్బందులు

**తగరపువలస, అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**



తగరపువలస బైపాస్ రోడ్డులో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ఉన్న సర్వీస్ రోడ్డు పై మెకానిక్ షాపు యజమానులు రిపేర్‌కు వచ్చే వాహనాలు సర్వీస్ రోడ్డు పైనే రిపేర్ చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సర్వీస్ రోడ్డుకావడం వలన అటునుంచి ఇటునుంచి రెండు వైపులా వాహనాలు రావడంతో పాదచారులు నడవడానికి డివైడర్లు ఏర్పాటు చేశారు. అయితే డివైడర్లపై కూడా షాపుల యజమానులు వాహనాలు పెట్టి రిపేర్లు చేస్తుంటే పాదచారుల రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దాంతో పాదచారులు ఇబ్బందులు పడు తున్నారు. దాంతో ఆ రోడ్డు నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. పాదచారులు కోసం ఏర్పాటు చేసిన డివైడర్లు సైతం ఆక్రమించి మెకానిక్ పనులు చేస్తుంటే నడిచి వెళ్ళడానికి దారి ఏదనీ పాదచారులు గగ్గోలు పెడుతున్నారు. అడిగితే అలా వెళ్ళండి ఇలా వెళ్ళండి అనీ సమా ధానాలు చెపుతున్నారనీ పాదచారులు వాపోతున్నారు. ఇది ఒకరోజు రెండు రోజులు నుండి సమ స్య కాదు ఎన్నో సంవత్సరాలు తరబడి ఇదే సమస్య ఇక్కడ నెలకొందని అధికారులు సమస్యకు పరిష్కారం చేయవలసిందిగా ద్విచక్రవాహనం దారులు, పాదచారులు కోరుతున్నారు.

## ఐఐటికి ఎంపికైన విద్యార్థులు

**భీమునిపట్నం, అక్టోబర్1, (ప్రభాతవార్త)**



భీమునిపట్నం పరిధిలోగల ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలికల పాఠశాల నందు 2021-22 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థినులు 99 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని, 12 మంది విద్యార్థినుల ఐఐటికి మార్కుల ఆధారంగా ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ కోడె రాంబాబు తెలియజేశారు.



## వర్షం కారణంగా వాహన సేవలు రద్దు

**నక్కపల్లి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీకల్కి వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవాలలో భాగంగా శనివారం జరగవలసిన శ్రీ స్వామివారి తిరువీధి సేవలు వర్షం కారణంగా రద్దు చేశారు. ఉదయం నిత్య కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత బాలభోగ నివేదనలు విశేష హెూమాలు నిర్వహించిన తర్వాత సుదర్శన పెరుమాళ్లను చిన్న పల్లకిలో వేంచేపు చేసి తిరువీధి సేవతో ఆలయంలోనూ గ్రామంలోనూ అష్టదిక్పాలకులకు బలిహరణలు పూర్తి చేశారు. అనంతరం శాత్తుమొరై, తీర్థ గోష్ఠి, ప్రసాద వినియోగం జరిగింది. తరువాత ద్రవిడ వేద దివ్య ప్రబంధ పారాయణ, రాజభోగం నివేదన తీర్థ గోష్టి నిర్వహించారు. సాయంత్రం నిత్య కార్యక్రమాలు పూర్తి చేసి విశేష ప్రసాద నివేదనలు చేసిన తర్వాత తాత్కాలిక యాగశాలలో ప్రత్యేక హెూమం నిర్వహించారు. తరువాత శ్రీ సుదర్శన్ పెరుమాళ్లను పల్లకీలో వేంచేపు చేసి తిరువీధి సేవతో ఆలయంలోనూ గ్రామంలోనూ అష్టదిక్పాలకులకు బలహరణలు నిర్వహించారు. అనంతరం గోదావరి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి ప్రసాద వినియోగం నిర్వహించారు. వర్షం కారణంగా ఉదయం రాత్రి జరగవలసిన స్వామి వారి తిరువీధి సేవలను రద్దు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు తెలిపారు. బ్రహ్మోత్సవంలో శనివారం కావడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భవానీ భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా యస్.రాయవరం మండలం గుర్రాజుపేట గ్రామానికి చెందిన మధువర్మ దంపతుల ఆర్థిక సహాయంతో సుమారు నాలుగు వందల మందికి ఆలయ ఆవరణలో ఉచిత అన్నదానం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఉదయం గ్రామానికి చెందిన ప్రముఖ పండితురాలు గొట్టుముక్కల గాయత్రీ దేవిచే పురాణ ప్రవచనం సాయంత్రం అన్నమయ్య ప్రాజెక్టు, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు వారి సంయుక్త ఆధ్వర్యంలో హరికథలు, కోలాటాలు నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవంలో ఏడవ రోజు ఆదివారం ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా వసంతోత్సవ కార్యక్రమం జరుగుతుందని దీనిలో భాగంగా గరుడ వాహనంపై స్వామి వారి గ్రామ తిరువీధి సేవ నిర్వహించడంతో పాటు భక్తులు ఒకరిపై ఒకరు వసంతం పోసుకునే ఉత్సవం వైభవంగా జరుగుతుందని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, పీసపాటి వేంకట శేషాచార్యులు, గ్రామానికి యు.వి.శ్రీనివాసరావు, నండూరి రాజగోపాలాచార్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఎర్రచెరువు ఆక్రమణల తొలగింపు

**ఎస్.రాయవరం. అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**



మండలంలోని పెదగుమ్ములూరు ఎర్ర చెరువు ఆక్రమణలు తొలగింపు శరవేగంగా జరుగుతుంది. శనివారం మధ్యాహ్నం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వి.వినయ్, సర్వేయర్ త్రిమూర్తులు పర్యవేక్షణలో చెరువు ఆక్రమణల తొలగింపు ప్రక్రియ సాగింది. ప్రొక్లయిన్ తీసుకు వచ్చి చెరువు సరిహద్దుల చుట్టూ వున్న ఆక్రమణలతో పాటు పొదలను తొలగించారు. గ్రామ నాయకుడు యేజర్ల నవీన్ రాజు తొలగింపు పనులను పరిశీలించారు. ఈ తొలగింపు కార్యక్రమంనకు హాజరు కావలసిన ఇరిగేషన్ శాఖ అధికారులు గైర్హాజరు కావడం పట్ల స్థానిక నాయకులు, రెవెన్యూ అధికారులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు పి.గోవిందరావు, ఆర్.నూకరాజు, జోగారావు, సాంబశివ వీఆర్ ఏలు పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భూ పరిహారం కేసులో మాడుగుల రెవెన్యూ కార్యాలయానికి వేలాం సెగ

**మాడుగుల అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**

భూ పరిహారం చెల్లింపు కేసులో మాడుగుల తహశీల్దార్ కార్యాలయానికి వేలం సెగ తగిలింది. ఈనెల 20న ఈ కేసు సంబంధించి తహశీల్దార్ కార్యాలయాన్ని బహిరంగంగా వేలం వేయనున్నారు. ఇందుకు సంబంధించి శనివారం చోడవరం సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు సిబ్బంది సంబంధిత కార్యాలయ అధికారులకు నోటీసులు జారీ చేశారు. ఈ కేసు సంబంధించి లబ్దిదారుల తరఫున న్యాయవాది ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ మాడుగుల గ్రామంలో హౌసింగ్ కాలనీ నిమిత్తం 1983లో జాగాని గంగమ్మ వగైరాల వద్ద ప్రభుత్వం భూమిని సేకరించిందని, కానీ యజమానులు నష్ట పరిహారం చాలాలేదని చోడవరం కోర్టును ఆశ్రయించగా ఎక్కువ నష్ట పరిహారం ఇవ్వమని కోర్టు ఆదేశించిందన్నారు. దీనిపై ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లగా హైకోర్టులో కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదేశాలు ఇచ్చిందని అయినప్పటికీ ప్రభుత్వం భూ యజమానులకు నష్టపరిహారం చెల్లించనందున మరల 2015లో మరలా భూయజమానులు చోడవరం కోర్టును ఆశ్రయించగా ఈనెల 20న మాడుగుల తహశీల్దార్ కార్యాలయాన్ని చోడవరం కోర్టులో వేలం వేయాలని చోడవరం కోర్టు ఆదేశించిందని న్యాయవాది శ్రీనాదు ప్రసాదరావు తెలిపారు. అలాగే భూ యజమాని కుటుంబికులు అయినా జాగాని అచ్యుతరావు, వెంకటార్జున్ రావులు మాట్లాడుతూ ఈ భూమికి సంబంధించి మొత్తం 63 మంది వాటాదారులు ఉన్నామని, 2015 లోనే కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు తమకు పరిహారం అందించలేదని చెప్పారు. ఫలితంగా రెవెన్యూ కార్యాలయాన్ని వేలం వేయాలని కోర్టు ఆదేశించింది అన్నారు. ఈ కేసుకు సంబంధించి తమకు 93 లక్షల 91వేల 558 రూపాయలు ప్రభుత్వం పరిహారం చెల్లించాల్సి ఉందని చెప్పారు.

## కొడవటిపూడిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం


**కోటవురట్ల(నర్సీపట్నం),అక్టోబర్1 (ప్రభాతవార్త)**



కోటవురట్ల మండలంలో కొడవటిపూడి గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైకాపా ప్రభుత్వం హయాంలో అందజేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేసి అదుకున్న వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరించాలన్నారు. తొలుత కోటవురట్ల జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శంఖుస్థాపన చేశారు. నాడు నేడు కార్యక్రమంలో భాగంగా కోటి రూపాయలతో జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. కోటవురట్లలో ఇంటర్ పరీక్ష కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ చంద్ర శేఖర్, వైస్ ఎంపిపి దత్తుడు బాబు, గ్రామ సర్పంచ్ కోసురు అప్పారావు, సిద్దాబత్తుల సత్తిబాబు, వైకాపా నాయకులు త్రిరుమూర్తులు, శెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చిన వాసవిమాత

**మాడుగుల అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**



శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాడుగుల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నవరాత్రి వేడుకల్లో ఆరవ రోజున శనివారం అమ్మవారు మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తుల దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని కరెన్సీ నోట్లతో పూలదండలతోనూ అందంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజున ఆదివారం అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

**మాడుగుల అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**

పశువులకు లంపి స్కిన్ వ్యాధి సోకి పలుచోట్ల మృత్యువాతకు గురవుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త దృష్ట్యా పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారు. మాడుగుల మండలంలో ఇప్పటివరకు 5550 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. తాజాగా శనివారం మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వీ.చిట్టి నాయుడు ఆధ్వర్యంలో ఐదు గ్రామాల్లో 550 పశువులకు లంపి స్కిన్ వ్యాధినిరోధక టీకాలు వేశారు. మండలంలో గల జాలంపల్లి బొమ్మలి జేడీపేట పోతనపూడి వీరవల్లి గ్రామాల్లో ఈ టీకాలు వేసిన సందర్భంగా డా.చిట్టినాయుడు మాట్లాడుతూ ప్రతి రైతు తమ పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. అలాగే కొంతకాలం వరకు సంతలలో పశువులు క్రయవిక్రయాలు జరపరాదన్నారు. పశువులకు దద్దుర్లు వచ్చిన జ్వరం వచ్చిన వెంటనే దగ్గరలో గల పశువైద్యశాలను గాని సంప్రదించాలన్నారు.

## జంపిన వాసవి మాత ఆలయంలో దసరా ఉత్సవాలు

**మాడుగుల అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**



మాడుగుల మండలం జంపిన వాసవిమాత ఆలయంలో దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు జరిపిస్తున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పుట్ట మోహన్రావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీనాథ్ కన్నయ్య శెట్టి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో అనేకమంది భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు మహాలక్ష్మిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కింతలీ గాదిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి ఆలయంలో భక్తుల అవసరార్థం సత్యవరం గ్రామానికి చెందిన స్వర్గీయ పుట్టా నరసింహమూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ప్రసాదరావు మానస దంపతులు ఆలయానికి పది కుర్చీలు, ఐదు బెంచీలు శనివారం విరాళంగా ఇవ్వడంతో దాతలను ఆలయ కమిటీ వాసవి క్లబ్ ప్రతినిధులు అభినందించారు. క్లబ్ ప్రతి నిధులు మేడిశెట్టి అర్జున్ రావు, పుట్ట ప్రకాశరావు, పుట్ట జగన్నాథరావు, పుట్ట మోహన్‌రావు, నాచు బుల్లి పాల్గొన్నారు.

## వృద్ధుల దినోత్సవాన వాకర్స్ క్లబ్ సేవలు

**మాధవధార, అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**



ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా శనివారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మురళీ నగర్‌లో స్థానిక అయ్యప్పనగర్‌లో ఉన్న సీనియర్ సిటిజన్ హెూమ్‌లోని 50 మంది నిర్భాగ్యులైన అనాథ వృద్ధులను పరామర్శించి వారి యోగ క్షేమాలు కనుక్కొని కొంత సమయం గడపడం జరిగింది. వాకర్స్ ఇంటర్ నేషనల్ అదనపు ప్రధాన కార్యదర్శి రాళ్ళపల్లి సత్యనాథం వారికి కొన్ని ఆరోగ్య చిట్కాలు, చిన్న చిన్న వ్యాయామాలు వల్లకలిగే ఉపయోగాలను వారికి వివరించారు. అనంతరం వారందరికీ పళ్ళు, రొట్టెలు పంపిణి చేశారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కె.ద్వారకానాథ్, కార్యదర్శి పల్లా చంద్రమౌళి, కోశాధికారి మళ్ల రామకృష్ణ, పూర్వ ఉపాధ్యక్షులు జి.గంగాయాచారి, కార్యవర్గ సభ్యులు ఎన్.అప్పారావు, ఎస్.నాగేశ్వరరావు, జి.చంద్రరావు, బి.టి.స్వామి, ఎస్.భానుప్రకాష్, ఎస్.సీతారామ కృష్ణ, పి.గిరిధర్ బాబు, బి.సూర్యనారాయణ, ఎన్.ప్రకాశరావు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**మాధవధార, అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో గాజులరేగలోని సీతం ఇంజినీరింగ్ కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం జరిగింది. సీతం కళాశాల వాలంటీర్లు 50 యూనిట్ల రక్తదానం చేశారు. ఎస్ అండ్ ఎస్ డబ్ల్యుఎన్‌సీసీ క్యాడెట్‌లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కె.ఆర్.డి. ప్రసాదరావు, సీతం డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు,ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, వైస్‌ప్రిన్సిపాల్స్ డా.టి.డి.వి.ఎ. నాయుడు, సిహెచ్.వెంకటలక్ష్మి, ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, ఎస్.ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ పిఒ ఎన్.సతీష్‌కుమార్, రెడ్‌క్రాస్ పిఆర్ఓ ఎం.రాము, రెడ్ క్రాస్ సొసైటీకి చెందిన డా.వెంకటేష్, ఆల్ సీతమ్ ఉన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు

**మాధవధార, అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**

దసరా పండుగ సందర్భంగా ప్రయాణీకుల వద్ద నుండి అధిక ఛార్జీలు వసూలు చేసినట్లు తెలిసినా, తగినంత పన్ను చెల్లించకుండా బస్సులను తెపుతున్న అలాంటి వాహనాలను సీజు చేయడంతో పాటు జరిమానా కూడా విధించడం జరుగుతుందని తెలియజేయడమైనది. ఈ సందర్భంగా నేటి నుండి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే ఆ వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనదని ఉప రవాణా కమీషనర్ తెలిపారు.

## 13వ వార్డులో చెత్త తొలగింపు

**యలమంచిలి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డులో రోడ్డుకి ఇరువైపులా ఉన్న మట్టి దిబ్బలను, చెత్తను తొలగించే కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో ప్రతి వీధిలోను రోడ్డుకు ఇరువైపులా ఉన్న మట్టి దెబ్బలను, చెత్తను తొలగించడం వల్ల రోడ్డు మార్గాన వెళ్లే వారికి వెసులుబాటుగా ఉంటుందని, ప్రమాదాలు నివారణకు ఇది తోడ్పడుతుందని అన్నారు. వార్డు పరిధిలో తప్పనిసరిగా వారానికి మూడుసార్లు బ్రెయిన్ కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## అల్లూరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కెవిఆర్‌కే రాజు అకాల మరణం

**పాడేరు, అక్టోబర్1, (ప్రభాతవార్త)**



ఈ నెల 1వ తేదీన విశాఖపట్నం పీఎంపాలెంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కెవిఆర్‌కే రాజు అకాల మరణం పట్ల అల్లూరి జిల్లా రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ రోణంకి ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ రెడ్ క్రాస్ అల్లూరు జిల్లా వైస్ చైర్మన్ సోనాయి గంగరాజు జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.శంకర్ ప్రసాద్ డా.కృష్ణరావు ఈశ్వరరావు. టి అప్పారావు డా.విజయ్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, రాజు మరణం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉమ్మడి జిల్లా లైనా విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లా రెడ్ క్రాస్ సంస్థలకు తీరని లోటు ఏర్పడిందని తన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు లైఫ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

## మూడు రాజధానులు-పరిపాలన వికేంద్రీకరణపై రౌండ్ టేబుల్ సమావేశం

**యలమంచిలి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**

మూడు రాజధానులు-పరిపాలన వికేంద్రీకరణపై స్థానిక ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు ఆధ్వర్యంలో శనివారం నాడు రౌండ్ టేబుల్ సమావేశాన్ని వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తి రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ విశాఖపట్నంలో క్యాపిటల్ సిటీ ఏర్పాటుకు, కర్నూలులో న్యాయస్థానం ఏర్పాటు చేస్తారని, అమరావతిలో సచివాలయం ఉంటుందని దీనివల్ల అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని దానికి అనుగుణంగానే యలమంచిలి పట్టణంలో మేధావులు, వ్యాపారవేత్తలు ప్రముఖులు లాయర్లతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారంతా తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. పరిపాలనా రాజధాని విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం వల్ల విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం అభివృద్ధి చెందుతాయని ముఖ్యంగా విశాఖపట్నం అన్ని విధాల అన్ని సౌకర్యాలు, వసతులు ఉన్నాయని ఈ పరిపాలనా రాజధాని విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం ఎంతో మేలు జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కొంతమంది మేధావులు మాట్లాడుతూ పరిపాలన రాజధాని విశాఖపట్నం రావడం శుభ పరిమాణం అని దీనివల్ల విశాఖపట్నం అభివృద్ధి చెందుతుందని దీనికి తామంతా ప్రభుత్వానికి సహకరిస్తామని తెలియజేశారు. ఎమ్మెల్యే ఎలా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయం మీద మేమంతా కట్టుబడి ఉంటామని తెలియజేశారు. అనంతరం డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ మాట్లాడుతూ మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పరిపాలన రాజధాని రావడం ఎంతో ముఖ్యమని దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి, ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, చార్టెడ్ అకౌంటెంట్ బంగారు శెట్టి, ఉషోదయ కళాశాల ప్రిన్సిపాల్, భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్, సెయింట్ జూడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రిక్కి రీడ్, విశ్రాంత ఉద్యోగి షరీఫ్, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమేశ్వరరావు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్య దొర, కర్రి శివ, కౌన్సిలర్లు మరిడీశ్వరరావు, కో ఆప్షన్ మెంబర్ దూది నరసింహమూర్తి, కొక్కిరాపల్లి సహకార బ్యాంక్ చైర్మన్ మళ్ల కొండబాబు న్యాయవాదులు కూనిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతను అధిగ మించడానికి పటిష్ట చర్యలు : జిల్లా కలెక్టర్

**పాడేరు అక్టోబరు 1 (ప్రభాతవార్త)**

గిరిజనుల్లో రక్తహీనతను అధిగమించడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శనివారం ఆయన కార్యాలయంలో 11 మండలాల వైద్యాధికారులు, సిడిపిఓలతో మండలాల వారిగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నెలా మొదటి మంగళవారం మండల స్థాయిలో వైద్యాధికారులు, ఐసిడిఎస్ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది, మహిళా పోలీస్, సచివాలయం ఎఎన్ఎంలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. రక్త హీనతతో బాధపడే చిన్నారులకు, తల్లులకు అంగన్వాడీ కేంద్రాలలో ప్రత్యేక పోషకాహారం అందించాలని సూచించారు. ఐరన్ పోలిక్ మాతలు పంపిణీ చేసి సంక్రమంగా వినియోగించేలా అవగాహన కల్పించాలని చెప్పారు. ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల కిష్ణ మాట్లాడుతూ గిరిజనులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా వైద్యాధికారి డా.లీలా ప్రసాద్, 11 మండలాల వైద్యాధికారులు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు చర్యలకు తెదేపా కార్యకర్తల నిరసన

**యలమంచిలి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**



మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు తనయుడు టిడిపి యువనేత చింతకాయల విజయ్ ఇంట్లోకి పోలీసులు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, యల మంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. యలమంచిలి పట్టణంలో శని వారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పోలీసుల చర్యలకు వ్యతి రేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నానాజీ, రమణ బాబు, కొటారు సాంబశివరావు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## దొంతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తగరపువలస, అక్టోబర్ 1 (ప్రభాతవార్త)**



రద్దీ ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ భీమునిపట్నం పోలీస్ స్టేషన్ క్రైం ఎస్.ఐ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తగరపువలసలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేశారు. అంతేకాకుండా తగరపువలస జంక్షన్ నుంచి మార్కెట్, తాతా థియేటర్ వరకు సిబ్బంది వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్రైం ఎస్.ఐ సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఇటీవల దొంగతనాలు ఎక్కువ జరుగు తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ అన్నారు. ప్రజలుకు అవగాహన కల్పిం చడానికి ఈ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎక్కువగా రద్దీ ఉన్న ప్రదేశాలలో ఇటువంటి చోరీలు ఎక్కువగా జరుగుతుంటాయనీ అన్నారు. ఇంటి ముందు సి.సి కెమెరాలు పెట్టుకోవాలనీ కోరారు. అంతేకాకుండా సెల్ ఫోన్ చేతిలో ఉన్న లాక్కుని పారిపోతుంటారనీ చెప్పారు. వాలెట్, డబ్బులు దోచుకునే వారు ఉంటారనీ, మార్కెట్లు, షాపింగ్ మాల్స్, బస్‌స్టాప్, రద్దీ ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండాలని అంతేకాకుండా బస్, ఆటో, ప్రజా రవాణా వాహ నాలలో ప్రయాణించేటప్పుడు హ్యాండ్ బ్యాగ్‌లు, చైన్‌లు జాగ్రత్తగా చూసుకోవాలనీ, బ్యాంకు, ఎటిఎం, బంగారం షాపులకు వెళ్ళినప్పుడు విలువైన ఆభరణాలు, డబ్బులు జాగ్రత్తగా పట్టు కోవాలనీ, ఎవరైనా గమనిస్తున్నారేమో చూడాలనీ అన్నారు. అంతేకాకుండా బ్యాంకులో దృష్టిని మరల్చి విలువైన వస్తువులు, సెల్‌ఫోన్, నగలు డబ్బును దొంగలించే దొంగలుంటారనీ అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## యూనియన్ సభ్యులకు ఆర్థిక సహాయం

**పాడేరు, అక్టోబర్1, (ప్రభాతవార్త)**



శనివారం శ్రీ మోద ఉమానీలకంటేశ్వర ఎలక్ట్రీషియన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ సమావేశం స్థానిక శ్రీ ఉమా నీలకంటేస్వర స్వామి ఆలయంలో జరిగింది. ఈసమావేశంలో నూతన సభ్యులకు అధ్యక్షులు కొట్టగుళ్ళి రామారావు అధ్యక్షతన ఐడి కార్డ్స్, సభ్యులైన సింగరపు వినోద్ కుమార్ సతీమణి ఇటీవల పురిటి నొప్పుల కారణంగా అకాలమరణం చెందారు. వారికి యూనియన్ తరుపున శ్రద్ధాంజలి ఘటించి, ఆర్థిక సహాయం అందించామని మరొక సభ్యుడు బాకూరి రవికి ఇటీవల వినాయక చవితి ఊరేగింపు నాడు ట్రాక్టర్ అతని కుడికాలిపై నుంచి వెళ్లగా కాలు ఫ్యాక్చర్ అయ్యిందని వీరికి కూడా ఆర్థిక సహాయం చేయుట జరిగిందని మొత్తం యూనియన్ తరుపున రూ.6000 ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. అధ్యక్షులు గుడిపల్లి శివశంకర్, ఉపాధ్యక్షులు సరమండ వరప్రసాద్, సందడి దామోదరం, బాంగూరు ప్రకాశ్ రావు, మట్టం స్వామి నాయుడు, పట్నాయక్ శేఖర్, కొర్రా రాజా, గోకాడా కృష్ణారావు, కోట సన్యాసిరావు, ఒలిబిరి బాలరాజు, సతీష్, ఎస్‌కె.కుమార్, డీపీ శివశంకర్, పోత్నురి విక్టరీ, గోల్తి యశోద, బి.నగేష్, ఎస్.రాంబాబు, ఎస్.రామకృష్ణ, జి.సింహాద్రి, కె.సింహాద్రి, టి.సత్తిబాబు, టి.శంకరరావు, బోనంగి చంటిబాబు, ఎరికిర్డి మధు, బి.శ్రీనివాసరావు, పూజారి మత్యారజు, జర్సింగి కృష్ణారావు పాల్గొన్నారు.

## సస్పెండుకు నిరసనగా ఆశా వర్కర్ల విధుల బహిష్కరణ

**పాడేరు, అక్టోబర్1, (ప్రభాతవార్త)**

పాడేరు మండలం, మినుములూరు ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని కే.పాడేరు ఆరోగ్య ఉప కేంద్రంలో ఇరవై రోజుల క్రితం చనిపోయిన గర్భిణీ విషయంలో క్రమశిక్షణా చర్యల్లో భాగంగా స్థానిక ఎంఎల్‌హెచ్‌పి ఇచ్చిన తప్పుడు రిపోర్టు ఆధారంగా విధినిర్వహణలో ఎటువంటి తప్పు చేయని స్థానిక ఎఎన్ఎం, ఆశ వర్కర్‌ని ఆ కారణంగా తప్పు చూపిస్తూ ఇరవై రోజుల తర్వాత ఎటువంటి విచారణ చేపట్టకుండా సస్పెండ్ చేయడం తో కలత చెందిన సబ్ సెంటర్ ఆశలందరూ నిరసనగా తమ విధులు బహిష్కరిస్తున్నమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.గోపాలకృష్ణకి వినతిపత్రం ఇచ్చారు. డాక్టర్ వినతిపత్రాన్ని తిరస్కరించడంతో టేబుల్ మీద వినతిపత్రం ఉంచి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లు విలేకరులతో మాట్లాడుతూ కె పాడేరు ఆరోగ్య కేంద్రం పరిధిలో మరణించిన గర్భిణికి క్షేత్రస్థాయిలో ఆశ వర్కర్ ఎఎన్ఎం అందించవలసిన ఆరోగ్య సేవలు మొత్తంగా సంపూర్ణంగా అందించడం జరిగిందని దానికి వారి కుటుంబ సభ్యులను, గ్రామస్తులను విచారణ జరిపితే తెలుస్తుందని ఆశ మీద క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం చాలా బాధాకరమని అధికారుల తీరుకు నిరసనగా మేమందరం విధులను బహిష్కరిస్తున్నామని, వారి పైన తీసుకున్న చర్యలను వెనక్కు తీసుకుని విధి నిర్వహణ చేసుకునేలాగా అనుమతి ఇవ్వకపోతే భవిష్యత్తులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మిగిలిన ఆశావర్కర్లతో సహాయ నిరాకరణ ఉద్యమం చేస్తామని వారు ప్రభుత్వ అధికారులకు పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పూజారి అనూష, ఉమా భారతి, సుశీల, రేణుక, మత్స్య కొండమ్మ సిహెచ్‌డబ్ల్యులు సుక వేణి, బేబీ రాణి పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పుపై టిడిపి నిరసన దీక్ష

పాలకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త



ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడంపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాలకొండ టిడిపి నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. శనివారం స్థానిక దుర్గగుడి జంక్షన్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. శిబిరంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొని సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న పాలకొండ మండల టిడిపి అధ్యక్షులు గండి రామినాయుడు మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత పొందిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు చేస్తామనడం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అవివేకమని, రాజకీయాలకే వన్నెతెచ్చిన మహానుభావుడు, పేదల పెన్నిధి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు చేసిన సేవలకు గుర్తుగా ఆ యూనివర్సిటీకి పేరుపెట్టారని ఒక్కరికే ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు పాల్పడటం అమానుషమన్నారు. దీనిపై టిడిపి పార్టీ తీవ్ర వ్యతిరేకిస్తుందన్నారు. పేరుమార్పు మాటను పునరాలోచించుకుని యథాతథంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా కొనసాగించేంతవరకు పోరాటం చేస్తామన్నారు. శేషంగా టిడిపి తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వమే బాధ్యత వహించాలని హితవు పలికారు. అలాగే అమరావతి రైతుల మీద ప్రభుత్వం చేస్తున్న దుష్ట కార్యకలాపాలను విరమించుకోవాలని తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్త సైనికుల్లా రైతుల వెంట నిలుస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు, గోపాలపురం సర్పంచ్ సిరిపురం జగదీష్ పలువురు టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం ఢీ : ఇద్దరు వ్యక్తులకు గాయాలు

**ఒకరి పరిస్థితి విషమం**

పాలకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త



పాలకొండ మండలం విపి రాజుపేట గ్రామ సమీపంలో ఆర్అండ్‌బి రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనం ఢీకొని కల్లేపల్లి పుష్పనాధం, బుడుమూరు అప్పలస్వామిలు తీవ్ర గాయాలపాలయ్యారు. వివరాల్లోకి వెళితే విపి రాజుపేటకు చెందిన పుష్పనాధం పాలకొండ పట్టణంలో ఒక ఫోటో స్టూడియో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ప్రతి నిత్య వస్తిస్తున్నట్టుగా విపి రాజుపేట తన ఇంటి వద్దనుండి తెల్లవారు 7 గంటల సమయంలో పాలకొండ వస్తుండగా అదే రహదారిలో తంపటాపల్లి గ్రామానికి చెందిన అప్పలస్వామి కాలినడకన వెళ్తుండగా రైసుమిల్ సమీపంలో అకస్మాత్తుగా అప్పలస్వామి అడ్డంగా రావడంతో పుష్పనాధం తన వాహనంతో బలంగా ఢీకొట్టాడు. దీంతో ఇద్దరు రోడ్డుపై పడి తీవ్ర గాయాల పాలయ్యారు. హుటాహుటిన సమీపంలో ఉన్న కొందరు 108 వాహన సిబ్బందికి సమాచారం అందివ్వగా పాలకొండ ఏరియా ఆసుపత్రికి ఇద్దరు క్షతగాత్రులను తరలించారు. అయితే వీరిద్దరికి తలకు తీవ్ర గాయాలు కాగా వీరిలో పుష్పనాధంకు బలంగా తలకు తగిలి రక్తస్రావంతో విషమపరిస్థితిలో ఉన్నాడు. ప్రథమ చికిత్స అనంతరం పుష్పనాధం పరిస్థితి విషమంగా వుండడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. అయితే కుటుంబీకులు విశాఖపట్నం కెజిహెచ్‌కు తీసుకువెళ్లినట్లుగా వైద్యవర్గాలు తెలిపాయి. దీనిపై పాలకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# అక్కా చెల్లెళ్లకు చేదోడుగా...

ఇచ్ఛాపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అక్కా చెల్లెళ్లకు చేదోడుగా నిలుస్తున్నారని జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ పిరియా విజయ అన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వైఎస్ఆర్ చేయూత మూడో విడత పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు జీవనోపాధి కోసం నిధులు వినియోగించి ఆర్థిక స్వావలంబన సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనరీ కార్పోరేషన్ చైర్మన్ నర్తు రామారావు, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, డిసిఎంఎస్‌చైర్మన్ పల్ల సురేఖ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, కమిషనర్ ఎన్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ భారత్‌గా అభివృద్ధి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని భారత దేశం డిజిటల్ భారత్‌గా అభివృద్ధి చెందు తుందని జిల్లా బిజెపి అధ్యక్షులు అట్టాడ రవిబాబ్జీ అన్నారు. ప్రజాపోరుయాత్రలో భాగంగా బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుందని అన్నారు. ఉచిత రేషన్ అందించడమే కాకుండా ఇప్పటికి కూడా ఉచిత రేషన్‌ను కొనసాగిస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరికి ఇల్లు, కొళాయి ద్వారా నీళ్లు అందిస్తున్నారని, స్వచ్ఛభారత్ పేరుతో టాయిలెట్లు నిర్మించారని గ్రామాల్లో సైతం డిజిటల్ లావాదేవీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిర్లంగి ఉమామహేశ్వరరావు, బుద్దాల నిర్మలరెడ్డి, ఉలాసి ఎర్రయ్యరెడ్డి, రామ్మూర్తి, కేశవ, హేమ, కృష్ణవేణి, నీలవేణి, భగవాన్, విశ్వనాథరెడ్డి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# వికేంద్రీకరణతో అభివృద్ధి సాధ్యం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. ఎచ్చెర్ల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ సెమినార్ హాలులో అభివృద్ధి వికేంద్రీకరణ అనే అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. నిర్వహణ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ డి. అడ్డయ్య ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర రాజధాని సాధన సమితి ఈ కార్యక్రమం నిర్వహించింది. అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మేధావులు, కవులు, కళాకారులు సేవారంగ నిపుణులు, ప్రతినిధులు, వృత్తి నిపుణులు ముందుకు రావాలని కోరారు. నిర్వహణ కమిటీ కోకన్వీనర్ వి.వి.రమణమూర్తి, కోఆర్డినేటర్ హెచ్.సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఎన్.గోవిందరాజు, డాక్టర్ టి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గతంలో జరిగిన తప్పిదాలు జరగకుండా ఒకే ప్రాంతంలో రాజధాని ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం వల్ల వెనుకబడిన ప్రాంతాలు మరల ప్రత్యేక రాష్ట్ర కోరిక ఉద్యమించే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా వికేంద్రీకరణ జరగాలని కోరారు.

# 25 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి బెల్లుపడలో మరియు మండలం బుర్జపుపేట గ్రామంలో 25 మంది లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. గ్యాస్ సిలిండర్, గ్యాస్‌పొయ్యిని అందజేశారు. పైల గాంధీ, పైల దేవేంద్ర, గిన్ని మన్మధరావు పార్టీలో చేరారు. వీరిని బిజెపి జిల్లా కార్యదర్శి వల్లంపాటి కృష్ణప్రసాద్ కండువా వేసిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా ప్రధానకార్యదర్శి మంగి లక్ష్మి, రవి, ఆనంద్, రఘు, రాంప్రసాద్ పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోండి

**ఆర్డీఓకు వినతించిన జనసేన ప్రతినిధి బృందం**

పాలకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త



పాలకొండ మండలంలోని పాలకొండ-రాజాం రహదారి అధ్వాన్నంగా తయారై ఈ మధ్యకాలంలో పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఎంతోమంది క్షతగాత్రులుగా మిగులుతున్నారని జనసేన ప్రతినిధి బృందం పాలకొండ ఆర్డీఓకు వినతించారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కె.హేమలతకు వినతిపత్రం సమర్పించారు. పాలకొండ నుండి రాజాంవైపుగా వెళ్లే రహదారి పూర్తిగా గోతులమయమై రోజుకో ప్రమాదం సంభవిస్తుందని తెలిపారు. ప్రాణహాని జరగక ముందే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీఓ సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని కలెక్టర్ నిశాంత్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లి సకాలంలో సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఆర్డీఓను వినతించిన వారిలో పాలకొండ జనసేన పార్టీ నాయకులు పొరెడ్డి ప్రశాంత్, జనసేన జాని, పొట్నూరు రమేష్, షేక్ అజాద్, జామి అనిల్, వారాడ సతీష్, ప్రవీణ్‌లు వున్నారు.

# అమ్మవారి పాటల రికార్డింగ్ క్యాసెట్లు విడుదల

పాతపట్నం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



శ్రీస్సెయాపేటి, అధిపరాశక్తి శ్రీనీలమణి దుర్గమ్మ తల్లి పాతపట్నం అమ్మవారు దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీమహేశ్వర భాగ్యలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో శనివారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కొత్తగా రచించిన పాటల రికార్డింగ్ క్యాసెట్లు మహేంద్ర విద్యాసంస్థ అధినేత మధుబాబు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి విడుదల చేశారు. గ్రామపెద్దలు, రచయిత, గాయకులు, రికార్డింగ్ సెంటర్ సభ్యులు పాల్గొన్నారు. అమ్మవారి పాటలను విని భక్తులు ఆనందించారు. మధుబాబును ప్రశంసించారు.

# గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం విద్యార్థులకు చిత్రలేఖనం, గాంధీ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు స్థానిక పాఠశాలలకు చెందిన 26 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు గాంధీ జయంతి సందర్భంగా బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ అధికారి రామకృష్ణ తెలిపారు.

# అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వర్తింపు

ఆమదాలవలస, అక్టోబర్ 1 ప్రభాతవార్త



రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా చేరుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సేవలు, పథకాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వివిధ పథకాల రూపంలో అందించిన ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. జగన్మోహన్‌రెడ్డి ఆలోచన, ఆశయానికి ప్రతిరూపంగా ఉన్న గడపగడపకు మన ప్రభుత్వం లక్ష్యం ఉద్దేశ్యాన్ని ఆయన ప్రజలకు వివరించారు. ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజానీకం ముందు ఉంచేందుకు ఇది ఒక చక్కటి కార్యక్రమం అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ పథకాల లబ్ధిని, కలిగే ప్రయోజనాలను ప్రతి గడపకు వివరిస్తుంటే ప్రజల ముఖాన ఆనందం కనిపిస్తుందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్రంలో విజయవంతం అయ్యిందని ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి రమేష్‌కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, స్థానిక వార్డు ఇన్‌చార్జ్ బొడ్డేపల్లి సుశీలమ్మ, దుంపల శ్యామలరావు, పొన్నాడ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కుసుమంచి శ్యాంప్రసాద్, జెకె వెంకబాబు, సాధు చిరంజీవి, మామిడి ప్రభాకర్, మామిడి రమేష్‌కుమార్, బొడ్డేపల్లి రమణమూర్తి, కనకరాజు, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మెట్టూరు బిట్ 1లో మెగా ఉచిత వైద్యశిబిరం

కొత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త



మండలంలోని మెట్టూరు బిట్ 1 పంచాయతీలో గల పాఠశాల వద్ద శ్రీకాకుళంకు చెందిన మెడికోవర్ ఆసుపత్రి వారిచే మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ అదపాకల శంకరరావు పర్యవేక్షణలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ మేరకు మెట్టూరు బిట్ 1, 2, 3 నిర్వాసిత గ్రామాలతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న పలుపురు రోగులకు ఉచిత వైద్య శిబిరంలో ఆరోగ్య తనిఖీలు జరిగాయి. కాలానుగుణ వ్యాధులతో బాధ పడుతున్న పలువురికి వైద్యాధికారులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఆపరేషన్‌కు వెళ్లాల్సి న రోగులకు మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం మెడికోవర్‌కు రిఫర్ చేసినట్టు తెలిసింది. ఉచిత మెగా వైద్య శిబిరానికి సుమారు 250 మందిరోగులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఇదిలా ఉండగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు రోగులతో పాటు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. ఎంపిటీసీ పి.సింహాచలం, రేగేటి కన్నయ్య గురుస్వామి, బర్రి రాజారావు, బర్రి గోవిందరావు, ఇసై ప్రశాంత్‌కుమార్, రౌతు అనంతరావు, ఎన్.రామకృష్ణ, ఫల్గుణరావు, బర్రి శ్రీను, నేతాజీ గొర్లె సురేష్, హడ్డుబంగి మోహనరావు, గవర శ్రీకృష్ణ,పెద్దకోట శ్రీరాములు, ఆపీసు మోహనరావు, వార్డు సభ్యులతో పాటు మెడికోవర్ వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం

సంతకవిటి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



ఎన్టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి పేరు మార్చడాన్ని నిరసిస్తూ శనివారం మండలంలోని తాలాడ గ్రామంలో ఎన్టిఆర్ విగ్రహానికి మాజీ తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ కొళ్ల అప్పలనాయుడు, మండల అధ్యక్షులు గట్టి భాను చేతుల మీదుగా పాలాభిషేకం చేయడం జరిగింది. అలాగే మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ కోండ్రు మురళీమోహన్ పిలుపు మేరకు సంతకవిటి మండల మాజీ తూర్పు కార్పోరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో శనివారం సంతకవిటి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాజాం అంబేద్కర్ జంక్షన్ కూడలిలో 4వ రోజు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

# సరాలిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

పాతపట్నం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



పాతపట్నం మండలం సరాలి, చంగుడి గ్రామ పంచాయతీల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామస్తులు ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛాలు, మేళతాళాలతో ఆహ్వానించారు. ప్రతి ఇంట ప్రభుత్వ పనితీరు, జగనన్న పథకాలు గూర్చి ఎమ్మెల్యే తెలియజేస్తూ సాగారు. వైసిపి ప్రభుత్వం పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా సరాలి గ్రామంలో గల రామాలయ దర్శనం చేసి అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొర, సావిత్రమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు మిరియా బిల్లీ శ్యాంసుందరరావు, ఎఎంసి చైర్మన్ కొండల అర్జునరావు, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఉపాధ్యక్షుడు ఏనుగుతల సూర్యం, ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, కోదురు సర్పంచ్ పణుకు మోహన్, గిరిజన నాయకుడు కోదురు అప్పన్న, కాగువాడ సర్పంచ్ దొక్కర ఉమా, భూరగాం సర్పంచ్ ప్రహ్లాదపులై, తిద్దిమి సర్పంచ్ తూలుగు ప్రవీణ్, బోరుభద్ర సర్పంచ్ సవిరిగాన శ్రీను, తహశీల్దార్ కార్యాలయ డిటి, ఎంపిడిఓ జయంతి ప్రసాద్, ఈఓపిఆర్‌డి నరసింహ పండా, వెలుగు ఎపిఎం, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఓ, సరాలి గ్రామ సర ్పంచ్ పడాల షన్ముఖరావు, ఎంపిటిసి పడాల గోపి, గ్రామ మాజీ సర్పంచ్ నందిగామ ఆనందు, ఎఎంసి వైస్‌చైర్మన్ ఎం.తాతయ్య, మాస్టర్ కాగువాడ సర ్పంచ్ నల్లి రాజారావు, మండలస్థాయి అధికారులు, అన్ని ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాక్షన్ థ్రిల్లర్ 'విక్రమ్ వేధ'తో మొబిల్ అనుబంధం

ఎల్.ఎన్.పేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త

భారతదేశంలో ఇంజిన్ ఆయిల్ అగ్రగామి బ్రాండ్ అయిన మొబిల్ అంతా ఎంతగానో ఎదురు చూస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'విక్రమ్‌వేధ'తో భాగస్వామిగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా 100కు పైగా దేశాల్లో ఈ సినిమా సెప్టెంబర్ 30న విడుదల కానుంది. హృతిక్‌రోషన్, సైఫ్ ఆలీఖాన్, రాధికా ఆప్టే తదితరులు నటించిన ఈ సినిమాతో భాగస్వామ్యం ద్వారా బ్రాండ్ విలువలను చాటి చెప్పడాన్ని మొబిల్ లక్ష్యంగా చేసుకుంది. మానవ ప్రగతిని ముందుకు తీసుకు వెళ్లడం, ఆత్మవిశ్వాసం నిర్మించడం, కొనుగోలుదారులు తమ అసలైన సామర్థ్యాలను వెలికి తీసుకునేలా చేయడం సంస్థ లక్ష్యాలుగా ఉన్నాయి. యాక్షన్, థ్రిల్లర్ అయిన విక్రమ్‌వేధకు పుష్కర్ గాయత్రి రచన, దర్శకత్వం అందించారు. ఈ అనుబంధంపై ఎక్సాన్ మొబిల్ లూబ్రికంట్స్ లిమిటెడ్ సీఈఓ విపిన్ రాణా మాట్లాడుతూ విక్రమ్ వేధ వంటి సినిమాలతో భాగస్వామ్యం అనేది కొనుగోలుదారులకు మరింత సన్నిహితం కావడం, మా శక్తి సామర్థ్యాలను చాటి చెప్పడం అనే మా వ్యూహంలో భాగమన్నారు.

# కాలుష్య రహిత వాహనాలకు భవిష్యత్‌లో ఆదరణ

హిరమండలం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

పెరుగుతున్న పొగ కాలుష్యం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని దీంతో పాటు పర్యావరణం దెబ్బ తింటుందని టికెఎం సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ విభాగం అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ అన్నారు. అర్బన్ క్రూయిజర్ హైరైడర్ వాహనంలో టాప్ నాలుగు గ్రేడ్లకు ధరలు ప్రకటించిన టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం), మిగిలిన ఏడు గ్రేడ్ల అర్బన్ క్రూయిజర్ హైరైడర్ వాహనాల ధరలు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఇంధన సామర్థ్యం, కనెక్టెడ్ కార్ ఫీచర్లతో భారతదేశ మొబిలిటీ అనుభవంతో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కొత్త వాహనాలకు లభించిన అద్భుతమైన స్పందన నిజంగా ప్రోత్సాహకరంగా ఉంటుందని, టాప్ గ్రేడ్ల ప్రారంభ ధర ప్రకటనకు మంచి ఆదరణ లభించిందని, ఇప్పుడు మిగిలిన ఏడు గ్రేడ్ల ధరలను కూడా ఉత్సాహంగా స్వాగతిస్తారని అనుకుంటున్నామన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టయోటాభారత్.కామ్ ఆన్‌లైన్‌లో తమ బుకింగ్‌లు చేసుకోవచ్చని లేదా టయోటా డీలర్లను కూడా సందర్శించవచ్చునని చెప్పారు.

# అందరికీ అందుబాటులో వైద్యం

వీరఘట్టం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



అందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ధే ్యయమని, ఇందుకు అనుగుణంగానే గ్రామీణ ప్రాంతాల్లో సైతం కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు అన్నారు. శనివారం మండ లంలోని ఎంపిపి స్వగ్రామం చిదిమిలో నూతనంగా ఏర్పా టు చేసిన వైఎస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారం భించిన సందర్భంగా మాట్లాడారు. ప్రతి పేదవానికి సరైన వైద్యంతో పాటు అందుబాటులో ఉండి సకాలంలో వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రూపకల్పన చేశారన్నారు. గతంలో వైద్య సేవలు పొందాలనుకుంటే సుదూర ప్రాంతాలకు వెళ్లి నిరీక్షించవల్సి వచ్చేదని, అయితే నేడు గ్రామాల్లోనే అందుబాటులోకి వైద్య సేవలు తెచ్చిన ఘనత సిఎంకే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని ఆ దిశలోనే ప్రభుత్వం ముందుకు దూసుకుపోయి విస్తృ ్తత వైద్య సేవలను అందిస్తుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యువ నాయకులు, ఎంపిపి తనయుడు, గ్రామ సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావుతో కలిసి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి చైతన్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, ఎఎన్ఎం, ఆశావర్కర్లు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# గండాహతిలో గల్లంతైన విద్యార్థి

పాతపట్నం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

పాతపట్నం మహేంద్ర డిగ్రీ కళాశాల విద్యార్థి శనివారం ఒరిస్సా గజపతిజిల్లా గుసని సమితి, మహేంద్ర గండాహతి రైన్ ఫాల్ పర్యాటక కేంద్రానికి విద్యార్థి వంశీ స్నేహితులతో వెళ్లి వరద ప్రవాహంలో గల్లంతైనట్లు తెలియవచ్చింది.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# వీరఘట్టాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా

వీరఘట్టం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ వీరఘట్టాన్ని అందరి సహకారంతో సుందరంగా తీర్చిదిద్దుతానని ఇఓ పూర్ణచంద్రరావు అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలు సహాయ సహకారాలతో సర్పంచ్ గౌరమ్మ పంచాయతీ అభివృద్ధి కమిటీ సలహాదారులు దిబ్బ లలితకుమారి, ఇతర గ్రామ పెద్దల సూచనలతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించామని అన్నారు. ఇప్పటికే పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, అలాగే తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా దృష్టి సారించామన్నారు. అందరూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచి అంటు రోగాలను దరి చేరనీయకుండా సహకరించాలని ఆయన కోరారు.

# అవిశ్రాంతంగా గడప గడపకు ఎమ్మెల్యే రెడ్డిశాంతి

కొత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త



జనులందరి సంక్షేమమే జగనన్న సంకల్పమని పాతపట్నం శాసనసభ్యురాలు ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం మండలంలోని దిమిలి గ్రామ సచివాలయం పరిధిలో గల దిమిలితో పాటు జక్కరగూడ అమ్మన్నగూడ, సంగన్నగూడ, బొడ్డగూడ, ఇప్పగూడ తదితర గిరిజన తండాల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలో ఆమె శనివారం నాటికి 66 రోజులు అవిశ్రాంతంగా పూర్తి చేయడం విశేషం. ఈ సందర్భంగా ఆమె మండలంలోని ఆరు గ్రామాల్లోని 310 ఇళ్లను సందర్శించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడేళ్ల పాలనలో లబ్ధిదారులకు చేకూరిన లబ్ధిని గ్రామ వాలంటీర్ల సాయంతో ఇంటింటా తిరుగుతూ వివరించారు. అంతకంటే మునుపు గిరిజన గూడల్లో పర్యటించిన ఎమ్మెల్యే రెడ్డిశాంతికి గిరిజన మహిళలు పూలమాలలు వేసి జేజేలు పలుకుతూ గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు. జగనన్న సంక్షేమ పాలనలో తామంతా సుఖ సంతోషాలతో జీవిస్తున్నామని ఆనందాలను వ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి శాసనసభ్యురాలు రెడ్డి శాంతికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆమె లబ్ధిదారులకు సామాజికభద్రతా పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ దారపు సునీత, కొత్తూరు వైసిపి మండల అధ్యక్షులు ఎస్.ప్రసాదరావు, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి జి.వరప్రసాదనాయుడు, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసరావు, గూనభద్ర ఆర్ఆర్ కాలనీ సర్పంచ్ పి.సాధుబాబు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పి.లక్ష్మణరావు, కొత్తూరు 2 ఎంపిటిసి ప్రతినిధి జి.ఆనందరావు, కలమట రమేష్, పంకజ్‌దాస్,ఐకెపి ఎపిఎం తర్లి త్రినాధమ్మలతో పాటు మండలానికి చెందిన పలు శాఖాధికారులు దిమిలి గ్రామ సచివాలయ ఉద్యోగులు గ్రామ వాలంటీర్లు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కిడ్నీ రోగికి పింఛను అందజేత

కోటబొమ్మాళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి పరిధిలోని సీతన్నపేట గ్రామానికి చెందిన కిడ్నీ రోగి పల్ల సింహాచలంకు కొత్తగా మంజూరైన 10వేల రూపాయల పింఛనును పలువురు పెద్దలు శనివారం అందజేశారు. అందించిన వారిలో సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, పంచాయతీ ఇఓ యోగేశ్వరరావులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు అనపాన అప్పలరామయ్య, కర్రయ్య, జీరు లక్ష్మణ, పిల్లల లక్ష్మణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం

కోటబొమ్మాళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



మండలంలోని గంగరాం పంచాయతీలో ప్రతి ఇంటికి జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి సదుపాయం కలిగించనున్నట్లు ఎంపిపి రోణంకి ఉమా అన్నారు. 19లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న ఈ కార్యక్రమానికి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, సర్పంచ్ ప్రతినిధి పేరాడ వెంకటరావు, సచివాలయ సిబ్బంది, మహిళలు, స్థానిక పెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# ఐటిఐ కళాశాలలో ఆయుధ పూజ

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 1



స్థానిక ఐటిఐ కళాశాలలో దసరా సం దర్భంగా కళాశా లలోని అన్ని విభాగాల్లో ఉన్న ఆయుధాలకు పూజలు నిర్వ హిం చారు.కళాశాల ప్రిన్సిపాల్ వివి గిరి ఆధ్వర్యంలో శనివారం పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో కళాశాల అధ్యా పకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# యమాలపేటలో కబడ్డీ పోటీలు ప్రారంభం

సంతబొమ్మాళి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం యామలపేట గ్రామంలో సరస్వతిదేవీ పూజ సందర్భంగా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్పీటిసి పాల వసంతరెడ్డి పూజాది కార్యక్రమాలతో ప్రారంభించారు. ఆ తర్వాత సర్పంచ్ ప్రతినిధి ముదిలి సంజీవ్‌కుమార్ రిబ్బన్ కట్ చేసి కబడ్డీ ఆటని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి నక్క భీమారావు, ఎంపిటిసి ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి, వైస్ సర్పంచ్ ముదిలి జగన్నాథ్, మాజీ సర్పంచ్ అంగురు మధుసూదనరావు, ముదిలి మోహనరావు, అంభిరు మాధవరావు, లోపింటి రామిరెడ్డి, గద్దయి కేశవులు, సాన వెంకటరమణ, నదిమింటి నాగరాజు, యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాడు-నేడుతో పాఠశాల, కళాశాలలు అభివృద్ధి

మెళియాపుట్టి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో నాడు-నేడు కార్యక్రమంను ప్రవేశ పెట్టిన సంగతి అందరికీ తెల్సిందే. ఈ నేపథ్యంలో మెళియాపుట్టి మండల కేంద్రంలోని దుక్క రాజన్నరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూమిపూజ చేసి స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్రాగునీటి వసతి, పెయింటింగ్, పోయిన భవనాల నిర్మాణాలకు, విద్యుత్ తదితర ఏడు విభాగాల్లో అభివృద్ధి పర్చుటకు సుమారు రూ.63 లక్షలను ప్రభుత్వం వెచ్చించినట్లు తెలిపారు. అదే విధంగా చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు అదనపు తరగతి గది నిర్మాణాల కొరకు సుమారు రూ.కోటి 4 లక్షలను ప్రభుత్వం విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాడు నేడు ద్వారా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను, కళాశాలనను అభివృద్ధి పర్చడమే ధ ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు జెడ్పీటిసి గూడ ఎండయ్య, ఎంపిపి ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ హెచ్.వైకుంఠరావు, కళాశాల దాత దుక్క మధుసూదనరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గామ సుభిక్షం కోసం నిత్యశ్రీ చక్రార్చన

లావేరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం బొంతుపేట గ్రామంలో శ్రీభవానిదుర్గ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు పూజలు ఘనంగా నిర్వహించారు. గురుస్వామి శివకోటి, జగ్గునాయుడు భవాని చేతుల మీదుగా 40 మంది భవాని స్వాములకు మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే శ్రీవిద్యోపాసకులు ఆరవెల్లి రవిశర్మ పర్యవేక్షణలో సూర్యప్రసాద్ శర్మ సహకారంతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి శివకోటి జగ్గు నాయుడు భవాని, అలాగే రవిశర్మలు మాట్లాడుతూ 1999 సంవత్సరంలో దసరా నవరాత్రులు ప్రారంభించి నేటికి 23 సంవత్సరాలు నుంచి ఈ నవరాత్రులు కొనసాగుతున్నాయని గ్రామ సుభిక్షం కోసం ఈ కార్యక్రమం తలపెట్టడం జరిగిందని తెలిపారు. రవి శర్మ మాట్లాడుతూ ప్రతిరోజు లఘు శ్రీ చక్రార్చన, అభిషేకం, కుంకుమార్చన, లలితా సహస్రహోమం కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేకపూజలు సూర్యనమస్కారములు, మహాలింగార్చన, అష్టోత్తర కలశ స్థాపన, జ్యోతిర్లింగార్చన, లక్ష కుంకుమార్చన, చండీహోమం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే వందల సంఖ్యలో సామూహిక కుంకుమార్చనలు శ్రీదుర్గాభవాని కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా మూడు రోజులు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బొంతుపేట గ్రామంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల సహాయ సహకారాలుతో నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు. చండీయాగంతో ఈ దసరా నవరాత్రులు పూర్తి అవుతాయని రవిశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాభవాని కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భవాని స్వాములు తదితరులు పాల్గొన్నారు.

2-10Pg8:Layout 1 10/2/22 12:04 AM Page 1



# 'అల్లు స్టూడియోస్' లాభాపేక్ష కోసం కాదు



నేడు పద్మశ్రీ అల్లు రామలింగయ్య శతజయంతి సందర్భంగా అల్లు అరవింద్ నేతృత్వంలో, మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా అల్లు కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌లో కొత్త ఫిల్మ్‌స్టూడియో 'అల్లు స్టూడియెస్'ను ప్రారంభించారు. ఈ శతజయంతి వేడుకలో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, పాన్ ఇడియా స్టార్ అల్లు అర్జున్, అల్లు శిరీష్, మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. ఈ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. ముందుగా అల్లు రామలింగయ్య, మా మామయ్య శతజయంతి సందర్భంగా ముందుగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఎంతోమంది నటులు ఉన్న కొందరికి మాత్రమే ఈ రకమైన ఆత్మీయత, అభిమానం లభిస్తుంది. రామలింగయ్య వేసిన బాటలో అల్లు అరవింద్ నిర్మాతగా, అల్లు అర్జున్, అల్లు శిరీష్ నటులుగా ఈ రోజు అగ్రస్థానంలో ఉన్నారంటే దానికి కారణం కొన్ని దశాబ్దాలు క్రితం అల్లు రామలింగయ్య మదిలో నటుడిగా నిలద్రొక్కుకోవాలి అనే ఒక ఆలోచన. అల్లు అరవింద్‌ని నిర్మాతను చేయాలని గీతాఆర్ట్స్ స్థాపించారు. అలానే అల్లు బాబి, అల్లు అర్జున్, అల్లు శిరీష్ ఈ రోజు ఈ స్థాయిలో నిలద్రొక్కుకున్నారంటే మీరందరూ ఆయనను తలుచుకోవాలి. ఆయనకు నివాళులలు అర్పించుకోవాలి. అల్లు స్టూడియోస్ లాభాపేక్ష కోసం చేసిందని నేను అనుకోవట్లేదు, ఇది ఒక స్టేటస్ సింబల్. ఇది అల్లు రామలింగయ్యకు ఘనమైన గుర్తింపు. అల్లు రామలింగయ్య కృతజ్ఞతను తీర్చుకోవడం కోసమే దీనిని నిర్మించారు. ఈ రకమైన ప్రయత్నం చేసినందుకు అల్లు అరవింద్‌కు, అల్లు అర్జున్‌కు, శిరీష్‌కు, బాబీకి నా అభినందనలన్నారు.

అగ్రనిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ ముందుగా చిరంజీవికి కృతజ్ఞతలు తెలుపుతూ మా నాన్న చనిపోయి సుమారు 18 సంవత్సరాలు అయింది. కానీ ఇప్పటికీ ప్రతి ఏటా ఒక ఈటీవీలోనో, జెమిని టీవీలోనో కనిపిస్తారు. ఇంకా స్టూడియో అనేది ఎంత లాభాన్ని తీసుకొస్తుంది. ఎంత వ్యాపారం అనే దృక్పథంతో కట్టలేదు. ఈ స్టూడియో తరాలుగా ఉండిపోయే ఒక జ్ఞాపిక. ఇది ఒక సెంత స్పెసిలిటీ, ఇకపై స్టూడియో కాని గీతా ఆర్ట్స్ కాని పై నుంచి చూస్తాను తప్ప ఈ బాధ్యతలను నా తరువాత తరానికి అప్పగిస్తాను. వీరంతా దీనిని దిగ్విజయంగా నడిపిస్తారు అని ఆశిస్తున్నాను.

పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ ముందుగా మెగాస్టార్ చిరంజీవి తన తరపున, అల్లు కుటుంబ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అందరూ అనుకోవచ్చు అల్లు అరవింద్‌కు గీతా ఆర్ట్స్ బ్యానర్ ఉంది. వాళ్లకి పెద్ద ల్యాండ్ ఉండి ఉంటుంది. వాళ్లకి స్టూడియో పెట్టడం పెద్ద విశేషం కాకపోవచ్చు అని మీరు అనుకోవచ్చు. కానీ, ఈ స్టూడియో పెట్టిన పర్పస్ మాకేదో కమర్షియల్‌గా వర్కౌట్ అవుతుందని కాదు, ఈ స్టూడియోస్ పెట్టడానికి కారణం ఇది మా తాతయ్యకోరిక. ఆయన జ్ఞాపకంగా ఇది నిర్మించాం. ఇక్కడ మంచి మంచి సినిమాలు షూటింగ్ జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మామూలుగా ఫాదర్ చనిపోతే కొన్నేళ్లు పూజ చేస్తారు. రోజులు మారే కొద్దీ చనిపోయిన వాళ్ల మీద ప్రేమ ఉంటుంది. వాళ్లు గుర్తుంటారు కాని ముందుగా చెప్పినంత భారీస్థాయిలో మళ్లీమళ్లీ ఫంక్షన్‌లు చెయ్యరు. కానీ మా నాన్నగారు సంవత్సరాలు గడుస్తున్నా కొద్దీ ఇంకా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేస్తున్నారు. మా నాన్న వాళ్ల నాన్నగారిని ఇంతలా ప్రేమిస్తున్నారు అని చూస్తే నాకు ముచ్చటేస్తుంది. వాళ్ల నాన్నని అంతగా ఇష్టపడే మా నాన్నకు నా అభినందనలు. అలానే ముఖ్యంగా కొన్ని దశాబ్దాలుగా మమ్మల్ని ఎంకరేజ్ చేస్తున్నా మెగా అభిమానులకు, నన్ను ప్రేమించే నా ఆర్మీకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, అలానే ఇక్కడ ఉన్న ప్రతీ ఒక్కరికీ, అలానే మీడియాకు, పోలీస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నార్నారు

## ప్రిషెడ్యూల్ వర్క్‌షాప్‌లో 'హరిహర వీర మల్లు'



విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు ప్రేక్షకులను మెప్పించగల విజయవంతమైన చిత్రాలను రూపొందించడంతో దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దిట్ట. ఆయన పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా 'హరిహర వీర మల్లు' అనే చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు.

సాధారణ చిత్రాలతోనే ఏ హీరోకి సాధ్యంకాని విధంగా అసాధారణమైన అభిమాన గణాన్ని సంపాదించుకున్నారు పవన్ కళ్యాణ్. మొదటిసారి ఆయన ఇలాంటి భారీ స్థాయి పీరియడ్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంలో నటిస్తున్నారు. తన అభిమానులతో పాటు తెలుగు, భారతీయ సినీ ప్రేమికుల హృదయాలలో ఎప్పటికీ నిలిచిపోయే చిత్రాన్ని అందించడానికి ఆయన సిద్ధమవుతున్నారు.

వెండితెరపై అద్భుతం సృష్టించడం కోసం చిత్ర బృందం శక్తికి మించి కష్టపడుతోంది. చిత్రీకరణ నుండి కొంత విరామం తర్వాత రాబోయే షెడ్యూల్‌లో పాల్గొనే ప్రధాన నటీనటులు, కొంతమంది ముఖ్యమైన సాంకేతిక నిపుణులతో ప్రీ షెడ్యూల్ వర్క్‌షాప్ నిర్వహించాలని చిత్ర బృందం నిర్ణయించుకుంది. మునుపెన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రానికి వర్క్‌షాప్ అనేది ఎంతగానో సహాయపడుతుంది. చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరూ ప్రేక్షకులకు ఓ పరిపూర్ణమైన చిత్రాన్ని అందించాలన్న సంకల్పంతో ఈవర్క్‌షాప్ తలపెట్టారు. దసరా నవరాత్రులు సందర్భంగా ఈ రోజు ఉదయం వేకువఝామున సరస్వతి అమ్మవారికి పూజాదికాలు నిర్వహించిన అనంతరం చిత్రబృందం ఈవర్క్‌షాప్‌కు సమాయత్తమైంది.

ఈ వర్క్ షాప్ గురించి పవన్ కళ్యాణ్‌తో దర్శకుడు క్రిష్ చర్చించారు. పవన్‌కళ్యాణ్ అంత పెద్ద స్టార్ అయినప్పటికీ షూటింగ్‌కి వెళ్లే ముందు తాను, తన తోటి నటీ నటులు పాత్రల గురించి మరింత అవగాహన పొందేందుకు, స్క్రిప్ట్ గురించి బాగా చర్చించుకోవడానికి ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో వర్క్‌షాప్‌కు వెంటనే అంగీకరించారు. దర్శకుడు క్రిష్, పవన్ ప్రేక్షకులకు మునుపెన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో వెండితెర అనుభూతిని అందించడానికి ఈ స్థాయిలో కష్టపడుతున్నారు.

ఈ ప్రీ షెడ్యూల్ వర్క్ షాప్‌లో పవన్ కళ్యాణ్‌తో పాటు నిధి అగర్వాల్, సునీల్, సుబ్బరాజు, రఘుబాబు, రచయిత-హాస్యనటుడు హైపర్ ఆది, వారితో పాటు చిత్ర సమర్పకులు ఎ.ఎం.రత్నం, నిర్మాత ఎ.దయాకర్‌రావు, సంగీత దర్శకులు కీరవాణి, ఛాయా గ్రాహకుడు వి.ఎస్.జ్ఞాన శేఖర్, విజయ్, చింతకింది శ్రీనివాసరావ్, ఇతర ముఖ్యమైన సాంకేతిక నిపుణులు పాల్గొంటున్నారు. వర్క్‌షాప్ ముగిసాక అక్టోబర్ రెండో వారం తర్వాత నుండి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుంది.

మెగా సూర్య ప్రొడక్షన్స్‌లో, ప్రముఖ నిర్మాత ఎ.ఎం.రత్నం ఈ చిత్రాన్ని భారీ ఎత్తున ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ఖుషి'వంటి ఆల్‌టైం క్లాసిక్‌హిట్, 'బంగారం' చిత్రం తర్వాత పవన్‌తో ఎ.ఎం.రత్నం చేస్తున్న చిత్రమిది. లెజెండరీ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి తొలిసారిగా పవన్‌కళ్యాణ్ చిత్రానికి సంగీతం అందిసున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

## శ్రీవిష్ణు సరసన రెబా మోనిక



వెర్సటైల్ హీరో శ్రీ విష్ణు కొత్త సినిమా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఇటీవలే ప్రారంభమైన 'వివాహ భోజనంబు' (ఒటిటి రిలీజ్)తో ఆకట్టుకున్నారు. అనిల్ సుంకర సమర్పిస్తున్న ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ పతాకంపై రజేష్ దండా నిర్మిస్తున్నా ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన కథానాయికగా రెబా మోనికాను ఎంపిక చేశారు. ఈమె గతంలో మలయాళం, తమిళం, కన్నడ భాషల్లో ఆకట్టుకున్నారు. హాస్య మూవీస్ ప్రొడక్షన్ నంబర్ 3గా పూర్తి ఫన్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రానికి భాను బోగవరపు కథని అందించగా, నందు సవిరిగాన డైలాగ్స్ అందిస్తున్నారు. అబ్బరాజు ఈ చిత్రానికి స్క్రీన్ ప్లేరాశారు. అత్యున్నత సాంకేతిక నిపుణుల బృందం గోపీ సుందర్ సంగీతం అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, ఛోటా కె ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. తారాగణం: శ్రీ విష్ణు, రెబా మోనికా జాన్, సుదర్శన్, శ్రీకాంత్ అయ్యంగార్, దేవి. సమర్పణ: అనిల్ సుంకర, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: రామ్‌అబ్బరాజు, నిర్మాత రాజేష్ దండా.

## కసితో చేసిన సినిమా 'ది ఘోస్ట్'



కింగ్ నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారుల 'ది ఘోస్ట్' విడుదల తేదీ దగ్గరపడటంతో చిత్ర నిర్మాతలు ప్రమోషన్ల జోరుపెంచారు. థియేట్రికల్ ట్రైలర్‌తో సినిమాపై భారీ అంచనాలు పెంచిన మేకర్స్ తాజాగా రిలీజ్ ట్రైలర్‌ని విడుదల చేశారు. థియేట్రికల్ ట్రైలర్ లాగానే రిలీజ్ ట్రైలర్ కూడా యాక్షన్‌తో పాటు అన్ని కమర్షియల్ హంగులతో ఆకట్టుకుంది. ది ఘోస్ట్‌గా నాగార్జున పాత్రకు బిగినింగ్ యాక్షన్ బ్లాక్ హైవోల్టేజ్ ఎలివేషన్ ఇస్తుంది. 'డబ్బు, సక్సెస్ ఆనందం కంటే శత్రువులను ఎక్కువ తెస్తుంది' అని నాగార్జున చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. ఇందులో నాగార్జునకి చాలామంది శత్రువులు ఉన్నారు. అండర్ వరల్డ్ నుండి అతని సోదరి కుటుంబాన్ని రక్షించే బాధ్యతను తీసుకోవడంతో శత్రువుల జాబితా మరింత పెరుగుతుంది. ట్రైలర్‌లో నాగార్జున హైలీ ఇంటెన్స్‌గా కనిపించి డెడ్లీ స్టంట్స్‌లో ఆశ్చర్య పరిచారు. స్టైలిష్, యాక్షన్ థ్రిల్లర్‌లను డీల్ చేయడంలో స్పెషలిస్టుయిన ప్రవీణ్ సత్తారు యాక్షన్ సినిమా ప్రేమికులకు ది ఘోస్ట్‌ని ఫుల్ మీల్ ఫీస్ట్‌గా తీర్చిదిద్దారు. అలాగే ఇందులో ఫ్యామిలీ, యూత్ ఎలిమెంట్స్ కూడా వున్నాయి. నాగార్జున, సోనాల్ చౌహాన్ ఇంటర్‌పోల్ ఆఫీసర్స్‌గా కనిపించారు. నాగార్జున సోదరిగా గుల్ పనాగ్, మేనకోడలుగా అనిఖా సురేంద్రన్ పాత్రలు కూడా ఆసక్తికరంగా వున్నాయి.

రిలీజ్ ట్రైలర్ ఈవెంట్ లాంచ్ ఈవెంట్‌లో నాగార్జున మాట్లాడుతూ..నారాయణ్ దాస్‌నారంగ్ నాతో సినిమా తీయాలని కోరిక. అలా ఈ సినిమా మొదలైంది. ముందుగా నిర్మాతలు సునీల్ నారంగ్ పుస్కూర్ రామ్‌మోహన్‌రావు, శరత్ మరార్‌కి కృతజ్ఞతలు. 'ది ఘోస్ట్' చిత్రాన్ని ఎక్కడా రాజీ పడకుండా గొప్ప నిర్మాత విలువలతో తీశారు. ఈ సినిమాని ఒక కసితో తీశాం. ఇందులో సాంకేతిక విలువలు నెక్స్ట్ లెవల్‌లో వుంటాయి. దర్శకుడు ప్రవీణ్‌తో పాటు మిగతా సాంకేతిక నిపుణులు అంతా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. కంటెంట్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రిలీజ్ ట్రైలర్‌ని కూడా ప్రవీణ్ అద్భుతంగా కట్ చేశారు. ఒక కాన్సెప్ట్‌తో వున్న కంటెంట్ ఇది. సినిమా కోసం చాలా ఎక్స‌యిట్‌గా ఎదురుచూస్తున్నాం. సాంకేతిక నిపుణుల, నటీనటులు పనితరం గరించి సక్సెస్ మీట్‌లో మాట్లాడతాను. అనంతపురం ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి మా సినిమాకి బెస్ట్ విశేష్ అందించడం చాలా ఆనందంగా వుంది. చిరంజీవి కృతజ్ఞతలు. విడుదలౌతున్న అన్ని సినిమాలు అద్భుతంగా ఆడాలి' అని కోరారు. దర్శకుడు ప్రవీణ్ సత్తారు మాట్లాడుతూ ట్రైలర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రిలీజ్ ట్రైలర్ కూడా మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. ది ఘోస్ట్‌తో నాగార్జున ఒక యాక్షన్ విజువల్ ఫీస్ట్‌ని ఇవ్వబోతున్నారు. సినిమా కోసం చాలా ఎక్స‌యిట్‌గా ఎదురుచూస్తున్నాం. మేము ఫైనల్ కాపీ చూసుకున్నప్పుడు ఎంత ఎక్స‌యిట్ అయ్యామో ఆ ఎక్స‌యిట్మెంట్ ప్రేక్షకులకు కూడా వస్తుందని నమ్ముతున్నాను. విజయదశమి రోజు ది ఘోస్ట్ వస్తోంది. మీ అందరి మనసులని గెలుచుకుంటుంది. బిగ్ స్క్రీన్‌పై సినిమాని ఎంజాయ్ చేయాలి' అని కోరారు.

సోనాల్ చౌహాన్ మాట్లాడుతూ ది ఘోస్ట్ నాకు చాలా స్పెషల్‌మూవీ. ఈ సినిమాలో నాకు కింగ్ నాగార్జునతో యాక్షన్ చేసే అవకాశం వచ్చింది. ప్రవీణ్ సత్తారు డైరెక్షన్‌లో చేయడం ఆనందంగా వుంది. నన్ను ఇలాంటి యాక్షన్ రోల్‌లో ప్రేక్షకులు ఇప్పటివరకూ చూడలేదు. అక్టోబర్ 5న ది ఘోస్ట్‌ని బిగ్ స్క్రీన్‌పై చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. సునీల్‌నారంగ్, జాన్వి, అదిత్ మరార్ ఈ వేడుకలో పాల్గొన్నారు. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై సునీల్ నారంగ్‌తో కలసి పుస్కూర్ రామ్‌మోహన్ రావు, శరత్‌మరార్ ఈ చిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.

భరత్, సౌరబ్ ద్వయం ఈ సినిమా పాటలని స్కోర్ చేస్తున్నారు. ముఖేష్ జి సినిమాటోగ్రఫర్‌గా, బ్రహ్మకడలి ఆర్ట్ డైరెక్టర్‌గా, దినేష్ సుబ్బరాయన్, కేచ్ స్టంట్ మాస్టర్స్‌గా ఈ చిత్రానికి పనిచేస్తున్నారు. భారీ అంచనాలున్న ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 5న థియేటర్లలోకి రానుంది.

## 'ఓదెల రైల్వేస్టేషన్' సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్: సంపత్ నంది



హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా, సాయిరోనక్, పూజిత పొన్నాడ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఓదెల రైల్వే స్టేషన్'. కె.కె.రాధా మోహన్ నిర్మించిన ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకుడు. ప్రముఖ దర్శకుడు సంపత్ నంది ఈ చిత్రానికి కథను అందించారు. ఆగస్ట్ 26 నుంచి తెలుగు ఓటీటీ మాధ్యమం 'ఆహా'లో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. రనా అండ్ రస్టిక్, ఇన్‌టెన్స్ మూవీగా ఓదెల రైల్వేస్టేషన్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సక్సెస్‌ను శుక్రవారం చిత్ర యూనిట్ సెలబ్రేట్ చేసింది. అందులో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులకు షీల్డులను అందించటంతో పాటు కేక్ కూడా కట్ చేసింది చిత్ర బృందం.

ప్రతి శుక్రవారం కొత్త కంటెంట్‌ను ప్రేక్షకులకు అందిస్తామని చెప్పటమే.. చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ వస్తోన్న మాధ్యమం 'ఆహా'. తెలుగు ఆడియెన్స్ మెచ్చే, నచ్చే కంటెంట్‌ను అందిస్తూ వారి హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్న 100 శాతం తెలుగు ఓటీటీ మాధ్యమం 'ఆహా'లో ఓదెల రైల్వే స్టేషన్ రిలీజై వైవిధ్యమైన చిత్రంగా ఇటు ప్రేక్షకులు, అటు విమర్శకుల ప్రశంసలు అందుకుంది.

గగన్ మాట్లాడుతూ "సంపత్ నంది పెద్ద దర్శకుడిగా సినిమాలు చేస్తున్నప్పటికీ చిన్న సినిమాలను కూడా రూపొందిస్తూ కొత్త నటీనటులను బాగా ఎంకరేజ్ చేస్తుంటారు. ఈ సినిమాలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. ఓదెల రైల్వే స్టేషన్‌ను ప్రతి తెలుగువారికి దగ్గర చేసిన ఆహా టీమ్‌కు ధన్యవాదాలు" అన్నారు.

డైరెక్టర్ అశోక్ తేజ మాట్లాడుతూ "ఓదెల రైల్వేస్టేషన్" చిత్రానికి చాలా మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇంత మంచి కథను అందించిన సంపత్ నందిగారికి, నాకు దర్శకుడిగా అవకాశం ఇచ్చిన రాధా మోహన్‌కి జీవితాంతం రుణపడి ఉంటాను.సినిమాలో నటీనటులు, సాంకేతిక నిపుణులకు థాంక్స్" అన్నారు.

నిర్మాత కె.కె.రాధామోహన్ మాట్లాడుతూ "ఏమైంది ఈవేళ" చిత్రం నుంచి నాకు, సంపత్‌కి మధ్య అనుబంధం కొనసాగుతోంది. ప్రేక్షకులు కూడా ఆదరిస్తున్నారు. కోవిడ్ సమయంలో చాలా కేర్ తీసుకుని షూటింగ్ చేశాం. మా సినిమాను నమ్మి దాన్ని ప్రేక్షకులకు అందించటానికి ముందుకు వచ్చిన ఆహా యాజమాన్యానికి ధన్యవాదాలు. కథ వినగానే వశిష్ట అయితే రెమ్యునరేషన్ తీసుకోకుండా యాక్ట్ చేస్తానన్నాడు. డిఫరెంట్ రోల్‌లో కనిపించాడు. పూజిత పొన్నాడకు థాంక్స్. హెబ్బా పటేల్ గ్లామర్ పాత్రలకు భిన్నంగా ఆ రోల్ చేసిన తీరు అభినందనీయం. అశోక్ తేజ అండ్ టీమ్ మంచి సినిమాను అందించారు. అందరికీ థాంక్స్" అన్నారు.

సాయి రోనక్ మాట్లాడుతూ 'ఓదెల రైల్వేస్టేషన్'లో ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో నటించటానికి చాలా ప్రిపేర్ అయ్యాను. సంపత్ నందిగారు, మా డైరెక్టర్ అశోక్ ఎంతో హెల్ప్ చేశారు. ఆహాలో ఏ కంటెంట్ ఓపెన్ చేసినా చూడబుద్ధేస్తుంది. అంత మంచి కంటెంట్ అందుబాట్లో ఉంటుంది. ఇప్పుడు ఓదెల రైల్వే స్టేషన్‌తో వారితో అనుబంధం ఏర్పడటం చాలా సంతోసంగా ఉంది" అన్నారు.



## నవంబర్ 11న 'మసూద'

'మళ్లీ రావా', ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' వంటి విజయవంతమైన బ్లాక్‌బస్టర్‌ల తర్వాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇప్పటికే తన మూడో సినిమా 'మసూద'ను ప్రకటించింది.

'మళ్లీ రావా' ఒక లవ్ స్టోరీ, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఒక డిటెక్టివ్ థ్రిల్లర్, ఇప్పుడు మేకర్స్ మసూదతో మరో కొత్త జానర్ హారర్-డ్రామాతో వస్తున్నారు. ఇది నవంబర్ 11న విడుదల కానుంది.ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రాహుల్ యాదవ్ నక్క మాట్లాడుతూ "మనం ఒక మంచి హారర్ డ్రామాను చూసి చాలా కాలం అయ్యింది. మంచి హారర్ చిత్రాలలో మసూద ఒకటిగా నిలుస్తుందని నా గట్టి నమ్మకం. ఇప్పటివరకు విడుదలైన టీజర్‌కి, పోస్టర్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, తమిళంలో కూడా ఒకేసారి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. అతి త్వరలో ఇతర వివరాలను తెలియస్తాయం" అన్నారు.

సంగీత, తిరువీర్, కావ్య కళ్యాణ్‌రామ్, శుభలేఖ సుధాకర్, అఖిలారామ్, బాంధవి శ్రీధర్, సత్యం రాజేష్, సత్యప్రకాష్, సూర్యారావు, సురభి ప్రభావతి, కృష్ణతేజ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

## దసరాకు నాని 'దసరా' నుంచి మాసియెస్ట్ సాంగ్ రిలీజ్



నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ దసరా నుంచి మాస్, రగ్గడ్ డ్యాన్స్ మూవ్‌లతో కూడిన మాసియెస్ట్ లోకల్ స్ట్రీట్ సాంగ్ దసరా రోజున విడుదల కానుంది. సంతోష్ నారాయణ్ స్వరపరిచిన ధూమ్ ధామ్ ధోస్థాన్ పాటలో బొగ్గు గనుల్లో తన స్నేహితులతోపాటు అద్భుతమైన డ్యాన్స్‌లతో అలరించబోతున్నారు నాని. తాజాగా ఈ పాట నుంచి విడుదలైన పోస్టర్ నాని రా, రస్టిక్ గెటప్ ఊహాతీతంగా ఉంది. గుబురు గడ్డం, మాసీ జుట్టు, లుంగీ ధరించి, లోపల బనియన్, ఓపెన్ షర్టుతో మిలియన్ డాలర్ల చిరునవ్వుతో మెస్మరైజ్ చేశారు నాని. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ సినిమాతో శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు.

జాతీయ అవార్డు విన్నర్ కీర్తి సురేష్ ఈ సినిమాలో నానికి జోడిగా కనిపించనుంది. సముద్రఖని, సాయి కుమార్, జరీనావహాబ్ కీలక పాత్రలలో కనిపించనున్న ఈ చిత్రానికి సత్యన్ సూర్యన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు.

ఈ చిత్రానికి ఎడిటర్‌గా నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్లా, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా విజయ్ చాగంటి వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం తెలుగు, తమిళం, కన్నడ మల యాళం, హిందీ భాషల్లో 30 మార్చి 2023న విడుదల కానుంది. తారాగణం: నాని, కీర్తి సురేష్, సముద్రఖని, సాయి కుమార్, జరీనా వహాబ్ తదితరులు. దర్శకత్వం: శ్రీకాంత్ ఓదెల, నిర్మాత: సుధాకర్ చెరుకూరి, బ్యానర్: శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్, డివోపి: సత్యన్ సూర్యన్ ఐ.ఎస్.సి, సంగీతం: సంతోష్ నారాయణన్,

## సీనియర్ సిటిజన్‌లకు దుప్పట్లు వితరణ



సాలూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త

ప్రపంచ వృద్దుల దినోత్సవ సందర్భంగా పట్టణంలో ఉన్న వయోవృద్దులకు తమవంతుగా శ్రీ సత్యసాయి కాలేజ్ యాజమాన్యం తరపున దుప్పట్లు వితరణ చేశారు. శనివారం ఉదయం సోషల్ వర్కర్ జిల్లేం సీతారాం ఆధ్వర్యంలో ప్రపంచ వృద్దుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆయన పట్టణ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున వయోవృద్దులకు తమ సహకారం అందిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏ కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించే మంచి వ్యక్తిగా పేరు పొందిన రామానుజన్ గణిత క్లబ్ వ్యవస్థాపకులు ఆర్.రజనీకాంత్ చేతులు మీదుగా వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రసాద్, లైన్స్‌క్లబ్ అద్యక్షుడు కర్రి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

శృంగవరపుకోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త



గిరిజన సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శనివారం మండలంలోని బొడ్డవర గ్రామంలో ఎమ్మెల్సీ రఘురాజు నివాసం వద్ద దారిపర్తి గిరిజన ప్రాంత ప్రజాప్రతినిధులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ దారపర్తి గిరిజన పంచాయతీలో దబ్బగుంట ప్రాంతం నుంచి పల్లపుదుంగాడ ప్రాంతం వరకు తారురోడ్డు మంజూరైందన్నారు. సుమారు అయిదు కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారన్నారు. మరో వారం రోజుల్లో మంత్రి బొత్స చేతులు మీదుగా రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గిరిజన సంక్షేమం అబివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని గిరిజన ప్రాంతాలలో ప్రస్తుతం రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అలాగే త్వరలో జరగనునన రోడ్డు నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్సీ రఘురాజు గిరిజనులను కోరారు.

**మా కళ నెరవేర్చారు :**

ఏన్నోఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసినందుకు ఎమ్మెల్సీ రఘురాజుకు ఈ సందర్భంగా దారపర్తి గిరిజనులు దన్యవాదాలు తెలిపారు. మా కళ నెరవేర్చారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బుద్దరాజు మురళిమోహన్‌రాజు, దారపర్తి సర్పంచ్ బి.సన్యాసి, మాజీ సర్పంచ్ ఎర్రయ్య, గ్రామ కార్యదర్శి అప్పారావు, గిరిజనులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

కురుపాం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను వైఎస్సార్ ప్రభుత్వం అందిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. శనివారం నాడు కురుపాం మేజర్ పంచాయతీలో కస్పాగడబవలస, పాత కురుపాం, పుతికవలస, సీతంపేట గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో దేశంలోని ప్రదమస్థానంలో నిలిచారన్నారు. పథకాలు అమలులో వెస్సార్ ప్రభుత్వంనకు అర్హత తప్ప రాజకీయాలు గాని పార్టీలు గాని చూడకుండా అందిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, మాజీ ఎంపిపి ఇందరకుమారి, ఉప సర్పంచ్ అదిల్, వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు గడపగడప

పాచిపెంట, అక్టోబర్ 1 ప్రభాతవార్త



ప్రజా సమస్యలు తెలుసుకునేందుకై గడపగడప కార్యక్రమం చేపట్టినట్లు డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలో శనివారం ఆజూరు పంచాయతీలో గడపగడప కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి ప్రజలకు ఏ సమస్యలో లేకుండా వారి అవసరం లేక సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సిఎంకే దక్కిందని ఆయన అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో గిరిజన అభివృద్ధి కోసం కోట్ల రూపాయలతో మారుమూల గిరిజన గ్రామాలు రాకపోకలకు రహదారులు నిర్మిస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ రోజు కరడవలసకు చెందిన రహదారి పనులు నిర్మాణం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలోని ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం నవరత్నాలు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమని ఆయన అన్నారు. అదేవిధంగా ఆజూరు గ్రామంలో ఇంటింటికి వెళ్ళి మూడున్నర సంవత్సరాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. వైఎస్సార్ ప్రభుత్వం గెలిపించిన ప్రజలదరికీ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సిఎం అన్నారు. అలాగే జిల్లా వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహచలం మాట్లాడుతూ వైఎస్సార్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో గిరిజనులదరికీ అన్ని విధాలుగా అభివృద్ధికి పాటుపడుతున్న ఏకైక సిఎం జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు ప్రధానంగా రహదారులు మంజూరు చేసిన ఘనత డిప్యూటీ సిఎం రాజన్నదొరకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి కె.దమయంతినాయుడు, ఎంపిపి ప్రతినిధి పి.వీరమనాయుడు, ఎంపిడిఓ లక్ష్మీకాంతం, మాజీ వైస్ ఎంపిపి టి.గౌరీశ్వరరావు, పాచిపెంట ఎంపిటిసి సభ్యులు దండి ఏడుకొండలు, కొటికిపెంట సర్పంచ్ అప్పలనాయుడు, సాలూరు మండల వైఎస్సార్ పార్టీ నాయకులు ఆర్.సురేష్, జిల్లా వైఎస్సార్ పార్టీ నాయకులు దండి శ్రీనివాసరావు, వివిధ శాఖాధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి



గజపతినగరం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అర్హులైన మహిళలకు చేయూత చెక్కులు పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలన్నారు. జగన్మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ తమ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రతిపక్ష తెలుగుదేశం నాయకులు ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం అప్పు చేసి ప్రతి పైసా సంక్షేమానికి ఖర్చు చేస్తుందన్నారు. ఇప్పటివరకు లక్ష, 65వేల కోట్లు వివిధ పథకాలకు ఖర్చు చేశామన్నారు. చంద్రబాబు హయాంలో చేసిన అప్పులు దేశం నాయకుల జేబుల్లోకి వెళ్ళాయన్నారు. దేశంపార్టీ ఒక సామాజిక వర్గానికి కొమ్ముకాస్తుందని, బి.సి, ఎస్.సి, ఎస్.టి కులాలను అణచివేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిడి సావిత్రి, జడ్పీటీసీ గార తవుడు, ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, ఎఎంసి చైర్మన్ బూడి ముత్యాలనాయుడు, ఎంపిడిఒ కె.కిశోర్‌కుమార్, మాజీ జడ్పీటీసీ మక్కువ శ్రీధర్, కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాథ్, మండల సురేష్, బూడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్న బేబి నాయన

రామభద్రపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మండల కేంద్రంలో దేవీ నవరాత్రులు రామభద్రపుర గ్రామ బత్తుల వరసర ప్రాంతం నుంచి వచ్చిన భక్తులు కూరగాయల వీధిలో నెలకొన్న దేవి విగ్రహానికి పూజలు, పసుపు కుంకుమ అర్పణలను ఘనంగా సమర్పించారు. దేవి నవరాత్రుల ఉత్సవాలను శనివారం బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ బేబీనాయన దేవిని దర్శించుకుని పూలు పండ్లు చెల్లించి భక్తి శ్రద్ధలతో పూజించారు. ఈయనతో కుల పెద్ద మామిడి గోపాలకృష్ణ, పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ చింతల రామకృష్ణ టిడిపి మండలాధ్యక్షుడు కరణం విజయబాస్కరావు, విశ్వాల విజయపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబాసిడర్లు జీతాలు తక్షణమే చెల్లించాలి



గరివిడి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

గ్రామాల్లో పని చేస్తున్న గ్రేట్, గ్రీన్ అంబాసిడర్లకు తక్షణమే జీతాలు చెల్లించి, కనీస వేతనంగా 26 వేలకు పెంచాలని కోరుతూ అంబాసిడర్లు ఆయన సిటు ఆధ్వర్యంలో గరివిడి మండల పరిషత్ సూపరింటెండెంట్‌కి శనివారం వినతి పత్రాన్ని అందించారు. అంబాసిడర్లకు ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం పట్ల సిటు నాయకులు అంబల్ల గౌరినాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు అంబాసిడర్ల సమస్యలపై సమ్మె నోటీసును సూపరింటెండెంట్‌కి అందించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేలకు పెంచాలని గౌరినాయుడు డిమాండ్ చేశారు. ప్రతినెల 5వతేదీలోపు జీతాలు చెల్లించి, మరణించే కార్మికుని కుటుంబానికి దహన సంస్కారాలకి 15 వేలు చెల ఇలవాలని ఆయన కోరారు.

## రుణ యాప్‌ల పట్ల అవగాహన కల్పించాలి

విజయనగరం కలెక్టరేట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో రుణ యాప్‌ల బాధితుల ఎక్కువ అవుతున్న నేపథ్యంలో వారు చేసే మోసాలు, వేధింపుల పట్ల ప్రతి ఒక్కరికీ క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ మహిళా పోలీసులకు పిలుపునిచ్చారు. శనివారం కంటోనె మ్రంట్‌లోని శ్రీ దేవి దండుమారమ్మ కళ్యాణ మండపంలో మహిళా సంరక్షణ పోలీసులతో జిల్లా ఎస్పీ ఎం.దీపిక సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు, మహిళలు, యేవతకు రుణయాప్‌లు అవలంబించే నేర పూరిత విధానాలు వివరించి వాటి ఉచ్చులో పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నెలరోజుల్లో క్షేత్రస్థాయిలో తమ పరిధిలోని అన్ని ఇండ్లను మహిళా పోలీసులు సందర్శించి రుణయాప్‌ల మోసాలు, వేధింపుల పట్ల అవగాహన కల్పించడమే లక్ష ంగా ఏర్పరచకోవాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు మూడు రకాల పోస్టర్లు, కరపత్రాలను రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు టి.త్రినాథ్, బి.మోహనరావు, సిఐలు, ఎస్ఐలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఉత్సవ శోభ వెల్లివిరియాలి



**విజయనగరం ఉత్సవాలపై సమీక్షించిన కలెక్టర్ సూర్యకుమారి**

విజయనగరం (ప్రభాతవార్త)

ఉత్సవాల ఆనందం ప్రతి ఒక్కరి మదిలో పదిలంగా నిలిచిపోయేలా సంబరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. విజయనగర ఉత్సవాల ఏర్పాట్లపై శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆమె సమీక్షించారు. 9వ తేదీన ఉత్సవాల ప్రారంభం అమ్మవారి గుడి వద్ద నుండి ఆనందగజపతి ఆడిటోరియం వరకు సాగే కార్నివాల్‌తో ప్రారంభం అవుతుందన్నారు. ఈ ర్యాలీలో పాల్గొనే కళాకారులకు, పలు సంస్థల నుండి వచ్చే ప్రతినిధులకు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. తాగునీరు, స్నాక్స్ అందించాలని, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. తదుపరి ఆనంద గజపతి ఆడిటోరియంలో నృత్య ప్రదర్శన పోటీలు, గురజాడ కళాక్షేత్రంలో నాటకాలు, నాటికల పోటీలు, సంగీత కళాశాలలో పుష్ప ప్రదర్శన, రెవిన్యూ కళ్యాణ మండపంలో పాటల పోటీలు, మన్నార్ రాజగోపాల్ దేవాలయంలో హరికథలు, బుర్రకథలు, అవధాన కార్యక్రమాలు, శిల్పారామంలో జానపదాలు, మార్షల్ ఆర్ట్స్ జరుగుతాయని, అయోధ్య మైదానంలో మెగా మ్యూజికల్ నైట్ కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేదికల వారీగా ఇన్‌ఛార్జి అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఉత్సవాల్లో పాల్గొనే అందరిని గౌరవించేలా సర్టిఫికేట్లు, శాలువలు, జ్ఞాపికలను వేదికల ఇన్‌ఛార్జిలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆహ్వానం పలికే స్వాగత ద్వారాలు ఆకర్షణీయంగా తయారు చేయాలని సూచించారు. సోమవారానికి కల్లా వేదికల వద్ద ఏర్పాట్లు కొలిక్కి రావాలన్నారు. శాంతి భద్రతల లోపం లేకుండా పోలీస్ యంత్రాంగం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, టాయిలెట్లు ఏర్పాటు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గణపతిరావు, జిల్లా శాఖాధిపతులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ చేయించుకుంటేనే ధాన్యం కొనుగోలు

**జెడ్పీ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు**

విజయనగరం (ప్రభాతవార్త)



పంటను ఈక్రాఫ్ చేయించుకుంటేనే, వారి వద్ద నుంచి ధాన్యం కొనుగోలు జరుగుతుందని జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ, పశు సంవర్ధకశాఖకు చెందిన పలు అంశాలపై చర్చించి, నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా వ్యవసాయాధికారి తారకరామారావు ముందుగా సమావేశపు అజెండాను వివరించారు. జిల్లాలో శతశాతం ఈక్రాప్ పూర్తి అయ్యిందని, శనివారంతో ఈ ప్రక్రియ ముగుస్తుందని చెప్పారు. చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ పంటనూ ఈ-క్రాప్ చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ-క్రాప్ నమోదు జరిగితేనే వారి దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. నెల రోజుల ముందే జిల్లాలో ఉబాలు పూర్తి అయ్యాయని, దానికి అనుగుణంగానే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, తగిన చర్యలను చేపట్టాలన్నారు. లంఫిస్కిన్ వ్యాధిపై ప్రజల్లో భయాందోళనలు తొలగించి, సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ ఈ-క్రాప్ చేసిన పంటల వివరాలను ప్రదర్శించడమే కాకుండా, జాబితాలను గ్రామాల్లో రైతులకు చదివి వినిపించాలని, దానిని రికార్డు చేయాలని సూచించారు. అలాగే ప్రతీ పంటకూ ఈక్రాప్ జరిగినట్లు, రైతులకు రసీదులను అందజేయాలని ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతీ రైతుకు పంట రుణం మంజూరు చేయాలన్నారు. మొక్కజొన్న రైతులు, డ్రైయ్యర్స్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా ఇప్పించేందుకు ప్రయత్నించాలని సూచించారు. మిల్లర్ల కారణంగా, రైతులు నష్టపోకుండా ఉండేందుకే ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం పలు మార్పులను తీసుకువచ్చిందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈక్రాఫ్ నమోదు చేసేటప్పుడు, పక్క గ్రామంలో పొలాలు ఉన్న రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వీరి సమస్యలను దృష్టిలో పెట్టుకొని తగిన ఆదేశాలను ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మొక్కజొన్న రైతులకు డ్రైయర్స్ సరఫరా చేయాలని కోరారు. డ్రైయ్యర్స్ లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని చెప్పారు. డ్రైయర్స్‌తో బాటు ఆయిల్ ఇంజన్లను కూడా రైతు సంఘాలకు అందజేయాలని సూచించారు.

**లంఫిస్కిన్ వ్యాధి నివారణకు టీకా కార్యక్రమం :**

లంఫిస్కిన్ వ్యాధి (ముద్ద చర్మవ్యాధి) నివారణకు జిల్లాలో టీకా కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నామని, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ వై.వి.రమణ చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు లక్షా 20 వేల పశువులకు టీకా వేయడం జరిగిందన్నారు. విశాఖ డెయిరీ ద్వారా మరో 20 వేల పశువులకు టీకా వేశారని, ఇంకో లక్షా 20 వేల డోసులను తెపిపంచి జిల్లాలోని అన్ని పశువులకు టీకాలు వేస్తామని చెప్పారు. ఈ వ్యాధి కారణంగా ఇప్పటి వరకు జిల్లాలో ఒక్క పశువు కూడా మరణించలేదని స్పష్టం చేశారు. ఎక్కువగా తెల్ల పశువుల్లోనే ఈ వ్యాధి కనిపిస్తోందన్నారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు, పశు రవాణాను, సంతలను నిషేధించడం జరిగిందని వెల్లడించారు. ఈ వ్యాధి సోకిన పశువుల పాలను తాగినప్పటికీ ఎటువంటి ప్రమాదం లేదని, పాల ద్వారా వ్యాధి సోకదని ఆయన స్పష్టం చేశారు.

## నిందితుడికి జైలుశిక్ష, పది వేల రూపాయలు జరిమానా

కురుపాం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

పస్టుక్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కురుపాం పోలీస్‌స్టేషన్ గతంలో ఆరికజ్యోతి అనే యువతిని కర్రతో కొట్టి గాయపరిచిన ఘటనలో కేసులు రుజువైనందున నిందితుడుగా ఉన్న రజ్జలి గ్రామం కురుపాం మండలానికి చెందిన ఆరిక బోగేష్‌కు నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష, పది వేలరూపాయలు జరిమానా, కట్టనిచో మరో ఆరు నెలుల జైలు శిక్షను ఇ.ఆంజనేయులు జ్యుడిషియల్ పస్టుక్లాస్ మేజిస్ట్రేట్ కురుపాం విదించారు. ప్రాసిక్యూషన్ తరపున కిమిడి చంద్రకుమారి వాదించారు.

## వైసిపి ప్రభుత్వం పాలనా తీరు మార్చుకోవాలి

నెల్లిమర్ల, అక్టోబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం తన పాలనా తీరును మార్చుకోవాలని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ నారాయణస్వామినాయుడు సూచించారు. ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరులో ఎన్‌టిఆర్ పేరును తొలగించినందుకు నిరసనగా గత నాలుగు రోజులుగా పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక రామతీర్ధం జంక్షన్ వద్ద నిర్వహించిన రిలే నిరాహార దీక్ష శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా దీక్షాధారులకు మాజీ మంత్రి పతివాడ, సువ్వాడ రవిశేఖర్ తదితరులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా పతివాడ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. నిరంకుశ పాలన అమలవుతున్నదని అన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో వైసిపి నాయకులకు బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పతివాడతో పాటు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కర్రోతు బంగార్రాజు, మహంతి చిన్నంనాయుడు, సింగుబాబు, పతివాడ తమ్మినాయుడు, కంది చంద్రశేఖర్, బయిరెడ్డి నాగేశ్వరరావు, లీలావతి, లెంక అప్పలనాయుడు, హైమావతి, అవనాపు సత్యనారాయణ, పోతల రాజప్పన్న, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), బొంతువెంకటరమణ, తాడ్డి సత్యనారాయణ, రెడ్డి వేణు, నల్లం శ్రీనివాసరావు, అవనాపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## సంతకాల సేకరణకు విశేష స్పందన

నెల్లిమర్ల, అక్టోబర్ 1 ప్రభాతవార్త



ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పుకు నిరసనగా స్థానిక రామతీర్థం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సంతకాల సేకరణకు సంబంధించి ప్లెక్సీని విజయనగరం - చీపురుపల్లి రోడ్డులో స్థానిక రామతీర్ధం జంక్షన్ వద్ద ఏర్పాటు చేయడంతో పార్టీ నాయకులు, అభిమానులతో పాటు ఈ రోడ్డు ద్వారా రాకపోకలుసాగింంచిన ద్విచక్ర వాహన దారులు సైతం ఆగి తమ సంతకాలు చేసి తమ నిరసన తెలిపారు. ఈ సేకరణ కార్యక్రమాన్ని మాజీ మంత్రి పతివాడ లాంఛనంగా ప్రారంభించగా పార్టీ నాయకులు రవిశేఖర్, ఆనంద్‌కుమార్, తమ్మినాయుడు, కర్రోతు బంగార్రాజు, కందిచంద్రశేఖర్, సింగుబాబు, బయిరెడ్డి నాగేశ్వరరావు, లెంక అప్పలనాయుడు, రెడ్డి వేణు, దన్నాన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో పలువురు బొత్సవానివలస గ్రామస్తులు చేరిక



బొబ్బిలి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జీ ఆర్‌విఎస్‌కెకె రంగారావు ఆద్వర్యంలో బాడంగి మండలం చెందిన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరికలు జరిగాయి. శనివారం స్థానిక బొబ్బిలి కోటకువచ్చి బేబినాయన, తెంటు లక్ష్మునాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పి సాధరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించాం. 30ఎస్సీ కుటుంబాలు గ్రామ సర్పంచ్ ప్రతినిది . పైల అప్పారావు, ఎంపిటీసీ యజ్జల లక్ష్మి, బొత్స ఆదినారాయణ, చింతల శ్రీరాములు మాజీ ఎమ్మెల్యే తెంటులక్ష్మనాయుడు , బాబురావు, అల్లాడ బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. వీరు అందరు తెలుగుదేశంపార్టీనాయకత్వానికి, బొబ్బిలి రాజులు నాయకత్వం, తెంటులక్ష్మనాయుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వం నచ్చి వైసిపినుంచి తెలుగుదేశం పార్టీలోకి వచ్చి చేరినట్లు తెలియజేసారు.

విజయనగరం వార్త 25 Glorious years

## దటీజ్ కార్పొరేషన్!

**ఏమి సెపితిరి..! ఏమి సెపితిరి..!**

**ఆ నేల అలాంటిది మరి!**

**వరాహాలు... శునకాల వల్ల ప్రజలకు మేలట!**

విజయనగరం (ప్రభాతవార్త)



పాజిటివ్ థింకింగ్ అంటే ఇదేనేమో! ప్రతికూల పరిస్థితులను కూడా అనుకూలంగా భావించడమంటే ఇదేనేమో! సర్దుకుపోవడం అంటే ఇదేనేమో! ఎవరైనా మొహంమీద ఊస్తే... కనీసం ఇలాగైనా తుడుచుకునే అవకాశం కల్పించారని భావించడమేమో! ఏది ఏమైనా కార్పొరేషన్ నేల అలాంటిదేమో! విమర్శలను సైతం దులుపేసుకునే ఉదారతత్వాన్ని, విశాల హృదయాన్ని బహుశా జనం కార్పొరేషన్ ఉద్యోగుల్లోనే చూస్తారేమో. ఇదంతా ఎందుకంటారా? విషయం తెలిస్తే మీరూ ఒప్పుకోకతప్పదు.

**ఇదీ సంగతి..!**

నగరంలో వరాహాల సంచారం గురించి తెలిసిందే. అడ్డూ అదుపూ లేని వరాహాలు సృష్టిస్తున్న బీభత్సం ఇంతా అంతా కాదు. ఊరంతా చెత్తమయం. ఆ విషయం అందరికీ తెలిసిందే. ఆ చెత్తపై పడి బతుకుసాగిస్తున్న ఏకైక జీవులు వరాహాలు. వరాహాలు పట్టపగలే గుంపులు గుంపులుగా నగరంలో సంచరిస్తూ స్వచ్ఛ విజయనగరాన్ని వెక్కిరిస్తుంటాయి. పారిశుద్ధ్య సిబ్బంది పనితనాన్ని వేలెత్తి చూపిస్తుంటాయి. కార్పొరేషన్ అధికారుల తీరుని ప్రతిభింబిస్తుంటాయి. ఎన్నిసార్లు, ఏరూపంలో, ఎలా వరాహ సమస్యలను చెప్పినా కార్పొరేషన్ అలవాటుగా దులుపేసుకుంది. ఇందుకు నగరంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న వరాహాలే నిదర్శనం. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న మరో జీవాలు శునకాలు. కాళభైరవులుగా పిలుచుకునే శునకాలు యథేచ్ఛగా నగరంలో సంచరిస్తున్నాయి. వాస్తవానికి శునకాలను పట్టి, సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయాలి. తద్వారా శునకాల వ్యాప్తిని అరికట్టాలి. ఈ బాధ్యత నగరపాలక సంస్థదే. కానీ ఈ విషయంలో కూడా అలవాటుగా చేతులెత్తేసిన కార్పొరేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారు. దీని ఫలితమే నగరంలో వీధికుక్కలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. ఒంటరిగా బయటకు వెళితే గుంపులుగా వీధి శునకాలు వెంటపడే పరిస్థితి ఏర్పడింది. రాత్రి అయిందంటే ఆరుభయటకు రావడం భీతికలుగుతుంది. ఎప్పుడు, ఎక్కడ ఎవరిని ఎలా శునకం దాడి చేస్తుందో తెలియని దుస్థితి. ఈ సమస్య కూడా కార్పొరేషన్ అధికారులకు తెలియనిది కాదు. ప్రజలు చెప్పి చెప్పి విసిగి వేసారిపోయారు. సమస్యలపై ఎవరు ఎన్ని చెప్పినా, ఎలా చెప్పినా అంతా బాగుంది కదా.. అన్న మాటే అక్కడ నుంచి వస్తుంది. దేవతావస్త్రాల కథ మాదిరిగా కార్పొరేషన్ అధికారులు, సిబ్బందికి మాత్రమే నగరం స్వచ్ఛంగా కనిపిస్తుంది. అందుకే ప్రజలు ఎన్నివిధాలా చెప్పినా తమ కళ్లతో చూడాలంటూ బుకాయించడం మామూలే.

**ఏమి సెపితిరి?**

ఇదిగో అసలు విషయానికే వస్తున్నాం.. నగర ప్రజలు ఓవైపు వరాహాలతో మరోవైపు శునకాలతో దినదిన గండం నూరేళ్ల ఆయుష్షుగా బతుకు వెళ్లదీస్తున్నారు. కార్పొరేషన్‌లో ఒక వ్యక్తి అనుసంధాన ఉద్యోగిగా కీలక బాధ్యతలను నిర్వహిస్తున్నారు. సదరు ఆసామి ముందు ఒకాయన ఈ వరాహాలు, శునకాల సమస్యని యథాలాపంగా ప్రస్తావించారు. దానికి ఆ ఘనత వహించిన ఆ ఆసామి వరాహాల వల్ల పారిశుద్ధ్య సమస్య లేకుండా పోతోందని (క్లియర్ అవుతోందని), శునకాల వల్ల దొంగతనాలు జరగడం లేదని తనదైన బాణీలో సెలవిచ్చారు. ఎంతైనా కార్పొరేషన్ నేల అలాంటిది. అదేమిటోగానీ ఆ నేలపై అడుగుపెట్టిన ఏ ఉద్యోగి అయినా ఇలాగే మాట్లాడుతారేమో! అన్ని శాఖలను సమన్వయపరుస్తూ సంబంధిత 'సమాచారాన్ని' ప్రజలకు మీడియా ద్వారా తెలియపరిచే కీలక పోస్టులో ఉన్న ఆ కార్పొరేషన్ ఉద్యోగి తన 'స్వామి' భక్తిని ఇలా చాటుకున్నారు. సదరు ఉద్యోగి సమాధానం విని ప్రశ్నవేసిన వ్యక్తి నోరెళ్లబెట్టాడు. ఈ నేల అలాంటిది అనుకుంటూ వారేవా ఏదైనా కార్పొరేషన్ ఉద్యోగులకే సాధ్యమని పెదవి విరిచాడు. ఇప్పుడు మీరేమంటారు? ఏమంటారు... ఎవరైనా దటీజ్ కార్పొరేషన్ అంటారు.

## వేడుకగా లలితాదేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు



సాలూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త

పట్టణ పంచముఖేశ్వర ఆలయంలో పెద్దెనిమిది సంవత్సరాలు నుంచి శ్రీలలితా బాల త్రిపుర సుందరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఎంతో వేడుకగా పదాన అర్చకులు శర్మ (సుబ్బగురువు) ఆద్వర్యంలో నిర్వహిస్తారు. అందులో భాగంగా పదవరోజు గాయత్రి దేవి అవతారంలో అమ్మవారిని అలంకరించి కదం బవన వోత్సము నుంచి లలితా దేవి, బాలంబికా అమ్మవారిని మూలవిరాట్ వద్దకు అమ్మను తీసుకెళతారు. అనంతరం శ్రీ భవతారిణి పుష్కరిణి వద్ద యాభై ఒక్క మంది దంపతులతో లలిత హోమం నిర్వహించారు. అమ్మవారికి కుంకమ పూజ, తెపో ్త్సవం అనంతరం శ్రీ కృష్ణ సఖీ బృందంతో కోలాటంను సబ్బిశెట్టి వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా న్విహించారు. ఉంజల్ సేవ నిర్వహించే సమయంలో మహదానుశ్యామా నిలద్రిరావు, వారి బృందంతో భక్తి సంగీత చకేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలవలపల్లి వెంకటరమణ, కోటిశర్మ, వినయ్‌శర్మ, సనాతన దర్మపరిషత్ అద్యక్షులు శంకరరావు, కమిటీ మెంబర్లు లలిత భక్తబృందం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసిపి నియంతృత్వ పాలన

**మాజీ ఎంఎల్ఏ డాక్టర్ కొండపల్లి విమర్శ**

గజపతినగరం అక్టోబరు 1 ప్రభాతవార్త




రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నియంతృత్వ పాలన సాగిస్తున్నదని మాజీ ఎంఎల్ఏ టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు విమర్శించారు. హెల్త్ యూనివర్శిటీకి ఎన్‌టిఆర్ పేరు తొలగింపును నిరసిస్తూ టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ అప్పలనాయుడు లాంఛనంగా ప్రారంభించి దీక్షలో కూర్చున్నవారికి పూలదండలు వేసి దీక్షాధారుల్ని చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నీతిని విస్మరించి ఏకపక్షంగా పాలన సాగిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన విధంగా బుద్దిచెబుతారని ఆయన నొక్కి చెప్పారు. ఎన్‌టిపేరును తిరిగి పునరుద్దరించే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం తాను చేసిన తప్పును అంగీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కమిటి అధ్యక్షుడు అట్టాడ లక్ష్మనాయుడు, పార్టీ నాయకులు పివివి గోపాలరాజు, గంట్యాడ శ్రీదేవి, వైకుంఠం, మైథిలి ప్రియాంక, బుద్దరాజు రాంజీ, కొండపల్లి భాస్కరరావు, కోరాడ కృష్ణ, లెంక బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ముద్రా రుణాలను స్వర్ణకారులు సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్**



విజయనగరం, అక్టోబరు 1 ప్రభాతవార్త

ముద్రా రుణాలను స్వర్ణకారులు సద్వినియోగంచేసుకుని ఆర్థిక పరిపుష్టి సాధించాలని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్ అన్నారు. పట్టణంలో సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 30 మంది స్వర్ణకారులకు ఇండియన్ బ్యాంకు ద్వారా చెరో 4 లక్షల రూపాయిల వంతున కేంద్ర ప్రభుత్వ ముద్రా రుణాలను జనా ప్రసాద్, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్‌ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ప్రసాద్ మాట్లాడుతూ స్వర్ణకారులు రుణాలను సద్వినియోగంచేసుకోవడంతో పాటు తిరిగి వాపసు కూడా సక్రమంగా చెల్లింపు చేయాలని అన్నారు. ముద్రా రుణాన్ని ఆర్థిక ఆసరాగా భావించాలని అన్నారు. చిరు వ్యాపారాలను బలోపేతం చేసేందుకు ఈ నిధులను వినియోగించాలని అన్నారు. మరో 75 మంది మరో దఫాలో రుణాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రుణాల మంజూరుకు ముందుకు వచ్చి సహకరించిన బ్యాంకు అధికారులను ప్రసాద్ ఈ సందర్బంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్‌తో పాటు పట్టణ సంఘం అధ్యక్షుడు లక్కోజు శేఖర్, పిఆర్ఓ బంగారు దేవుళ్లు , స్వర్ణకారులు పాల్గొన్నారు

## క్వాంటం డయాగ్నోస్టిక్స్‌తో సెంచూరియన్ ఎంఓయు

నెల్లిమర్ల, అక్టోబరు 1 ప్రభాతవార్త



విశాఖపటా ్ననికి చెందిన క్వాంటం డయాగ్నోస్టిక్స్ సంస్థతో ఇక్కడి సెంచూరియన్ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం (ఎంఓయు) చేసుకుంది. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్‌జిఎస్ఎన్ రాజు, ఆ సంస్థ అంకాలజిస్టు డాక్టర్ పి.వెంకట సుష్మా పరస్పరం ఒప్పందాలపై సంతకాలు చేసి ఇక్కడి యూనివర్శిటీలో శనివారం పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల బిఎస్‌సి రేడియాలజీ చదువుతున్న విద్యార్థులకు ఇంటర్ న్షిప్, ప్రొజెక్టు వర్క్ చేయడానికి విద్యార్థులకు విద్యార్థులకు శిక్షణ, విజ్ఞాన మార్పిడి, సదస్సుల నిర్వహణ తదితర అంశాల్లో పరస్పరం సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, పారామెడికల్ డీన్ డాక్టర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, రేడియాలజీ విభాగం అధిపతి నూకరాజు, మణిబాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# వాణిజ్యం

## మోడీ చేతులమీదుగా 5జి సేవలు షురూ



**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** భారత్‌లో 5జి సేవలు శనివారం మొదలయ్యాయి. ఢిల్లీలో జరుగుతున్న ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసి)లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ సేవలను అధికారికంగా ప్రారంభించారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఈ నెల 4వ తేదీ వరకు కొనసాగుతుంది. దీన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికం, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కలిసి నిర్వహిస్తున్నాయి. ఈ యేడాది ఆగస్టులో జరిగిన 5జి స్పెక్ట్రమ్ వేలంలో ఒకటిన్నర లక్షల కోట్ల రూపాయల మొత్తం బిడ్లను డాట్ అందుకుంది. స్పెక్ట్రమ్ వేలంలో రిలయన్స్ జియో, అదానీ గ్రూప్, భారతీఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు పాల్గొన్నాయి. అదానీ గ్రూప్ తన సొంత అవసరాల కోసం స్పెక్ట్రమ్‌ను కొన్నది. రిలయన్స్ జియో, ఎయిర్ టెల్, విఐ ద్వారా 5జి సేవలు ఢిల్లీ, ముంబైతో పాటు ఏడు నగరాల్లో అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. అయితే ఇందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది. రిలయన్స్ జియో ఇప్పటికే జియో 5జి సర్వీస్‌ను దశల వారీగా అందించాలని తమ వార్షిక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. ఈ దీపావళి నాటికి నాలుగు ప్రధాన నగరాలు అంటే ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబైలో 5జి సేవలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే ఈ నెలాఖరు వరకు ఈ నగరాల్లో 5జి నెట్‌వర్క్ అందుబాటులోకి వస్తుంది. దేశంలోని ఇతర ప్రాంతాల్లో జియో 5జి సేవలు పొందాలంటే వచ్చే యేడాది వరకు వేచి చూడాల్సి ఉంటుంది. కాబట్టి 5జి సేవలు శనివారం మొదలైనా, అందరూ దాన్ని ఉపయోగించడం కుదరదు. తెలుగు రాష్ట్రాల్లో 5జి ఇప్పుడే మొదలయ్యే అవకాశం లేదు. వాస్తవానికి ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబై నగరాల్లో కూడా దీపావళి నాటికి కొన్ని ప్రాంతాల్లోనే జియో 5జి సేవలు అందుబాటులో ఉంటాయి. ఢిల్లీ విమానాశ్రయం మూడో టెర్మినల్‌లో ఇప్పుడు సేవలకు 5జి సిద్ధంగా ఉంది. అక్కడి ప్రయాణికులు 20 రెట్ల వేగవంతమైన కనెక్టివిటీని పొందుతారు. 5జి సేవలు ప్రారంభించిన తర్వాత రెండు, మూడేళ్లలో దేశంలోని ప్రతి ప్రాంతానికి ఈ సేవలను అందుబాటులోకి తెస్తామని కేంద్ర ఐటి మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల ప్రకటించారు.

## సిఎన్‌జి ధరలకు రెక్కలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** ప్రస్తుత తరుణంలో ధరలు పెరిగిపోతున్నాయి. నిత్యవసర సరకులతో పాటు అన్నింటి ధరలు ఎగబాకుతున్నాయి. ఇక తాజాగా సహజవాయువు ధరలకు రెక్కలొచ్చాయి. విద్యుత్ ఉత్పత్తికి, ఎరువుల తయారీకి ఉపయోగించే సహజవాయువు ధరలను (నాచురల్ గ్యాస్) కేంద్ర ప్రభుత్వం 40 శాతం మేరకు పెంచింది. అంతర్జాతీయ రేట్లకు అనుగుణంగా ఈ పెంపు నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖకు చెందిన పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ తెలిపింది. ఈ ధరల పెంపు అమలు అక్టోబరు 1 నుంచి అమల్లోకి రానున్నట్లు పేర్కొంది. అయితే వాహనాల్లో సిఎన్‌జిగానూ, ఇళ్లల్లో వంట కోసం ఉపయోగించే పైప్‌లైన్ గ్యాస్‌నూ సహజ వాయువుగా వినియోగిస్తుంటారు. ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన నగరాల్లో ఈ ధరలు పెరగనున్నాయి. అయితే ఈ సిఎన్‌జి ధరలు పెరిగితే వాహనదారులపై భారం పడనుంది. అయితే ఈ సహజ వాయులు ధర 2019 ఏప్రిల్ నుంచి మూడోసారి పెరిగింది. విద్యుత్ ఉత్పత్తి, ఎరువుల తయారీ, ఆటోమొబైల్స్ నడపడానికి సిఎన్‌జిగా మార్చబడే సహజ వాయువు. అదే సమయంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, దాని భాగస్వామి బిపి పిఎల్‌సి మాత్రం కేజి బేసిన్‌లో డి6బ్లాక్ నుంచి గ్యాస్ ధరను 9.92 డాలర్ల నుంచి 12.6 డాలర్లకు పెంచేసింది. గత సంవత్సరం సిఎన్‌జి గ్యాస్ పెరగడంతో పైప్డ్ గ్యాస్ ధరల పెరుగుదల ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు గ్యాస్ ధరలపై సమీక్ష జరుపుతుంది. అమెరికా, కెనడా, రష్యాలో గ్యాస్‌ధరలు ఎక్కువగా ఉండడం వల్ల, మిగతా దేశాల్లో ధర నిర్ణయించడం ఆలస్యం అవుతుంది. ప్రస్తుతం ఉన్న 6.10 డాలర్ల నుంచి 8.57 డాలర్లకు పెంచారు. అలాగే రిలయన్స్ ఇండస్ట్రీస్, బిపి కలిసి సముద్రంలో అత్యంత లోతైన కేజి డి6 బ్లాక్ లో వెలికితీస్తున్న గ్యాస్‌కు ప్రస్తుతం చెల్లిస్తున్న 9.92 డాలర్లకు బదులు ఇకపై 12.6 డాలర్లు చెల్లించనున్నారు. ధరల పెరుగుదలపై ఫోకస్ గత 8 నెలల నుంచి ధరల నియంత్రణపై ఆర్‌బిఐ మరింత దృష్టి సారించింది.

## వచ్చే యేడాదికి గ్రామాల్లోనూ 5జి సేవలు: అంబానీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశ టెలికం రంగంలో కొత్త శకానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శ్రీకారంచుట్టారు. ఢిల్లీలో శనివారం జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2022లో భాగంగా 5జి సేవలను ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్‌అంబానీ సహా పలువురు టెలికంరంగ ప్రముఖులుపాల్గొన్నారు. ఈసందర్భంగా అంబానీ మాట్లాడుతూ, వచ్చే యేడాది డిసెంబర్ నాటికి ప్రతి గ్రామానికీ 5జి సేవలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 5జి సేవలను మేం తీసుకొస్తున్నందుకు చాలా గర్వంగా ఉంది. టెలికం రంగంలో నాయకత్వ పాత్ర పోషించేందుకు మేం సిద్ధంగాఉన్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్, బ్లాక్ చెయిన్, మెటావర్స్ వంటి 21వ శతాబ్దపు సాంకేతికతకు ఇదే పునాదికానుంది అని ముఖేష్ అంబానీ తెలిపారు. దేశ ప్రజలందరికీ అందుబాటు ధరల్లో 5జి సేవలను అందించేందుకు రిలయన్స్ జియో సిద్ధమవుతోందని అంబానీ ఈ సందర్భంగా తెలిపారు. 2023 డిసెంబరు నాటికి దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి ఈ సేవలను అందుబాటులోకి వ్యక్తం చేశారు.

## జిఎస్‌టి వసూళ్లు రూ.1.40 లక్షల కోట్లు



**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశంలో వస్తు సేవల పన్ను వసూళ్లు మరోసారి రికార్డుస్థాయిలో నమోదయ్యాయి. సెప్టెంబరు నెలకుగానూ రూ.1,47,686 కోట్లు వసూలైనట్లు కేంద్ర ఆర్థిక శాఖ శనివారం వెల్లడించింది. గతేడాది సెప్టెంబరు నెలతో పోలిస్తే 26శాతం వృద్ధి నమోదైంది. కాగా జిఎస్‌టి వసూళ్లు రూ.1.40 లక్షల కోట్లపైన నమోదవ్వడం వరుసగా ఇది ఏడోసారి కావడం విశేషం. జిఎస్‌టి కౌన్సిల్ తీసుకున్న పలు చర్యలు, ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడం, భారీ స్థాయిలో జిఎస్‌టి వసూళ్లకు దోహదం చేసినట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. సెప్టెంబరు నెల జిఎస్‌టి వసూళ్లలో సిజిఎస్‌టి రూ.25,271 కోట్లు కాగా, రూ.31,813 కోట్లు ఎస్‌జిఎస్‌టి రూపంలో వచ్చాయి. ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి రూ.80,464 కోట్లు, సెస్ రూపంలో మరో రూ.10,137 కోట్లు సమకూరినట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. గత నెలలో దిగుమతుల ద్వారా వచ్చిన ఆదాయం 39శాతం పెరిగిందని, ఇక దేశీయ లావాదేవీల ఆదాయంలో 22 శాతం వృద్ధి నమోదైందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక రాష్ట్రాల పరంగా వసూళ్లు చూసినప్పుడు తెలంగాణలో గతేడాదితో పోలిస్తే ఈ యేడాది వసూళ్లు 12 శాతం పెరిగాయి. తెలంగాణ 2021లో సెప్టెంబరులో రూ.3,494 కోట్లుగా ఉన్న ఈ వసూళ్లు, గత నెలలో రూ.3,915 కోట్లుగా నమోదయ్యాయి. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో జిఎస్‌టి వసూళ్లలో 21 శాతం వృద్ధి కనిపించింది. ఎపిలో గతేడాది సెప్టెంబరులో రూ.2,595 కోట్లుగా ఉన్న వసూళ్లు, గత నెలలో రూ.3132 కోట్లకు పెరిగాయి.

## ఎల్‌పిజి వాణిజ్య సిలిండర్ ధర తగ్గింపు



**ముంబై, అక్టోబరు 1:** పండుగ సీజన్‌లో ఎల్‌పిజి సిలిండర్ల ధరల్లో ఉపశమనం లభించింది. ప్రతి నెల ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధరలను సవరిస్తుంటాయి చమురు కంపెనీలు. అయితే ఈ ఉపశమనం కేవలం వాణిజ్య సిలిండర్లు వినియోగించే వారికి మాత్రమే. అయితే డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్‌లో ఎలాంటి మార్పు చేయలేదు. చమురు కంపెనీలు ఇచ్చిన సమాచారం ప్రకారం 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర అక్టోబరు 1 నుంచి రూ.25.2 తగ్గింది. అదే సమయంలో కోల్‌కతాలో రూ.36.5, ముంబైలో రూ.32.5, చెన్నైలో రూ.35.3 సిలిండర్ ధర తగ్గింది. ఎల్‌పిజి ధరలు ప్రతి నెలా మొదటి తేదీన సమీక్షించబడతాయి. సమీక్ష తర్వాత హోటళ్లు, రెస్టారెంట్ల ధరలు తగ్గుతాయని అంచనా. ధరల మార్పు తర్వాత 19 కిలోల ఇండేన్ సిలిండర్ ఢిల్లీలో రూ.1859.5 ఉండగా, ఇది గతంలో 1885 ఉంది. అదే సమయంలో కోల్‌కతాలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1959గా ఉంది. ఇది గతంలో రూ.1995.5కు అందుబాటులో ఉంది. ముంబైలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1844 నుంచి రూ.1811.5కి తగ్గింది. చెన్నైలో ఎల్‌పిజి సిలిండర్ ధర రూ.2045 నుంచి రూ.2009.5కి తగ్గింది. అంతకుముందు సెప్టెంబర్‌లో సిలిండర్ ధర రూ.19.5 తగ్గినప్పుడు ధరలు కూడా తగ్గించబడ్డాయి. అక్టోబర్‌లో తగ్గింపుతో వరుసగా గత 5 నెలలుగా వాణిజ్య గ్యాస్ ధరలలో ఉపశమనం లభించింది. సెప్టెంబర్ 1న కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర తగ్గింది. అంతకుముందు జులై 6న 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధరపై రూ.8.5 తగ్గింది. ఇక జులై 6న 14.4 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంచారు. అంతకుముందు అంటే మే 19న గ్యాస్ ధరలను సవరించబడ్డాయి. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో రూ.10.53, కోల్‌కతాలో రూ.1079, ముంబైలో రూ.1052, చెన్నైలలో రూ.1068 ఉంది. హైదరాబాద్‌లో రూ.1101గా ఉంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 106 |
| డ్రెస్డ్ | (Dressed) | 128 |
| విత్ స్కిన్ | (with skin) | 186 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 211 |

## రెండేళ్లలో దేశం మొత్తం 5జి సేవలందిస్తాం

### ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్



**ముంబై, అక్టోబరు 1:** కొన్ని నగరాల్లో మాత్రమే ప్రారంభించిన 5జి సేవలను 2024 మార్చినాటికి దేశం మొత్తం అమలుచేస్తామని ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ మిట్టల్ ప్రకటించారు. భారతీ ఎయిర్‌టెల్ ప్రతినిధిగా సునీల్‌భారతి మిట్టల్ మాట్లాడుతూ 5జి సేవలను దేశంలోని మరిన్ని నగరాలకు 2023 మార్చినాటికి అందిస్తామని, 2024 మార్చినాటికి దేశం మొత్తం 5జి సేవలు అమలుచేస్తామని ప్రకటించారు. ఆరో మొబైల్ కాంగ్రెస్‌నుద్దేశించి ఆయన మాట్లాడుతూ కంపెనీ విస్తరణ ప్రణాళికలను వివరించారు. శనివారం ఎయిర్‌టెల్ కూడా జియోతోపాటు ఎనిమిది నగరాల్లో 5జి సేవలను ప్రారంభించింది. ఇపుడు 13 నగరాల్లో 5జి సేవలు అందించేందుకు సిద్ధంచేసామని, ప్రస్తుతం ఐదింటిలోనే అమలుకు వచ్చినట్లు తెలిపారు. 5జినెట్‌వర్క్‌తో ఎయిర్‌టెల్ దేశంలో అతిపెద్ద నెట్‌వర్క్ కలిగి ఉన్న టెల్కోగా రూపాంతరం చెందుతుందని వెల్లడించారు. మూడో అతిపెద్ద కంపెనీగా ఉన్న వొడాఫోన్ ఐడియా మాత్రం ఎప్పటి నుంచి 5జి సేవలందిస్తామన్నది స్పష్టంచేయలేదు. అయితే మిట్టల్ మాట్లాడుతూ 5జిసేవలు అందించడంద్వారా భారత్ ఐదులక్షలకోట్ల ఆర్థిక వ్యవస్థగా రానున్న కొద్దిరోజుల్లోనే రూపాంతరం చెందుతుందని, డిజిటల్ ఆర్థికవ్యవస్థ పరంగా ఇప్పటికే లక్ష కోట్ల డాలర్ల వ్యవస్థగా మారిందని చెప్పారు. 2023 నుంచి 2040 లోపు 455 బిలియన్ డాలర్ల వ్యవస్థ వృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

## సఫారీలతో సిరీస్ కొట్టేసేందుకు టీమిండియా పట్టు

### నేడు గువాహాతిలో రెండో టి20



**ముంబయి:** దక్షిణాఫ్రికాతో భారత్ ఆడుతున్న మూడు టి20ల సిరీస్‌లో రెండో టి20కి భారత్ సిద్ధం అవుతోంది. గువాహతి వేదికగా రెండోతేదీజరిగే రెండో టి20లో దక్షిణాఫ్రికాతో తలపడేందుకు టీమిండియా సిద్ధం అయింది. తొలి టి20లో గెలిచిన భారత్‌రెండో టి20లోను గెలిచి సిరీస్‌ను పట్టేయాలని చూస్తోంది. అలాగే తొలి టి20లో ఊహించని ఓటమితో ఉన్న సౌతాఫ్రికా రెండో టి20 గెలిచి సిరీస్‌ను సమంచేసే పట్టుదలతో ఉంది. ఇక గువాహతి పిచ్‌బౌలింగ్‌కు అనుకూలించేదిగా ఉంటుంది. దాంతో పేసర్లు మరోసారి చెలరేగడం ఖాయం. అయితే తొలి టి20 తర్వాత బుమ్రా గాయంతో సిరీస్‌కు దూరం కావడం ఆతనిస్థానంలో సిరాజ్‌రావడం వంటివి జరగడంతో టీమిండియాలోప్రస్తుతం కొంతమేర సందిగ్ధత నెలకొంది. వీటన్నింటినీ పక్కనపెడుతూ రోహిత్‌సేన రెండో టి20లో అదరగొట్టాలనే లక్ష్యంతో ఉంది. చివరినిమిషంలో జట్టులోకి వచ్చిన మమ్మద్‌సిరాజ్‌కు తుదిజట్టులో అవకాశం దక్కేఛాన్స్ ఉంది. బుమ్రా గాయంతో వైదొలగడంతో ఆతనిస్థానంలో జట్టులో కిఎవరిని తీసుకోవాలన్న అంశంపై బిసిసిఐ తలలుపట్టుకుంది. ఈక్రమంలో సిరాజ్‌ను ఈసిరీస్‌లోపరీక్షించే అవకాశం ఉంటుంది. ఆతడు ఏమేర రాణిస్తాడో తెలుసుకునే లక్ష్యంతో బిసిసిఐ ఉంది. ఆతడు జట్టులోకి వస్తే మరో ప్లేయర్‌పై వేటువేయాల్సి ఉంది. గువాహతి పిచ్ పేసర్లకు సహకరిస్తుందని పంత్‌ను తప్పించి సిరాజ్‌ను తీసునే అవకాశం ఉందని దాంతో నలుగురుపేసర్లతోపాటు ఇద్దరు స్పిన్నర్లతో ఆడే అవకాశం ఉంది.

పంత్‌కు ఛాన్స్ ఇవ్వాలనుకుంటేమాత్రం దీపక్‌చాహర్ లేదా అశ్విన్‌లలో ఒకరిని తప్పించే ఛాన్స్ ఉంది. ఇంగ్లండ్ కౌంటీల్లో ఉన్న సిరాజ్‌ను వెంటనే భారత్‌కు రప్పించింది. జట్టుతో కలిపింది. ఇప్పటికే ప్రాక్టీస్‌కూడా ప్రారంభించాడు. బుమ్రాస్థానంలో వచ్చిన దీపక్‌చాహర్ దుమ్మురేపాడు. దీనివల్ల సిరాజ్‌కు స్థానం వస్తుందా అన్నది అనుమానంగా ఉంది. మూడు వికెట్లతో సత్తాచూపినఅర్షదీప్‌సింగ్‌తోపాటు హర్షల్‌పటేల్‌లను పక్కనపెట్టలేని స్థితి ఉంది. బుమ్రాకు ప్రత్యామ్నాయంగాచూస్తున్న సిరాజ్ స్కిల్‌టెస్ట్ చేయాలనుకుంటే దీపక్‌చాహర్‌ను పక్కనటపెడతారు. లేదా రిషబ్‌పంత్‌నుపక్కనపెట్టి నలుగురుపేసర్లతో బరిలోకి రావచ్చు. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌కు ఢోకాలేదు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా చాహల్‌కు బదులు మరోసారి అశ్వినే ఆడుతున్నాడు.

ఇక బ్యాటర్లలో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చు. రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీలు విఫలం అయినా సూర్యకుమార్‌యాదవ్, కెఎల్‌రాహుల్‌లు అదరగొట్టారు. ఆసీస్ సిరీస్‌లో దినేష్ కార్తీక్ ఫినిషర్‌గా సత్తా చూపించాడు. హార్దిక్ స్థానంలో ఈ ఐదుగురు బ్యాటర్లు కొంత జాగ్రత్తగా ఉండాలి. ఆదివారం గువాహితిలో జరిగే రెండో టి20లో అంచనాజట్టుగా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, రిషబ్‌పంత్, దినేశ్‌కార్తీక్, అక్షర్‌పటేల్, హర్షల్‌పటేల్, అర్షదీప్‌సింగ్; వమ్మద్‌సిరాజ్, దీపక్ చాహర్, రవిచంద్రన్ అశ్విన్‌లు ఉంటారని నిపుణుల అంచనా.

## ఆసీస్ టి20కి కాశ్మీర్ స్పీడ్‌స్టర్ ఉమ్రాన్‌మాలిక్



**ముంబయి:** రోహిత్‌కెప్టెన్సీ లోని భారత క్రికెట్‌జట్టు టి20 ప్రపంచకప్‌టోర్నీకోసం సిద్ధం అవుతోంది. వెన్నెముక గాయంతో స్పీడ్‌గన్ జస్‌ప్రీత్‌బుమ్రా తప్పుకున్న సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికాతో టి20, వన్డే ఇంటర్నేషనల్స్‌కు అందుబాటులో ఉండలేకోయాడు. బుమ్రాస్థానంలో హైదరాబాద్ స్పీడ్ బౌలర్ మహ్మద్‌సిరాజ్‌ను ఎంపికచేసారు. మిగిలిన రెండు టి20లకోసం ఆతడిని బిసిసిఐ ఎంపికచేసింది. తర్వాతవచ్చే మూడు వన్డేలకు మహ్మద్‌షమీని తీసుకోవచ్చని భావించారు. అయితే ఇపుడు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో పేసర్ స్పీడ్‌స్టర్ ఉమ్రాన్ మాల్లిక్‌ను కూడా పిలిచింది.


ఉమ్రాన్, మమ్మద్‌సిరాజ్ ఇద్దరూ టి20 ప్రపంచకప్‌కోసం జట్టుతోకలిసి ఆస్ట్రేలియా విమానం ఎక్కుతారని అంచనా. నెట్‌ప్రాక్టీస్ లోటు భర్తీకి వీరిద్దరినీ బిసిసిఐ ఆసీస్‌కు పంపిస్తున్నట్లు సమాచారం. నెట్‌బౌలర్లకు బ్యాకప్‌గా ఇద్దరూ ఆస్ట్రేలియాలకు బయలుదేరి వెళుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్రాన్‌కు ఐపిఎల్‌లో మంచి ట్రాక్ ఉంది. నిలకడగా 150 కిలోమీటర్లకుపైగా వేగంతో బంతులు సంధించాడు.

ఐపిఎల్ 2022 సీజన్‌లో మొత్తంగా 22 వికెట్లుతీసాడు. టి20 అంతర్జాతీయంలోకూడా అరంగేట్రంచేసాడు. జూన్‌లో ఐర్లాండ్‌లోపర్యటించాడు. అక్కడ రాణించలేకపోయాడు.మూడు టి20ల్లో రెండు వికెట్లే తీసాడు.



## మరడోనా జెర్సీకి ఆన్‌లైన్ వేలంలో భారీ మొత్తం

**దోహా:** అర్జంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం డిగో మరడోనా హ్యాండ్‌ఆఫ్ గాడ్ జెర్సీకి మరో అరుదైన గౌరవం లభించింది. ఖతార్‌లోజరిగే ప్రతిష్టాత్మక ఫిఫా ప్రపంచకప్‌లో మరడోనా జెర్సీని ప్రత్యేక డిస్‌ప్లేలో ఉంచుతున్నారు. ఆదివారం నుంచి ఏప్రిల్ ఒకటవ తేదీవరకూ ఖతార్‌లోని స్పోర్ట్స్ మ్యూజియంలో ఉంటుందని ఇక్కడి అధికారులు ప్రకటించారు. నాలుగునెలలక్రితమే మరడోనా హ్యాండ్‌ఆఫ్ గాడ్ జెర్సీని వేలంవేస్తే భారీమొత్తం వచ్చింది. అయితే జెర్సీని కొన్న వ్యక్తిపేరును ఇప్పటికీ బయటపెట్టలేదు. మరడోనాకు వీరాభిమాని అయిన అజ్ఞాతవ్యక్తిజెర్సీని 71 లక్షలపౌండ్లకు అంటే భారత కరెన్సీలో సుమారు 67 కోట్ల 72 లక్షలకు కొనుగోలుచేసాడు. 1986 సాకర్ వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో మరడోనా ఈ జెర్సీనే ధరించాడు. ఈ మ్యాచ్‌లో మరడోనా రెండు గోల్స్‌చేయగా అందులో ఒకటి హ్యాండ్‌ఆఫ్ గోల్‌కూడా ఉంది. ఈ గోల్ అప్పట్లో వివాదాస్పదం అయింది. మరడోనా తన ఆటతో అర్జంటీనాను 2:1తో గెలిచి సెమీఫైనల్‌కు చేర్చాడు. మ్యాచ్ తర్వాత తన జెర్సీని మరడోనా ఇంగ్లండ్‌ప్లేయర్ స్టీవ్ హాడ్జ్‌కు అందచేసాడు. ఇప్పటివరకూ దాచుకున్న హాడ్జ్ ఏప్రిల్‌లో సోతీబై అనే ఆన్‌లైన్ వేలం సైట్‌లో అమ్మకానికి పెట్టాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.